ఈనాడు
తూర్పుగోదావరి

మంగళవారం 2 జనవరి 2018 •• 16 పేజీలు

వేలిముద్రలే వేశాయి బేడీలు



- మౌజన్ హత్య కేసులో వీడిన చిక్కుముడి
- నిందితుడు అనంతపురం జిల్లా గుంతకల్లుకు చెందిన మణిగా గుర్తింపు
- చోరీ కోసం వచ్చి దారుణానికి ఒడిగట్టిన వైనం

రాజమహేంద్రవరం(ఆనందనగర్), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం నగరం లాలాచెరువులోని ప్రార్థనా మందిరంలో గత నెల 28వ తేదీ అర్ధరాత్రి తరువాత జరిగిన 'మౌజన్' హత్య కేసును ఎట్టకేలకు పోలీసులు ఛేదించారు. నిందితుడు కరడుగట్టిన నేరస్థుడు అని తెలిసింది. నేరం చేసే సమయంలో క్రూరమైన, విపరీత ధోరణితో ప్రవర్తించే నేరస్థుడుగా పోలీసు రికార్డులు వెల్లడిస్తున్నాయి. సున్నితమైన అంశాలతో ముడిపడి ఉన్న ఈ హత్యోదంతంలో చిక్కుముడిని అతికష్టంపై పోలీసులు విప్పగలిగారు. సంఘటన స్థలంలో లభించిన వేలిముద్రల ఆధారంగా పోలీసులు నిందితుడిని పట్టుకున్నారు. అనంతపురం జిల్లా గుంతకల్లుకు చెందిన మణి ఈ కేసులో నిందితుడని పోలీసులు తేల్చారు. రాజమహేంద్రవరం గ్రామీణం బొమ్మూరు ప్రాంతంలో మణి సోదరుడు నివాసముంటున్నట్లు తెలిసింది. ఇలా రాజమహేంద్రవరానికి వచ్చిపోతున్న మణి కొన్ని రోజుల కిందట ఇక్కడ దొంగతనం చేసి పారిపోయాడని పోలీసులు చెబుతున్నారు. ఈ క్రమంలో గత నెల 28వ తేదీ రాత్రి **(మిగతా 7లో)**



లాలాచెరువులో మౌజన్ హత్య జరిగిన ప్రార్థనామందిరం

భళారే బాల.. ఆనంద హేల



నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం కొత్తపల్లిలో గ్రీటింగ్ కార్డులు పంచుకుంటున్న చిన్నారులు –న్యూస్‌టుడే, యు.కొత్తపల్లి

ప్రజల చెంతకు పాలన

- నేటి నుంచి 10 రోజుల పాటు 'జన్మభూమి-మాఊరు'
- పేదలకు రేషన్ కార్డులు, పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో బుధవారం నుంచి 10 రోజుల పాటు ప్రజల చెంతకు ప్రజాప్రతినిధులు, అధికారులు వెళ్లనున్నారు. 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో భాగంగా వారు గ్రామాల బాట పట్టనున్నారు. ఈ మేరకు జిల్లా **(మిగతా 7లో)**

సంస్థానంపై అజ్ఞాత శక్తుల కన్ను

- తిరిగి తమ స్వాధీనంలోకి తెచ్చుకునేందుకు ప్రయత్నాలు
- దిల్లీలో కొందరు నేతల ద్వారా తీవ్ర స్థాయిలో ఒత్తిళ్లు

ఈనాడు, కాకినాడ

పిఠాపురంలోని శ్రీపాద శ్రీవల్లభ మహాసంస్థానాన్ని తమ గుప్పిట్లోకి తీసుకునేందుకు కొందరు వ్యక్తులు రంగంలోకి దిగారు. గత ఏడాది డిసెంబరు 26వ తేదీన ఈ సంస్థానాన్ని దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకున్న అనంతరం దీన్ని జీర్ణించుకోలేని కొందరు దేవాదాయ శాఖకు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధమయ్యారు. 2016 ఏప్రిల్ నుంచి అనధికారిక నిర్వహణలో ఉన్న సంస్థానాన్ని దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకుని ఈవో దారబాబును ఎఫ్‌ఏసీగా **(మిగతా 7లో)**



యనమలను కలిసిన జిల్లా నాయకులు

మంత్రిని సత్కరిస్తున్న పెందుర్తి వెంకటేష్ తదితరులు

తుని, న్యూస్‌టుడే : మంత్రి యనమల రామకృష్ణుడుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు హాజరయ్యారు. వేగుళ్ల జోగేశ్వరరావు, పెందుర్తి వెంకటేష్, ఆనందరావు, వంగలపూడి అనిత, దాట్ల బుచ్చిరాజు, నల్లమిల్లి వీర్రెడ్డి, పర్వత రాజబాబు, డీసీసీబీ ఛైర్మన్ వరుపుల రాజా, రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే చిన్నం బాబురమేష్, వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు వచ్చి యనమలను సత్కరించారు.

కోడిగుడ్డులో సంపూర్ణ పోషకాలు

నెక్ జిల్లా ఛైర్మన్ కర్రి వెంకట ముకుందరెడ్డి



ముకుందరెడ్డిని సన్మానిస్తున్న పౌల్ట్రీ సంఘ నాయకులు

అనపర్తి, న్యూస్‌టుడే : మన శరీరానికి కావలసిన పోషకాలన్నీ కోడిగుడ్డులో ఉన్నాయని, వీటి వినియోగం పెంచాల్సిన అవసరం ఉందని నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ (నెక్) జిల్లా ఛైర్మన్ కర్రి వెంకట ముకుందరెడ్డి అన్నారు. అనపర్తి కోళ్ల రైతుల ఫంక్షన్ హాల్లో సోమవారం పౌల్ట్రీ రైతులు, ప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగిన సభలో గుడ్డు వినియోగం, దాని వల్ల కలిగే ప్రయోజనంపై ఆయన ప్రసంగించారు. తొలుత అనపర్తి వీధుల్లో గుడ్డు ప్రయోజనాలు వివరిస్తూ, నినాదాలు చేస్తూ బైక్‌లపై ర్యాలీ నిర్వహించారు. ఉడికించిన గుడ్డును ర్యాలీ జరిగిన ప్రాంతంలో ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గుడ్డు ధర పతనం కాకుండా ఉండడానికి రైతులు కొన్ని నియమాలు పాటించాలన్నారు. కొందరు రైతులు గుడ్డు ఉత్పత్తి గణనీయంగా పెంచుతున్నారని, దీంతో గుడ్ల దిగుబడి అధికం కావడంతో ధర పతనం అవుతోందన్నారు. 72 వారాలకు తొలగించాల్సిన కోళ్లను వంద వారాలకు ఉంచడంతో ఉత్పత్తి వ్యయం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. డిమాండుకు మించి గుడ్డు ఎగుమతి కావడంతో రైతులకు గిట్టుబాటు ధర లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో వేల కోళ్లతో ప్రారంభమైన పౌల్ట్రీ పరిశ్రమ సుమారు 1.35 కోట్ల కోళ్లతో దేశంలోనే ద్వితీయ స్థానంలో ఉందన్నారు. కోళ్ల రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. సబ్బవరపు పడాల సుబ్బారెడ్డి మాట్లాడుతూ పౌల్ట్రీ రంగం అభివృద్ధికి దీని అనుబంధ రంగాల ప్రతినిధులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కోళ్లఫారాల యజమానులు, మందుల కంపెనీల యజమానులు, ప్రతినిధులు, దాణా వ్యాపారులు, ముసలి కోళ్ల విక్రేతలు, వాక్సినేటర్లు, కోళ్ల ఎరువు తరలింపుదారులు ఒకే కుటుంబం మాదిరిగా పని చేస్తే మంచి ఫలితాలు సాధిస్తామన్నారు. అనపర్తి ప్రాంతంలో కోళ్ల పరిశ్రమ 1981లో ప్రారంభమైందని అనపర్తి ప్రాంతీయ కోళ్ల రైతు సంఘం కార్యదర్శి మల్లిడి రామకృష్ణారెడ్డి అన్నారు. దేశంలో గుడ్డు ధర నిర్ణయానికి అనపర్తిని ప్రామాణికం చేసుకున్న సందర్భాలు ఉన్నాయని చెప్పారు. కోడి గుడ్డును పిల్లలు, పెద్దలు అందరూ తీసుకోవచ్చని సూచించారు. జిల్లా నెక్ ఛైర్మన్ కర్రి వెంకట ముకుందరెడ్డి, వైస్ ఛైర్మన్ మేడపాటి సత్యనారాయణరెడ్డి, కోశాధికారి పడాల భాస్కర రెడ్డి, బిక్కిన జగదీష్‌లను పౌల్ట్రీ సంఘం ప్రముఖులు ఘనంగా సత్కరించారు. ఈ సభలో గొలుగూరి సత్యనారాయణరెడ్డి, బాబీ, తాడి త్రిమూర్తులు, జగదీశ్వరరెడ్డి, మేడపాటి గంగిరెడ్డి పాల్గొన్నారు.

CLASSIFIEDS

AUTOMOTIVE

VEHICLES FOR SALE

6 No's Refrigerated on road Vehicles. 2006/12 Model. Fitter Carrier/ Thermoking-25 Degree' C UITS, 10 & 12 Tyres Vehicles. Ashok Leyland, Tata & Mahindra for Immediate Sale. Hyd. 9246394008.

BUSINESS SERVICES

BUSINESS OFFER

తక్కువ పెట్టుబడితో ఇంటివద్ద పుండి అగరబత్తుల కర్పూరం తయారుచేయుటకు మిషిన్లు కలవు బైబ్యాక్ అగ్రిమెంట్ కలదు. శ్రీవిజయసాయి కుటీర పరిశ్రమ లోన్ సౌకర్యం కలదు. సెల్: 7993759171.

ఫ్యాకెల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్ అగరబత్తి తయారీ మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నెII 20 వేలు ఆII, బై బ్యాక్ అగ్రిమెంట్, (నో ఛార్జెస్). సైపై ఇంజినీరింగ్, వైజాగ్ - 77940 62711.

★ రూ.75,000/-లకే పేపర్ ప్లేట్స్ మెషిన్లు కలవు. రా మెటీరియల్ సప్లై చేస్తాం. గవర్నమెంట్ రిజిస్టర్డ్ కంపెనీ. సంప్రII 91548 29851.

అగరబత్తి మెషిన్లు, ముడిపదార్థములు అమ్మబడును. ట్రైనింగ్ ఇచ్చి బై బ్యాక్ కండిషన్‌తో అగరబత్తిలు కొనబడును. శ్రీ గాయత్రి అగరబత్తి కంపెనీ. Cell: 93913 84324.

COMPUTERS

కంప్యూటర్ నాలెడ్జ్ ఉండి సర్టిఫికెట్స్ లేనివారు DCA మరియు PGDCA వంటి కోర్సుల సర్టిఫికెట్స్ కొరకు సమ్మర్శి సంప్రదించవచ్చును. సైబర్ వరల్డ్, Rjy, ✆ 94907 42049.

EDUCATION

Acquisition/ Patenership with Junior & Degree Colleges we are National Level Skills Development Organisation Looking for Junior & Degree Colleges for Acquisition or Pertering Skill Programme ✆ 9121651615 sda.org.in@gmail.com

శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫైర్ & సేఫ్టీ, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లెయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్. కోర్సు తర్వాత జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్ కలదు. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన రాజమండ్రి. ✆ 99668 41177.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్రII 79953 92747, 96030 55647.

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడానికి, తగ్గడానికి, జాయింట్ పెయిన్స్‌కు. రాజమండ్రి- మెట్రోఫార్మసీ, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతినెల 3, 17 తేదీలలో & కాకినాడ:- శ్రీరామపుల్లంధ్రి, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతినెల 4, 18 తేదీల్లో.

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. ✆ 7207923776

నూతన సంవత్సర మరియు సంక్రాంతి స్పెషల్ ఆఫర్

ఆయుర్వేద ఆరోగ్యం ఇక మీ సొంతం

బరువు తగ్గడంలో ప్రపంచ వ్యాప్తంగా అనుసరిస్తున్న నూతన విధానం

Slim... Simple...

ఎటువంటి మందులు, డైట్లు లేకుండా ఆరోగ్యంగా నెలకు 3-5 కిలోలు బరువు తగ్గండి

న్యూ ఇయర్ సందర్భంగా 50% డిస్కౌంట్ (మూడు రోజులు మాత్రమే)

PRANA GNANA

A.P., Telangana, Karnataka

94 94 55 30 30

94 94 77 30 30

PEOPLE CARE

OLD AGE HOME

విజయ్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గంII సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99121 73322, 99124 53322.

REAL ESTATE

FLAT FOR SALE

రాజమహేంద్రవరంలో అందరికీ అందుబాటు ధరలలో 2 BHK & 3 BHK ఫ్లాట్స్, విల్లాస్ ఇప్పుడు ఎ.వి.అప్పారావు రోడ్ లో అతి చేరువలో నిర్మిస్తున్నాం. Sft. కేవలం రూ. 2,000/- మాత్రమే. సంప్రII 98482 16123.

రాజమండ్రి రాజా థియేటర్ వద్ద P&T కాలనీనందు అపార్ట్‌మెంట్‌లో 2B/R ఫ్లాట్ అమ్మకం. (నో బ్రోకర్స్) సంప్ర: ✆ 94939 67927 & 92466 57576.

28 లక్షలకే 2 BHK & 3 BHK S/F & N/F Flats కాకినాడ, గోకులం గుడి వెనుక, వివేకానంద స్కూల్ రోడ్ కల్వర్ట్ దగ్గరలో అన్నివసతులతో గృహప్రవేశానికి రెడీగా ఉన్నవి అమ్మకమునకు కలవు. ✆ 92474 61155, 94942 56858.

HOUSE FOR SALE

రాజమండ్రి, J.N.రోడ్ దగ్గరలో కొత్తగా కట్టిన అద్భుతమైన No.1 వాస్తుగల N/F (G+2) 3 ఫ్లోర్స్ లేటెస్ట్ మోడల్ ఇండిపెండెంట్ న్యూ బిల్డింగ్ అమ్మకం. ✆ 86398 68173, 83744 37712 (నో బ్రోకర్స్).

PLOT FOR SALE

కాకినాడ, నడకుదురులో అతితక్కువ ధరకే 2 BHK ఇండ్లు మరియు ఇండ్లస్థలములు కలవు. Contact Cell: 99129 81129, 95058 47756.

కాకినాడ, చీడిగలో అతితక్కువ ధరకే ఇండ్లు, ఇండ్లస్థలములు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్. Contact Cell: 83414 14646, 89277 79999, 98484 53752.

ఫ్లాష్.. ఫ్లాష్.. సంక్రాంతి సందర్భంగా తెలుగువారికి ALTURIMA Ramrise వారి మరో నూతన వెంచర్ Opening సందర్భంగా 20,000లకే Open Plots Bookingతో 90% Bank Loan సదుపాయం, అన్ని పేసింగ్స్ కలవు (Near నన్నయ యూనివర్సిటీ). Rjy, ✆ 73829 28298, 76748 69519, 76809 67850.

రాజమండ్రి-కవలగొయ్యినందు 435 చII గII (E&W) రెండు రోడ్లు కలిగి ఉన్న స్థలం. విడిగా గాని, మొత్తంగా గాని అమ్మకం. (నో బ్రోకర్స్). సంప్ర: 94408 51377 & 81436 24444.

గోదావరి గార్డెన్స్ 30 ఎకరాల లేఅవుట్‌నందు 120 చII గII ఇంటిస్థలం చII గII 1కి రూ.3,800/-లకే పూర్తి డెవలప్‌మెంట్‌తో ఎయిర్‌పోర్ట్‌కి అతి చేరువగా కేవలం 2,50,000లకే స్పాట్ రిజిస్ట్రేషన్. ఆపై E.M.I. పద్ధతిలో చెల్లించవచ్చు. 6 నెలల ఫ్రీ మెయింటెనెన్స్ ద్వారా అధిక ఆదాయం పొందే అవకాశం. ✆ 92466 44806, 77940 16946.

రాజమహేంద్రవరంలో అల్టూరిమా ఇన్‌ఫ్రా వారి నూతన DTCP వెంచర్ నేషనల్ హైవేకు దగ్గరలో GIET, నన్నయ యూనివర్సిటీకి అనుకుని Open Plots, 90% బ్యాంక్‌లోన్, డిసౌంట్‌ఛార్జీ నేషనల్ హైవే దగ్గరలో DTCP హౌసింగ్ ప్రాజెక్ట్ అన్ని వసతులతో Independent & Duplex ఇల్లు (IT Returns లేకపోయినా Loan), శ్రీ విజిట్. సెల్: 84639 95599.

స్థలం అమ్మకం

రాజమండ్రి మోరంపూడి సెంటర్ నుండి 6 కి.మీ. దూరంలో ఉన్న పుణ్యక్షేత్రం గ్రామంలో 800 చII గIIలలో షెడ్ మరియు 900 చII గII ఖాళీ స్థలంతో మొత్తం 1700 చII గII 75 HP కరెంట్‌తో గొడౌన్/ఫ్యాక్టరీకి పనికివచ్చే స్థలం అమ్మకమునకు కలదు.

సెల్: 99633 37777, 76809 07629

JOBS

Wanted Male Marketing Incharge Salary 15000/- pm Two Wheeler Must and Male Class Incharge and Female Telecallers. Cell. 92487 33370.

SMART LIFE Capitals, Rjy, Kkdలో పనిచేయుటకు టెలికాలర్స్ (F), సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) వెంటనే కావలెను. Qul: 10th to డిగ్రీ. జీ: 6-10 వేలు, వయస్సు: 18-25. ✆ 70139 47327.

ప్రముఖ హోర్డింగ్ సంస్థకు ఆయా జిల్లాలలో వర్క్ సూపర్‌వైజర్లు కావలెను. (ఇంటర్/ ITI Civil). అనుభవము బట్టి జీతము. ✆ 99634 71011. మెయిల్: kalyaniadsresumes.1986@gmail.com

MCV బజాజ్ షోరూమ్ వారి Rjy, మండపేట, రావులపాలెం, జగ్గంపేట బ్రాంచ్‌లలో పనిచేయుటకు (1) అకౌంటెంట్స్-3 Exp: 2-3 yrs, (2) జూII అకౌంటెంట్స్ (ఫ్రెషర్)-3, (3) ఆఫీస్ ఎగ్జిక్యూటివ్స్(M)-1, Age: 20-22, (4) ఆఫీస్ అసిస్టెంట్స్(F)-2 (మంచి హ్యాండ్ రైటింగ్ వచ్చి ఉండాలి), (5) ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్-15, (6) షోరూమ్ ఎగ్జిక్యూటివ్స్-6, (7) సేల్స్ మేనేజర్స్ Exp: 2 - 3 yrs, (8) AGM-2 Exp: 5 yrs, (9) టెలికాలర్స్-4, (10) డ్రైవర్స్ కావలెను. Age: 20-28. 96527 36644, 79952 38888.

నిరుద్యోగ యువతీయువకులకు DTP, Hardware కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ, వసతి మరియు ఉపాధి కల్పించబడును. ✆ 7032256333, 7680801780.

కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Tally వచ్చిన వారికి ప్రాధాన్యత. మంచి జీతం. శ్రీ కమలప్రియ ఆగ్రో, చందన బ్రదర్స్ వెనుక, కలెక్టరాఫీసు వీధి, కాకినాడ. ✆ 0884-2374763.

WANTED SALES Staff and Helpers for Readymade Garment Shop in Rajahmundry రాజమండ్రిలో రెడీమేడ్ గార్మెంట్స్ షాపులో పనిచేయుటకు సేల్స్ స్టాఫ్, హెల్పర్స్ కావలెను. ✆ 90523 81026.

ఖాదీ గ్రామోద్యోగ్ (KVIC, Govt. of India) ఆధ్వర్యంలో పని చేయుటకు సేల్స్ ఆఫీసర్స్ మరియు ఏజెన్సీ నిర్వహించు నైపుణ్యం కలిగిన వ్యక్తులు కావలెను. ✆ 95335 55588

నిడదవోలులో మానసిక వికలాంగుల పాఠశాలలో పనిచేయుటకు వార్డెన్స్ (స్త్రీలు), టీచర్స్, ఆయాలు, అడ్మినిస్ట్రేటర్ కావలెను. 94933 08199, 62817 04979.

కాకినాడలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థనందు పనిచేయుటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. AGM, DMM, CMM. ✆ M.బాబి (G.M. Sales) ✆ 93937 95555, 93931 41555.

RJY-కొలమూరు త్రిశక్తి పీఠమునందు జరిగే నిత్య కార్యక్రమాలకు సహాయకులుగా ఉండుటకు 10th చదివిన స్త్రీ, పురుషులు కావలెను. భోజనం + జీతం: 4,000/- & ఆఫీస్ బాయ్ కావలెను. సంప్రII 86399 09797.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడానికి, పిల్లలను చూసేవాడానికి 100 మంది ఆడ/ మగవారు కావలెను. జీతం:10 వేలు, భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

కౌంటర్ క్లర్క్, కం. హెల్పర్ కావలెను. జీతం: 5 నుండి 7 వేలు. మాదాల చాయా చిత్రశాల, దేవీచౌక్, రాజమండ్రి. సెల్: 81069 96366.

MBBS డాక్టర్లు, నర్సులు, PROలు కావలెను. Cont: కేర్ ఎమర్జెన్సీ హాస్పిటల్, మెయిన్‌రోడ్, కాకినాడ. ఫోన్: 0884 2353577.

రాజమండ్రి, ఏలూరు, కాకినాడలో HR GROUP All Home Needs Store & షోరూమ్‌లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్, స్టోర్ & గోడౌన్ ఇన్‌ఛార్జ్, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్ కావలెను. Q: 10th - డిగ్రీ, జీ: 9 -11,500, A: 22- 45y, . Send Your Resume Mail Id:hrgroups997@gmail.com. ✆ 94415 46479.

అంతర్జాతీయ ప్రమాణాలుగల హాస్పిటల్‌నందు పనిచేయుటకు ఆఫీస్ స్టాఫ్, నర్సులు కావలెను. అనుభవజ్ఞులకు మంచి ప్యాకేజీ ఇవ్వబడును. Rjy. ✆ 0883-2566669, 96428 85533.

DTP ఆపరేటర్, రిసెప్షనిస్ట్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు (అనుభవం ఉన్నవారు) కావలెను. రాజమండ్రి, కోటిపల్లి బస్టాండ్‌నందుగల ప్రముఖ విద్యా సంస్థకు. ✆ 73968 15883, 86391 55740.

ఉద్యోగ అవకాశములు. C, Java, Dotnet, Web Designing, Autocad, Tally, Android, MCITP, CCNA, Hardware & Networking కోర్సులలో శిక్షణ పొందడం ద్వారా ఉద్యోగ అవకాశాలు. ISAN, Kkd. సెల్: 91777 89444.

కాకినాడలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు హౌస్‌కీపింగ్ కావలెను. PF+ESI సదుపాయం కలదు. Contact: 83338 71236, 70134 06589.

TOURS & TRAVELS

గోవా కర్ణాటక 20 క్షేత్రాలు జనవరి 19న, శిరిడీ+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రములు యాత్ర జనవరి 29న, శివరాత్రికి రామేశ్వరం 30 క్షే॥ ఫిబ్రవరి 7న. ✆ 98662 46466.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ కోడిగుడ్ల ధర

★ తూర్పుగోదావరి జోన్ రైతు ధర రూ. 3-72 పైII

★ గోదావరి జోన్ రైతు ధర రూ. 3-72 పైII

జిల్లా తెదేపా కార్యాలయంలో కొత్త సంవత్సర వేడుకలు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కాకినాడలోని జిల్లా తెదేపా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం జరిగాయి. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు పాల్గొని కార్యకర్తల నడుమ కేకును కోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు కొత్త సంవత్సరంలో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. తెదేపా ప్రభుత్వం ఇదే లక్ష్యంతో పనిచేస్తోందన్నారు. ఈనెల 2 నుంచి జరిగే జన్మభూమి గ్రామసభలలో రేషను కార్డులు, పింఛన్లను మంజూరు చేయనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యాలయ కార్యదర్శి మందాల గంగసూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి బీఎస్ఎన్ఎల్ మెగా మేళా

దేవీచౌక్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఇన్ని ముఖ్య కూడళ్లలో మంగళవారం నుంచి ఈ నెల 6వ తేదీ వరకు బీఎస్ఎన్ఎల్ మెగా మేళా నిర్వహించనున్నట్లు ఏజీఎం సి. హెచ్. శివభాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వినియోగదారులకు ఉచితంగా బీఎస్ఎన్ఎల్ సిమ్‌లు అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరిమార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	13,200
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ:	
గండేరా	13,000
గటగట	9,000
కొత్తకాయ:	
గండేరా	12,000
గటగట	9,000
నీటికాయ(వెయ్యింటికి):	
పాత(ముక్కుడు)కాయ	12000-13,500
కొత్త(పచ్చి)కాయ	12,000-13,500
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలకు	3600
1 కిలోకు	260

రావులపాలెం అరటి మార్కెట్

గెల ఒక్కింటికి

రకం	గరిష్ఠ రూ.	కనిష్ఠ రూ.
కర్పూర	250	100
చక్రకేళి (తెలుపు)	300	120
చక్రకేళి (ఎరుపు)	350	150
అమృతపాణి	300	150
బుషావళి	280	150
దేశవాళీ (కూరఅరటి)	300	150

చికెన్ ధర

కిలోకు రూ॥లలో (వెన్‌కాబ్)

ఫారంరేటు	89-00
రిటైల్ లైవ్	104-00
డ్రెస్డ్	146-00
స్కిన్‌లెస్	172-00

రొయ్యల ధరలు - అమలాపురం

వనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.లలో)

కౌంట్	ధర	కౌంట్	ధర	కౌంట్	ధర
20 కౌంట్	660	46-47 కౌంట్	350	73-80 కౌంట్	270
22 కౌంట్	600/560	48-50 కౌంట్	340	82 కౌంట్	260
25 కౌంట్	500	52 కౌంట్	320	83-90 కౌంట్	250
26-30 కౌంట్	440	53-60 కౌంట్	310	92 కౌంట్	240
32 కౌంట్	420	62 కౌంట్	300	93-100 కౌంట్	230
33-40 కౌంట్	370	63-70 కౌంట్	290		
42-45 కౌంట్	360	72 కౌంట్	280		

సాంకేతిక ప్రయోగాలు..

నూతన ఆవిష్కరణలు

ప్రతిభ చాటుకున్న ఇంజినీరింగ్ విద్యార్థులు

సాంకేతిక విద్యకు, ప్రయోగాలు జోడిస్తే అద్భుతాలు సృష్టించవచ్చని రామచంద్రపురం వి.ఎస్.ఎం. ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు నిరూపించారు. గత నెలాఖరులో మూడు రోజుల పాటు ఈ కళాశాలలో 250 ప్రాజెక్టులు ప్రదర్శించి అబ్బురపరిచారు. ప్రయోగాత్మక ఇంజినీర్లను తయారుచేసే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన టెక్సపో-2017లో విద్యార్థులు నేర్చుకున్న సాంకేతిక పరిజ్ఞానంతో ప్రాజెక్టులను రూపొందించి తమ ప్రతిభను చాటుకున్నారు. కళాశాలలో ఈఈఈ, ఈసీఈ, సీఎస్ఈ, మెకానికల్, సివిల్ ఇంజినీరింగ్, డిప్లొమా విద్యార్థులు చక్కటి ప్రదర్శనలతో సుమారు 12 వేల మంది విద్యార్థులను ఆకట్టుకున్నారు. ఈ ప్రదర్శనలో జనం మెచ్చిన ప్రదర్శనలు కొన్ని 'న్యూస్‌టుడే' పరిశీలించింది.

-న్యూస్‌టుడే, రామచంద్రపురం



ఆకట్టుకున్న అంతర్జాల ఎన్నికల వ్యవస్థ

సీఎస్ఐ విభాగం విద్యార్థులు ప్రదర్శించిన అంతర్జాల ఎన్నికల వ్యవస్థ ప్రస్తుతం అమలవుతున్న విధానానికి ప్రత్యామ్నాయంగా రూపొందించారు. ఓటింగ్ సంఖ్య పెరగడానికి దోహదపడే అంతర్జాల ఓటింగ్ విధానంలో రిగ్గింగ్ వంటి అక్రమాలను నిర్మూలించేలా యూనిక్ ఐడీతో ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా విద్యార్థులు నమూనా ప్రాజెక్ట్‌ను ప్రదర్శించారు.



శత్రువుల ఉనికిని కనిపెట్టే రోబోట్

ఈఈఈ విద్యార్థులు తయారు చేసిన గూఢచారి రోబోట్ శత్రువుల ఉనికిని కనిపెడుతుంది. దీనికి అమర్చిన ఆధునిక సెన్సార్ ద్వారా శత్రువుల ఉనికిని కనిపెట్టి వైర్లెస్ ట్రాన్స్‌మిషన్ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా శత్రువులు ఉండే ప్రదేశాన్ని మనుషుల కంటే సమర్థంగా సమాచారాన్ని అందించి హెచ్చరిస్తుంది.



చెట్టెక్కేందుకు నిలువు నిచ్చెన

మనిషికి ఎలాంటి శ్రమ లేకుండా చెట్టు ఎక్కగల నిలువు నిచ్చెనను డిప్లొమా విద్యార్థులు రూపొందించారు. మనిషికి మరో మనిషి మీద ఆధారపడకుండా ఎక్కగలిగే ఈ నిచ్చెనకు దింపుడు కార్మికులు లేకపోయినా, చెట్టు పైకి శ్రమలేకుండా ఎక్కేలా దీన్ని తయారు చేశారు. ఇది కొబ్బరికాయలు కోసేందుకు దోహదపడుతుంది.



జల విద్యుదుత్పత్తి ప్రాజెక్టు

నీటి నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేసే ప్రాజెక్టును డిప్లొమా విద్యార్థులు తయారు చేసి చిన్న ఆలోచనలతో పెద్ద ప్రదర్శన ఇచ్చి ఆకట్టుకున్నారు. సందర్శకులు అందరినీ ఆలోచింపజేశారు. విద్యార్థులను కళాశాల యాజమాన్య ప్రతినిధులు అభినందించారు.

హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ ప్లాంటు

కళాశాలలో సివిల్ విద్యార్థులు రూపొందించిన ఈ ప్రాజెక్టులో డ్యామ్‌లోని నీటిని గేటు ద్వారా బయటకు వేగంగా పంపించినప్పుడు, ఆ నీటి ప్రవాహం వల్ల టర్బైన్ మీద పడుతుంది. ఈ శక్తి యాంత్రికంగా మారి జనరేటర్ నుంచి విద్యుదుత్పత్తి అయ్యేలా చేసిన ఈ ప్రాజెక్టు విద్యార్థులను, సందర్శకులను ఆలోచింపజేసింది.



అబ్బురపరచిన బొమ్మ గీసే యంత్రం

వివిధ ఆకృతులను, ఆకారాలను కాగితం మీద గీసేందుకు ఉపయోగపడే బొమ్మగీసే యంత్రాన్ని సీఎస్ఈ విద్యార్థులు రూపొందించారు. కార్డుబోర్డు కాగితాలను తయారు చేసుకునే వీలుగా దీన్ని రూపొందించారు. పేపరు మీద చక్కగా గీసేందుకు ఇది దోహదపడుతుంది.





రైతన్నకు సాయపడే వరికోత యంత్రం

మెకానికల్ విద్యార్థులు కేవలం ఒకే వ్యక్తి నడపగిలిగే వరికోత యంత్రాన్ని తయారు చేశారు. ఈ యంత్రం ఒకచోట నుంచి మరోచోటకు సులువుగా తీసుకెళ్లేందుకు వెసులుబాటు ఉంటుంది. ఉత్తమ పనితనం, పనివేగంతో వరి పండించే రైతులకు ఎంతో ఉపయోగపడేలా ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించారు.

మెడికల్ కౌన్సిల్ బిల్లుకు వ్యతిరేకంగా ఐఎంఏ బ్లాక్‌డే

నేడు సాయంత్రం 6 గంటల వరకు ప్రైవేటు ఆసుపత్రుల్లో ఓపీ సేవలు బంద్

ఆనంద్‌నగర్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన మెడికల్ కౌన్సిల్ బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ బ్లాక్‌డేకు పిలుపునిచ్చింది. ఈ మేరకు జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఓపీ సేవలు మంగళవారం ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిలిపి వేయనున్నట్లు ఐఎంఏ రాజమహేంద్రవరం శాఖ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ వి.రామచంద్ర, వై.ఎస్.గురుప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఐఎంఏ వైద్యులంతా నిరసన ర్యాలీ నిర్వహించి జిల్లా ఉన్నతాధికారులకు వినతిపత్రాలు ఇస్తారని తెలిపారు. అత్యవసర వైద్యం అవసరమైన రోగులకు ఇబ్బంది లేకుండా ఎమర్జెన్సీ ఆసుపత్రుల్లో సేవలు అందించేందుకు వెసులుబాటు కల్పించామని తెలిపారు.

యానాం ప్రజా ఉత్సవాల ఆహ్వాన పత్రం ఆవిష్కరణ



ప్రజాఉత్సవాలు ఆహ్వానపత్రాన్ని విడుదల చేస్తున్న పుదుచ్చేరి ఆరోగ్యమంత్రి మల్లాడి కృష్ణారావు

యానాం, న్యూస్‌టుడే: జనవరి 6 నుంచి 8 వరకు స్థానిక జీఎంసీ బాలయోగి స్టేడియంలో నిర్వహించే 16వ యానం ప్రజాఉత్సవాలు, 19వ ఫల, పుష్ప ప్రదర్శనలను పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణసామి ప్రారంభిస్తారని ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు. సోమవారం సాయంత్రం తన స్వగృహంలో ఆయన ప్రజాఉత్సవాల ఆహ్వానపత్రాన్ని ఆవిష్కరించారు. ఉత్సవాలకు ముందు స్థానిక యూకేవీనగర్, భీంనగర్ గ్రామాలకు కలిపి రూ. రెండు కోట్ల వ్యయంతో నిర్మించిన కల్యాణ మండపాన్ని సీఎం ప్రారంభిస్తారని, ప్రజాఉత్సవాల వేదిక వద్ద జీఎన్ఎం నర్సింగ్ కళాశాల ప్రారంభం, జిప్‌మెర్ ఆసుపత్రి ప్రారంభానికి ఒప్పందం, రూ.12.82 కోట్లతో నిర్మించనున్న ఆయుష్ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన, శివంబాత్ నుంచి టైడల్‌లాక్ వరకు రూ.6.29కోట్ల నిధులతో నిర్మించనున్న వాక్‌వే అభివృద్ధి పనికి శంకుస్థాపన, రూ. 4.50 కోట్లు సీఎస్ఆర్ నిధులతో అయ్యన్ననగర్‌కు కాలవ ఆధునికీకరణ, శివంబాత్ వద్ద చేపల వేలం కేంద్రం నిర్మాణం, మెట్టకూరు ఫిషర్‌మెన్ పేట వద్ద ర్యాంప్ నిర్మాణం, ఎనిమిది ప్రభుత్వ హైస్కూళ్లలో డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు పనులకు సీఎం శ్రీకారం చుడతారన్నారు. సినీ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఆంధ్రజ్యోతి సంపాదకుడు శ్రీనివాస్, సుప్రసిద్ధ దర్శకుడు సుకుమార్, ఘంటసాల పార్వతీరవిలకు, యానాంకు చెందిన శిఖామణి, పెసల గంగయ్య, నున్నా రామకృష్ణారావు, మల్లిపూడి ఉదయశ్రీరామ్ వినయ్‌కు, అతడి తల్లిదండ్రులకు, ఓలేటి లక్ష్మీవీర నరేష్ లకు సత్కారం చేస్తామని చెప్పారు. మూడు రోజులు 21 సాంస్కృతిక కార్యక్రమాలుంటాయని, ప్రముఖ నేపథ్య గాయకుల సినీ సంగీత విభావరి జనవరి 8న ఉంటుందని చెప్పారు.

రైలాగే చోట... ఆట





ఈ చిత్రం చూసి క్రీడా మైదానం అనుకుంటే పొరబడినట్టే. కాకినాడలోని టౌన్ రైల్వే స్టేషన్ ప్రాంగణం ఇది. అదేంటి ఇక్కడ క్రికెట్ ఆడుతున్నారనుకుంటున్నారా..! నగరంలో యువతకు సరైన మైదానాలు లేవు. ఖాళీ ప్రాంతాలను వారు ఇలా క్రీడా మైదానాలుగా మార్చుకుంటున్నారు. రైల్వేస్టేషన్ ప్రాంగణంలో యువకులు క్రికెట్ ఆడుతుండగా 'ఈనాడు' కెమెరాకు చిక్కింది.

-చిత్రం: ఈనాడు, కాకినాడ

రాజానగరం

చలనచిత్రాలు కోరుకొండ: **శ్రీరామకృష్ణ:** ఒక్క క్షణం, **రాజమహేంద్రవరం: కుమారి:** ఎంసీఏ, **అనుశ్రీ సినిమాస్:** ఒక్కక్షణం, **రంభ:** 2 కంట్రీస్, **ఊర్వశి:** మళ్లీ రావా, **మేనక:** జుమాంజీ, **స్వామి:** హలో, **అశోక:** ఎంసీఏ, **గీతాఅప్సర:** ఎంసీఏ, **శివజ్యోతి:** 2 కంట్రీస్, **నాగదేవి:** జవాన్, **సూర్యాప్యాలెస్:** ఒక్కక్షణం, **సూర్యమినీ:** జుమాంజీ, **రాజా:** ఎంసీఏ, **వీఎస్‌మహల్:** ఎంసీఏ.

పింఛన్ల పంపిణీ

బూరుగుపూడి(కోరుకొండ), న్యూస్‌టుడే: మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభమైంది. బూరుగుపూడిలో పింఛన్ల పంపిణీని సొసైటీ అధ్యక్షుడు కంటే నాగకేశవరావు చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి బీవీవీ సత్యనారాయణ, కంటే గణపతి తదితర జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత వెలుగులకు దూరం

- ‘దీనదయాళ్’ పథకంపై అవగాహన కరవు
- నియోజకవర్గంలో 46.8 శాతమే సద్వినియోగం
- నూరుశాతం లక్ష్యం చేరేందుకు జన్మభూమి సభల్లో ప్రచారం



ముగ్గళ్ల విద్యుత్తు ఉపకేంద్రం

(న్యూస్‌టుడే, సీతానగరం)

పేదల పక్కాగృహాల్లో ఉచితంగా విద్యుత్తు వెలుగులు నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా కొంత మంది మాత్రమే సద్వినియోగం చేసుకోగలుగుతున్నారు. దీనదయాళ్ గ్రామీణ జ్యోతియోజన పథకంలో రూ.125 డిపాజిట్‌తోనే మీటరుతోపాటు పలు విద్యుత్తు పరికరాలను ఉచితంగా అందిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి ప్రభుత్వం నెలకు 75 యూనిట్ల వరకు విద్యుత్తును ఉచితంగా సరఫరా చేస్తుంది. అయితే నూరుశాతం ఆయా వర్గాలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. అవగాహన లేకపోవడమే దీనికి కారణం. నియోజకవర్గంలోని రాజానగరం, సీతానగరం, కోరుకొండ మండలాల్లో 12 విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో 75 యూనిట్లలోపు విద్యుత్తును వాడుతున్న 7,897 మంది ఎస్సీ, ఎస్టీ వర్గాల్లో 3,294 మంది మాత్రమే రాయితీ పొందుతున్నారు. మిగిలిన వారంతా 75 యూనిట్లలోపు విద్యుత్తును వాడుతున్నా అవసరమైన దస్త్రాలు ఇవ్వడంలో వెనుకబడిపోవడంతో రాయితీని కోల్పోతున్నారు. గతంలో బిల్లులు చెల్లించకపోవడంతో ఆయా వర్గాల వారికి కనెక్షన్లు తొలగించిన సంఘటనలు ఉన్నాయి. సాధారణంగా ఏపీఈపీడీసీఎల్ 50 యూనిట్ల విద్యుత్తు వరకు యూనిట్‌కు రూ.1.45 పైసలు వసూలు చేస్తుంది. ఈ లెక్కన లబ్ధిదారులకు నెలకు రూ.123 లబ్ధి చేకూరుతోంది. కొందరు లబ్ధిదారులు నిరుపేదలు కావడంతో ఛార్జీలు చెల్లించి సర్వీసును పునరుద్ధరించుకోలేకపోయారు. ఈ నేపథ్యంలో పేదల సమస్యలను పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం వారికి చేయూతనందిస్తూ 75 యూనిట్ల విద్యుత్తు వాడకం ఉచితం చేయడంతో ఎస్సీ, ఎస్టీలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.




కొత్త విద్యుత్తు మీటరు

నూతన సర్వీసులపై ఆసక్తి

నియోజకవర్గంలో ఇప్పటివరకు వివిధ కారణాలతో విద్యుత్తు సర్వీసులు పొందని ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు ఉచిత విద్యుత్తు కోసం కొత్తగా కనెక్షన్లు తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. నమోదు సర్వీసు మీటరు ఉన్నవారికే ఉచిత విద్యుత్తు వర్తిస్తుందని ట్రాన్స్‌కో వర్గాలు చెబుతున్నాయి. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా నిరుపేద ఇళ్లల్లో వెలుగులను నింపేందుకు దోహద పడుతుందంటున్నారు. గతంలో ఇంటికి రెండు ఎల్‌ఈడీ బల్బులను రూ.20లకే అందించారు. ఎల్‌ఈడీ బల్బుల వల్ల విద్యుత్తు ఆదాతోపాటు 75 యూనిట్లలోపునే విద్యుత్తును వాడేందుకు వీలుండేదని ఆయా వర్గాలు చెబుతున్నాయి. ఇచ్చిన రెండు బల్బులు ఏడాదిలోపుగానే కాలిపోవడం 5 సంవత్సరాల వారంటీతో ఇచ్చిన వాటిని మార్పు చేసుకునేందుకు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో విద్యుత్తు వాడకం పెరిగిపోతుందంటున్నారు. బయట బల్బులను కొనుగోలు చేసుకుని ఏర్పాట్లు చేసుకోవడంతో బిల్లులు పెరిగిపోవడంతో రాయితీని కోల్పోతున్నామంటున్నారు.

అవగాహన కల్పించాలి



ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం 75 యూనిట్లలోపు విద్యుత్తు వినియోగం ఉచితం చేయడం హర్షనీయం. నెలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.123 వరకు ఆదా అవుతుంది. ఈ పథకంపై అవగాహన కల్పించాలి. దీంతో ఆయా వర్గాల వారంతా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటారు. ప్రధానంగా ఎల్‌ఈడీ బల్బులను మరోసారి పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన బల్బులు పాడైపోయి చాలామంది ఇళ్లల్లో మారుస్తారనే నమ్మకంతో వాటిని భద్రపరిచారు. కోరుకొండ సబ్‌డివిజన్‌కు తీసుకొచ్చి బల్బులు మార్చుకోమని అధికారులు చెప్పడంతో వాటిని అలాగే వదిలేశారు. స్థానికంగా ఉండే విద్యుత్తు కార్యాలయాల వద్దనే బల్బుల పంపిణీ చేయాలి.

– మద్దాల కొండలరావు, తెదేపా ఎస్సీసెల్ నాయకుడు, సీతానగరం

కొత్త వారికీ లబ్ధి



నిరుపేదలకు దీనదయాళ్ పథకం గొప్పవరం. స్వల్ప ఖర్చుతో విద్యుత్తు కనెక్షన్ అందించి 75 యూనిట్లలోపు ఉన్నవారికి ప్రభుత్వమే బిల్లు చెల్లిస్తోంది. కొత్తగా కనెక్షన్లు తీసుకునే వారికి కూడా పథకం వర్తింపజేస్తాం. ప్రధానంగా కాలనీల్లో నివసించేవారిని ఈ పథకంలో లబ్ధిదారులుగా గుర్తించాం. జన్మభూమి గ్రామసభల ద్వారా ఆయా వర్గాలు నూరుశాతం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా ఏపీఈపీడీసీఎల్ సిబ్బందితో ముమ్మరంగా ప్రచారం చేపడతాం. ఎల్‌ఈడీ బల్బులు పాడైపోయిన వారంతా మూడు మండలాల్లో ఉండే విద్యుత్తు కార్యాలయాల్లోనే మార్చుకునేలా చర్యలు తీసుకుంటాం. అవసరం మేరకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం ద్వారా వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా చేస్తాం.

– పి.అచ్యుతాచారి, ఏడీఈ, ఏపీఈపీడీసీఎల్, కోరుకొండ సబ్‌డివిజన్

అభ్యసన సామర్థ్యాలపై పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

సీతానగరం, న్యూస్‌టుడే: ప్రాథమిక పాఠశాలల్లోని 4వ తరగతి, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోని 6, 9 తరగతుల విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలపై పరీక్షలు నిర్వహించేలా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా సాధారణ పరీక్షల బోర్డు కార్యదర్శి ఎం.వెంకట్రావు సోమవారం తెలిపారు. సీతానగరం మండల విద్యావనరుల కేంద్రంలో ఈ పరీక్షల నిర్వహణపై అవసరమైన ఏర్పాట్లపై స్థానిక ఎంఈవో స్వామినాయక్‌తో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ గతేడాది జిల్లాలో అన్ని పాఠశాలల్లోనూ అభ్యసన సామర్థ్యాలపై పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ ఏడాది జిల్లాలో 40 పాఠశాలలను మాత్రమే ఎంపిక చేసి 26,123 మంది విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 5వ తేదీన 4వ తరగతి విద్యార్థులకు, 6వ తేదీన 6వ తరగతి, 8న 9వ తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతాయన్నారు. డీసీఈబీ నుంచే పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను అందిస్తామన్నారు. ఆయా తరగతుల్లో ఉండే విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను అంచనా వేసేందుకు ఎస్‌ఈఆర్టీ ఈ పరీక్షను నిర్వహిస్తుందన్నారు.



లెనోరా దంత వైద్య కళాశాల వద్ద దగ్ధమైన తాటాకిల్లు

నిప్పంటించిన గుర్తుతెలియని వ్యక్తులు

తాటాకిళ్లు, దుకాణాలు, గడ్డివాము దగ్ధం

రాజానగరంగ్రామీణం న్యూస్‌టుడే: నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలో సోమవారం తెల్లవారుజాము 3.40 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు మూడు తాటాకిళ్లు, నాలుగు దుకాణాలు, గడ్డివాముకు నిప్పంటించి పరారయ్యారు. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం రాజానగరంలోని జీఎస్ఎల్ వద్ద, సాయిబాబా ఆలయం వద్ద, లెనోరా దంత వైద్య కళాశాల వద్ద ఉన్న మూడు పూరిళ్లు, గ్రామంలోని 4 దుకాణాలు, ఒక గడ్డి వాముకు అర్ధగంట వ్యవధిలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. మూడు ఇళ్లలో నిద్రిస్తున్న వారు అప్రమత్తమై బయటకు పరుగులు తీశారు. ప్రమాదంలో ఇళ్లు, దుకాణాలు దగ్ధమై మొత్తం రూ.6.75 లక్షల ఆస్తినష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు. గ్రామానికి చెందిన జామా వరలక్ష్మి, గెడ్డా పార్వతి, బొడ్డు బూరమ్మలకు చెందిన మూడు తాటాకిళ్లు, సత్తిబాబు, నైదాని రాంబాబుతోపాటు మరో ఇద్దరి దుకాణాలు దగ్ధం అయ్యాయి. ద్విచక్రవాహనంపై వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు ఈ చర్యలకు పాల్పడినట్లు ఎస్ఐ జగన్ తెలిపారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని తెలిపారు.

బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

అగ్నిప్రమాద బాధితులను శాసనసభ్యుడు పెందుర్తి వెంకటేష్ పరామర్శించారు. బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఆయనతో పాటు తెదేపా నాయకులు నీలపాల అరవరాజు, బచ్చుప్రసాద్, దొండపాటి లాజర్, కల్లపల్లి తనకాల నాగేశ్వరరావు, నాగవరపు బూరయ్య తదితరులు బాధితులను పరామర్శించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండ మండల ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం(స్పర్శ) సంఘం నూతన కార్యవర్గం ఆదివారం ఎన్నికైంది. స్పర్శ మండల శాఖ అధ్యక్షుడిగా పెనకటి శివాజీ, ప్రధాన కార్యదర్శిగా గరగ లక్ష్మీపద్మావతి, కోశాధికారిగా ఎం.శ్రీమన్నారాయణ, సహాయ కార్యదర్శిగా పల్ల లక్ష్మి, ఉపాధ్యక్షుడిగా బి.అప్పలరాజు , డివిజన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా పెనకటి గంగాధరరావులు ఎన్నికయ్యారు.

సాధికార మిత్రలకు శిక్షణ పూర్తి

సీతానగరం, న్యూస్‌టుడే: సాధికార మిత్రలకు అవసరమైన శిక్షణ పూర్తి చేశామని వెలుగు ఏపీఎం పి.బాబురావు తెలిపారు. సీతానగరం స్త్రీశక్తి కార్యాలయంలో సోమవారం ఉదయం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 752 మంది సాధికార మిత్రలకు శిక్షణ ఇచ్చామన్నారు. వీరంతా మంగళవారం నుంచి వారికి అప్పగించిన సర్వే బాధ్యతలను నిర్వహిస్తారన్నారు. కాగా స్వయం సహాయక సంఘాల్లోని మహిళల పిల్లలకు ఇచ్చే ఉపకార వేతనాలపై మంజూరు పత్రాలను జన్మభూమి గ్రామసభల్లో అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.



ముగ్గళ్ల గోదావరిమాత విగ్రహం వద్ద వృథాగాపోతున్న తాగునీరు

తాగునీటి వృథా

సీతానగరం, న్యూస్‌టుడే: సీతానగరం మండలంలోని ముగ్గళ్ల గోదావరి మాత విగ్రహం వద్ద పంచాయతీ కొళాయి ఏర్పాటు చేశారు. కొళాయికు మూత(ట్యాప్) మాత్రం ఏర్పాటు చేయలేకపోయారు. దీంతో ఉదయం నుంచి రాత్రి వరకు నిరంతరంగా తాగునీరు వృథాగా పోతూనే ఉంది. మరోవైపు ముగ్గళ్ల పంచాయతీలో పలు వీధుల్లో తాగునీరు లేకపోవడంతో స్థానికులు పలు అవస్థలు పడుతున్నారు. కాగా అధికారుల నిర్లక్ష్యంతో పంట కాలువలో తాగునీరు వృథాగా కలిసిపోతుంది. ఇకనైనా పంచాయతీ అధికారులు స్పందించి తాగునీటి వృథాను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మార్పీఎస్ నిరసన



చినకొండేపూడి పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

సీతానగరం, న్యూస్‌టుడే: ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించాలనే డిమాండ్‌తో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ప్రారంభించిన నిరాహార దీక్షకు మద్దతుగా అన్ని పంచాయతీ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలను చేపడుతున్నామని సీతానగరం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సనమండ్ర లాజరుబాబు తెలిపారు. చినకొండేపూడి పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం మధ్యాహ్నం ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేసి పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందించారు. బిల్లు ఆమోదం పొందేలా రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని తీసుకుని కేంద్రానికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆందోళనకారులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో చిడిపి బంగారయ్య, చిడిపి స్టాలిన్, పోసిబాబు, చిరంజీవి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి గ్రామసభలకు ఏర్పాట్లు పూర్తి

సీతానగరం, న్యూస్‌టుడే: జన్మభూమి గ్రామసభలను మంగళవారం నుంచి ఏటిపట్టు ప్రాంతమైన సీతానగరం మండలంలో అన్ని గ్రామాల్లో నిర్వహించేలా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీవో దబ్బాడ శ్రీనివాసరావు తెలిపారు. సీతానగరం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ చిట్టూరి శారదతో సమావేశమై జన్మ భూమి గ్రామసభల నిర్వహణపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు బృందాలుగా అధికారులు, ప్రజాప్రతినిధు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఒకేసారి రెండేసి పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహిస్తారన్నారు. కొత్తగా పింఛన్లు, రేషన్‌కార్డులు అందించడంతోపాటు వాటికి సంబంధించిన దరఖాస్తులను కూడా గ్రామసభల్లో స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూకు సంబంధించిన సమస్యలతోపాటు ఇతరత్రా సమస్యలపై అర్జీలను స్వీకరిస్తామని తహసీల్దార్ కనకం చంద్రశేఖరరావు తెలిపారు. కాగా జన్మభూమి గ్రామసభల వివరాలను ఎంపీడీవో స్థానిక విలేకరులకు తెలిపారు. తొలిరోజు పురుషోత్తపట్నం, వంగలపూడి, సింగవరం, చినకొండేపూడి గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు జరుగుతాయన్నారు. 4న నాగంపల్లి, సీతానగరం, రఘుదేవపురం, కూనవరం, 6న ముగ్గళ్ల, ఇనుగంటివారి పేట, మునికూడలి, కాటవరం, 8న జాలిమూడి, ములకల్లంక, మిర్తిపాడు, ఉండేశ్వరపురం, బొబ్బిల్లంక పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

కోరుకొండ: మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం జన్మభూమి- మాఊరు కార్యక్రమం జరుగనుంది. ఉదయం 10 గంటలకు కోటికేశవరం, కణుపూరు, మధ్యాహ్నం 2గంటల నుంచి బొల్లెద్దుపాలెం, గాదరాడలలో గ్రామసభలు జరుగనున్నాయి. తహసీల్దారు, మండల పరిషత్తు అధికారుల పర్యవేక్షణలో గ్రామసభలు నిర్వహించనున్నారు.

కోరుకొండ: జన్మభూమి- మా ఊరు కార్యక్రమాల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు మండల విద్యాశాఖాధికారి టి.కుశలవదొర తెలిపారు. విద్యార్థులు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు ఉపాధ్యాయులు సహాయ సహకారాలు అందించాలని సూచించారు.

దాడి చేశారంటూ ఫిర్యాదు

రాజమహేంద్రవరం నేరవార్తలు: తనపై కొందరు యువకులు దాడి చేశారంటూ ఆల్కాట్ గార్డెన్స్‌కు చెందిన కొత్త సంతోష్ 2టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆదివారం రాత్రి తాను ఆల్కాట్‌గార్డెన్స్ రైలుబజారు వద్ద ఉండగా సాయి, ప్రసాద్, నానాజీ మరికొందరు వచ్చి కర్రతో దాడిచేశారని గాయపడ్డ తాను ప్రభుత్వాసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు ఆసుపత్రి వర్గాలు తమకు సమాచారం అదించినట్లు 2వ పట్టణ పోలీసులు తెలిపారు.



ధ్రువపత్రాలను అందజేస్తున్న ప్రిన్సిపల్ రాజు

సాంకేతికతకు పెద్దపీట

రాజానగరం, న్యూస్‌టుడే : నూతన సంవత్సరంలో అంతర్జాతీయంగా సాంకేతికతకు ఎంతో అనుకూలంగా ఉండనుందని గైట్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.సూర్యనారాయణరాజు అన్నారు. కళాశాలలో సిబ్బంది, విద్యార్థులతో సోమవారం ఆయన నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇటీవల మిషెన్ లెర్నింగ్‌లో అద్భుతమైన పరిశోధనలు జరుగుతున్నాయని డిఫెన్స్, పారిశుద్ధ్యం, సెక్యూరిటీ విభాగాల్లో ప్రస్తుతం వాటి ఉపయోగం మొదలు కాబోతుందని అన్నారు. విద్యార్థులంతా దీనికి అనుగుణంగా తయారు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అమరావతి భవన నిర్మాణాలతో సివిల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు అవకాశాలు మెరుగవుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఇటీవల విశ్వవిద్యాలయ పరీక్షా ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పి.ఆర్.కె.రాజు, ఆయా విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

నూతనోత్సాహం

నియోజకవర్గంలో ఘనంగా వేడుకలు



ఎమ్మెల్యే వెంకటేష్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న చిత్రం

రాజానగరంగ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గ కేంద్రం రాజానగరంలోని తెదేపా కార్యాలయం వద్ద నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా శాసనసభ్యుడు పెందుర్తి వెంకటేష్‌కు శుభాకాంక్షలు తెలియజేయడానికి మూడు మండలాల నుంచి ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తరలివచ్చారు. ఉదయం 7 గంటల నుంచి 12 గంటల వరకు సుమారు 10 వేల మంది ఎమ్మెల్యేను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఆధికారులు ఆయన చేతుల మీదుగా కేకు కోయించారు. ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన వారికి అల్పాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడి పేరు మీద ముద్రించిన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విదార్థులకు అందించేందుకు పలువురు పుస్తకాలు, పెన్నులు తీసుకువచ్చారు. మూడు మండలాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు రాజానగరం చేరుకోవడంతో రహదారులు కిక్కిరిశాయి. తెదేపా కార్యాలయ ఆవరణ కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో అందరికీ విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు.

మండలానికి చెందిన ఓ వికలాంగుడు శాసనసభ్యుడిని కలువడానికి తన మూడు చక్రాల ద్విచక్రవాహనంతో లోపలికి ప్రవేశిస్తున్న సమయంలో అక్కడి పోలీసులు అతడిని లోపలికి అనుమతించలేదు. దీంతో అక్కడే ఉన్న తెదేపా నాయకుడు మింగి లక్ష్మీనారాయణ పలువురు నాయకులు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

రాజానగరం: ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్‌ను రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) నాయకులు సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్టీయూ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలతో విద్యార్థులను మరింత విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. జడ్పీటీసీ సభ్యుడు కొల్లం రత్నం, ఎంపీపీ బచ్చు శ్యామల, ఎంఈవో జె.ఝాన్సీరాణి, తహసీల్దారు జి.ఎ. అనంతలక్ష్మిని ఎస్టీయూ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘ మండల శాఖ నూతన అధ్యక్షుడు ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి వైవీవీ సత్యనారాయణ, ఆర్థిక కార్యదర్శి సామ్యూల్‌సన్, ధర్మరాజు, జిల్లా కౌన్సిలర్లు ఎస్.జె.త్రినాథబాబు, పీవీవీ భీమేశ్వరరావు, ప్రభాకరకుమార్, సుబ్రహ్మణ్యం, వీరబాబు, కామేశ్వరరావు, సానా శ్రీను, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

★ నియోజకవర్గ ఆర్యవైశ్య క్యాలెండర్‌ను ఎమ్మెల్యే పెందుర్తి వేంకటేష్, శీఘాకోళపు శివరామసుబ్రహ్మణ్యం రాజానగరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మూడు మండలాల ఆర్యవైశ్య సంఘం నాయకులు శాసనసభ్యుడికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు గ్రంధి నానబ్బులు, గౌరవ అధ్యక్షుడు కంకటాల సత్యనారాయణ, కార్యదర్శి దుర్గపు నూకరాజు, సముద్రాల రాంబాబు, మద్దుల గిరిబాబు, బోనగిరి వి.వి.గణేష్, రాజమహేంద్రవరం ఏరియా రైస్‌మిల్ అసోసియేషన్ కార్యదర్శి మండవిల్లి వెంకన్నబాబు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ముత్యాలు నాయుడు తదితరులు

రాజానగరంగ్రామీణం: రాజానగరం దివ్య విద్యాసంస్థల నూతన క్యాలెండర్‌ను సోమవారం రాజానగరం తెదేపా కార్యాలయంలో శాసనసభ్యుడు పెందుర్తి వెంకటేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. దివ్య విద్యాసంస్థల ఛైర్మన్ బర్ల సత్యనారాయణ, డైరెక్టర్ బర్ల విజయ్, పాఠశాల, కళాశాల సిబ్బంది ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

★ కోరుకొండ మండల ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం(స్పర్శ) సంఘం నాయకులు సోమవారం రాజానగరంలో ఎమ్మెల్యేను మండల విద్యాశాఖాధికారి కుశలవదొరను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్పర్శ మండల శాఖ అధ్యక్షుడు పెనకటి శివాజీ ప్రధాన కార్యదర్శి గరగ లక్ష్మీ పద్మావతి, జక్కంపూడి సత్యనారాయణ, వెంకటరమణ, అప్పలరాజు, శ్రీమన్నారయణ, రామారావు, శేషు, సుబ్బారావు, దొరబాబు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

కోరుకొండ: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, ఆయా పాఠశాలల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. మండల ప్రైవేటు పాఠశాలల యూనియన్ నాయకులు, కరస్పాండెంట్లు మండల విద్యాశాఖాధికారి టి.కుశలవదొరను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పెనకటి శివాజీ, గరగ లక్ష్మీపద్మావతి, జక్కంపూడి సత్యనారాయణ, శ్రీమన్నారాయణ, అప్పలరాజు, రామారావు, సుబ్బారావు, శేషు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మండల విద్యాశాఖాధికారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సింగారపు వేంకటేశ్వరరావు, సాంబశివరావు, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, సాయిబాబు, నాగబాబాయ్, రాజారావు, శ్రీను తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో, పోలీసుస్టేషన్, సర్కిల్, నార్త్‌జోన్ కార్యాలయంలో, ఇతర కార్యాలయాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. రాజానగరంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలకు ఇక్కడ నుంచి పెద్దఎత్తున తెదేపా నాయకులు, కార్యకర్తలు, ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, కరస్పాండెంట్లు తరలివెళ్లి శాసనసభ్యుడు పెందుర్తి వెంకటేష్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

దివాన్‌చెరువు(రాజానగరం): నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాలతో నిర్వహించుకున్నారు. దివాన్‌చెరువు గ్రామంలో ఈ సందర్భంగా పలు పోటీలు నిర్వహించారు. అధిక సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బెస్ట్ కపుల్ లక్కీడిప్‌లో బెజవాడ దుర్గాప్రసాద్ దంపతులు విజేతలుగా నిలవగా వారికి బహుమతులు అందజేశారు. వివిధ పోటీల్లో విజేతలకు కూడా బహుమతులు అందజేశారు. అనంతరం బి.హరిబాబు కేకును కోసి పంచారు.

రాజానగరంగ్రామీణం: నూతన సంవత్సర వేడుకలను మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. వాట్సాప్ వేదికగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు గ్రీటింగ్ కార్డులను పంపిణీ చేసుకున్నారు. కలవచర్ల మండల పరిషత్తు పాఠశాలలో విద్యార్థులు ప్రత్యేకంగా అలంకించుకుని శుభాకాంక్షలు తెలిపారు.

సీతానగరం: నూతన సంవత్సరం పురస్కరించుకుని సోమవారం ఉదయం నుంచి సీతానగరం మండలంలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద సందడి నెల్కొంది. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఉదయం 8 గంటల నుంచి అందుబాటులో ఉన్న ఎంపీపీ చిట్టూరి శారదను పలు ఉద్యోగ సంఘాలు కలిసి పుష్పగుచ్ఛాలతో అభినందించారు. ఉదయం 10 గంటల సమయంలో ప్రజాప్రతినిధులతోపాటు ఉద్యోగులు శాసనసభ్యుడు పెందుర్తి వెంకటేష్‌ను కలిసేందుకు రాజానగరం వెళ్లారు.

మొక్కలు నాటి నూతన సంవత్సరానికి ఆహ్వానం

రాజానగరంగ్రామీణం: కానవరం గాయత్రి విద్యాసంస్థలలో విద్యార్థులు మొక్కలు నాటి నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సోమవారం ఆ పాఠశాల విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వి.వి.ఎస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలి..

రాజానగరం: కొత్త ఆలోచనలతో విద్యార్థులు ముందుకు సాగాలని నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎం.ముత్యాలు నాయుడు సూచించారు. విశ్వవిద్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగా విశ్వవిద్యాలయ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతిఒక్కరూ అభివృద్ధి వైపు అడుగులు వేయాలన్నారు. వ్యక్తిగత, విశ్వవిద్యాలయ అభివృద్ధి అందరి లక్ష్యం కావాలన్నారు. విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులై ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ టి.అశోక్, ప్రిన్సిపల్స్ కె.సుబ్బారావు, టి.హైమావతి, డీన్‌లు ఆచార్య ఎస్.టేకి, ఎ.మట్టారెడ్డి, వై.శ్రీనివాస రావు, జ్యోతిర్మయి, డిప్యూటీ రిజిస్ట్రార్ ఎస్.లింగారెడ్డి తదితరులు ఉపకులపతికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



కోరుకొండలో మండల విద్యాశాఖాధికారికి శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు

చంద్రన్న బీమా సొమ్ము అందజేత

నరసాపురం(కోరుకొండ): నరసాపురం గ్రామంలో కొయ్యా అచ్చాయమ్మ అనే మహిళ మృతి చెందగా చంద్రన్న బీమా పథకంలో రూ.2 లక్షలు మంజూరైంది. దీనిలో తొలి విడతగా రూ.5వేల నగదును సర్పంచి నొక్కి అప్పారావు, ఎంపీటీసీ సభ్యుడు రాయపాటి సత్యనారాయణ చేతుల మీదుగా మృతురాలి కుటుంబసభ్యులకు సోమవారం అందజేశారు.

సంక్రాంతి కానుకల పంపిణీ

రాజానగరంగ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న చంద్రన్న సంక్రాంతి కానుక సరకులను సోమవారం రాజానగరంలో గ్రామ తెదేపా నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే నరేంద్రపురంలోని రేషన్‌దుకాణంలో చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో రాజానగరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ తోటకూర నాగేశ్వరరావు, దొండపాటి లాజర్, కల్లపల్లి రామకృష్ణ, నెక్కని వీరపండు, నక్కా కొండయ్య, లంకా వెంకటేశ్వరరావు, ఈలా అప్పారావు, గద్దే నారాయణమూర్తి, నక్కిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

రాజమహేంద్రవరం నేరవార్తలు: ద్విచక్రవాహనం ఢీకొన్న ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రగాయాలపాలైన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. వీఎల్‌పురానికి చెందిన ముంగార వెంకట సిద్ధార్థ తన స్నేహితుడు ప్రశాంత్‌తో కలిసి ఆదివారం రాత్రి తిలక్‌రోడ్డులో ద్విచక్రవాహనంపై వెళుతుండగా ఎదురుగా వచ్చిన మరో వాహనం వారిని ఢీకొట్టింది.

హౌసింగ్‌బోర్డు కాలనీలో కోతుల పట్టివేత

లాలాచెరువు(రాజానగరం): లాలాచెరువు హౌసింగ్‌బోర్డు కాలనీలో కోతుల పట్టివేత కార్యక్రమం చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి డి.వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కోతుల వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఫిర్యాదు చేయడంతో కోతులను పట్టే కార్యక్రమం చేపట్టామన్నారు. ఇప్పటి వరకు రెండు దఫాలుగా 160 కోతులను పట్టి మారేడుమిల్లి అటవీప్రాంతంలో వాటిని వదిలివేస్తున్నట్టు తెలిపారు. పంచాయతీలో విచ్ఛలవిడిగా తిరుగుతున్న పందులను కూడా పట్టించే కార్యక్రమం చేపడుతున్నామన్నారు.

కాకినాడ నగరం

చలనచిత్రాలు **తిరుమల** - జుమాంజీ, **వీర్‌కమల్**- 2 కంట్రీస్, **ఆనంద్**- 2 కంట్రీస్, **అంజని** - ప్రాజెక్ట్ జెడ్, **సంగీత్**- ఒక్కక్షణం, **గీత్**- జుమాంజీ(మార్నింగ్ షో, మ్యాట్నీ), టైగర్ జిందా హై(ఫస్ట్ షో, సెకండ్ షో), **దేవీస్క్రీన్ I**- ఎంసీఏ, **దేవీస్క్రీన్ 2**- ఒక్కక్షణం, **దేవీస్క్రీన్ 3**- 2 కంట్రీస్, **శ్రీప్రియ**- ఎంసీఏ, **పద్మప్రియ** - హలో, **సిఅండ్‌సి I**- ఎంసీఏ, **సిఅండ్‌సి 2**- హలో, **లక్ష్మి** - ఒక్కక్షణం, **సత్యగౌరి** - గృహం.

నిన్నటి మార్కెట్ ధరలు (కిలో Iకి ధర రూ.లలో)

టమోటా 8, వంకాయలు 28, బెండకాయలు 34, బీరకాయలు 38, దొండకాయలు 26, కాకరకాయలు 24, పచ్చిమిర్చి 26, 24, క్యాబేజీ 20, క్యారెట్ 56, కాలీఫ్లవర్ 10, 15, బీట్‌రూట్ 42, చిక్కుడు 24, గోరుచిక్కుడు 24, దోసకాయ 24, ఆనపకాయ 16, 20, ఉల్లి 42, బంగాళదుంపలు 15, అల్లం 48.



శ్రీకృష్ణ లీలామృతం నృత్య రూపకం

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: స్థానిక ఎన్ఎఫ్‌సీఎల్ రోడ్డులోని సత్కళావాహిని 47వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన నృత్య కార్యక్రమాలు సోమవారం సాయంత్రం ప్రేక్షకులను కట్టిపడేశాయి. జగన్నాథపురంలోని బేతా వెంకట్రావు శాస్త్రీయ కూచిపూడి నృత్య ప్రదర్శన ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అలరించింది. నాట్యాచార్య బేతా సత్యనారాయణ వద్ద కూచిపూడి నృత్య శిక్షణ పొందుతున్న సుమారు 70 మంది విద్యార్థులు శ్రీకృష్ణ లీలామృతం రూపకాన్ని ప్రదర్శించారు. అనంతరం చిన్నారులను సత్కళావాహిని వ్యవస్థాపక కార్యదర్శి ఇ.వి.కృష్ణమాచార్యులు, కుంజితాలక్ష్మి తదితరులు అభినందించారు.

ఆర్ఎస్ఎస్ ప్రముఖుల సంతాపం

గాంధీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జ్యేష్ఠ కార్యకర్త నముడూరి వీరవెంకట సత్యనారాయణమూర్తి సోమవారం ఆయన స్వగృహంలో మరణించారు. సత్యనారాయణ ఆర్ఎస్ఎస్‌లో పలు విభాగాల్లో బాధ్యతలు నిర్వర్తించారు. సహకార శాఖలో సబ్‌రిజిస్ట్రారుగా పనిచేశారు. సంస్కార భారతి రాష్ట్ర అధ్యక్షుడిగా సేవలందించారు. నాటక రంగంలో అనేక పురస్కారాలు పొందారు. ఆయన మృతికి ఆర్ఎస్ఎస్ ప్రముఖులు, కార్యకర్తలు సంతాపాన్ని తెలిపారు. పార్థివ దేహాన్ని ఆయన కోరిక మేరకు రంగరాయ వైద్య కళాశాలకు, నేత్రాలను బాదం బాలకృష్ణ ఐబ్యాంకుకు అందజేశారు.

జూదరుల అరెస్టు

కాకినాడ క్రైం: పేకాట శిబిరాలపై సోమవారం తెల్లవారుజామున దాడి చేసి 16 మందిని అదుపులోకి తీసుకున్నట్లు మూడో పట్టణ సీఐ వి.దుర్గారావు తెలిపారు. ఆ వివరాల మేరకు.. పల్లంరాజునగర్‌లోని నిర్మానుష్య ప్రదేశంలో ఆరుగురు సభ్యుల బృందం జూదం ఆడుతూ పట్టుబడింది. వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు రూ.90 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. రాగంపేటలో మరో శిబిరంపై దాడి చేసి మరో 10 మందిని అదుపులోకి తీసుకుని రూ. 27 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు సీఐ తెలిపారు.

ఆర్టీసీ రిజర్వేషన్ వివరాలు



సాంబమూర్తినగర్: జిల్లా మీదుగా బెంగళూరు, హైదరాబాద్‌కు వెళ్లే బస్సుల్లో రిజర్వేషన్ చేసుకోవడానికి సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆర్టీసీ కాకినాడ డిపో మేనేజర్ పి.భాస్కర్‌రావు తెలిపారు. ప్రయాణికులు ఆన్‌లైన్, అడ్వాన్స్ బుకింగ్, సంబంధిత రిజర్వేషన్ కౌంటర్లలో టికెట్లు తీసుకోవచ్చని సూచించారు.

రూటు	2వ తేదీ	3వ తేదీ	4వ తేదీ	5వ తేదీ
బెంగళూరు ఏసీ	03	54	78	79
హైదరాబాద్ ఏసీ	66	65	80	79
హైదరాబాద్‌నాన్‌ఏసీ	148	188	200	208

కొత్త సంవత్సరం వేళ... ఆనంద హేల

అంబరాన్నంటిన వేడుకలు



పోలీసు శాఖ అధికారుల సమక్షంలో కేకును కోస్తున్న ఎమ్మెల్యే వనమాడి

కాకినాడ నగరం: నగరంలోని రాజకీయ నేతల ఇంట సోమవారం నూతన సంవత్సర వేడుకల సందడి నెలకొంది. నగర ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ఇంట సోమవారం నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. మేయర్ సుంకర పావని, నగర తెదేపా అధ్యక్షుడు సుంకర తిరుమలకుమార్, ఆర్డీవో రఘుబాబు, అర్బన్ తహసీల్దార్ బాలసుబ్రహ్మణ్యం తదితరులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాకినాడ డివిజన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో డీఎస్పీ వర్మ, సీఐలు దుర్గారావు, ఉమర్, కృష్ణచైతన్య తదితరులు ఎమ్మెల్యేను కలిసి కేకును కోయించారు. ఎన్జీవో సంఘ నాయకులు బూరిగ ఆశీర్వాదం, పసుపులేటి శ్రీనివాస్, జీజీహెచ్ పర్యవేక్షకుడు రాఘవేంద్రరావు, ఆదిత్య విద్యాసంస్థల ప్రతినిధులు దీపక్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ కాళా సత్తిబాబు పాల్గొన్నారు.

✤ నగర మేయర్ సుంకర పావని ఇంట సోమవారం నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. నగరానికి చెందిన పలువురు కార్పొరేటర్లు, అధికారులు, నాయకులు మేయర్ ఇంటికెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నగర తెదేపా అధ్యక్షుడు సుంకర తిరుమలకుమార్‌కు శుభాకాంక్షలు చెప్పారు. కమిషనర్ శివపార్వతి, అదనపు కమిషనర్ శ్రీనివాసరావు, ఉప కమిషనర్ రమేష్‌కుమార్, ఎస్ఈ విజయ్‌కుమార్, మేనేజర్ కర్రి సత్యనారాయణ తదితరులు మేయర్‌ను కలిశారు. కార్పొరేటర్లు గుత్తుల అచ్చియమ్మ, పలివెల త్రిమూర్తు, జేడీ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

✤ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఉద్యోగుల సమక్షంలో డీఈవో ఎస్.అబ్రహం కేకును కోశారు. పీఈటీల సంఘం తరపున లంక జార్జి, సింహాద్రి, వి.రవిరాజ్, రవిసుందర్‌కౌర్ తదితరులు హాజరయ్యారు. ఎస్టీఎఫ్ తరపున సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఏపీటీఎఫ్ తరపున వై.వెంకట్రాజు, పీఆర్టీయూ తరపున పి.ఎన్.వి.వి.సత్యనారాయణ, ప్రదీప్‌కుమార్, భాషాపండితుల తరపున పళ్లంరాజు, శరత్ తదితరులు డీఈవోను కలిసి శుభాకాంక్షలు చెప్పారు.



మేయర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు



జేఎన్‌టీయూకే వీసీ కుమార్‌కు...

కాకినాడ కలెక్టరేట్: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పంతం నానాజీకి స్థానిక గొడారిగుంటలోని ఆయన నివాసం వద్ద కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే, వైకాపా నగర కోఆర్డినేటర్ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి నివాసం వద్ద సందడి వాతావరణం నెలకొంది. పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి ముత్తా గోపాలకృష్ణ, వైకాపా నగర అధ్యక్షుడు కంపర రమేశ్ తదితరుల ఇళ్ల వద్ద కేకులను కోసి సంబరాలు చేసుకున్నారు. స్థానిక ఏపీఎన్జీవో భవన్‌లో ఆ సంఘ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఏపీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బూరిగ ఆశీర్వాదం కేకును కోసి ఉద్యోగులకు పంచారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ఎండీ జియావుద్దీన్, సహాయ కార్యదర్శి సరెళ్ల చంద్రరావు, కోశాధికారి మత్సా వర్మ, కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జగన్నాథపురం: స్థానిక జగన్నాథపురంలోని ఎఫెక్స్ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఫాదర్ జ్ఞానసుధీర్, స్కూల్ డైరెక్టర్ ఎం.ఎ.బేగ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

భానుగుడిసెంటర్: స్థానిక సాధన పబ్లిక్ స్కూల్లో కరస్పాండెంట్ ఎస్.వి.మాధవరావు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గాంధీనగర్: కాకినాడ జేఎన్‌టీయూ నాక్ గుర్తింపు పొందడంతోపాటు ఎన్నో కీర్తి పతాకాలు సాధించిందని వర్సిటీ ఉపకులపతి వి.ఎస్.ఎస్.కుమార్ అన్నారు. నూతన సంవత్సర వేడుకలను ఉపకులపతి నివాస ప్రాంగణంలో సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా రిజిస్ట్రార్ వి.వి.సుబ్బారావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. రెక్టార్ కె.పుర్ణానందం, ఓఎస్‌డీ కె.వి.రమణ, ఆర్‌డీ డైరెక్టర్, పీఆర్వో సాయిబాబు, యూసీఈకే ప్రిన్సిపల్ జి.వి.ఆర్.ప్రసాదరాజు విచ్చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి 2018 డైరీ, క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. విదేశీ విశ్వ విద్యాలయాలతో అనుసంధానమై నూతన విద్యా విధానానికి నాంది పలికిందన్నారు.

సమస్యల పరిష్కారంలో ముందుండాలి

ప్రజా సమస్యల పరిష్కారంలో భాజపా నాయకులు ముందుండాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు యెనిమిరెడ్డి మాలకొండయ్య అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం మాలకొండయ్యకు పలువురు పార్టీ నాయకులు, నగర పాలక సంస్థ కార్పొరేటర్లు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు నల్లబిల్లి సుజాత, సాలిగ్రామ లక్ష్మీ ప్రసన్న, గోడి సత్యవతి, నాయకులు సాయిబాబా, భీమసేన, దిలిప్‌కుమార్ సదనాని, గౌతు చిన్నా తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ క్రైం: కాకినాడలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ విశాల్‌గున్ని ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు ఆయన మొక్కలను కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

✤ స్థానిక జీజీహెచ్ పర్యవేక్షణాధికారి డా.ఎం.రాఘవేంద్రరావును కార్యనిర్వాహక ఉద్యోగుల బృందం ఏపీఎన్జీవో నగర కార్యదర్శి మూర్తిబాబు ఆధ్వర్యంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది..



ఏపీఎన్జీవో భవన్‌లో వేడుకలు



డీఈవోకు శుభాకాంక్షలు చెబుతున్న పీఈటీల సంఘం నాయకులు



మాలకొండయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్లు

6 నుంచి త్యాగరాజ ఆరాధన మహోత్సవాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: నాదసుధ, సద్గురు సంగీత విద్యాలయం, అభ్యుదయ ఫౌండేషన్, అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీత్యాగరాజ ఆరాధన మహోత్సవాలను ఈనెల 6వ తేదీ నుంచి నిర్వహించనున్నారు. భానుగుడి సెంటర్ రిజర్వు పోలీస్‌లైన్ కోదండ రామాలయం ప్రాంగణంలోని త్యాగరాజ స్వామి విగ్రహం వద్ద ఈ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకురాలు పెద్దాడ సూర్యకుమారి తెలిపారు. ఆ రోజు ఉదయం 7.30 గంటలకు సద్గురు త్యాగరాజస్వామి కీర్తనలతో అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణం వద్ద ఊరేగింపు జరుగుతుందన్నారు. అనంతరం ఏకాదశ ద్రవ్యాభిషేకం, సహస్ర నామార్చన, నీరాజన సేవలు ఉంటాయన్నారు. నగరంలోని సంగీత కళాకారులు, విద్యార్థులచే పంచరత్న సేవ జరుగుతుందన్నారు.

సొసైటీ కార్యదర్శిగా దుర్గ

కాకినాడ క్రైం: జిల్లా ఎంప్లాయీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ కార్యదర్శిగా ఎన్.వి.ఎస్.దుర్గ ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా ఎన్నికైన 10 మంది అభ్యర్థులలో 8 మంది మద్దతు దుర్గకు లభించింది. ఆమె ఎన్నికను ఎన్నికల కమిటీ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ దామోదర్, పోలీస్ ఐక్య సంఘం నాయకులు ఎన్నికైన కార్యదర్శితో పాటు సభ్యులను అభినందించారు.

కాకినాడ నగరం

భాగవత ప్రవచనాలు ప్రారంభం


ప్రవచిస్తున్న నరసింహాచార్యులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: స్థానిక జగన్నాథపురం విష్ణాలయంలో వారం రోజుల పాటు ప్రతిరోజూ సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు పండిత సులేభావి నరసింహాచార్యులుచే భాగవతంపై జరిగే ప్రవచనాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన ప్రతిఒక్కరికి అవసరమన్నారు. అదే మానవుడికి దిక్సూచిగా పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ బడే గోవిందరావు జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నరసింహాచార్యులు మాట్లాడుతూ భాగవత గ్రంథంలో 18 వేల శ్లోకాలు ఉన్నాయని, వాటిని తెలుసుకోవడం మన కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మధ్వసభ అధ్యక్షుడు రాచూరి రాఘవేంద్రస్వామి, కార్యదర్శి శేషగిరిరావు, మధ్వేష్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రైల్వే సమాచారం

భానుగుడి సెంటర్: కాకినాడ పోర్టు, టౌన్ రైల్వే స్టేషన్ల నుంచి వివిధ ప్రాంతాలకు ప్రతి రోజూ రైళ్లు బయలుదేరుతున్నాయి. టౌన్ స్టేషన్ నుంచి బయలుదేరే రైళ్ల వివరాలిలావున్నాయి.

నెంబరు	పేరు	వెళ్లే ప్రాంతం	రోజులు	సమయం
17204	ఎక్స్‌ప్రెస్	భావ్‌నగర్	గురు	04.00
57255	పాసింజర్	విశాఖపట్నం	ప్రతి రోజు	04.40
57232	పాసింజర్	విజయవాడ	ప్రతి రోజు	04.55
17206	ఎక్స్‌ప్రెస్	సాయినగర్ షిర్డీ	సోమ, బుధ, శని	06.15
57458	పాసింజర్	తిరుపతి	ప్రతి రోజు	07.10
17221	ఎక్స్‌ప్రెస్	ముంబయి	బుధ, శని	08.55
17644	సర్కార్	చెన్నై(చెంగల్‌పేట)	ప్రతి రోజు	14.33
17210	శేషాద్రి	బెంగళూరు సిటీ	ప్రతి రోజు	17.35
12775	కోకనాడ	సికింద్రాబాద్(ఏసీ)	ఆది, మంగళ, గురు	20.10
12737	గౌతమి	సికింద్రాబాద్	ప్రతి రోజు	20.33
77271	పాసింజర్	కోటిపల్లి	మంగళవారం లేదు	9.30

✤ వివిధ ప్రాంతాల నుంచి కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్‌కు చేరుకునే రైళ్ల వివరాలు:

నెంబరు	పేరు	వెళ్లే ప్రాంతం	రోజులు	సమయం
17209	శేషాద్రి	బెంగళూరు సిటీ	ప్రతి రోజు	06.45
12738	గౌతమి	సికింద్రాబాద్	ప్రతి రోజు	06.50
12776	కోకనాడ	సికింద్రాబాద్(ఏసీ)	సోమ, బుధ, శుక్ర	07.20
17643	సర్కార్	చెన్నై ఎగ్మోర్	ప్రతి రోజు	09.40
17222	ఎక్స్‌ప్రెస్	ముంబయి	గురు, ఆది	12.42
17205	ఎక్స్‌ప్రెస్	సాయినగర్ షిర్డీ	మంగళ, గురు, ఆది	19.20
57457	పాసింజర్	తిరుపతి	ప్రతి రోజు	19.55
17203	ఎక్స్‌ప్రెస్	భావ్‌నగర్	శని	21.00
57256	పాసింజర్	విశాఖపట్నం	ప్రతి రోజు	21.15
57231	పాసింజర్	విజయవాడ	ప్రతి రోజు	22.18
77277	పాసింజర్	కోటిపల్లి	మంగళవారం లేదు	14.00

అంతటా ఆధ్యాత్మిక శోభ


వరాహ అవతారంలో స్వామివారు

గాంధీనగర్, న్యూస్‌టుడే: స్థానిక దేవాలయం వీధిలోని ప్రసిద్ధి చెందిన వేణుగోపాలస్వామి ఆలయంలో దశావతార అలంకార మహోత్సవాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం స్వామివారిని వరాహ అవతారంలో అలంకరించారు. ఆలయ అర్చకుడు పొందూరు రామకృష్ణామాచార్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీకృష్ణ పరమాత్మను వరాహ అవతారంలో రజిత కవచాలతో అలంకరించారు. స్వామి వారి రజిత అవతారాన్ని సమర్పించిన దాత బంగారు సుబ్బారావు, లక్ష్మీకాంతమ్మ కుటుంబ సభ్యులు పూజల్లో పాల్గొన్నారు. ఉదయం సత్కళావాహిని వారిచే శ్రీకృష్ణ గానామృతాన్ని ఇ.వి. కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో మహిళలచే కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అడబాల శ్రీనివాస్, ఛైర్మన్ యక్కల ప్రసాదరావు, కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆలయాలు కిటకిట

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని నగరంలోని ఆలయాలు భక్తజనంతో కిటకిటలాడాయి. భానుగుడి సెంటర్‌లోని సూర్యదేవాలయంలో స్వామికి అభిషేకాలు చేశారు.

సాంబమూర్తినగర్: కాకినాడ నగర వాసులు నూతన సంవత్సర వేడుకలను సోమవారం నిర్వహించుకున్నారు. కొత్త ఏడాది, ధనుర్మాసం సందర్భంగా ఆలయాలు కిక్కిరిసిపోయాయి. స్థానిక వెంకట్‌నగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.


ఆలయం వద్ద కోలాటం నిర్వహిస్తున్న మహిళలు


వెంకట్‌నగర్‌లోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో భక్తుల రద్దీ

సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: సమాజానికి ఉపాధ్యాయులు మార్గదర్శకులని జిల్లా పరిషత్తు ఛైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్తు కార్యాలయంలో సోమవారం పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం కాలమానిని (క్యాలెండర్) ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఉన్న గౌరవం సమాజంలో ఎవరికీ ఉండదన్నారు. సాధారణ పంచాయతీ సభ్యుడి నుంచి రాష్ట్రపతి స్థాయి పదవిలో ఉన్న వ్యక్తులకు గురువులే మార్గదర్శకులన్నారు. సంఘాల పరంగా తమ సమస్యల కోసం పోరాడటంలో తప్పులేదని, అదే సమయంలో విద్యాప్రమాణాల పెంపునకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ సంఘ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చింతాడ ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జడ్పీ ఛైర్మన్ నవీన్‌కుమార్

చెత్త పోదు... సమస్య తీరదు


పర్లోపేటలో పేరుకుపోయిన చెత్త

స్థానిక 11వ డివిజన్ పర్లోపేట వద్ద చెత్త డబ్బా నిండిపోయింది. రోడ్డుపైకి చెత్త వస్తోంది. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. రోజుల తరబడి అలానే ఉంటోంది. దీని పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో పిల్లలు ఆటలాడుకుంటున్నారు. ఈ పరిస్థితులతో రోగాలు ప్రబలే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. ఇదిలాఉంటే దోమలు బెడద ఎక్కువైందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికప్పుడు చెత్తను తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

రోడ్డు మధ్యలో ప్రమాదం

కాకినాడలోని పాత డెయిరీఫాం రోడ్డులో ప్రమాదం పొంచి ఉంది. కొన్ని రోజుల కిందట పైపులైను మరమ్మతుల నిమిత్తం రోడ్డు మధ్యలో నగరపాలక సంస్థ వారు గొయ్యి తవ్వారు. దీనిని తిరిగి సక్రమంగా పూడ్చకపోవడంతో ఎత్తుగా మారింది. ఇక్కడికి వచ్చే వరకు తెలియకపోవడంతో వాహనదారులు తికమక పడుతున్నారు. ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారు. ప్రమాద హెచ్చరిక తెలిసేలా కొందరు ఇక్కడ కర్రలను పెట్టారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను చక్కదిద్దాల్సిన అవసరం ఉంది.

- ఫొటోలు: ఈనాడు, కాకినాడ


డెయిరీఫాం వద్ద రోడ్డుపై ఇలా...

సేవతోనే సమాజ రుణం తీర్చుకోవాలి

వాసవీ క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు ప్రకాష్



ప్రమాణ స్వీకారం చేస్తున్న వాసవీక్లబ్ అధ్యక్షుడు పేకేటి సతీష్

తాళ్లరేవు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ సమాజానికి అందించే సేవే ఎంతో గొప్పదని సేవకు అంతం లేదని వాసవీ క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు చెక్కా ప్రకాష్ అన్నారు. తాళ్లరేవు ఆర్య వైశ్య సంఘ భవనంలో తాళ్లరేవు వాసవీ క్లబ్ కపుల్స్ విస్తృత సమావేశం సామా భగవాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వాసవీ క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు చెక్కా ప్రకాష్ హాజరై మాట్లాడారు. దేశవ్యాప్తంగా వాసవీ క్లబ్ ద్వారా పేద విద్యార్థులను విద్యాపరమైన ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని, పేదలకు ఆర్థిక సహకారంతో పాటుగా మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తున్నామన్నారు. వ్యాపార రంగంలో అభివృద్ధి చెందడంతో పాటు సేవ మార్గం వైపు యువత అడుగులు వేయాలన్నారు. సమాజానికి అందించిన సేవే జీవితంలో తీపి గుర్తులుగా ఉంటాయన్నారు. అనంతరం వాసవీ క్లబ్ అంతర్జాతీయ డైరెక్టర్ కె.వి.ఎన్.శ్రీకాంత్ పర్యవేక్షణలో తాళ్లరేవు వాసవీ క్లబ్ కపుల్స్ నూతన కార్యవర్గం అధ్యక్షుడు పేకేటి సతీష్, కార్యదర్శి గోకవరపు సరిత, కోశాధికారి జల్లు శ్రీనివాస్‌లు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. వాసవీ క్లబ్ యూత్ క్లబ్‌కు కంచర్ల వేంకటేశ్వరరావు(చిన్న), కార్యదర్శి మద్దుల మణికంఠ, కోశాధికారి మండ సందీప్, క్లబ్ డి.జీ. హెడ్ మిన్‌గా గుండు శ్రీనివాసరావులు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ ప్రతినిధులు నున్న దత్తు, కూర్మదాసు మణికంఠ, అత్తులూరి శ్రీనివాసరావు, వరదా శేషు, అద్దేపల్లి సతీష్, అద్దేపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మంగళవారం గోంగూర దానంచేస్తే ఆర్థిక విషయాలు అనుకూలిస్తాయా?, వాస్తుదోషాలు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: అమ్మో! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'బెండకాయ కొబ్బరి వేపుడు', మీ చేతి వంట 'మలైకోఫ్తా కర్రీ', 'ఆలూకార్న్ సూప్', జస్ట్ ఎ మినిట్ 'గుమ్మడి పరోటా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు(విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్) 06-30: తేనె మనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: పైపై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 పిట్టగోడ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
09:30 మహాతల్లి
09:45 ఫ్రూట్స్
10:00 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్ 1 (ఉ.6:00, రా.11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: వండర్ వెజిటబుల్స్ (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: మహిళల్లో గుండె జబ్బులా? ఎలా అడ్డుకుందాం? (ఉ.9:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (మ.2:00, రా.7:00)
- ★ అంతరంగం: కొత్త సంవత్సరంలో తీసుకునే సంకల్పాలను..మీరు మధ్యలోనే వదిలేయకుండా ఉండాలంటే ఏంచేయాలి? (ఉ.10:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. నూతన సంవత్సరం - ఆరోగ్య సంకల్పాలు, 2. పూర్ణాయుషుకు పోషకాహారం, 3. లాలాజలం..ఓ దివ్యౌషధం (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవి: గుండె ఆరోగ్యం (ఉ.11:00)
- ★ డా. ఈటీవి: చర్మ సంరక్షణ (ఉ.11:15)
- ★ డా. ఈటీవి: మధుమేహం (మ.3:30, రా.7:30)
- ★ డా. ఈటీవి: ENT (మ.3:45, రా.7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగపెళ్ళి (శోభన్‌బాబు, విజయశాంతి) 10-00: మార్నింగ్ షో: బాలమిత్రుల కథ (మాస్టర్‌దేవానంద్, మాస్టర్ సురేంద్ర) మధ్యాహ్నం: 1-00: మాటీ్న: ఘటోత్కచుడు (ఆలీ, రోజా) సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: హృదయం (మురళి, హీరా) రాత్రి: 7-00: ఫస్ట్‌షో: బాగ్దాద్ గజదొంగ (ఎన్టీఆర్, జయలలిత) 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - చోలే ఆలూ ఔర్ గోబీ కా టిక్కీ ఛాట్, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - కర్డ్ అండ్ ఓట్స్ సెరియల్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - స్పినాచ్ ఎగ్ పొంగణాలు, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - మటన్ దమ్ బిర్యానీ & కార్జం వేపుడు, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - అరవి కబాబ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - గుమ్మడికాయ హల్వా, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - గుమ్మడికాయ గింజలతో సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - పార్సీ ఫ్రైడ్ చికెన్ & చికెన్ కర్రీ విత్ పొటాటోస్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఇండియన్ కేక్, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - స్టఫ్‌డ్ ఎగ్ విత్ చికెన్ & చాక్లెట్ ఎక్లైర్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మర్చీ మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - ఉల్లి పునుగులు, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - మ్యాంగో స్క్వాష్ & క్లాసీ రంచ్ డ్రెస్సింగ్, మ.3.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰ , 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థ యాత్ర: శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం, మధురవాడ, విశాఖపట్నం, 5-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థ యాత్ర: శ్రీ గోదారంగనాథస్వామి ఆలయం, ఎదులాబాద్, మేడ్చల్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ఈటీవీ న్యూస్, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 02-01-2018

SVBC: **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అష్టాదళ పాదపద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - ఆంజనేయ స్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారికల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ +ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:**12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ (రిపీట్), **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు - భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - గుహ్య అగస్త్యేశ్వరస్వామి ఆలయం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాలకృష్ణమాచార్యులు.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీ లలితాసహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీ కనకధారస్తోత్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 ఆరుద్ర దర్శనం (లైవ్), 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీ కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్ చాలీసా, 06-00 శ్రీ లలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తి విశేషాలు, 07-30 అమృత కలశం 08-00 ఆరుద్ర దర్శన మహోత్సవం 08-30 శ్రీమద్భగవద్గీత, 09-00 దుర్గాసప్తశతి 09-30 మహా భారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తి విశేషాలు, 11-00 గోదామృతం.

జీ తెలుగు: **ఉదయం:** 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: చందమామ, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 డ్రామా జూనియర్స్ రిపీట్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్).

Star maa: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: పోకిరి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లి కూతురు, 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: లీడర్, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 స్టార్ మా పరివార్ అవార్డ్స్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: నేనున్నాను, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 షిరిడి సాయి, 03-00 సినిమా: శంభో శివ శంభో, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక, 10-30 సినిమా: మిస్టర్ పర్‌ఫెక్ట్.

HBO: ఉదయం: 06-00 స్నిచ్, 07-54 రాక్ ఆఫ్ ఏజెస్, 09-53 టీనేజ్ మ్యుటెంట్ నింజా టర్‌టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-52 300: రైజ్ ఆఫ్ యాన్ అంపైర్, మధ్యాహ్నం: 01-24 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్.

మాగాణి మినుము, పెసరలో యాజమాన్యం



వరి మాగాణుల్లో అపరాలను సార్వా, దాళ్వా వరి తర్వాత సాగు చేస్తారు. మాగాణి మినుము, పెసర సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని కృష్ణా జిల్లా ఘంటసాల వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ జె.పద్మావతి, డాక్టర్ కె.నాగేంద్రరావు, డాక్టర్ కె.శ్రీనివాసరావు, బి.హరిరామ్‌కుమార్ తెలిపారు. వరి మాగాణుల్లో పెసర కంటే మినుమును ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. ఈ పద్ధతిలో వరి కోయడానికి రెండు, మూడు రోజుల ముందు మినుము లేదా పెసర విత్తనాన్ని వెదజల్లుతారు. ఈ విధంగా చల్లిన విత్తనం మొలిచి వరికోసిన తర్వాత భూమిలో మిగిలిన తేమను, భూసారాన్ని వినియోగించుకుని పంట చేతికి వస్తుంది. ఈ సాగులో దుక్కి తయారీ, ఎరువులు వేయడం, కలుపు తీయడం ఉండదు. వరి మాగాణులకు అనువైన మినుము, పెసర రకాలను ఎంచుకోవడం, ఈ పంటలకు సూచించిన సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చు.

విత్తన మోతాదు: మాగాణి మినుములో ఎకరానికి 16-18 కిలోలు, పెసరలో ఎకరానికి 18-12 కిలోల విత్తనాన్ని ఒక చదరపు మీటరుకు సుమారుగా 35 మొక్కలు ఉండే విధంగా వెదజల్లితే మంచి దిగుబడులు సాధించవచ్చు. కనుక సిఫార్సుకు మించకుండా విత్తనం చల్లడం, పొలంలో సరైన సాంద్రతలో మొక్కలు ఉండటట్లు చల్లితే మంచి ఫలితాలు వస్తాయి. వరి పొలంలో నుంచి నీరు తీసిన తర్వాత రోజు విత్తనం చల్లి, వరి పైరును రెండురోజుల తర్వాత కోయాలి. అలాగాక విత్తనం చల్లినవెంటనే వరికోసిన పొలాల్లో పంట చివరిదశలో బెట్టకు గురయ్యే ప్రమాదం ఉంది.

విత్తనశుద్ధి: కిలో విత్తనానికి మాంకోజబ్ లేదా కార్బండజమ్ 2.5 గ్రాములు + ఇమిడాక్లోప్రిడ్ 5 మి.లీ. పైరు విత్తడానికి 24 నుంచి 48 గంటల ముందు పట్టించి ఆరబెట్టి విత్తడం ద్వారా.. తొలిదశల్లో వచ్చే తెగుళ్లు, రసంపీల్చే పురుగులను నివారించవచ్చు. రైజోబియం కల్చరు 20 గ్రాములు కిలో విత్తనానికి విత్తే గంట ముందు పట్టించి విత్తితే.. నత్రజని స్థిరీకరణ బాగా జరిగి, అధిక దిగుబడి వస్తుంది.

–న్యూస్‌టుడే, ఘంటసాల (కృష్ణాజిల్లా)

కొబ్బరిలో కొమ్ముపురుగు

అన్ని ప్రాంతాల్లో కొబ్బరిని కొమ్ము పురుగు ఆశించి నష్టం చేస్తోంది. దీని నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యానశాఖ అధికారి కోటేశ్వరరావు తెలిపారు.



కొమ్ముపురుగు



పురుగు కత్తిరించిన ఆకులు

లక్షణాలు: విప్పారిన ముదురు ఆకులపై 'వి' ఆకారంలో కత్తిరించినట్లు ఉంటుంది.

★ కొబ్బరి చెట్టు మొవ్వులో పురుగు తొలిచిన రంధ్రం, పురుగు వదిలిన పిప్పి ఉంటుంది. కొమ్ము పురుగు కొబ్బరి లేత మొవ్వ భాగాన్ని తొలవటం వల్ల విప్పారని లేత ఆకులు నష్టపోయి కొబ్బరి దిగుబడులు తగ్గుతాయి. చిన్న మొక్కలను ఈ పురుగు ఆశిస్తే మొవ్వు కుళ్లిపోయే ప్రమాదం ఉంది.

★ ఈ పురుగు ప్రత్యక్షంగా చేసే నష్టమే కాకుండా ఒక చెట్టు నుంచి మరొక చెట్టుకు తిరుగుతున్నప్పుడు మొవ్వుకుళ్లు తెగులును కూడా వ్యాప్తి చేస్తుంది. కొమ్ము పురుగు నష్టపరిచిన మొవ్వు భాగం నుంచి వచ్చే పులిసిన వాసనకు కొబ్బరిలో కాండం తొలిచే ఎర్రముక్కు పురుగు ఆశించే ప్రమాదం ఉంది.

నివారణ చర్యలు: కొబ్బరి తోటల్లో పడిపోయినచెట్లను తొలగించి మొదలు (భూమిలో ఉన్నభాగం) తవ్వించి తగులబెట్టాలి. తోటలో పశువుల ఎరువు కుప్పలు ఉంచరాదు. దగ్గరలోని పశువుల ఎరువుల కుప్పలను మూడు నెలలకొకసారి తిరగేస్తూ కార్బరిల్(50 శాతం) 3 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. మూడు నెలలకొకసారి కొబ్బరి చెట్ల మొవ్వు ఆకుల వలయాలలో వేపపిండి లేదా వేప గింజల పొడి 100 గ్రాములను 150 గ్రాముల ఇసుకలో కలిపి వేయాలి.

– న్యూస్‌టుడే, చిత్తూరు (వ్యవసాయం)

దాడిచేసి బంగారు గొలుసు చోరీ చేశారంటూ ఫిర్యాదు

రాజమహేంద్రవరం నేరవార్తలు: తనపై దాడిచేసి మెడలోని బంగారు గొలుసు చోరీ చేశారంటూ రాజమహేంద్రవరం ఆల్కాట్‌గార్డెన్స్ వినాయకగుడి వీధికి చెందిన ఎం.సాయికుమార్ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఇంటి వద్ద కేకు కోస్తుండగా కె.సాయి, సతీష్, పాలరాజు, దేవ అనే యువకులు ద్విచక్రవాహనాలపై వచ్చి తనపై దాడిచేసి పరారయ్యారని, మెడలోని బంగారు గొలుసు చోరీ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గాయపడ్డ తాను ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఆసుపత్రి వర్గాలు తమకు సమాచారం అందించినట్లు 2వ పట్టణ పోలీసులు తెలిపారు.

చర్చికి వెళ్లిన సమయంలో ఇంట్లో చోరీ

నూతన సవవత్సర వేడుకల్లో భాగంగా ప్రార్థనచేసేందుకు చర్చికి వెళ్లిన సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తన ఇంట్లో చోరీ చేశారని దివాన్‌చెరువుకు చెందిన కొవ్వాడ చంద్రరావు బొమ్మూరు పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశాడు. ఆదివారం రాత్రి 10 గంటలకు తాను చర్చికి వెళ్లి అర్ధరాత్రి 1 గంటకు వచ్చి చూడగా ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయని బీరువాలోని నాలుగు కాసుల బంగారు వస్తువులు చోరీకి గురయ్యాయని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ప్రజల చెంతకు పాలన

(మొదటి పేజీ తరువాయి) యంత్రాంగం సన్నద్ధమైంది. మంగళవారం నుంచి జిల్లాలోని అన్ని పంచాయతీలు, పట్టణాలు, నగరాలు, నగర పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను సైతం ఏర్పాటు చేస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ, సామాజిక, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు, అధికారులు వివరించడంతో పాటు ప్రజల నుంచి విజ్ఞాపనలు స్వీకరిస్తారు. దీని కోసం మండల స్థాయి కమిటీలను నియమించారు. ఈ బృందాల ఆధ్వర్యంలో నిత్యం ఉదయం, సాయంత్రం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. తొలి రోజు తొండంగి మండలం వేమవరంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, పెద్దాపురం మండలం దివిలి గ్రామంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఈ కార్యక్రమంలో పాల్గొనున్నారు. ఆయా నియోజకవర్గాల పరిధిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జన్మభూమి గ్రామసభలను ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా పేదలకు రేషన్ కార్డులు, పింఛన్లు, రుణాలు, ఉపకార వేతనాలు పంపిణీ చేస్తారు. గ్రామసభల అనంతరం 18 ఏళ్లలోపు బాల, బాలికలకు సాంస్కృతిక, క్రీడా పోటీలు నిర్వహిస్తారు. 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో భాగంగా జిల్లా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో వివిధ కళాజాతాలు ప్రదర్శించనున్నారు. దీని కోసం 19 బృందాలను నియమించారు. కూచిపూడి నృత్యం, భరతనాట్యం, ఇతర కళారూపాలు ప్రదర్శించనున్నారు. జన్మభూమి జరిగే 10 రోజులు వీటిని ఏర్పాటు చేస్తారు.

వేలిముద్రలే వేశాయి బేడీలు

(మొదటి పేజీ తరువాయి) రాజమహేంద్రవరంలో దొంగతనం చేసేందుకు తిరుగుతూ లాలాచెరువు వద్ద ప్రార్థనా మందిరంలోకి చొరబడి మౌజన్‌గా ఉన్న ఫరూక్‌ను హత్య చేసినట్లు తెలుస్తోంది. ప్రార్థనామందిరం సమీపంలో నిర్మాణంలో ఉన్న గృహం వద్ద కర్రను సంపాదించిన దొంగ ప్రార్థనా మందిరం గేటు దూకి లోపలకు ప్రవేశించినట్లు తెలుస్తోంది. ఆ సమయంలో నిద్రపోతున్న ఫరూక్ కదలడంతో తలపై కర్రతో విచక్షణారహితంగా మోది ఉంటాడని భావిస్తున్నారు. అనంతరం ఫరూక్ జేబులోని ప్రార్థనామందిరం తాళాలు తీసుకుని లోపలకు ప్రవేశించి అంతా వెతకడంతో పాటు డబ్బీ తెరిచి డబ్బులు తస్కరించి విలువైన వస్తువులను చోరీ చేసి ఉంటాడని పోలీసులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలోనే ఆధారాలు దొరకకుండా ఉండేందుకు పొగరప్పించే ప్రక్రియలో భాగంగా గుడ్డను అంటించి ఏసీపైకి పెట్టడంతో ఏసీ పైన ప్లాస్టిక్ భాగం అంటుకుని ఉంటుందని అనుమానిస్తున్నారు. ఫరూక్ హత్యతో రెండు రోజుల పాటు ప్రార్థనా మందిరం ఉన్న లాలాచెరువు వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొనగా దీనిపై క్లూస్‌టీం దర్యాప్తునకు కొంత ఇబ్బందికర వాతావరణం ఏర్పడింది. ఎట్టకేలకు శని,ఆదివారాల్లో ప్రార్థనా మందిరాన్ని నిశితంగా పరిశీలించిన క్లూస్‌టీం బృందం అక్కడ సేకరించిన వేలిముద్రలను పలువురు నేరస్థుల వేలిముద్రలతో సరిపోల్చారు. ఈ క్రమంలోనే వేలిముద్రలు పాత నేరస్థుడు మణివిగా గుర్తించిన పోలీసులు అతని కోసం నిఘా ఉంచారు. నేరం అనంతరం తమిళనాడు రాష్ట్రానికి వెళ్లిన నిందితుడు సోమవారం ఉదయం అనంతపురం జిల్లా ఉరవకొండకు రావడంతో అనంతపురం పోలీసులు అతనిని అదుపులోకి తీసుకున్నారు. తీవ్ర సంచలనం సృష్టించిన మౌజన్ హత్య కేసుపై ప్రత్యేక దృష్టి పెట్టిన ప్రభుత్వం పోలీసు ఉన్నతాధికారులతో పాటు నేరపరిశోధన బృందాలను రంగంలోకి దింపింది.


గౌతమీఘాట్‌లో స్నానం కోసం నదిలోకి నడిచి వెళ్తున్న జనం


పర్యాటక బోట్ల వద్దకు వెళ్లేందుకు ఇసుక బస్తాలతో ఏర్పాటుచేసిన బాట

తల మునగాలంటే తప్పదు నడక!

గోదావరిలో నీటిమట్టం పడిపోవడంతో రాజమహేంద్రవరం గౌతమీఘట్‌లో స్నానాలు చేసేవారు నదిలోకి కాస్త దూరం నడిచి వెళ్తున్నారు. పర్యాటకులను విహారానికి తీసుకెళ్లే బోట్లు సైతం నది ఒడ్డు వరకు రాలేకపోతున్నాయి. తీరానికి కొంచెం దూరంలో లోతు ఉన్న ప్రాంతంలో ఆగిపోతున్నాయి. అక్కడి వరకు జనం వెళ్లేలా ఇసుక బస్తాలతో బాట ఏర్పాటు చేశారు. నీరు తగ్గిపోవడంతో గోదావరి ఘాట్ల వద్ద నదిలో లోపలికి వెళ్లాల్సి వస్తోంది. ఇంకా వేసవి రాకుండానే ఇంతలా నీటిమట్టం తగ్గిపోయిందని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

–ఈనాడు, రాజమహేంద్రవరం


ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక వైర్‌లెస్ ఛానల్

ముందస్తు సమాచార సేకరణకు మహిళా వైట్‌కోట్

ఆనంద్‌నగర్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం అర్బన్‌జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేసేందుకు ప్రత్యేక ఛానల్‌తో ఏర్పాటు చేసిన వైర్‌లెస్ కమ్యూనికేషన్ విధానాన్ని ఎస్పీ బి.రాజకుమారి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ రద్దీకి సంబంధించి సమస్య స్థాయి, ముఖ్యులు వచ్చిన సందర్భాల్లో వారి వాహనాల ముందు ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధీకరించే విధంగా వెళ్లేందుకు వైట్‌కోట్ ట్రాఫిక్ పోలీసు విభాగాన్ని అర్బన్ ఎస్పీ ప్రారంభించారు. ఇందులో చేరిన మొట్టమొదటి మహిళా వైట్‌కోట్ దివ్యకు అందజేసిన ప్రత్యేక వాహనాన్ని ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు, ట్రాఫిక్‌కు ఒకే కమ్యూనికేషన్ ఛానల్ ఉండడం వల్ల ప్రత్యేక సందర్భాల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని రెండు ఛానళ్లు ఉండడం వల్ల ట్రాఫిక్ సిబ్బందికి సూచనలు, సలహాలు అందించేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ ఛానల్ ఏర్పాటుకు చొరవ తీసుకున్న ట్రాఫిక్ డీఎస్పీ వై.వి.రమణకుమార్‌ను ఆమె అభినందించారు.


మహిళా వైట్‌కోట్ వాహనాన్ని ప్రారంభిస్తున్న అర్బన్ ఎస్పీ రాజకుమారి

విమానాశ్రయం సమాచారం



● **సంస్థ: జెట్ ఎయిర్‌వేస్ విమానం:** మొదటి సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్, బయలుదేరు సమయం: ఉదయం 12.00 గంటలకు, రెండో సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్, బయలుదేరు సమయం: మధ్యాహ్నం 3.25 గంటలకు

● **సంస్థ: స్పైస్ జెట్ విమానం:** సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్, బయలుదేరు సమయం: ఉదయం 11.00 గంటలకు

● **సంస్థ: ట్రూజెట్ విమానం:** సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్, బయలుదేరు సమయం: ఉదయం 9.20 గంటలకు (శుక్ర, శని, సోమ, మంగళవారాలు మాత్రమే)

–న్యూస్‌టుడే, కోరుకొండ

ముగ్గుపెడుతున్న మహిళలపై వేధింపులు

రాజమహేంద్రవరం నేరవార్తలు, న్యూస్‌టుడే: గుమ్మంలో ముగ్గు పెడుతున్న మహిళలను వేధించడమే కాకుండా అడ్డుచెప్పిన వ్యక్తులపై కొందరు యువకులు దాడిచేసిన సంఘటన రాజమహేంద్రవరం పందిరిమహదేవుడు కాలనీలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానికంగా నివసిస్తున్న సుజాత, మరికొందరు యువతులు ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని గుమ్మంలో ముగ్గుపెడుతుండగా రాజేష్, కోటి, నాని, ఆనంద్ మరికొందరు యువకులు ద్విచక్రవాహనాలపై వేగంగా వచ్చి వారిని వేధించారు. ఇదేమని ప్రశ్నించిన సత్తిబాబు, అనిల్, సుజాతలపై దాడిచేసి పరారయ్యారు. గాయపడిన వీరు ప్రభుత్వాసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు ఆసుపత్రి అవుట్‌పోస్ట్ పోలీసులు తమకు సమాచారం అందించారని మూడో పట్టణ స్టేషన్ పోలీసులు తెలిపారు.

సంస్థానంపై అజ్ఞాత శక్తుల కన్ను

(మొదటి పేజీ తరువాయి) నియమించింది. సుమారు రూ.200 కోట్ల మేరకు ఆస్తులు ఉన్న ఈ సంస్థానంపై తమ ఆధిపత్యం కోసం ప్రస్తుతం కొందరు రంగంలోకి దిగడం చర్చనీయాంశంగా మారింది. ఈమేరకు దిల్లీ కేంద్రంగా తీవ్ర స్థాయిలో ఒత్తిడి చేస్తున్నట్లు తెలిసింది. ఈ సంస్థానాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు కొందరు దేవాదాయ శాఖపై కేసు వేసినట్లు తెలిసిందని సంస్థానం ఇన్‌ఛార్జి ఈవో దారబాబు 'ఈనాడు'కు తెలిపారు. దీనికి సంబంధించి తమ శాఖ తరపున ముందుగానే కేవియట్ దాఖలు చేసి ఉన్నట్లు వివరించారు. ఎలాంటి చెక్‌పవర్ లేకుండా అనధికారిక కమిటీ ముసుగులో కొందరు భారీగా నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారు. రూ.30 లక్షలు వెచ్చించి విలాసవంతమైన కారును ఎవరి కోసం కొనుగోలు చేశారనే దానికి నిర్వాహకుల వద్ద సమాధానం లేదు. ఆదాయం, ఖర్చులకు సంబంధించి ఆడిట్ లేక పోవడం, పత్రాల నిర్వహణ సక్రమంగా జరగక పోవడంతో జిల్లా రిజిస్ట్రార్ కమిటీని రిజిస్ట్రేషన్ చేయలేదు. దీంతో 2016 ఏప్రిల్ నుంచి అనధికారిక కమిటీ చేతిలో సంస్థానం పాలన సాగింది. దీనిని అవకాశంగా తీసుకున్న కమిటీ సభ్యులు అడ్డగోలుగా తమకు కావాల్సిన పనులు చేసుకుంటూ వచ్చారు. ప్రస్తుతం ఈ వ్యవహారంపై దేవాదాయ శాఖ లోతుగా విచారణ చేపడుతోంది. దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకున్న తరువాత సంస్థానంపై పట్టు సాధించేందుకు మహారాష్ట్రకు చెందిన కొందరు వ్యక్తులు దిల్లీలో తమకు అనుకూలంగా ఉన్న కొందరు ఎంపీల ద్వారా ఒత్తిడి చేస్తున్నట్లు తెలిసింది. దీనిపై ఎలా ముందుకు వెళ్లాలన్న విషయంపై సోమవారం దిల్లీలో వారు సమావేశమై చర్చించినట్లు సమాచారం. సంస్థానానికి వచ్చే ఆదాయాన్ని దారిమళ్లించిన కొందరు ఆ డబ్బుతో శంఖవరంలో భారీగా భూములు కొనుగోలు చేయడం, రహస్య ఖాతాల్లోకి నగదు మళ్లించడం వంటి సంఘటనలు గతంలో చోటుచేసుకున్నాయని దేవాదాయ శాఖ అధికారులు చెబుతున్నారు. భక్తులు ఇచ్చిన విరాళాలు, బంగారు ఆభరణాలపై లెక్కాపత్రాలు ఏమీ లేవని ఇన్‌ఛార్జి ఈవో దారబాబు తెలిపారు.

సైకిల్.. సకల సౌకర్యాల్

- వాహనం మాదిరిగా ప్రత్యేక ఏర్పాట్లు
- జిల్లాలోనూ కొనుగోలు చేసి వినియోగం

వినూత్నం

రోజువారీ పనుల్లో హడావుడిగా ఉంటూ.. ఆరోగ్యంపై ఎంతమాత్రం శ్రద్ధ చూపని వారి సంఖ్య పెరిగిపోతోంది. దాంతో దీర్ఘకాలిక వ్యాధులు, స్థూలకాయం తదితర రుగ్మతలకు గురవుతున్నారు. జిల్లాలోనూ మధుమేహం, అధిక రక్తపోటు తదితర అనారోగ్యాలతో ఇబ్బందిపడుతున్న వారి సంఖ్య ఏటికేడు పెరిగిపోతోంది. యోగా, నడక, ఈత, సైక్లింగ్ చేయడం ద్వారా ఆరోగ్య రక్షణ ఉంటుందని వైద్యులూ సూచిస్తున్నారు. ఆ మేరకు అధికారులు, యువకులు అనుసరిస్తున్నారు. గత కలెక్టర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు కాకినాడ నుంచి రాజానగరం పరిధిలోని పుష్కర వనం వరకు సైక్లింగ్ చేశారు. తాజాగా శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు సైకిల్ యాత్ర చేస్తూ ఎస్‌పీఎఫ్ డీజీ సారథిగా రక్షణ దళం మన జిల్లా మీదుగా వెళ్లింది. ఈ రెండు సందర్భాల్లో సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యం ప్రయోజనాల గురించి వారు చెప్పిన అంశాలేకాదు.. ఆయా సైకిళ్ల ప్రత్యేకతలూ ఆకట్టుకున్నాయి.



స్పీడో మీటర్

చేతి వద్ద ప్రత్యేక గేర్

రాత్రివేళ వేసుకునేందుకు లైట్

సెల్‌ఫోన్ పెట్టుకునేందుకు...

వెనుక చక్రం వద్ద గేర్


ప్రత్యేకతల్లో కొన్ని..

ధర: రూ. 12 వేల నుంచి రూ. 70 వేల పైనే.

- ఎత్తైన ప్రదేశాలు, గతుకుల రహదారుల్లో వెళ్లేప్పుడు సౌకర్యంగా ఉండేందుకు ముందు మూడు గేర్లు, వెనుక చక్రానికి 5 గేర్లు.
- వెళ్తున్న వేగం తెలుసుకునేందుకు స్పీడోమీటర్.
- గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో వెళ్లే అవకాశం.
- హ్యాండిల్‌పై సెల్‌ఫోన్ పెట్టుకుని అవసరమైతే గూగుల్ రూట్ మ్యాప్ వాడుకునేలా సౌకర్యం.
- రాత్రి వేళల్లో ప్రయాణానికి కాంతినిచ్చేలా విద్యుత్తు దీపం.
- నీటి సీసా వెంట ఉంచుకునేలా సైకిల్‌కు ప్రత్యేక ఏర్పాటు.

– న్యూస్‌టుడే, అన్నవరం


పుడమి పుత్రులారా రారండి...







- ధ్రువీకరణ ఉంటే ప్రకృతి సేద్యానికి పండుగే..
- వ్యవస్థీకృత మార్కెటింగ్ అవసరమంటున్న నిపుణులు



ప్రకృతి సేద్యానికి రాష్ట్రాన్ని చిరునామాగా మారుస్తాం..

2018ని ప్రకృతి సేద్యం సంవత్సరంగా ప్రకటిస్తున్నాం. ఫైబర్‌నెట్ ద్వారా నెలకోరోజు ప్రకృతి సేద్యం ప్రభుత్వ సలహాదారు పాలేకర్‌తో శిక్షణ కార్యక్రమం ప్రసారం చేస్తాం. మూడు నెలలకోసారి రైతు శిబిరాలు నిర్వహిస్తాం. ఈ రోజు నుంచి నేను ప్రకృతి సేద్యం ఉత్పత్తుల భోజనమే తింటాను. గుంటూరులో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని ఆదివారం ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్న మాటలివి...

న్యూస్‌టుడే, అమలాపురం

పచ్చకాయ ఎక్కడ కొని రుచి చూసినా చప్పగానే ఉంటోంది. పైకి చూడచక్కని రంగులో దర్శనమిస్తున్నా సహజ రుచి కనుమరుగైంది. అదే కోవలో జామ, అరటి, కమలాలు ఇతర ఫలాలు చేరుతున్నాయి... అంతేకాదు... రోజూ తినే ఆహారం కూడా సహజత్వాన్ని కోల్పోతున్న పరిస్థితి. మార్కెట్లో దొరికే బియ్యం కొనుగోలు చేసి.. వండి తింటున్న సగటు మనిషిలో ఇప్పుడు ఒకే అనుమానం.. తాము తింటున్న ఆహారంలో రసాయన అవశేషాలున్నాయేమోనన్న సందేహం తొలిచేస్తోంది. . రసాయనాలు వాడని పంట ఉత్పత్తులకు ధర ఎక్కువైనా కొనేందుకు ముందుకొస్తున్నారు... ఒది ఒక కోణమైతే... సేంద్రియ, ప్రకృతి సాగు చేసి సురక్షిత ఆహార ఉత్పత్తుల్ని సాధిస్తున్న రైతులకు సరైన ధర లభించని పరిస్థితి నెలకొంది. సహజ పద్ధతుల్లో సేద్యం చేస్తున్న రైతులకు గుర్తింపు ఇచ్చి... వారి ఉత్పత్తులకు గ్రేడింగ్ కల్పించే దిశగా అడుగులు పడితే అన్నదాతలు.. వినియోగదారులు లాభపడే పరిస్థితి ఉంది.

ఒకప్పటి ప్రకృతి విధానాన్ని కాలానుగుణంగా వదిలేసిన రైతులు పూర్తిగా రసాయన సాగు పద్ధతుల్లోకి మారిపోయారు.. ఈ కారణంతోనే పురుగు మందుల అవశేషాలున్న ఆహార ఉత్పత్తులను మనం తింటున్నాం.. రసాయన పద్ధతులను విచ్చలవిడిగా వినియోగించడం ద్వారా సారవంతమైన ధరణి నిస్సారంగా మారిపోతోంది. ఈ క్రమంలోనే ప్రకృతి, సేంద్రియ సాగు పద్ధతుల ద్వారా పండించిన ఆహార ఉత్పత్తులకు మంచి ఆదరణ లభిస్తుండగా... ఆ స్థాయిలో మాత్రం క్షేత్రాల్లో సాగు లేదు. వ్యవసాయ, ఉద్యాన శాఖలు పదే పదే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా.. పెద్దఎత్తున ఆచరణలోకి తీసుకురాలేకపోతున్నాయి..

ఆదరణ ఉంది.. ఆమోదమేదీ..?

ప్రకృతి, సేంద్రియ సాగు పద్ధతుల్లో పండించిన ఆహార ఉత్పత్తులకు విపరీతమైన గిరాకీ ఉంది. ఈ పద్ధతుల్లోకి చాలామంది రైతులు రాకపోవడానికి ప్రధానమైన కారణం వ్యవసాయశాఖలో, ఉద్యానశాఖలో కానీ వ్యవస్థీకృతమైన విధివిధానాలు లేకపోవడమేనని తెలుస్తోంది. ప్రధానంగా రసాయన పద్ధతుల్లో ఎకరాకు 40 బస్తాల ధాన్యం దిగుబడిని సాధిస్తే అదే ప్రకృతిసాగులో ఆ దిగుబడి కేవలం 15 నుంచి 20 బస్తాలలోపే. ఈ ఆహార ఉత్పత్తులు కచ్చితంగా ప్రకృతి సహజ సిద్ధ పద్ధతుల్లో సాగు చేశారని ధ్రువీకరించే వ్యవస్థ లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇక మార్కెటింగ్ వ్యవస్థ అసలు లేకపోవడంతో శ్రమకోర్చి పండించిన ఉత్పత్తులు తప్పనిసరి పరిస్థితుల్లో సాధారణ ధరలకే విక్రయించుకోవాల్సిన పరిస్థితి. ప్రజల నుంచి డిమాండ్ ఉన్నప్పటికీ వాటి గురించి నేరుగా రైతే ప్రచారం చేసుకోవాల్సిన దుస్థితి ఉంది. అది కూడా వినియోగదారుల విశ్వసనీయతను బట్టి ఆధారపడి ఉంది. చివరకు సాధారణ ధరలకే చాలామంది విక్రయించుకోవాల్సి వస్తోంది. ఈక్రమంలో ఎందుకొచ్చిన ప్రయాస అన్న చందంగా ప్రకృతి, సేంద్రియ సాగు వైపుగా రైతులు మళ్లలేకపోతున్నారు. హైదరాబాద్‌కు చెందిన 24 లెటర్ తంత్ర అనే సంస్థ ఒక్కటే ప్రకృతి సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులను కొనుగోలు చేస్తుంది.

నేటికీ రసాయన పద్ధతుల్లోనే..



సంప్రదాయ విధానంగా ముద్ర వేసుకున్న రసాయన సాగు పద్ధతుల్లో అధిక దిగుబడులు సాధ్యం. పైగా చెప్పుకోదగ్గ శ్రమపడాల్సిన అవసరం ఉండదు.. ఈ కారణాలే రసాయన సాగు పద్ధతులను నేటికీ వీడనాడని పరిస్థితి తీసుకొచ్చింది. రసాయన సాగుతో కలిగే అనర్థాలను ఒక్కసారి పరిశీలిస్తే విస్తుపోక తప్పదు. విపరీతంగా రసాయన ఎరువులు వినియోగించడం ద్వారా కొంత కాలానికి భూమి నిస్సారంగా మారుతుందని పరిశోధనలు తేటతెల్లం చేశాయి. భూమికి ఏం అవసరమో గుర్తించకుండా విపరీతంగా వినియోగిస్తున్న ఎరువుల్లోని రసాయనాల అవశేషాలు ఆహార ఉత్పత్తుల్లో ఉండిపోతున్నాయని తేలింది. ప్రస్తుతం రసాయన సాగు పద్ధతుల్లో చేస్తున్న వ్యవసాయం 90 శాతం ఉండగా కేవలం రెండు శాతం లోపు మాత్రమే సేంద్రియ, ప్రకృతి విధానాలు అవలంభించే వారు కనిపిస్తున్నారు.

జిల్లాలో ఇదీ పరిస్థితి..

జిల్లాలో దాదాపు అయిదు లక్షల ఎకరాల విస్తీర్ణంలో సాగు ఉండగా ప్రకృతి, సేంద్రియ సాగు పద్ధతి కేవలం 5,300 ఎకరాల్లో మాత్రమే ఉందని వ్యవసాయశాఖాధికారులు చెబుతున్నారు. అదికూడా కొందరు రైతులు తమ కోసం పండించుకునేందుకేనని తెలుస్తోంది. చంద్రన్న రైతు క్షేత్రాల ద్వారా నియోజకవర్గంలో ఏదో ఒక మండలాన్ని ఎంపిక చేసి అందులో ఒక హెక్టారు విస్తీర్ణంలో సాగుచేసేందుకు ప్రోత్సహిస్తున్నా అక్కడ కూడా అంతంత మాత్రంగానే ఉంది. ప్రస్తుతం 30 క్లస్టర్లులో 86 గ్రామాల్లో 10,450 మంది రైతులు ఈ తరహా సాగు చేస్తున్నట్లు ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి.

ప్రతిబంధకాలెన్నో..

- ప్రకృతి సాగు ధ్రువీకరణ పత్రం పొందాలంటే అది కమిషనరేట్ పరిధిలో విషయమని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. మెప్మా సంస్థ ద్వారా పొందాల్సి ఉందంటున్నారు. ఈ సాగుకు సంబంధించి ఎన్నో ఇబ్బందులను అధిగమించాల్సిన పరిస్థితి ఉంది.
- సేంద్రియ సాగుకు ధ్రువీకరణ పత్రం పొందేందుకు కచ్చితంగా బోరు నీటినే వాడాలి. ఇంకా పలు నియమ నిబంధనలను అనుసరించినట్లు నిర్ధారణ చేసినప్పుడే అది లభిస్తుంది.
- సేంద్రియ, ప్రకృతి సాగు పద్ధతుల్లో పండించిన ఆహార ఉత్పత్తులకు మార్కెట్ పరమైన ఎటువంటి అవకాశాలు దాదాపు లేవనే చెప్పవచ్చు. బహిరంగ మార్కెట్లో ఎవరికి వారే అమ్ముకోవాల్సి ఉంది. అదికూడా నేరుగా రైతులే సాధారణ ధరలకే అమ్ముకోవాల్సి వస్తోంది.
- సాధారణంగా ఖరీఫ్ పంటలో సంప్రదాయ పద్ధతుల్లో ఎకరాకు 40 బస్తాల దిగుబడిని సాధిస్తే ప్రకృతి పద్ధతుల్లో 15 నుంచి 20 వరకు మాత్రమే దిగుబడి సాధ్యం కాగా అదే రబీలో మరింత తక్కువకు పరిస్థితి కనిపిస్తోంది.

ప్రయత్నాలు కొనసాగుతున్నాయి..

ప్రకృతి, సేంద్రీయ సాగు పద్ధతుల్లో పండించిన ఆహార ఉత్పత్తులకు విపరీతమైన ఆదరణ ఉంది. వీటిని మార్కెట్లో విక్రయించుకునేందుకు ప్రస్తుతం వ్యవస్థీకృతమైన అవకాశాలు ఇంకా లేవనే చెప్పవచ్చు. ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా ఈ తరహా ఉత్పత్తులను రైతు బజారు, ఇతరాత్ర మార్కెట్ల ద్వారా రైతుల నుంచి కొనుగోలు చేసే దిశగా ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. సేంద్రీయ పద్ధతికి మాత్రం ధ్రువీకరణకు కొన్ని సంస్థలున్నాయి. వాటికి వ్యవసాయ శాఖ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది.

- కె.పార్థసారథి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్, ప్రకృతి వ్యవసాయం

ఎనిమిదేళ్లుగా పోరాడుతున్నా..

జిల్లాలో సేంద్రియ సాగు చేస్తున్న కొందరి రైతుల పక్షాన అనేకసార్లు ప్రయత్నించాం. ఎనిమిదేళ్లుగా ప్రయత్నిస్తున్నా నేటికీ ఫలితం లేదు. దీనికి ప్రధానంగా కాలువనీటితో సాగుచేస్తే కుదరదని కొన్ని సంస్థలు చెబుతున్నాయి. ఎంతో శ్రమకోర్చి పండించిన ఉత్పత్తులు విక్రయించుకునేందుకు అవకాశాలు లేవు. ప్రభుత్వం వ్యవస్థీకృతమైన విధానాలు తీసుకొస్తేనే మరింత మంది రైతులు ముందుకొచ్చే అవకాశం ఉంది.

-అడ్డాల గోపాలకృష్ణ, సేంద్రియ సాగు పరిశోధకుడు, అమలాపురం

పతకాల యోగం

ఆత్మవిశ్వాసం ఉంటే చాలు ఏ అంశంలోనైనా విజయం సాధించవచ్చనే సూక్తిని ఒంట బట్టించుకుని ఒకరు... ఎంతటి కష్టమైనా సరే సాధన చేసే పట్టుదలను ఒక యోగంగా చేసుకోలేమా అంటూ మరొకరు.. అక్కను స్ఫూర్తిగా తీసుకున్న చెల్లి ఇంకొకరు... వీరంతా ఎంచుకున్న 'యోగ'ం వారికి పేరు ప్రఖ్యాతులను తెచ్చిపెట్టాయి. అంతర్జాతీయ స్టూడెంట్స్ ఒలింపిక్ యోగా పోటీల్లో విజేతల్ని చేసింది. కాకినాడకు చెందిన పాలిటెక్నిక్ విద్యార్థి గుత్తుల పవన్ కల్యాన్, నిండా పదేళ్లు కూడా లేని అక్కా చెల్లెళ్లు గంటా జ్యోతి నాగశ్రీప్రజ్ఞ, వైష్ణవి శ్రీమనోజ్ఞలు.

–న్యూస్‌టుడే, కాకినాడ(గాంధీనగర్)

అంతర్జాతీయ స్థాయి పోటీల్లో కాకినాడ వాసుల రాణింపు

యోగాసనాల్లో దిట్ట అక్కా చెల్లెళ్లు...

గంటా సిస్టర్స్ పేరొందిన ఈ అక్కా చెల్లెళ్లు అంతర్జాతీయ స్థాయి యోగా పోటీల్లో రాణించడం విశేషం. రఘుబాబు, శ్రీవెంకటలక్ష్మిల కుమార్తెలైన జ్యోతి నాగశ్రీప్రజ్ఞ, వైష్ణవి శ్రీమనోజ్ఞలు ఈ ఘనత సాధించారు. ప్రస్తుతం నాగశ్రీప్రజ్ఞ అయిదో తరగతి చదువుతోంది. ఈమెను అయిదో ఏట రామారావుపేటలోని శ్రీమదాంధ్ర వేద పరిషత్‌లో నిర్వహిస్తున్న ఉచిత యోగా, ధ్యాన శిక్షణలో చేర్చారు. ప్రస్తుతం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా శిక్షణ కేంద్రంలో సాధన చేస్తోంది. త్రివిక్రమాసనం, కౌండిన్యాసనం, పచ్చిమోత్తాసనం, శేషాషనం వంటి ఆసనాల్లో ప్రతిభ చూపుతోంది. అక్కతోపాటు చెల్లి వైష్ణవి శ్రీమనోజ్ఞ కూడా యోగాకు వెళ్లడం అలవాటుగా చేసుకుంది. ప్రస్తుతం మూడో తరగతి చదువుతున్న ఈ చిన్నారి రెండేళ్ల క్రితం సాధన చేయడం ప్రారంభించింది. ప్రస్తుతం రబ్బరులా తన శరీరాన్ని వంచుతూ ఆసనాలు వేస్తుంది. నిండా ఏడేళ్లు కూడా లేకుండానే గండబేరుండ, వృచ్చిక, చక్రదండ, శేషాసనాలతో పాటు కఠినమైన ఆసనాలను అలవోకగా వేస్తుంది.





యోగాసనాలు వేస్తున్న నాగశ్రీప్రజ్ఞ, శ్రీమనోజ్ఞ

తొలిసారిగా స్టూడెంట్ ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గతేడాది ఆగస్టులో నిర్వహించిన అంతర్జాతీయ పోటీల్లో పాల్గొన్న ఈ చిన్నారులు అందరిచే శభాష్ అనిపించుకున్నారు. అండర్ 10 విభాగంలో నాగశ్రీప్రజ్ఞ జిల్లాస్థాయిలో నాలుగోస్థానం, రాష్ట్రస్థాయిలో బంగారు పతకాన్ని, అక్కడి నుంచి హరిద్వార్‌లో జరిగిన జాతీయ స్థాయికి ఎంపికై బ్రౌంజ్ మెడల్ సాధించింది. మలేషియాలో నిర్వహించిన అంతర్జాతీయ పోటీల్లో బంగారు పతకాన్ని సాధించింది. అదే స్ఫూర్తితో చెల్లి శ్రీమనోజ్ఞ కూడా అండర్ 8 విభాగంలో జిల్లా స్థాయిలో బ్రౌంజ్, రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారం, జాతీయ స్థాయిలో కాంస్య పతకాలు సాధించి ఔరా అనిపించింది. అంతర్జాతీయ పోటీల్లో అక్కతోపాటుగా పాల్గొని వెండి పతకాన్ని చేజిక్కించుకుంది. అలా ఈ అక్కాచెల్లెళ్లు తొలి ప్రయత్నంలోనే అంతర్జాతీయ స్థాయి యోగా పోటీల్లో మెరిశారు.



ఆటోడ్రైవర్ కొడుకు.. అంతర్జాతీయ గెలుపు...

గుత్తుల పవన్‌కల్యాన్‌ది తాళ్లరేవు. తండ్రి శ్రీనివాసరావు ఆటో డ్రైవర్, తల్లి సత్యవేణి గృహిణి, ఒక చెల్లెలు ఉంది. పవన్‌కల్యాణ్ తాళ్లరేవులోని పాఠశాలలో పదో తరగతి చదువుతుండగా ఒత్తిడిని దూరం చేసుకునేందుకు పాఠశాలలో యోగా గురువు బోధి నాగరాజు వద్ద యోగా శిక్షణకు వెళ్లేవాడు. అలా యోగాకు వెళ్లడంతో చదువుపై వత్తిడి తగ్గి మంచి మార్కులు సాధించాడు. ప్రస్తుతం కాకినాడలోని ఆంధ్రా పాలిటెక్నిక్‌లో రెండో సంవత్సరం చదువుతున్న పవన్‌కల్యాన్, రెడ్‌క్రాస్ యోగా కేంద్రంలో నాగరాజు వద్ద యోగాను అభ్యసిస్తున్నాడు. జీవితంలో ఏదైనా సాధించాలనే తపనతో, పట్టుదలతో సాధన చేసి యోగాపై పట్టు సాధించాడు. అలా ఈ కుర్రాడు తొలిసారిగా ఈ ఏడాది శ్రీకాకుళంలో యోగా ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ఏడో స్థానంలో నిలిచాడు. ఎలాగైనా మొదటి స్థానం సాధించాలనే తపనతో స్టూడెంట్ ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో అండర్ 19 విభాగంలో జిల్లాస్థాయిలో బంగారు పతకాన్ని, రాష్ట్రస్థాయిలో బంగారు పతకాన్ని, అక్కడి నుంచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికై కాంస్య పతకాన్ని సాధించాడు. జాతీయస్థాయిలో మూడో స్థానంలో నిలవడంతో అంతర్జాతీయ పోటీలకు అర్హత సాధించాడు. మలేషియాలో జోహర్‌లో జరిగిన అంతర్జాతీయ ఒలింపిక్ పోటీల్లో వెండి పతకాన్ని పొందాడు. బకాసనం, శీర్షాసనం, వృచ్చికాసనం, పూర్ణ శలబాసనం, పూర్ణమచ్చేంద్రాసనం వంటి ఎంతో కష్టతరమైన ఆసనాలు కూడా ఇట్టే వేసి పతకాల పంట పండించుకున్నాడితడు. యోగాతో అద్భుత భవిష్యత్తు 'యోగా'న్నే సృష్టించుకున్నాడు. ప్రతిభ ఉంటే చాలు ధనం లేకపోయినా విజయం వరిస్తుందని నిరూపించాడు పవన్‌కల్యాన్.



ఆసనాలు వేస్తున్న పవన్‌కల్యాన్

తరుణి.. విజ్ఞాన తరుణం

మహిళల్లో చాలామందికి వివిధ పుస్తకాలు చదవాలని, విజ్ఞానం పెంచుకోవాలని ఉంటుంది. సమయం అనుకూలించక, పుస్తకాలు అందుబాటులో లేక పఠనానికి దూరమవుతున్నారు. అలాంటి వారి కోసమే రాజమహేంద్రవరంలో ప్రత్యేకంగా ఓ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. గృహిణలు, చిన్నారులు, యువతులు, పోటీపరీక్షలకు సిద్ధమయ్యేవారు ఇలా అందరికీ ఉపయోగపడే పుస్తకాలు ఈ భాండాగారంలో ఉంటాయి. వనితలను పాఠకులుగా మార్చే ఈ గ్రంథాలయం విశేషాలను చూద్దాం.

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం సాంస్కృతికం

గృహిణులు ఇష్టంగా చదివే వివిధ వంటకాల పుస్తకాలు, పూజలు, వ్రతకథలు, యోగా, రామాయణ భాగవతాలు, యువతుల కోసం పోటీపరీక్షల పుస్తకాలు, చిన్న పిల్లలకు కథల పుస్తకాలు వంటివి ఒకేచోట అందుబాటులో ఉంచుతూ రాజమహేంద్రవరంలోని దానవాయిపేట గాంధీ పార్క్‌లో మహిళా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో కేవలం మహిళలకు మాత్రమే ప్రవేశం ఉంటుంది. వారికి అనుకూలమైన సమయాల్లో అంటే ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనివేళలు ఉంటాయి. విశాలమైన ప్రాంగణం, నూతనంగా నిర్మించిన భవనంలో ఎంతో సౌకర్యంగా ఈ గ్రంథాలయం ఉంటోంది.



మహిళా గ్రంథాలయ భవనం



గ్రంథాలయంలో చదువుకుంటున్న విద్యార్థినులు, గృహిణులు

లభించే పుస్తకాలు..

మహిళా గ్రంథాలయంలో మొత్తం ఏడు వేలకుపైగా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఇందులో వనితలు ఎంతగానో ఇష్టపడే రచయిత, రచయిత్రుల నవలలు ఉంటాయి. రామాయణం, మహాభారతం, భాగవతానికి సంబంధించిన పుస్తకాలున్నాయి. కథలు వంటింటి చిట్కాలు, యోగాలో మెలకువలను సూచించే పుస్తకాలు ఉన్నాయి. పోటీపరీక్షలకు హాజరయ్యే యువతులకు జనరల్ నాలెడ్జ్, ఇతర పుస్తకాలు ఉన్నాయి. చిన్నారులకు చిత్రలేఖనం, కథల పుస్తకాలు సైతం ఇక్కడ చూడవచ్చు. నిత్యం వివిధ రకాల వార్తా పత్రికలు ఇక్కడ అందుబాటులో ఉంచుతారు.

590 మంది సభ్యులున్నారు..



జిల్లాలో మహిళలకు సంబంధించి ఏకైక గ్రంథాలయం ఇది. విద్యార్థినులు, గృహిణులు, పెద్ద వయసు వారు అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఇక్కడ అన్నిరకాల పుస్తకాలు, ఆధ్యాత్మిక గ్రంథాలు ఉన్నాయి. 2003 నుంచి మహిళా గ్రంథాలయం దానవాయిపేటలోని పార్కు ప్రాంగణంలోనే నిర్వహణ జరుగుతోంది. ఇందులో మొత్తం 590 మంది సభ్యులున్నారు. వారిలో చిన్నారుల నుంచి పెద్దవయసు వరకు ఉండే పాఠకులు ఉంటారు. నిత్యం 15 మంది వరకు మహిళలు, 25 మంది వరకు విద్యార్థినులు హాజరవుతారు. మహిళా గ్రంథాలయాన్ని మరింత ఎక్కువమంది వినియోగించుకోవాలని కోరుకుంటున్నా.

- కుంజం ప్రియదర్శిని, గ్రంథాలయాధికారిణి

దానవీర... చైతన్య శూర

రక్త, నేత్ర దానాల్లో చైతన్యానికి కృషి

సేవలకు గుర్తింపుగా అందుకున్న జ్ఞాపికలతో ధూళిపూడి వెంకటరమణ



న్యూస్‌టుడే, తాళ్లరేవు


ఆదర్శం

దానాలు చాలానే ఉన్నా.. రక్త, నేత్ర దానాలు మిన్న అంటారు తాళ్లరేవు మండలం పి.మల్లవరం గ్రామానికి చెందిన ధూళిపూడి వెంకటరమణ. ఈ మాటలు వేరొకరికి చెప్పడానికి పరిమితం కాలేదు... తరచూ రక్తదానం చేస్తూ... నేత్రదానంపై ప్రజల్లో చైతన్యం పూరిస్తున్నారు. రక్తదానం చేసే విషయంలో ప్రజల్లో చాలా అపోహలున్నాయి... మరణానంతరం నేత్రదానం చేసేందుకు ఇప్పటికీ చాలా మంది అంగీకరించే పరిస్థితి లేదు. మరణించిన తరువాత కార్నియాను తొలగించాలంటే పాపంగా భావిస్తారు. ఈ రెండు విషయాల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు వెంకటరమణ కృషి సాగిస్తున్నారు. ఒక వ్యక్తి నేత్రదానం చేస్తే ఇద్దరికి కంటిచూపు ప్రసాదించవచ్చని 2002 నుంచి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. నెలలో వారం రోజులు అందుకోసం కేటాయిస్తున్నారు. మొదట్లో వెంకటరమణ గ్రామాల్లో ప్రచారం చేస్తున్న సమయంలో మరణానంతరం కార్నియాలను దానం చేసేందుకు చాలామంది అంగీకరించలేదు. వారిలో నమ్మకం కలిగించేందుకు ఆయన తన బంధువులను మొదటిగా ఒప్పించి నేత్రదానం చేయించారు. అలా 2002 నుంచి 2010 వరకు గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించేందుకు కార్నియా(పొర)ను తొలగించడం ద్వారా మృతదేహానికి ఏమీ కాదని ప్రజలు అర్థం చేసుకునేలా చేశారు. ఇప్పుడు కొన్ని గ్రామాల్లో ఎవరైనా చనిపోతే కార్నియాలను తీసుకోవాలని కుటుంబ సభ్యులు ఫోన్ చేసే స్థాయికి మార్పు వచ్చింది. బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్, తాళ్లరేవు లయన్స్ క్లబ్‌ల ప్రోత్సాహంతో కార్నియాల సేకరణ కార్యక్రమానికి ఈయన కృషి చేస్తున్నారు. మొత్తంగా 2013 నుంచి 2017 వరకు వెంకటరమణ 100 జతల కార్నియాలను సేకరించారు. వాటిద్వారా సుమారు 200 మంది అంధులకు కంటిచూపు వచ్చేందుకు పరోక్ష కారకుడిగా నిలిచారు. అంతేకాదు... పి.మల్లవరం, ఇతర గ్రామాల్లో 2,500 మంది మరణానంతరం తమ కార్నియాలను దానం ఇచ్చేందుకు ఐ-డోనర్ కార్డును పూరించి ఇచ్చారు. రక్తదానంపై కూడా ఈయన ప్రచారం చేస్తున్నారు. నేను సైతం అంటూ ఇప్పటికి 50 సార్లు రక్తదానం చేశారు. రోటరీక్లబ్ వైద్యుల సహకారంతో 48 రక్తదానం శిబిరాలను నిర్వహించారు. ఈయన సేవలకు కాకినాడ బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్ నుంచి 2013 నుంచి 2017 వరకు కార్నియా సేకరణలో ఉత్తమ సేవకుడిగా పురస్కారాలు పొందారు. అవార్డులను పొందుతున్నారు. జిల్లాలో ఉత్తమ కార్నియా సేకరణ ప్రోత్సాహకుడిగా అవార్డు, సినీ దర్శకుడు వి.వి. వినాయక్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.



పి.మల్లవరంలో నేత్రదానంపై కరపత్రాలతో ప్రచారం చేస్తున్న వెంకటరమణ

హాయ్! బుజ్జీ!!



ఈ పిట్టలు అపార్టుమెంట్లు కట్టేస్తాయ్!

పక్షి గూళ్లు చూసే ఉంటారు... ఏ చూరుకో చెట్లపైనో కనిపిస్తుంటాయి... గుప్పెడంతే ఉంటాయా గూళ్లు... అయితే ఓ రకమైన పక్షులున్నాయి... అవి ఏకంగా అపార్టుమెంట్లు కట్టేస్తాయి... ఆశ్చర్యపరిచే ఆ సంగతులేంటో చదివేయండి మరి!

ఓ పది, ఇరవై కుటుంబాలతో మనం అపార్టుమెంట్లు కట్టుకుంటాం. ఒకే పెద్ద భవంతిలో వాటాల్ని పంచుకుంటాం. గదులు కేటాయించుకుంటాం. ఇలా చేసేది మనమేనా? సోషల్ వీవర్ పక్షులూ చేసేస్తాయి. అయితే అపార్టుమెంట్లు అనగానే మనలా ఇసుక, సిమెంటుతో కట్టినవి కాదండోయ్... చెట్లపైన చిన్న చిన్న కర్రలు... గడ్డి ఆకులు వంటి వాటితోనే. అయితే మిగతా పక్షి గూళ్లలా ఇవి చిన్నగా ఉండవు. భారీ పరిమాణంలో ఉంటాయి. లోపల అంతరాలు అంతరాలుగా వందల సంఖ్యలో గదులుంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే బోలెడు పక్షులు కలిసి ఒకే పెద్ద పక్షి గూడుని నిర్మించుకుంటాయన్నమాట.

■ ఈ గూళ్ల కొలతలు వింటే అయ్య బాబోయ్ అనేస్తారు. ఇరవై అడుగుల వెడల్పు, పది అడుగుల ఎత్తు, వెయ్యి కిలోల బరువుతో ఉంటాయివి. 100 జంటల పక్షులుండేంత పరిమాణం ఈ గూళ్లది.



> ■ ఆశ్చర్య పరిచే సంగతి తెలుసా? చెట్లు, విద్యుత్తు స్తంభాలపై కట్టుకునే ఈ గూళ్లు గాలి వానకో, వాన నీటికో అంత సులువుగా కూలిపోవట. ఏకంగా ఏళ్లకు ఏళ్లు దృఢంగా స్థిరంగా ఉంటాయట.

ఈ గూళ్లతో ఏకంగా చెట్టే పడిపోగలదు.

■ అద్భుతమైన ఈ గూటికి... ఎండిపోయిన చెట్ల కొమ్మలే సిమెంట్. మనం ఇంటిని అలంకరించుకున్నట్టే ఈ పక్షులు కూడా గూటి లోపల నిర్మాణానికి గడ్డి, దూది, ఆకులు, ఈకల్ని వాడేస్తాయి. పది అంగుళాల పొడవుతో మూడు అంగుళాల వెడల్పుతో ద్వారమూ నిర్మించుకుంటాయి. వీటికి ఎంత తెలివంటే... పాముల్లాంటి శత్రువులు లోపలికి చొరబడకుండా ముళ్లతో ప్రత్యేకఏర్పాటు చేసుకుంటాయి.


■ అంతేకాదూ... ఈ గూళ్ల మధ్యలో హాలు లాంటి విశాలమైన గది దాని చుట్టూ బోలెడు బుల్లి గదులు ఉంటాయి. వీటి ప్రత్యేకతలు ఏమిటంటే... గూడు మధ్యలోని పెద్ద గది ఉష్ణాన్ని నిలిపి ఉంచుకుంటూ రాత్రుల్లో వెచ్చగా ఉంటుంది. పగటిపూట బయట వాతవరణ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుందిగా... దానికి తగ్గట్టు చుట్టూ ఉన్న గదులు పగటిపూట 7 నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌తో చల్లగా ఉంటాయట. ఏమైనా భలే ఏర్పాటులెండి.

■ వీటిని చూస్తే మనకే కాదూ ఇతర జాతి పక్షులకూ ముచ్చటేస్తుందేమో... అందుకే పిగ్మీ ఫాల్కన్, రెడ్ హెడ్డెడ్ ఫించెస్ వంటి పక్షులూ ఈ గూళ్లను ఎంచక్కా వాడేసుకుంటాయి.

■ ఐదున్నర అంగుళాల పొడవు, 26 నుంచి 32 గ్రాముల బరువుండే ఈ పక్షుల చిరునామా ఆఫ్రికా.

■ ఈ చిట్టిపొట్టి పిట్టలు... కీటకాలు, పురుగులు, విత్తనాల్లాంటివి తిని పొట్ట నింపుకొంటాయి. ఇవి నీటిని తాగవట. పదార్థాల నుంచే అవసరమయ్యే తేమను గ్రహిస్తాయట.

అంకెల్లో బొమ్మ



ఆణిముత్యం


మౌనంగా ఉండటం అంటే మనం ఇంకో మార్గం ద్వారా మన వాదనను కొనసాగించడమే

– చేగువేరా

నేర్చుకుందాం!

Lose = కోల్పోవడం
Loose = వదులుగా ఉన్న


దారేది?



బావిలో నీరు వేడిగా ఉంటుందేం?

ప్రశ్న: బావిలో నీరు చలికాలంలో వేడిగా, వేసవి కాలంలో చల్లగా ఎందుకుంటుంది?


జవాబు: నీటికున్న ఉష్ణ వాహకత్వ లక్షణం వల్ల ఈ తేడా వస్తుంది. నీటి ఉష్ణవాహకత చాలా తక్కువ. వేసవికాలంలో పగలు చాలా వేడిగా ఉంటుంది. అయినా ఆ వేడిని నీరు గ్రహించి వేడిగా కావడానికి సాయంత్రం వరకూ పడుతుంది. అందుకే వేసవి కాలంలో పగలు బావి నీళ్లు చల్లగా ఉంటాయి. రాత్రి పూట కాస్త వెచ్చగా అనిపిస్తాయి. అదే విధంగా చలికాలంలో పగటిపూట ఉన్న చల్లదనాన్ని మెల్లగా పొందుతాయి. కానీ పగటి పూట ఉన్న ఎంతోకొంత ఎండ వల్ల వచ్చిన వేడిని గ్రహించడానికి సాయంత్రం వరకూ పడుతుంది. ఆ వేడి మరుసటి రోజు పగటి పూట వరకూ అంతో ఇంతో ఉంటుంది. చలి కాలంలో రాత్రి పూట బయట ఉన్న చలి వల్ల, బావి నీటికున్న అధమ ఉష్ణ వాహకత్వం వల్ల తన దగ్గరున్న వేడిని అంత తొందరగా కోల్పోదు. అందువల్ల పగటి పూట బావి నీరు కొంత వెచ్చగా అనిపిస్తుంది. ఒక్కోసారి మనం బయట ఉన్న లోహ పదార్థాల్ని తాకి, బావిలో నీటిని తాకితే అవి వెచ్చగా, లోహపు వస్తువులు చల్లగా అనిపిస్తాయి. అందుకు కారణం లోహపు వస్తువు వేడిగా ఉందని, బావిలో నీరు చల్లగా ఉందని భావించకూడదు. మన శరీరం నుంచి వేడిని స్వీకరించేతత్వం లోహపు వస్తువులకు ఎక్కువగా ఉండటం వల్ల అవి చల్లగా, నీటికి ఆ తత్వం తక్కువగా ఉండటం వల్ల సాధారణంగా అలా అనిపిస్తాయి.



– ప్రొ॥ ఎ.రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

సబ్జెక్ట్ ల్యాబ్ — ఇంగ్లిష్

ఆంగ్ల అచ్చులైన a, e, i, o, u లను బొమ్మల ఆధారంగా సరైన చోట నింపితే పదాలు అర్థవంతమవుతాయి.



స్కూల్ సవాల్ — జర్మనీ రాజధాని?

1. మన దేశంలో 'సిటీ ఆఫ్ సెవెన్ ఐలాండ్స్' అని ఏ నగరాన్ని పిలుస్తారు?
2. 'రాజతరంగిణి' రాసిందెవరు?
3. జర్మనీ రాజధాని ఏది?



దారిశెట్టి సాన్వి, కృష్ణవేణి పాఠశాల, సిర్పూర్ కాగజ్‌నగర్

జవాబులు: స్కూల్ సవాల్: 1. ముంబయి 2. కల్హణుడు 3. బెర్లిన్
సబ్జెక్ట్ ల్యాబ్ - ఇంగ్లిష్: 1-A 2-I 3-O 4-E 5-E 6-A 7-U 8-I



మెయిన్‌రోడ్డులో జనసందోహం



పుష్కరఘాట్ కూడలిలో వాహనాలు

నూతన జాతర!

రాజమహేంద్రవరం మెయిన్ రోడ్డు జన జాతరగా మారింది. వ్యాపార కేంద్రంగా ఉన్న ఈ ప్రాంతం నూతన సంవత్సర వేళ మరింత కళకళలాడింది. దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. సోమవారం సాయంత్రం జన సందోహం మరింత పెరిగింది. పుష్కరఘాట్ కూడలి వద్ద గల పార్కింగ్ స్థలంలో వాహనాలు అధిక సంఖ్యలో చేరాయి. –ఈనాడు, రాజమహేంద్రవరం

నీరు రాదు.. నాట్లు పడవు

ఇదీ ఏలేరు ఆయకట్టు పరిధిలో శివారు భూముల పరిస్థితి

కిర్లంపూడి, న్యూస్‌టుడే: ఏలేరు ఆధారిత ఆయకట్టులో నిర్దిష్ట ఆయకట్టుకు పూర్తిగా నీరు అందడంలేదు. ఎక్కడో గొల్లప్రోలు, తొండంగి మండలాల పరిధిలోని పీబీసీ ఆయకట్టుకు గోదావరి నీరు అందించాల్సి ఉన్నప్పటికీ ఏలేరు నీటినే విడుదల చేస్తున్నారు. నాయకుల సిఫార్సుతో పీబీసీకి మాత్రం వంతులతో సంబంధం లేకుండా నెలరోజులుగా వందల క్యూసెకుల నీరు ముక్కొల్లు రెగ్యులేటరు నుంచి వరదకాలువ ద్వారా విడుదల చేస్తున్నారు. ఏలేరు ప్రాజెక్టు పరిధిలోకి కిర్లంపూడి, పిఠాపురం, పెద్దాపురం, జగ్గంపేట సెక్షన్లు వస్తాయి. వీటి పరిధిలో వివిధ కాలువల చివర అధికారిక ఆయకట్టుకు ఇప్పటికీ పూర్తిస్థాయిలో సాగునీరు అందడంలేదు. ఒకపక్క నారుమళ్లు ఎదిగిపోయాయి. నాట్లు వేయడానికి సాగునీరు అందక నారుముదిరిపోయే పరిస్థితి. దమ్ములకు నీరు సరిపోక వరినాట్లను రైతులు వాయిదా వేస్తున్నారు. కిర్లంపూడి సెక్షన్ పరిధిలోని సింహాద్రిరాజు కాలువ చివర ఉన్న బాడవ పొలాలు, బి.కొత్తూరు, జగపతిరాజాపురం, ముక్కొల్లు పుట్టకొండయ్యకాలువ చివర ఉన్న గోకాడ, రాపర్తి పొలాలకు సాగునీరు పుష్కలంగా అందడంలేదు. అదే గ్రామంలో ఉన్న ముక్కొల్లు రెగ్యులేటరు గేట్లు పడగొట్టి సాగునీరు కిందకు మళ్లిస్తుండడంతో ఆ రెగ్యులేటరుపై ఉన్న ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు పారక కాలువలు వెలవెలబోతున్నాయి. ఈ పరిస్థితులను ఏలేరు ఆధారిత ఆయకట్టు రైతులు జీర్ణించుకోలేక పోతున్నారు.



ముక్కొల్లు రెగ్యులేటరు నుంచి పీబీసీ ఆయకట్టుకు వదులుతున్న నీరు

నిలిచిన గోదావరి నీటి సరఫరా

సెప్టెంబరు నెలలో గోదావరి నీటిని పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా పోలవరం కాలువ ఏలేరు ప్రాజెక్టులోను, ఏలేరు ప్రధాన కాలువలో కలిసేలా నీటిని కొద్దిరోజులపాటు లిఫ్ట్ చేశారు. ఆ తరువాత గోదావరిలో నీటిమట్టం పడిపోవడంతో ఏలేరుకు గోదావరి నీటి తరలింపును పూర్తిగా ఆపేశారు. దీంతో ప్రస్తుతం ఏలేరు ప్రాజెక్టులో ఉన్న నీటినే రబీలో మూడు సెక్షన్ల పరిధిలో సుమారు 40వేల ఎకరాలకు అందించాల్సి ఉంది. పీబీసీ ఆయకట్టుపరిధిలో సుమారు 15వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చే చర్యలు చేపట్టారు. ప్రాజెక్టుపరిధిలోని ఆయకట్టు కాలువలకు పీబీసీ ఆయకట్టు దూరంగా ఉండడంతో అక్కడ పొలాలకు సాగునీరు అందించడానికి ఎక్కువ దూరం కాలువల ద్వారా చెరువులకు చేరి ఆ తరువాత పంటపొలాలకు పారాల్సి ఉంది. ఈక్రమంలో ఎక్కువ నీరు వృధా అవుతోంది. ఏలేరు ఆయకట్టు పరిధిలో రైతులు పడుతున్న ఇబ్బందులు సంబంధిత అధికారులకు కనిపించడంలేదు. ఒక పక్క నారుమళ్లు ముదిరి పోతుండడంతోపాటు నేరుగా వెదజల్లే విధానానికి, దమ్ములకు ఆలస్యం అవుతోందని రైతులు వాపోతున్నారు. ఈ పరిస్థితుల్లో కిర్లంపూడి మండల పరిధిలోని గోనేడ, తామరాడ, పాలెం, సోమరాయణింపేట, రామచంద్రపురం తదితర గ్రామాలకు సాగునీరు పూర్తిగా అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



కిర్లంపూడి సింహాద్రిరాజు కాలువ కింద నారు ఎదిగినా నీరు లేక ఇలా ఉంచారు

ఎక్కడ సమస్య ఉందో గుర్తిస్తాం

గోదావరి ఆయకట్టు పరిధిలోని పిఠాపురం బ్రాంచి కెనాల్ (పీబీసీ)కి ఏలేరు నీరు అందించాలి. గోదావరిలో సాగునీరు సమృద్ధిగా లేకపోవడంతో ఏలేరు జలాలు పీబీసీకి అందిస్తున్నాం. ఏలేరు ఆధారిత ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగునీటి ఇబ్బందులపై మూడురోజులుగా డీఈఈ స్థాయి అధికారులు పరిశీలించారు. ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించి ఆసమస్యలు పరిష్కరించేందుకు ఆయా కాలువలకు ఎక్కువ నీరువదిలేందుకు చర్యలు తీసుకుంటాం. ఆయకట్టు పరిధిలో వరినాట్లు వేసేందకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.

- నాగేశ్వరరావు,
నీటిపారుదలశాఖ ఏఈఈ, కిర్లంపూడి.

7 నుంచి కాంగ్రెస్ మహా పాదయాత్ర



మహాపాదయాత్ర గోడపత్రికను ఆవిష్కరిస్తున్న డీసీసీ అధ్యక్షుడు నానాజీ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 7, 8, 9, 10వ తేదీల్లో చేపట్టనున్న మహా పాదయాత్ర గోడపత్రికను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంతం నానాజీ ఆవిష్కరించారు. సోమవారం స్థానిక గొడారిగుంటలో ఆయన నివాసం వద్ద పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7న ధవళేశ్వరంలోని కాటన్ విగ్రహం వద్ద మహా పాదయాత్రను పుదిచ్చేరి ముఖ్యమంత్రి నారాయణస్వామి ప్రారంభిస్తారన్నారు. తొలిరోజు ఈ పాదయాత్ర ధవళేశ్వరం మీదుగా పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు చేరుకుని గోపాదాలరేవు వద్ద రాత్రి బస చేస్తారన్నారు. అక్కడి నుంచి కాపవరం, పట్టిసీమ మీదుగా పోలవరం చేరుకుంటుందన్నారు. 10న పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వద్ద నిరాహారదీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ దీక్షలో లోక్‌సభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే పాల్గొంటారన్నారు. రాజ్యసభ ఎంపీ రామచంద్రరావు, మాజీ కేంద్ర మంత్రులు పళ్లంరాజు, జేడీ శీలం, పనబాక లక్ష్మి తదితరులు పాదయాత్రలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ఛైర్మన్ గుల్లా ఏడుకొండలు, పీసీసీ కార్యదర్శి దాకే రఘు, పీసీసీ సభ్యులు తూము కృష్ణచైతన్య, శిరంగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉప ముఖ్యమంత్రి రాజప్ప

రహదారుల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా రహదారులు, భవనాల శాఖ ఉద్యోగుల సంఘం (1566/89) రూపొందించిన క్యాలెండర్-2018ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఆవిష్కరించారు. స్థానిక ఉప ముఖ్యమంత్రి విడిది కార్యాలయంలో క్యాలెండర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రహదారుల అభివృద్ధికి ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ జేఏసీ అమరావతి జిల్లా ఛైర్మన్ పితాని త్రినాథ్, ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసా సామ్యూల్‌దివాకర్, ఆర్అండ్‌బీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గుద్దటి రామ్మోహన్, సహ అధ్యక్షుడు కె.రత్నవరహాలరాజు, కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు టి.దొరబాబు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



బండారులంకలో చౌకధరల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న శ్రీనివాసరావు

నాణ్యమైన సరకులు అందించాలి

బండారులంక (అమలాపురం గ్రామీణం), న్యూస్‌టుడే: చౌకధరల దుకాణాల ద్వారా లబ్ధిదారులకు నాణ్యమైన సరకులు అందించాలని రాష్ట్ర ఆహార మండలి సభ్యుడు నాగాబత్తుల శ్రీనివాసరావు అన్నారు. అమలాపురం గ్రామీణ మండలం బండారులంకలోని 34వ చౌకధరల దుకాణాన్ని సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకలను పరిశీలించారు. సరకుల నాణ్యతపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తంచేశారు. సరకుల పంపిణీలో డీలర్లు నాణ్యత పాటించాలని, లేనిపక్షంలో కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట సర్పంచి బడుగు సత్యనారాయణ, చేనేత సహకార సంఘాధ్యక్షుడు పుత్సల వరదరాజులు, ఎంపీటీసీ మంద నాగలక్ష్మి, ఎమ్మెస్వో అడపా భాస్కర్‌రావు, ఉప సర్పంచి పిచ్చిక శ్యామ్, వీఆర్వో నవుంద్రు జయరాజు, పంచాయతీ కార్యదర్శి ఆర్.ఎస్.ఎస్.సూరపరాజు తదితరులు ఉన్నారు.

కలెక్టర్ బంగ్లాలో నూతన సంవత్సర వేడుకలు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడలోని కలెక్టర్ విడిది కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కలెక్టర్ కార్తికేయ మిశ్రాను జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంతరం ఉమా మనోవికాస కేంద్రం చిన్నారుల మధ్య ఆయన నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. జిల్లా అటవీ అధికారిణి నందిని సలారియా కలెక్టర్‌కు మొక్కను బహూకరించారు. ఎస్పీ విశాల్‌గున్ని, సంయుక్త కలెక్టర్ మల్లికార్జున, సంయుక్త కలెక్టర్- 2 రాధాకృష్ణమూర్తి, శిక్షణ ఐఏఎస్ ఆనంద్, డీఆర్వో నాగేశ్వరరావు, సమాచార శాఖ డీడీ ఫ్రాన్సిస్, డీపీఆర్వో మోహనరావు కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ బంగ్లా ప్రాంగణం, విడిది కార్యాలయాల్లో జేసీ మల్లికార్జున, జేసీ-2 రాధాకృష్ణమూర్తి, ఆర్డీవో రఘుబాబు వేడుకలు జరిపారు. కాకినాడలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో సంబరాలు జరుపుకొన్నారు.



కలెక్టర్ కార్తికేయమిశ్రాకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎస్పీ విశాల్‌గున్ని, పోలీసు అధికారులు

యాత్రకు ముందు యాతనలెన్నో..!

➢ పాపికొండలు పర్యాటకులకు అవస్థలు
➢ అంగుళూరు బోటు పాయింట్ వద్ద పరిస్థితి ఇదీ..



పర్యాటక బోటు కోసం అంగుళూరు వద్ద మండుటెండలో గట్టుపై నిరీక్షిస్తున్న పర్యాటకులు

ఒకవైపు రోజూ వందల సంఖ్యలో పర్యాటకులు.. మరోవైపు నిలబడేందుకు నీడలేని పరిస్థితి.. కూర్చునేందుకు చోటుదొరకని దుస్థితి.. ముక్కుమూసుకునేలా దుర్వాసన వచ్చేలా దిగజారిన పారిశుద్ధ్యం.. ఇవీ.. పాపికొండలు వెళ్లే పర్యాటకులు అంగుళూరు బోటు పాయింట్ వద్ద నిత్యం ఎదుర్కొనే సమస్యలు.

న్యూస్‌టుడే, దేవీపట్నం

చుట్టూ ఎత్తైన పాపికొండల మధ్య గలగలా పారే గోదావరి నదిలో పాపికొండలు విహారయాత్ర మరిచిపోలేని జ్ఞాపకం. అందుకే రాష్ట్రం నలుమూలల నుంచి వందల సంఖ్యలో పర్యాటకులు నిత్యం వస్తుంటారు. సెలవు రోజుల్లోనైతే టికెట్లు సైతం దొరకని పరిస్థితి ఉంటుంది. ఇలా రూ. లక్షల్లో ఆదాయం వస్తున్నా.. సంబంధిత విభాగాలకు పర్యాటకుల ఇబ్బందులు పట్టడం లేదు. దేవీపట్నం మండలం అంగుళూరు, పశ్చిమ గోదావరి జిల్లాలోని పోలవరం నుంచి మొత్తం 24 బోట్లు, 8 లాంచీలు, వరరామచంద్రాపురం మండలంలోని పోచారం నుంచి బోట్లు, లాంచీలు కలిపి మొత్తం 34 ఉండగా.. రెండు చోట్ల నుంచి నిత్యం పాపికొండలు విహారయాత్రలకు పర్యాటకులు పోటెత్తుతారు.

బోటు వచ్చే వరకు ఎండలో..

బయట ప్రాంతాల నుంచి పాపికొండలకు వచ్చే పర్యాటకులు తొలుత రాజమహేంద్రవరం చేరుకుని అక్కడి నుంచి నేరుగా దేవీపట్నం మండలంలోని అంగుళూరు వద్ద గోదావరి రేవుకు వాహనాలపై చేరుకుంటారు. అంగుళూరు గోదావరి రేవు వద్ద పర్యాటకులు కూర్చోవడానికి సైతం ఏవిధమైన ఏర్పాట్లు లేవు. దీంతో మండు టెండలో బోటు వచ్చే వరకు నిరీక్షిస్తున్నారు.

పారిశుద్ధ్యం అధ్వానం

పర్యాటకులు ఉండే ప్రాంతమంతా తాగిపడేసిన కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ వ్యర్థాలతో దుర్వాసన సైతం వస్తోంది. మరుగుదొడ్ల పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. తాత్కాలికంగా వెదురు తడికలతో ఏర్పాటు చేసిన మరుగుదొడ్లకు పూర్తిస్థాయిలో రక్షణ లేకపోవడంతో మహిళలు అటువైపు వెళ్లేందుకు ఇష్టపడటం లేదు. చిన్నపిల్లలతో వచ్చే పర్యాటకులు బోట్లు వచ్చే వరకు చెట్ల కింద, గోదావరి ఒడ్డున ఎదురు చూడవలసిన పరిస్థితి ఏర్పడింది.



బోటు ఎక్కే ప్రాంతంలో అధ్వానంగా పారిశుద్ధ్యం



బోటు వద్ద ప్రమాదకరంగా విద్యుత్తు మోటారు

దైవదర్శనం బహుకష్టం

అంగుళూరు నుంచి పాపికొండలకు బయలు దేరే పర్యాటక బోట్లును గండి పోశమ్మ ఆలయం వద్ద అమ్మవారి దర్శనం కోసం నిలుపుతారు. ఇక్కడా ఇబ్బందులు తప్పడం లేదు. ఆలయం వద్ద పర్యాటకులు దిగే ప్రాంతం పిచ్చి తుప్పలతో నిండి ఉంది. మెట్ల మార్గానికి ఒక వైపు చెత్తాచెదారం పేరుకుపోవడంతో అమ్మవారి దర్శనం కోసం పైకి వెళ్లే పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడి సమస్యలపై బోటు జూనియర్ సూపరింటెండెంట్ బి.రత్నరాజును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా అంగుళూరు వద్ద పర్యాటకులు పడుతున్న ఇబ్బందులు ఇప్పటికే తమ దృష్టికి వచ్చాయన్నారు. ఈ సమస్యలను పర్యాటక శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.



ఇరుకు దారిలో బోట్లు వద్దకు వెళ్తూ..
(అంతరచిత్రం) బోటు ఎక్కాలంటే ఈ కష్టాలు తప్పవు

ఇరుకు దారిలో..

గోదావరి గట్టుపై నుంచి బోటు ఎక్కే వరకు పర్యాటకులకు పరీక్షలు తప్పడం లేదు. ఒడ్డుపై నుంచి బోటు ఎక్కడానికి సరైన మెట్ల మార్గం లేకపోవడంతో జారిపడి గాయాలపాలవుతున్నారు. బోట్లన్నీ ఒకేసారి ఒడ్డుకు చేరడంతో ఇరుకు మార్గంలో వెళ్లవలసి వస్తోంది. బోట్లు ఎక్కే ప్రాంతంలో పంట పొలాలకు నీటిని సరఫరా చేసే విద్యుత్తు మోటరు ప్రమాదకరంగా మారింది. సుమారు ఆరు బోట్లను విద్యుత్తు మోటార్ పక్కనుంచే బోట్లు ఎక్కుతున్నారు. అక్కడ ఏవిధమైన హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో పర్యాటకులు భయాందోళన వ్యక్తం చేశారు. గట్టుపై నుంచి బోటు ఎక్కే సమయంలో కొంత మంది జారిపడిపోతున్నారు. ఒడ్డు దిగడానికి, బోట్లు ఎక్కడానికి ఇద్దరు ముగ్గురు సాయం అవసరం అవుతోందని విశాఖపట్నానికి చెందిన ఓ పర్యాటకుడు ఆవేదన వ్యక్తం చేశారు.



హాజరైన కలెక్టర్, జేసీ, అధికారులు

అరాచక శక్తులను అరికట్టాలి

సీఎం చంద్రబాబు ఆదేశం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో హింసాత్మక ధోరణులు, అరాచక శక్తులను అత్యాధునిక టెక్నాలజీతో సమర్థవంతంగా అరికట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సోమవారం ఆయన వివిధ జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులతో శాంతిభద్రతల పరిరక్షణపై దూరదృశ్య సమావేశం నిర్వహించారు. కాకినాడలోని కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కార్తికేయ మిశ్రా, జేసీ మల్లికార్జున, జేసీ-2 రాధాకృష్ణమూర్తి, ఐటీడీఏ పీవోలు దినేశ్‌కుమార్, అభిషిక్త్‌కిషోర్, రంపచోడవరం సబ్‌కలెక్టర్ వినోద్‌కుమార్, ఓఎస్డీ అద్నాన్ హాజయ్యారు. రాజమహేంద్రవరం లాలాచెరువులోకి ఓ ప్రార్థనా మందిరంలో మౌజన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఫరూక్ హత్య, విజయవాడలో అంబేడ్కర్, రంగా విగ్రహాలు ధ్వంసం చేయడం వంటి దుశ్చర్యలతో విద్వేశాలు ప్రబలి, ఉద్రిక్త వాతావారణం ఏర్పడిందన్నారు. ఇటువంటివి రాష్ట్ర అభివృద్ధి, నవ నిర్మాణానికి ప్రతిబంధకాలుగా మారతాయన్నారు. ఈ చర్యలకు పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించి విద్రోహ శక్తులకు గట్టి హెచ్చరికలు ఇవ్వాలన్నారు. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, షాపింగ్‌మాల్స్ వద్ద సీసీ కెమెరాల వ్యవస్థను విస్తృతం చేసి, రియల్ టైమ్ గవర్నెన్స్‌కు అనుసంధానం చేయాలన్నారు. నేర పరిశోధన, నిరూపణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. అనంతరం మంగళవారం నుంచి నిర్వహించే జన్మభూమి- మాఊరు కార్యక్రమంపై సమీక్షించారు.

కాలమానిని ఆవిష్కరణ

రంపచోడవరం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) నూతన డైరీని రంపచోడవరం ఐటీడీఏ పీవో ఏఎస్ దినేష్‌కుమార్, క్యాలెండర్‌ను సబ్‌కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, గిరిజన సంక్షేమశాఖ డీడీ సరస్వతి సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు లండా వేణుగోపాల్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న పీవో, సబ్‌కలెక్టర్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

గోకవరం: ద్విచక్రవాహనం అదుపుతప్పి పడిపోవడంతో ఒక వ్యక్తి మృతి చెందాడు. రంపయర్రంపాలానికి చెందిన కాళ్ల నాగేశ్వరావు(43) ఆదివారం రాత్రి గోకవరం నుంచి రంపయర్రంపాలెం వెళుతుండగా బురదకాలు వంతెన దాటిన తరువాత ద్విచక్రవాహనం అదుపుతప్పి పడిపోయాడు. అతడిని గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుమలరావు తెలిపారు.

న్యాయం చేసేవరకు నిరసన

❑ భర్తతో కలిసి ఉంటానంటే విడదీయాలని చూస్తున్నారు ❑ వివాహిత ఆవేదన

కొంతమూరు(క్వారీసెంటర్), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం గ్రామీణ మండలం కొంతమూరులోని తన భర్త ఇంటి వద్ద ఓ మహిళ నిరసన వ్యక్తం చేసిన విషయం విదితమే. తనకు న్యాయం జరిగేంత వరకు ఈ నిరసన విరమించేది లేదని ఆమె స్పష్టం చేసింది. సోమవారం కూడా భర్త ఇంటి వద్దనే తన తల్లితోపాటు కూర్చొని పోరాటం కొనసాగించింది. కొంతమూరుకు చెందిన అంబటిపూడి రవీంద్రకు, హైదరాబాదులోని మియాపూర్‌కు చెందిన శ్రీలలితకు 2016 ఆగస్టులో వివాహమైంది. వివాహానంతరం కొన్ని రోజులు బాగానే ఉన్నామని, తరువాత తన భర్త చరవాణిలో వేరే అమ్మాయి నుంచి వచ్చే సందేశాలను చూసి, నన్ను వివాహం చేసుకుని వేరే అమ్మాయితో సంభాషణలు ఎందుకని ప్రశ్నించడంతో వివాదం మొదలైందని శ్రీలలిత పేర్కొంది. పుట్టింటిలో విడిచిపెట్టి సంవత్సరం గడిచిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న నన్ను చూసి తల్లితండ్రులు దిగులు చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. రెండ్రోజులుగా ఇక్కడ ఉన్నా కనీసం తన అత్తింటి వారు స్పందించకపోవడం బాధాకరంగా ఉందని తెలిపింది. వివాహం అందరి ఇష్టంతో పెద్దలు కుదిర్చినదేనని, ఇప్పుడు మాత్రం తన అత్త వల్ల ఈ వివాదం ఎక్కువైందని తెలిపింది. తన భర్తతో కలిసి జీవితం పంచుకోవాలనుకుంటే అత్తింటి వాళ్లు మాత్రం కొంత సొమ్మును ముట్టజెప్పి నన్ను వదిలించుకోవాలని చూస్తున్నారని ఆమె పేర్కొంది.



భర్త ఇంటి వద్ద న్యాయం కావాలని నిరసన వ్యక్తం చేస్తున్న శ్రీలలిత



శ్రీలలిత వివాహ సమయంలో తీసిన చిత్రం

పరుగుల వరద...

❑ ఉత్కంఠగా క్రికెట్ పోటీలు ❑ సెమీఫైనల్స్‌కు చేరిన జట్లు

2-1-2018 మంగళవారం తలపడనున్న జట్ల వివరాలు....

కాకినాడ రంగరాయ వైద్య కళాశాల-ఎ గ్రౌండ్‌లో...

- ఉదయం 9 గంటలకు: క్రైట్, కోరంగి × జేఎన్‌టీయూ, కాకినాడ
- ఉదయం 10.30 గంటలకు: పి.ఆర్. డిగ్రీ కాలేజీ, కాకినాడ × క్రైట్ పి.జి. కాలేజీ, కోరంగి

కాకినాడ రంగరాయ వైద్య కళాశాల-బి గ్రౌండ్‌లో...

- ఉదయం 9 గంటలకు: శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ, రాజమహేంద్రవరం × గైట్ పాలిటెక్నిక్, రాజమహేంద్రవరం
- ఉదయం 10.30 గంటలకు: చైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డిప్లమో), కాకినాడ × క్రైట్ (డిప్లమో), కోరంగి

3-1-2018 బుధవారం తలపడనున్న జట్ల వివరాలు....

కాకినాడ రంగరాయ వైద్య కళాశాల-ఎ గ్రౌండ్‌లో... (సీనియర్ విభాగం)

- ఉదయం 8 గంటలకు: మొదటి సెమీఫైనల్ విన్నర్ × రెండవ సెమీఫైనల్ విన్నర్

కాకినాడ రంగరాయ వైద్య కళాశాల-బి గ్రౌండ్‌లో... (జూనియర్ విభాగం)

- ఉదయం 8 గంటలకు: మొదటి సెమీఫైనల్ విన్నర్ × రెండవ సెమీఫైనల్ విన్నర్

భానుగుడి సెంటర్, న్యూస్‌టుడే: ఈనాడు- ఈతరం క్లబ్, స్ప్రైట్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, తిరుమల విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ఈనాడు' క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీలు సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. కాకినాడలోని రంగరాయ వైద్యకళాశాల క్రీడా మైదానంలో సోమవారం జరిగిన క్రికెట్ పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. మంగళవారం నుంచి కాకినాడలో సెమీ ఫైనల్స్ జరుగనున్నాయి. ఈ పోటీలకు ట్రస్టు ఆసుపత్రి అంబులెన్స్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసింది.



జేఎన్‌టీయూకే బ్యాట్స్‌మేన్ జగదీష్‌ను రనౌట్ చేసిన ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ క్రీడాకారుడు

రంగరాయ వైద్యకళాశాల క్రీడామైదానంలో

● ఆదిత్య ఇంజినీరింగ్, జేఎన్టీయూకే ఇంజినీరింగ్ కళాశాల జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో జేఎన్టీయూకే జట్టు విజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన ఆదిత్య జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 63 పరుగులు చేసింది. ఈ జట్టులో రాంబాబు 14, కన్నబాబు 11 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన జేఎన్టీయూకే జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 6 వికెట్ల నష్టానికి 66 పరుగులు చేసి విజయం సాధించింది. ఈ జట్టులో ప్రతాప్ 13 అత్యధిక పరుగులు చేశాడు. దీంతో జేఎన్టీయూకే జట్టు సెమీఫైనల్స్‌కు చేరుకుంది.

● ఆదిత్య, పీఆర్ డిగ్రీ కళాశాల జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన పీఆర్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసింది. ఈ జట్టులో నవీన్ 25 బంతుల్లో బంతుల్లో 43 పరుగులు, చక్రవర్తి 20 బంతుల్లో 24 పరుగులు చేశారు. అనంతరం 91 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆదిత్య జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 6 వికెట్ల నష్టానికి 85 పరుగులు చేయగలిగింది. ఐదు పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఈ జట్టులో కాశీ 22 బంతుల్లో 40 పరుగులు చేశాడు. పీఆర్ జట్టులోని మహేష్ 3, వినయ్ 2 వికెట్లు తీసి జట్టుకు విజయాన్నందించారు.

● వీఎస్ఎం ఇంజినీరింగ్ కళాశాల, క్రైట్ ఎలెవన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో క్రైట్ జట్టు విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన క్రైట్ ఎలెవన్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 92 పరుగులు చేసింది. ఈ జట్టులో ప్రభ 16 బంతుల్లో 33, సాయికుమార్ 10 బంతుల్లో 19 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన వీఎస్ఎం జట్టు నిర్ణీత 7 వికెట్ల నష్టానికి 46 పరుగులు చేయగలిగింది. ఈ జట్టులో కుమార్ 16 పరుగులు చేశారు. దీంతో క్రైట్ జట్టు విజయం సాధించింది.

● క్రైట్ పీజీ, గైట్ ఇంజినీరింగ్ కళాశాలల జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో క్రైట్ పీజీ జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన క్రైట్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 118 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ జట్టులోని జి.వీరబాబు 26 బంతుల్లో 56 పరుగులు చేశాడు. ఇందులో 2 సిక్స్‌లు, 9 ఫోర్లున్నాయి. వెంకి 12 బంతుల్లో 25 పరుగులు చేశాడు. లక్ష్య ఛేదనకు దిగిన గైట్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 85 పరుగులు చేసింది. ఈ జట్టులో ఎస్.నరేష్ 29 బంతుల్లో 54 పరుగులు చేశాడు. ఇందులో 2 సిక్స్‌లు, 4 ఫోర్లున్నాయి. ఇతను అర్ధ సెంచరీ చేసిన తర్వాత ఔటవడంతో జట్టుకు తీరని దెబ్బ తగిలింది. మొదట్నుంచి మంచి ఊపు మీదున్న క్రైట్ పీజీ జట్టు విజయం సాధించి సెమీఫైనల్స్‌కు చేరుకుంది.



క్రైట్ పీజీ, గైట్ ఇంజినీరింగ్ జట్ల మధ్య మ్యాచ్



క్రైట్, వి.ఎస్.ఎం. ఇంజినీరింగ్ కళాశాలల జట్ల మధ్య

సత్యదేవుని దర్శించుకున్న ప్రముఖులు

అన్నవరం, న్యూస్‌టుడే : పలువురు ప్రముఖులు సోమవారం అన్నవరం వచ్చి సత్యదేవుని దర్శించుకున్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు, జిల్లా ఎస్పీ విశాల్ గున్ని, కాపు కార్పొరేషన్ ఛైర్మన్ రామానుజయ తదితరులు స్వామిని దర్శించుకున్నారు. వారికి అధికారులు ఆలయమర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వేదపండితులు ఆశీర్వచనం గావించి ప్రసాదం అందించారు.



స్వామివారి సన్నిధిలో ఎస్పీ

అటవీ భూముల్లో ఖనిజ తవ్వకాలకు అవకాశం లేదు

కలెక్టర్ స్పష్టీకరణ

స్పందనకు వందనం

కాకినాడ, ఈనాడు : అటవీ భూముల్లో ఖనిజ తవ్వకాలకు అవకాశం లేదని కలెక్టర్ కార్తికేయ మిశ్రా స్పష్టం చేశారు. మారేడుమిల్లి మండలం మద్దివీడు గ్రామం వద్ద లాటరైట్ తవ్వకాల కోసం గిరిజన సొసైటీ పేరుతో ఓ ప్రజాప్రతినిధి తీవ్రంగా ప్రయత్నాలు సాగిస్తున్న వైనంపై 'ఖనిజంపై ఖద్దరు కన్ను' అనే శీర్షికన ఆదివారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనంపై స్పందించిన కలెక్టర్ 'ఈనాడు'తో మాట్లాడుతూ అసలు అటవీ భూముల్లో మైనింగ్‌కు ఎలా అనుమతిస్తామని పేర్కొన్నారు. చిరుత పులులు సంచరించే ఈ ప్రాంతంలో పలు రకాల వన్యప్రాణులు నివాసం ఉంటున్నాయని తెలిపారు. ఎవరైనా అడిగితే చిరుత పులుల పాదముద్రల ఫోటోలు కూడా తీసిస్తామన్నారు. వన్యప్రాణులు తిరిగే ప్రాంతంలో అడవులను నరికివేయడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని తెలిపారు. భవిష్యత్తులో ఇది రిజర్వ్ ఫారెస్టులో అంతర్భాగమవుతుందన్నారు. ఇప్పటికే జాయింట్ కలెక్టర్ నివేదికతో పాటు అటవీ శాఖ అధికారులు ఇచ్చిన నివేదికల్లోనూ ఇక్కడ మైనింగ్‌కు అవకాశం లేదని గట్టిగా అభ్యంతరాలు వ్యక్తం చేసిన విషయాన్ని కలెక్టర్ గుర్తు చేశారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఎన్టీఆర్ గ్రామీణ్, అందరికీ ఇళ్ల పథకాల ద్వారా చేపట్టిన గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆదేశించారు. సోమవారం కాకినాడలోని కలెక్టరేట్‌లో ఆయన మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, గృహ నిర్మాణ సంస్థ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లాలో చేపట్టిన గృహ నిర్మాణాలు మార్చి 31 నాటికి పూర్తి చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణంలో జిల్లా వెనుకబడిందని, దీనిని వేగవంతం చేయాలన్నారు. జిల్లాకు కేటాయించిన ఇళ్ల మంజూరు ఈనెల 8వ తేదీలోగా ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లి పరిస్థితిని పరిశీలించి, ఇళ్లు కేటాయించిన లబ్ధిదారులు పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జేసీ మల్లికార్జున, జేసీ-2 రాధాకృష్ణమూర్తి, రాజమహేంద్రవరం, కాకినాడ మున్సిపల్ కమిషనర్లు విజయరామరాజు, శివపార్వతి, గృహనిర్మాణ సంస్థ పీడీ వీరేశ్వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి స్కేటింగ్‌లో కేశవకృష్ణకు బంగారు పతకాలు

రాజానగరం: రోలర్ రిలే స్కేటింగ్ ఫెడరేషన్ ఇండియా ఆధ్వర్యంలో ఇటీవల మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో జరిగిన స్కేటింగ్ విభాగాల్లో గైట్ ఫార్మసీ కళాశాల విద్యార్థి ఎన్.కేశవకృష్ణ మూడు విభాగాల్లో స్వర్ణ, మరో విభాగంలో రజత పతకాలు సాధించాడు. ఈ మేరకు గైట్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఎం.డి.దన రాజు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 21న మలేషియాలో జరిగే ప్రపంచ పోటీల్లో పాల్గొనేందుకు కళాశాల యాజమాన్యం కేశవకృష్ణను స్పాన్సర్ చేసినట్లు తెలిపారు. జాతీయస్థాయి స్కేటింగ్ పోటీల్లో 300, 1000 మీటర్ల, రిలే పోటీల్లో బంగారు, 500 మీటర్ల పోటీలో రజత పతకాలు సాధించాడని ఆయన తెలిపారు. పలు పోటీల్లో పాల్గొని ఇప్పటి వరకు సుమారు 37 పతకాలను కేశవకృష్ణ సాధించాడని ఆయన చెప్పారు. స్పోర్ట్స్ ఇన్‌ఛార్జి షేక్ మీరా మాట్లాడుతూ ఈ విద్యార్థి గోవాలో నిర్వహించిన ఓపెన్ స్కేటింగ్ పోటీలో స్వర్ణపతకం సాధించాడని చెప్పారు. ఈ సందర్భంగా కేశవకృష్ణను కళాశాల ఎండీ కె.శశికిరణ్ వర్మ, ప్రిన్సిపల్ దనరాజు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.



కేశవకృష్ణను అభినందిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

జీజీహెచ్‌లో నేటి ఓపీ సేవలు

కాకినాడ క్రైం, న్యూస్‌టుడే: కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి (జీజీహెచ్)లో మంగళవారం అందుబాటులో ఉండనున్న ఓపీ సేవల వివరాలివి.

ఓపీ విభాగం	సేవలందించే రూం.నం	ఓపీ విభాగం	సేవలందించే రూం.నం
నరముల వ్యాధులు	3	చర్మ, సుఖ వ్యాధులు	14
మెడికల్	4	చిన్నపిల్లలు	15
చంటిపిల్లల శస్త్రచికిత్స	5	చెవి, ముక్కు, గొంతు	16
ఛాతి, టీబీ	5ఏ	దంత సంబంధ సమస్యలు	17
ఎముకలు	9	నేత్ర సంబంధ సమస్యలు	18
జనరల్ సర్జరీ	10	కేన్సర్	64
సైకియాట్రి	10ఎ	ఫిజియోథెరపీ	65
గర్భిణులు	11ఎ	నొప్పి నివారణ చికిత్స	66
స్త్రీల వ్యాధులు	11బి	ఏఆర్‌టీ ప్రసూతి	67

జీజీహెచ్‌లో వివిధ వైద్య సేవల మార్గ నిర్దేశానికి పర్యవేక్షణాధికారి భవంతి కింద అంతస్తులో సహాయ విభాగం ఉంది. రోగుల సహాయకులకు నామమాత్రపు ధరతో మధ్యాహ్న భోజన వసతి సుభోజనం పేరిట సర్జికల్ విభాగం వద్ద అందుబాటులో ఉంది. వార్డులు, ఇతర వైద్య సేవలందించే ప్రదేశాల్లో అక్కడి సిబ్బంది లంచం కోరడం, ఇతర సమస్యలను నేరుగా అధికారులకు ఫిర్యాదు చేసేందుకు 0884- 2302003, 0884- 2302158, 0884- 2302002 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు. అమర్‌నాథ్ యాత్రికుల కోసం ఇచ్చే వైద్య ధ్రువీకరణ పత్రాలను సోమవారం నుంచి శనివారం మధ్య కార్యాలయం పనివేళల్లో మంజూరు చేస్తారు.

TENTH Social Studies

Globalisation

2 Marks Questions

Q: Why do Government try to attract more foreign investment?

A: More foreign investment helps in increasing the economic activities. This helps in employment generation. So the Government try to attract more foreign investment.

Q: Where do MNC's setup offices and factories for production? Give reason.

A: MNC's establish offices and factories for production near the markets or places where skilled and unskilled labours are available or where factors of production is available.

Q: What are the various ways in which countries can be linked?

A: The various ways in which countries can be linked are

★ The movement of goods, services, investment and technology.

★ The movement of people between countries in search of better income, better jobs, better education.

Q: The impact of globalisation has not been Uniform. Explain the statement.

A: ★ It is benifitted to rich persons in the urban areas.

★ Some large Indian companies emerged as MNCs.

★ Thousands of small producers closed their units and met losses.

★ Many employees lost their employment and workers saw their rights erode.

Q: Why do developed countries want developing countries to liberalise their trade and investment? What do you think should the developing countries in return?

A: ★ Developed countries want developing countries to liberalise their foreign trade and foreign investment.

★ So that MNC's owned by these developed countries can expand into developing countries.

★ Developed countries with huge wealth, which is greater than the budgets of many developing countries can influence the world trade balance.

Q: Appreciate the role of WTO in promoting Globalisation.

A: W.T.O. is playing a crucial role in promoting globalisation. It promotes global business and international trade. It is the process of rapid integration of the countries. It provides a global platform to the countries for smoother solution for their problems and to establish greater free trade agreements on goods, services and technology.

Q: MNCs provide better quality products. Do you agree?

A: MNCs setup offices and factories for production in regions where they can get cheap labour and other resources.

★ The production process is divided into small parts and spread out across the globe.

★ This is done so that the cost of production is low and the MNC's can earn greater Profits giving quality products.

Q: What is the difference between foreign trade and foreign investment?

A: **Foreign trade:** It is any kind of trade (exports & imports) with other countries of the world.

Foreign investment: Private capital investment by firms of one country into those of another country is called foreign investment.

Q: What are the problems being faced by the small producers and workers by the impact of Globalisation? (2 Marks)

A: The MNC place orders for production with small producers. The products produced are sold by the MNCs under their own brand names. The MNC's have tremendous power to determine manufacturing conditions for the local producers. The History has shown the most of the local producers have failed to compete with the MNC's. So, either they have sold their units to the MNC's or have been wiped off.

ప్రతిభ

What was the previous name of WTO?

Q: Nearly all major multi nationals are American, Japanese or European such as Nike, Coca-Cola, Pepsi, Honda, Nokia. Can you guess why?

A: To start a MNC, enormous wealth is required. Only developed countries like the above can start MNC's as their wealth sometimes exceeds the entire budget of the developing countries. They are financially strong. So most of the MNC's are from America, Europe and Japan.

4 Marks Questions

Q: How has liberalisation of trade and investment policies helped the globalisation process?

A: ★ Liberalisation of trade and investment helped the Globalisation process.

★ Its policies removed many barriers and restrictions in Industrialisation.

★ Establishment of MNCs accelerated the globalisation.

★ Quality of goods increased

★ Goods and services availability is greatly increased throughout the world.

★ Due to liberalisation of trade and investment policies transport system developed well.

★ Mobile Phones, internet and computer facilities developed well.

★ We can access any information with low cost internet facilities within seconds.


Q: What were the reasons for putting barriers to foreign trade and investment by the Indian Government? Why did it wish to remove these barriers?

A: ★ To protect the producers within the country from foreign competition.

★ Industries were just coming up, with foreign competition they may not survive.

★ Foreign investment may be influence our economy.

★ Our goods quality is less than compare to foreign goods.



Writer:
K. Srinivasa Rao
Subject Expert

★ Around 1991, Indian government decided that the time had come for foreign competition.

★ It believed that competition would improve our goods quality.

★ Foreign technology help for us.

★ So it wished to removed these barriers.

Q: Globalisation will continue in the future. Can you imagine what the world would be like twenty years from now? Give reasons for your answer.

A: After 20 years the world would undergo a positive change with the features of the following.

★ Improved quality of products

★ More access to information technology

★ Healthy competition

★ Better living standards

★ Increased volume of output, income and employment.

The above changes are going to happen because-

★ Human resources are plenty.

★ Enterpreneurship will grow.

★ Domestic markets of all major countries will experience growth.

★ All major countries will have a broad resource and Industrial base.

Q: Elsewhere we read what may be development for one may be destructive for others. The setting of SEZs has been opposed by some people in India. Find out who are these people why are they opposing it.

A: ★ What may be development for one may be destructive for others.

★ The setting of Special Economic zones has been opposed by some people.

★ SEZs need not pay taxes for first five years

★ SEZs have flexible labour laws.

★ They have world class facilities

★ People are against SEZs as many companies which setup SEZs are not functioning well.

★ They were provided exemptions at the expense of other companies.

Q: How is information technology connected with globalisation? Would globalisation have been possible without the expansion of IT?

A: Information and communication technology has played a major role in spreading out production of service across countries.

★ The development in IT in the areas of computers Tele communications, internet have been changing rapidly.

★ Internet also allows us to send instant e -mail and talk across the world at negligible costs.

★ With the help of IT, Globalisation able to integrate of one's country's economy with world economy.

★ Globalisation would not have been possible without expansion of IT.

Q: Supposing you find two people arguing: One is saying that globalisation has hurt our country's development. The other is telling globalisation is helping India develop. How would you respond to these arguments?

A: Positive Impact

1) Increases in the volume of trade in goods and services.

2) Inflow of private foreign capital and export orientation of the economy.

3) Increases the volume of out put, income and employment

Negative impact

1) It may not help in achieving sustainable growth

2) It may lead to aggravation of income inequalities within countries.

3) Whatever may be the negative impacts of the globalisation I feel that it has now become a process which is catching the fancy of more and more nations. Hence we must become ready to accept globalisation with grace and also maximise economic gains from the world market.

1 Mark Questions

Q: What is Globalisation?

A: Globalisation is a major change that occurred across the globe in the late 20th century. This has political, cultural as well as economic dimensions.

Q: What is Arab spring?

A: Tunisia, Egypt were influenced by each other's revolutions and uprooting of dictators. This was called Arab spring in the media.

Q: Would you say Ford motors is an MNC? Why?

A: Yes, we can say Ford motors is an MNC, because its production units have spread over 26 countries of the world. This is the most important feature of an MNC.

Q: What was the previous name of WTO?

A: The previous name of WTO was GATT (General Agreement on Trade and Tariff)

Q: When was the W.T.O established?

A: The W.T.O was established on 01.01.1995

Q: How many countries are currently the members of the W.T.O.?

A: The W.T.O has 159 member countries as on 2.3.2013

Q: What is tariff?

A: A tax on a duty on imports which can be levied on physical units is called tariff.

Q: What is Privatisation?

A: Privatisation means encouraging private sector and discouraging public sector.

Q: Where is the Headquarters of W.T.O?

A: It is in Geneva - Switzerland.

Q: What is meant by MNC?

A: An MNC is a Multi National Corporation, owns and controls production in more than one nation.

Q: What is liberalisation?

A: Removing barriers or restrictions set by the Government is known as liberalisation.

Q: Why was World Trade Organisation setup?

A: The World Trade Organisation was setup to liberalise international trade.

Q: Define Economic reforms of New Economic Policy 1991.

A: The Economic Reforms of NEP 1991 was called liberalisation of trade and business.

Q: Expand I.B.R.D. and S.E.Z and IMF.

A: I.B.R.D: International Bank for Reconstruction and Development.

S.E.Z: Special Economic Zone

IMF: International Monetary Fund

Q: What is outsourcing?

A: Outsourcing means going out to a source outside the company to buy regular service.

Q: State the new strategies of New Economic Policy.

A: 1) Liberalisation

2) Privatisation

3) Globalisation

Q: Write any two impacts of liberalisation and globalisation in India?

A: 1) There are better services in communication sector.

2) Many food processing companies have taken over the market.

ఏపీ టెట్

శిశువికాసం, పెడగాజి

ప్రతిభ

కార్యక్రమయుత అభ్యసనంలోని పరిమితి ఏది?



రచయిత
- కోటపాటి హరిబాబు
విషయ నిపుణులు

★ అభ్యాసకుడు ఆలోచిస్తాడు, వివేచన చేస్తాడు. మొత్తాలను గ్రహించిన తర్వాత పరస్పర సంబంధాన్ని గుర్తించగలడు. సమస్యా పరిష్కార శక్తిని అంతర్గతంగా కలిగి ఉంటాడు అని తెలిపిన సిద్ధాంతం ఏది?
1) శిక్షణా సిద్ధాంతం 2) అనుకరణ సిద్ధాంతం
3) అంతర్ దృష్టి సిద్ధాంతం 4) సాంఘిక సిద్ధాంతం

జవాబు: 3

1. బి.ఎఫ్. స్కిన్నర్ అభ్యసనా సిద్ధాంతానికి సంబంధించి సత్యవాక్యాన్ని గుర్తించండి.
1) స్కిన్నర్ అభ్యసనా సిద్ధాంతం క్రియాశీలక నిబంధనం
2) ఒక జీవన వ్యవస్థతో వెలిపరిచే ఎలాంటి ప్రతిస్పందన అయినా అది పరికరాత్మక నిబంధనమే
3) పునర్బలనంతో బలపడిందే పరికరాత్మక నిబంధనం
4) పైవన్నీ

2. 'The Work of Digestive Glands' గ్రంథ రచయిత ఎవరు?
1) బి.ఎఫ్. స్కిన్నర్ 2) కోహిలర్
3) పావ్‌లోవ్ 4) థార్న్ డైక్

3. స్కిన్నర్ 'కార్యక్రమయుత అభ్యసనం'లో ఏ అంశానికి ప్రాధాన్యం లేదు?
1) బోధనాంశాలను క్లిష్టతర అంశాల ఆధారంగా అమర్చాలి
2) అభ్యాసకుడు క్రియాశీలకంగా ఉండటం జరుగుతుంది.
3) స్వీయ అభ్యసనం జరుగుతుంది
4) అభ్యసనాంశంలో బోధకుడికి అధిక ప్రాధాన్యం ఉంటుంది

4. 'అభిలషణీయమైన ప్రవర్తనను విద్యార్థుల నుంచి గుర్తించిన తర్వాత ఉపాధ్యాయుడు బహుమతి ఇవ్వడంతో ఆ ప్రవర్తన పునర్బలనం చెందేలా చేయొచ్చు' అని వివరించే అభ్యసనా సిద్ధాంతం ఏది?
1) S - R Type 2) R - Type
3) S - Type 4) R - S Type

5. నిబంధిత ప్రతిస్పందన బలపడేలా చేయడమనే ప్రక్రియ శాస్త్రీయ నిబంధనానికి ప్రధానమైంది. అయితే ఏ నియమం ఈ ప్రక్రియకు దోహదపడుతుంది?
1) పునర్బలన నియమం 2) విలుప్తీకరణం
3) అయత్నసిద్ధ స్వాస్థ్యం 4) సాధారణీకరణం

6. రాజు అనే బాలుడు ఒక మూర్తిమత్వ శోధికలోని ప్రశ్నల్లో ప్రతి 8 ప్రశ్నలు పూరించిన తర్వాత ప్రయోక్త రాజుకు మంచి బహుమతి ఇస్తున్నాడు. అయితే స్కిన్నర్ ప్రకారం ఇది ఏ రకమైన పునర్బలనం అవుతుంది?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిర నిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

7. బాలుడు ఒక ప్రశ్నావళిలోని ప్రశ్నలను పూరించే సందర్భంలో ఉపాధ్యాయుడు ప్రతి 45 నిమిషాలకు ఒకసారి బాలుడిచ్చే సమాధానాలకు పొగడ్తను అందిస్తున్నాడు. అయితే ఈ ఉపాధ్యాయుడు అనుసరిస్తున్న స్కిన్నర్ సిద్ధాంతంలోని పునర్బలనం ఏది?
1) స్థిరకాల పునర్బలనం
2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

8. పరికరాత్మక అభ్యసనంలో ఎలుక 'మీటను నొక్కడం' అనే చర్య దేనికి సంబంధించింది?
1) అసహజ ఉద్దీపన 2) నిర్నిబంధ ప్రతిస్పందన
3) అసహజ ప్రతిస్పందన 4) నిర్నిబంధిత ఉద్దీపన

9. పావ్‌లోవ్ నియమానికి సంబంధించి సత్యవాక్యాన్ని గుర్తించండి.
1) ఇందులో సాధారణంగా వదలబడిన ప్రతిస్పందనలు ఉంటాయి
2) ప్రతిస్పందన ఉంటేనే పునర్బలనం ఇవ్వబడుతుంది
3) జీవి ఎల్లప్పుడూ క్రియాత్మకంగా ఉంటుంది
4) జీవి ఎల్లప్పుడూ నిష్క్రియాత్మకంగా ఉంటుంది

10. కింద పేర్కొన్న వాక్యాల్లో ఏది సత్యం?
1) S-Type నిబంధనంలో కంటే R-Type నిబంధనంలో జీవి క్రియాత్మకం
2) R-Type నిబంధనంలో కంటే S-Type నిబంధనంలో జీవి క్రియాత్మకం
3) S-Type నిబంధనంలో కంటే R-Type నిబంధనంలో జీవి నిష్క్రియాత్మకం
4) S-Type, R-Type రెండు నిబంధనల్లో జీవి నిష్క్రియాత్మకం

11. Learning by doing అనే ప్రక్రియను ఇనుమడింపజేసుకున్న అభ్యసనా సిద్ధాంతమేది?
1) శాస్త్రీయ నిబంధనం 2) పరికరాత్మక అభ్యసనం
3) పరిశీలనాత్మక అభ్యసనం 4) బోధనా సిద్ధాంతం

12. ఒక ఉపాధ్యాయుడు తన పర్యవేక్షణలో ఒక విద్యార్థికి ఒక ప్రకల్పనను కల్పించి, ఆ విద్యార్థి చూపించే ప్రతిస్పందనలకు సరైన కాలంలో పునర్బలనం ఇవ్వలేదు. స్కిన్నర్ ప్రకారం దీన్ని ఏ పునర్బలనంగా పేర్కొనవచ్చు?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

13. ఒక ఉపాధ్యాయుడు సౌర కుటుంబం అనే పాఠ్యాంశాన్ని కృత్యాధార పద్ధతిలో బోధిస్తున్నాడు. ఈ బోధనకు ప్రేరేపితమైన విద్యార్థులు ఉపాధ్యాయుడు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తున్నారు. విద్యార్థులకు వెంటనే పొగడ్త కల్పిస్తున్నట్లయితే ఇది స్కిన్నర్ ఏ పునర్బలనానికి చెందింది?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

14. పావ్‌లోవ్ నియమానికి చెందనిది ఏది?
1) పునర్బలన నియమం 2) ఆకృతీకరించడం
3) విరమణ 4) ఉద్దీపనా-సామాన్యీకరణం

15. కార్యక్రమయుత అభ్యసనంలో ఉన్న పరిమితి ఏది?
1) విద్యార్థి తన సందేహ భావనలను వ్యక్తపరచడం తక్కువ
2) సందేహ నివృత్తి జరగకపోవచ్చు
3) 1, 2
4) జీవి క్రియాత్మకంగా ఉంటుంది

16. ఏవాద అభ్యసనం అనేది పరిశీలించదగిన ప్రవర్తనలపై ఆధారపడి ఉంటుంది?
1) ప్రవర్తనా వాదం 2) నిర్మాణాత్మక వాదం
3) కార్యాత్మక వాదం 4) సంజ్ఞానాత్మకవాదం

17. విద్యార్థులందరూ పాఠశాల ఆటస్థలంలో ఆడుకుంటున్న సమయంలో ఒక విద్యార్థి 'పాము' అని అరవగా విద్యార్థులందరూ ఆ అరుపు విని పామును చూడకపోయినా పరిగెత్తారు. ఇందులో పాము అనేది?
1) నిబంధిత ఉద్దీపన 2) నిర్నిబంధిత ఉద్దీపన
3) నిబంధిత ప్రతిస్పందన 4) ఏదీకాదు

18. సంప్రదాయక నిబంధనంలో పసుపు వ్యానుకు బాలుడిని అలవాటు చేయగా, తర్వాతి రోజుల్లో ఆ బాలుడు ఏ పసుపు రంగు వ్యానును చూసినా అదేవిధంగా ప్రతిస్పందించడం అనేది?
1) ఉద్దీపన - విభేదీకరణం 2) ఉద్దీపన - విచక్షణ
3) ఉద్దీపన - సాధారణీకరణం 4) ఉద్దీపన - గుర్తింపు

19. శాస్త్రీయ నిబంధన ప్రక్రియలో అసహజ ప్రతిస్పందన క్రమంగా క్షీణించడానికి కారణం కిందివాటిలో...
1) సహజ ఉద్దీపన లేకపోవడం
2) ఉన్నత క్రమ నిబంధిత ఉద్దీపన లేకపోవడం
3) సహజ ఉద్దీపన పునర్బలనం కావడం
4) ఉద్దీపనాక్రమం ఉన్నత క్రమంగా ఉండటం

20. హరి అనే అధ్యాపకుడు కాబోయే ఉపాధ్యాయులకు 'మనోవిజ్ఞాన శాస్త్రాన్ని చక్కగా నేర్చుకుంటే ఏ విద్యార్థి ప్రవర్తనైనా అర్థం చేసుకోవచ్చు తద్వారా కీర్తిప్రతిష్ఠలు వస్తాయి' అని బోధించి ఆ శాస్త్రంపై భయాన్ని పోగొట్టడం పావ్‌లోవ్ ఏ నియమాన్ని తెలుపుతుంది?
1) అయత్నసిద్ధ స్వాస్థ్యం 2) విరమణ
3) సామాన్యీకరణం 4) పునర్బలన నియమం

21. సహకార చింతనంతో ప్రభావితమైన ఒక వ్యక్తి పునర్బలనాన్ని ఆచరించకుండా సంతృప్తి కోసం ఇతరుల ప్రవర్తనాంశాలను పునరుత్పాదన చేయడం అనేది పరిశీలన ప్రకారం ఏ పునర్బలనం అవుతుంది?
1) స్వీయ పునర్బలనం 2) ప్రత్యక్ష పునర్బలనం
3) పరోక్ష పునర్బలనం 4) ప్రతికూల పునర్బలనం

22. సంసర్గవాద సిద్ధాంత ముఖ్య లక్షణం ఏది?
1) ప్రవర్తనా ప్రక్రియను అలవాటు చేయడం
2) ప్రవర్తనా ప్రక్రియ నిబంధనం
3) జ్ఞాన నిర్మాణాత్మకం 4) ఆలోచనా ప్రక్రియ

23. కోహిలర్ అంతర్‌దృష్టి అభ్యసన సిద్ధాంతానికి సంబంధించి అసత్య వాక్యాన్ని గుర్తించండి.
1) జీవికి జ్ఞానం స్వభావసిద్ధంగా కలుగుతుంది
2) అభ్యసనం యాంత్రికంగా జరుగుతుంది
3) ఆలోచనలు జ్ఞానాత్మక స్థాయిలో ఏర్పడే నిర్మాణాలు
4) అభ్యసనం అకస్మాత్తుగా జరుగుతుంది

24. కింది భావనల్లో ఏది నిర్మాణాత్మకవాదానికి చెందింది?
1) విషయాంశాలను బట్టీ విధానంతో నేర్చి అవసరమైనప్పుడు పునఃస్మరణ చేయడం
2) పిల్లలు క్రియాశీలకంగా ఉంటూ ప్రపంచంపై తమ స్వీయ అవగాహన పెంచుకోవడం
3) ఉపాధ్యాయుడు నిరంతరం క్రియాత్మకంగా ఉండటం
4) అభ్యసనానికి అనుకరణను ఆపాదించడం

25. 'హింసాత్మక సన్నివేశాలు చూసిన పిల్లలు అదే రకమైన ప్రవర్తనలను అలవరచుకుంటారు' అనే అంశానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిన శాస్త్రవేత్త ఎవరు?
1) థార్న్ డైక్ 2) ఆల్బర్ట్ బండూరా
3) పావ్‌లోవ్ 4) స్కిన్నర్

26. 'The Gestalt Psychology' గ్రంథ రచయిత ఎవరు?
1) కోహిలర్ 2) థార్న్ డైక్
3) బండూరా 4) స్కిన్నర్

27. సాంఘిక సాంస్కృతిక అభ్యసన సిద్ధాంతం ఏ అంశాన్ని వివరించింది?
1) విద్యావిధానంలో వైయక్తిక నియోజనాలకు అవకాశం ఇవ్వడం.
2) విద్యార్థికి మొదట సహకారం అందించి, ఆ తర్వాత సహకారాన్ని ఆపివేయడం.
3) విద్యార్థులు తన కంటే అల్ప ప్రజ్ఞ ఉన్నవారి నుంచి నేర్చుకోవడం.
4) అభ్యసనాన్ని భాగస్వామ్యయుతంగా పొందడం

28. దొంగతనం చేసిన ఒక బాలుడిని గమనించిన మరొక బాలుడు కూడా దొంగతనం చేసి ఆ సందర్భంలో పట్టుబడి, శిక్షకు గురయ్యాడు. తర్వాత ఆ పనిచేయడానికి ఆసక్తి చూపలేదు. అయితే ఇక్కడ పునరావృతం కాకుండా నిరుత్సాహపరిచే పర్యవసానాలను ఏమంటారు?
1) అనుకూల పునర్బలనం 2) ప్రతికూల పునర్బలనం
3) విరమణ 4) 1, 2

29. నిర్మాణాత్మక విద్యావిధానంలో అభ్యసన పరిస్థితి కల్పించడంలో ఉపాధ్యాయుడి పాత్ర ఏది?
1) నియమ నిబంధనలను అమలుపరచడం
2) జ్ఞానాన్ని ఒకరి నుంచి మరొకరికి ప్రసారం చేయడం
3) విలువలను సృష్టించడం
4) అభ్యసనానికి వీలు కల్పించడం

30. 'Social Learning and Personality Development, Aggression : A Social Learning Analysis' గ్రంథ రచయిత?
1) బండూరా 2) వైగాట్ స్కీ
3) కోహిలర్ 4) బ్రూనర్

31. వైగాట్ స్కీ ఏ అంశాన్ని పేర్కొన్నారు?
1) భాష సముపార్జనలో పాఠశాల పాత్ర ముఖ్యం
2) భాష సముపార్జన అంశం సంజ్ఞానాత్మక సామర్థ్యాల సముపార్జనకు దారితీస్తుంది
3) సంజ్ఞానాత్మక జ్ఞానం భాషా జ్ఞానాన్ని పెంపొందిస్తుంది
4) వైగాట్ స్కీకి, భాషకు సంబంధం లేదు

32. రాజు అనే బాలుడు తన స్నేహితుడు మొదటి ర్యాంక్ సాధించినందుకు ఉపాధ్యాయుడు మెచ్చుకోవడాన్ని గమనించి తద్వారా విద్యను అభ్యసించడంలో ఎన్నో విషయాలు నేర్చుకుంటే దీన్ని ఏ అభ్యసనంగా చెప్పవచ్చు?
1) గెస్టాల్ట్ అధ్యయనం
2) పరికరాత్మక అధ్యయనం
3) సాంప్రదాయ నిబంధన
4) నమూనా అభ్యసనం

33. వైగాట్ స్కీ ప్రకారం పూర్వపాఠశాల దశలో పిల్లలు వారి చింతన, ప్రవర్తనలకు మార్గదర్శకంగా ఏ భాషను ఉపయోగిస్తారు?
1) అంతరంగిక భాష 2) అహంకేంద్ర భాష
3) సామాజిక భాష 4) వ్యక్తిగత భాష

34. ఏ విషయాన్నైనా విశ్లేషణా దృష్టితో కాకుండా సంశ్లేషణా దృష్టితో చూసి అర్థవంతంగా అభ్యసించవచ్చనే అంశాన్ని ఏ సిద్ధాంతం ప్రతిపాదిస్తుంది?
1) పరిశీలనాభ్యసనం 2) శాస్త్రీయ నిబంధనం
3) అంతర్‌దృష్టి అభ్యసనం 4) కార్యసాధక నిబంధనం

35. వైగాట్ స్కీ ప్రకారం ZPD గా వ్యవహరించేది?
1) సమవయస్కులు 2) సాంకేతిక పరిజ్ఞానం
3) ఉపాధ్యాయులు 4) పైవన్నీ

36. తరగతి గదిలో పిల్లలు పాఠ్యాంశాన్ని అభ్యసించడంలో కింది అంశాల్లో ఏది అంతర్‌దృష్టి అభ్యసనానికి సంబంధించింది?
1) నిదానంగా అభ్యసించడం
2) అర్థవంతంగా అభ్యసించడం
3) బట్టీ పద్ధతిలో చదవడం 4) ఏదీకాదు

37. సమస్యా పరిష్కార పద్ధతి, అన్వేషణ పద్ధతి అనేవి ఏ అభ్యసనా సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తాయి?
1) శాస్త్రీయ నిబంధనం 2) యత్నదోష అభ్యసనం
3) అంతర్‌దృష్టి అభ్యసనం 4) పరిశీలనాభ్యసనం

38. కిందివాటిలో సరికాని జత ఏది?
1) మానవతావాదం - కార్ల్‌రోజర్స్
2) నిర్మాణాత్మకవాదం - పావ్‌లోవ్
3) సంజ్ఞానాత్మకవాదం - జీన్ పియాజె
4) సంసర్గవాదం - జె.బి. వాట్సన్

39. అంతర్ దృష్టికి సంబంధించి సరిపోని వాక్యమేది?
1) మెరుపులాంటి అభ్యసనం
2) సంశ్లేషణాత్మక అభ్యసనం
3) విశ్లేషణాత్మక అభ్యసనం
4) అభ్యసనం అవగాహనపై ఆధారపడుతుంది

40. వైగాట్‌స్కీ ప్రకారం...
1) వికాసం కల్పించుకున్న తర్వాత అభ్యాసం దాన్ని అనుసరిస్తుంది.
2) ముందుగా అభ్యసనం చోటు చేసుకున్న అనంతరం వికాస ప్రక్రియ దాన్ని అనుసరిస్తుంది
3) వికాసానికి, అభ్యసనానికి సంబంధం లేదు.
4) అభ్యసనం, వికాసం ఒకేసారి జరుగుతాయి.

జవాబులు

1-4	12-3	23-2	34-3
2-3	13-4	24-2	35-4
3-4	14-2	25-2	36-2
4-2	15-3	26-1	37-3
5-1	16-1	27-4	38-2
6-2	17-1	28-2	39-3
7-1	18-3	29-4	40-2
8-3	19-1	30-1	
9-4	20-2	31-2	
10-1	21-1	32-4	
11-2	22-2	33-4	



చిత్తగించాలి.. చెత్త తొలగాలి

రాజమహేంద్రవరం షెల్టన్ సమీపంలోని ఆవలో ఇళ్లమధ్యనే చెత్త పేరుకుపోతోంది. దాంతో పారిశుద్ధ్య సమస్య ఏర్పడింది. నగరపాలక సంస్థ పట్టించుకుని శుభ్రం చేయించాలి.

- ఓ పాఠకుడు

ఫిర్యాదు పట్టదు.. మురుగు గిట్టదు..

కాకినాడలోని మెయిన్‌రోడ్డు సమీపంలో రాజుభవనం దగ్గర డ్రైనేజీ దుస్థితిలో ఉంది. దుర్వాసన వ్యాపిస్తోంది. ఇప్పటికే పురసేవలో రెండుసార్లు ఫిర్యాదు చేశాను. అయినా ఫలితం లేకుండా ఉంది. నగరపాలక అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

- కల్యాణ్, కాకినాడ





రాకపోక.. వీలుకాక

రాజమహేంద్రవరం గ్రామీణంలోని ఆదర్శనగర్, బాలాజీపేటల్లో మురుగు కాలువల నిర్మాణం అనంతరం వాటినుంచి వచ్చే రాళ్లు, కంకర తదితరాలను రహదారిపై అలానే ఉంచడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. వెంటనే తొలగించేలా చూడాలి.

- కె.వి.ఎస్. జనార్దనరావు

పౌర పాత్రికేయం

వాట్సాప్ 80087 78905

చేతిలో స్మార్ట్‌ఫోన్.. అందులో వాట్సాప్ సౌకర్యం ఉంటేచాలు.. సామాజిక సమస్యలపై మీరుకూడా సమర శంఖం పూరించవచ్చు.అక్రమాలను చెండాడవచ్చు. అధికార యంత్రాంగాన్నీ కదిలించవచ్చు. మంచి చిత్రాలతో లక్షలాది మందిని ఆహ్లాదపరచొచ్చు. ఓ నిమిషం కేటాయించి మీ కళ్లెదుట ఉన్న చిత్రాన్ని క్లిక్ మనిపించి.. పంపితే చాలు. మీ ప్రాంతానికి మీరే చైతన్య సారథి. ప్రగతి వారధి. ఇప్పటికే ఈ వేదికకు ఎందరో స్పందిస్తున్నారు. మీరూ కదలండి.

మీ పేరు, ప్రాంతం, చిత్ర వివరణతో మీరూ 'ఈనాడు'కు పంపొచ్చు.

రాళ్లదారి.. బాగెన్నడు మరి?

దుళ్ల నుంచి మడికి వెళ్లే రహదారి దుస్థితిలో ఉంది. చాన్నాళ్లుగా ఇలానే ఉన్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రయాణించడానికి ఇబ్బందిగా ఉంటోంది. ఏ వాహనాలూ రాక సైకిళ్లపైనే రాకపోకలు సాగిస్తున్నాం. సమస్యను పరిష్కరించాలి.

- లక్ష్మీనారాయణ, దుళ్ల



అల్లిక.. నిర్లక్ష్యం తొలగాలిక..

కాకినాడ సూర్యనారాయణపురంలోని గొల్లలవీధిలో హనుమాన్ ఆలయం ఎదుట విద్యుత్తు నియంత్రికకు తీగలు ఇలా అల్లుకున్నాయి. దాంతో ప్రమాదకరంగా ఉంది. విద్యుత్తుశాఖ అధికారులు వెంటనే తొలగించేలా చేయాలి. ప్రమాదాలు జరక్కముందే స్పందించాలి.

- డి.శ్రీను, కాకినాడ



'శునక' యాతన..

సాంబమూర్తినగర్ ఒకటో వీధిలో వీధికుక్కల సంచారంతో ఆందోళనకు గురవుతున్నాం. ఉదయాన్నే వాకింగ్‌కు వెళ్లేవారిని, పాఠశాలలకు వెళ్లే చిన్నారులపైకి వస్తున్నాయి. అధికారులు వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలి.

- లక్ష్మి, సాంబమూర్తినగర్, కాకినాడ



నీరు.. ఎలా తాగేరు!

రాజమహేంద్రవరంలోని 41వ వార్డుఒకటో వీధిలో మంచినీటి కొళాయి వద్ద అపరిశుభ్ర పరిస్థితులున్నాయి. దిగవనే మురుగునీటి కాలువ, పక్కనే ప్రజా మరుగుదొడ్లు ఉండటంతో దుర్వాసన వ్యాపిస్తోంది. నగరపాలక అధికారులు స్పందించి కొళాయికి దిమ్మ కట్టించాలి. ఆ ప్రాంతంలో శుభ్రం చేయించాలి.

- జె.బి.గిరిధర్, కోటిలింగాలపేట





కేకు కోస్తున్న డీఎఫ్‌వోలు అనంత శంకర్, నందిని సలారియా

నడక ఆరోగ్యానికి ఎంతో మేలు

దివాన్‌చెరువు(రాజానగరం), న్యూస్‌టుడే : ప్రకృతి సిద్ధమైన పుష్కరవనంలో నడక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని వన్యప్రాణి విభాగ డీఎఫ్‌వో అనంత శంకర్ అన్నారు. దివాన్‌చెరువు సమీపంలోని పుష్కరవనంలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన వాకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వచ్ఛమైన గాలి, ప్రశాంతమైన వాతావరణం పుష్కరవనంలో లభిస్తాయన్నారు. నిర్వహణలో ప్రజలు కూడా భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. పుష్కరవనంలో వాకర్లకు, ఇతరులకు తీసుకురావల్సిన మార్పులు, కల్పించాల్సిన సౌకర్యాలపై అభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గురుప్రసాద్, అల్లు బాబ్జి, ఎం.ఆర్.కె.పట్నాయక్, పి.ఎస్.ఎన్.రాజు, జి.వి.రావు తదితరులు పలు సూచనలు చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని డీఎఫ్‌వో అనంత శంకర్, నందినీ సలారియా కేక్ కోసి అందరికీ పంచారు. కార్యక్రమంలో వెంకట్, శివశంకర్ రెడ్డి, ఫారెస్ట్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ ఎం.వి.ప్రసాదరావు, డీఆర్‌వో సాయి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటలకు ఊపిరిపోద్దాం..

✦ చలి గాలులు, మంచుతో పొంచి ఉన్న ముప్పు

న్యూస్‌టుడే, తుని గ్రామీణం

తగ్గుతున్న ఉష్ణోగ్రతలు, పెరుగుతున్న పొగమంచు కారణంగా ఉద్యాన పంటలకు ప్రమాదం పొంచి ఉంది. ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

★ జిల్లావ్యాప్తంగా మెట్ట, ఏజెన్సీ ప్రాంతాల్లో ఉద్యాన పంటల సాగుపై రైతులు ప్రత్యేక ఆసక్తి చూపుతున్నారు. ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు ఎగుమతి చేయడం ద్వారా నెలకు సుమారు రూ. 2కోట్లపైనే వ్యాపారం సాగిస్తున్నట్లు అంచనా. ప్రధానంగా కోనసీమ నుంచి కొబ్బరి, రావులపాలెం నుంచి అరటి, రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల నుంచి వివిధ రకాల ఫలాలు, మెట్టలోని జగ్గంపేట, తుని పరిసర ప్రాంతాల నుంచి పచ్చిమిరప, ఇతర కూరగాయలు, ఆకుకూరల సాగుతో రైతులు ఆర్థికంగా ముందడుగు వేస్తున్నారు.

ఇవీ ఎదురయ్యే సమస్యలు..

శీతాకాలంలో పగలు, రాత్రి ఉష్ణోగ్రతల్లో వ్యత్యాసం అధికంగా ఉండటం, పొగమంచు పడటం, తేమ శాతం ఎక్కువగా ఉండటం, చలిగాలుల ప్రభావం పంటల దిగుబడిపై ప్రభావం చూపే పరిస్థితి ఉంటుంది. ప్రధానంగా కూరగాయ పాదుల్లో ఎదుగుదల లోపిస్తుంది. వంగ, టమాటా, పాదురకం కూరగాయలపై పగుళ్లు రావడంతో వాటికి మార్కెట్లో గిరాకీ తగ్గుతుంది. వేరుకుళ్లు తెగులు వ్యాప్తితో పంట మొత్తానికి నష్టం వాటిల్లే ఆస్కారం ఉంటుంది. మామిడి, జీడిమామిడి పూత వచ్చే సమయంలో పొగమంచు కారణంగా బూజు తెగులు, పూత మాడిపోవడం తదితరాలు జరగవచ్చు.

సాగు విస్తీర్ణం	హెక్టార్లలో
మామిడి	15,800
జీడిమామిడి	33,600
కొబ్బరి	51,000
కోకో	1,200
బొప్పాయి	372
ఆయిల్‌పామ్	22,150
అరటి	1,300
జామ	250

కూరగాయ పంటలు	హెక్టార్లలో
కాకర	350
బెండ	1,200
వంగ	1,500
టమాటా	850
క్యాలీఫ్లవర్	250
క్యాబేజీ	90
దొండ	700
వివిధ రకాల పూలు	950

(ప్రస్తుతం ఉద్యానశాఖ లెక్కల ప్రకారం)

నివారణ చర్యలివీ..

పంటలపై పొగమంచు ఎక్కువగా పడటం వల్ల వివిధ రకాల శిలీంధ్రాలు, వైరస్‌లు వ్యాప్తిచెంది తెగుళ్లకు దారితీస్తాయి. కాయ పగుళ్లను నివారించేందుకు గాలిలో తేమ శాతాన్ని బట్టి సాగునీటి నియంత్రణ చేపట్టాలి. నారుకుళ్లు తెగులును నివారించేందుకు మూడు గ్రాముల బ్లైటెక్సును లీటరు నీటిలో కలిపి మొక్క మొదలులో వేయాలి. మామిడి, జీడిమామిడిలో వచ్చే మసి, బూజు, ఆకుమచ్చ తెగులు నివారణకు రెండు గ్రాముల బైవాస్టిన్ మందును లీటరు నీటిలో కలిపి 15 రోజులకో సారి మూడు పర్యాయాలు పిచికారీ చేయాలి. ప్రధానం పంటలపై వచ్చిన తెగుళ్ల గురించి సంబంధిత అధికారులకు తెలియజేసి, వారి సూచనల మేరకు మందులు వినియోగించాలి. వీటితోపాటు కూరగాయలు, పూల మొక్కలు సాగుచేసే రైతులు రాయితీపై అందించే పాలీహౌస్‌లను ఏర్పాటు చేసుకుంటే శీతాకాలంలో పంటలను రక్షించుకునే అవకాశం ఉంటుందని అధికారులు సూచిస్తున్నారు.

ఈ వారంలో ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే.. (డిగ్రీల్లో)

తేదీ	గరిష్ఠం	కనిష్ఠం
26న	29.0	20.4
27న	30.3	18.6
28న	28.4	16.6
29న	29.0	16.5
30న	30.1	17.2
31న	30.4	18.5
జనవరి		
01న	30.2	18.1

ఉద్యానశాఖ సహకారం...

ఉద్యాన పంటల్లో ఉష్ణోగ్రతలను నియంత్రించేందుకుగాను ఉద్యానశాఖ పాలీహౌస్‌ల ఏర్పాటుకు విస్తీర్ణాన్ని అనుసరించి రైతులకు 50 నుంచి 75 శాతం రాయితీ అందిస్తోంది, బిందు, తుంపర సేద్య పరికరాలపై 90శాతం రాయితీ అందిస్తోంది. స్ప్రేయర్లు, కొమ్మలు కత్తిరించే పరికరాలు, మినీ యంత్రాలు తదితర యాంత్రీకరణ పరికరాలపై 50 నుంచి 75 శాతం రాయితీ కల్పిస్తున్నారు. ఇటీవల అరటి పంటలో గెలలను వ్యాధులు, వివిధ రకాల పక్షుల నుంచి కాపాడుకునేందుకు రాయితీపై ప్రత్యేకంగా సిద్ధం చేసిన ప్లాస్టిక్ సంచులను అందిస్తున్నారు. వీటిని ప్రస్తుత సీజన్‌లో ఉపయోగించడం వల్ల మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉందని ఉద్యానశాఖ అధికారులంటున్నారు.





పొగ మంచు, తెగుళ్ల వ్యాప్తిని అరికట్టేందుకు అరటి గెలలకు కవర్లు

(అంతర చిత్రం) తక్కువ ఉష్ణోగ్రతల కారణంగా పగిలిపోతున్న టమాటాలు

ఈ కాలంలో పంటలపై ప్రత్యేక దృష్టి

శీతాకాలంలో ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులు పంటలపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఈ సీజన్‌లో తక్కువ కాల వ్యవధిలోనే పంటలపై తెగుళ్లు వ్యాప్తిచెందే అవకాశం ఉంది. ముందస్తుగానే సస్యరక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. కూరగాయ పంటలను చలిగాలులు, పొగమంచు బారినపడకుండా కాపాడుకునేందుకు పాలీహౌస్‌లు ఏర్పాటు చేసుకుంటే మేలు. వాటికి రాయితీ అందిస్తున్నాం. ప్రధానంగా పంటల్లో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు అధికారుల సూచనల మేరకు చర్యలు చేపట్టాలి.

- రమేష్, ఉద్యానశాఖ అధికారి, తుని సబ్ డివిజన్

అమలాపురం

నేటి నుంచి జన్మభూమి-మా ఊరు

ఉప్పలగుప్తం(గడియారస్తంభం): జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో జేఎల్ఎన్ దీక్షితులు, తహసీల్దారు సలాది సుబ్బారావు అన్నారు. మంగళవారం నుంచి ఈ నెల 11 వరకు మండలంలోని 17 గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రభుత్వం సూచించిన పది అంశాలపై ఉదయం, మధ్యాహ్నం గ్రామసభలను ప్రత్యేకాధికారి ఏడీ శ్రీనివాసులు పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. నేడు భీమనపల్లి, విలసవిల్లి, ఈ నెల 3వ తేదీన నంగవరం, సన్నవిల్లి, 4న చినగాడవిల్లి, పెదగాడవిల్లి, 5న మునిపల్లి, వానపల్లిపాలెం, 6న ఎస్.యానాం, ఎన్.కొత్తపల్లి, 8వ తేదీన గొల్లవిల్లి, కూనవరం, 9న గోపవరం, సరిపల్లి, 10న చల్లపల్లి , కిత్తనచెరువు, 11న ఉప్పలగుప్తలంలో గ్రామసభలుంటాయని వివరించారు.



ఏటీఎంను ప్రారంభిస్తున్న రీజినల్ మేనేజర్ నరసింహమూర్తి

ఖాతాదారులకు మెరుగైన సేవలే లక్ష్యం

అమలాపురం, న్యూస్‌టుడే: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే ఎస్బీఐ లక్ష్యమని అమలాపురం రీజినల్ మేనేజర్ వేమూరి నరసింహమూర్తి అన్నారు. రీజినల్ పరిధిలో ఏర్పాటు చేసిన 12 కొత్త ఏటీఎంలను సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. రీజినల్‌లోని ఖాతాదారుల సౌకర్యార్థం స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా మరిన్ని ఏటీఎంలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టంచేశారు. అనంతరం పురపాలక కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ఏటీఎంను పురపాలక ఛైర్మన్ చిక్కాల వినాయకరావు, హైస్కూల్ రోడ్డులోని ఏటీఎంను విద్యానిధి విద్యాసంస్థల ఛైర్మన్ ఏబీ నాయుడు ప్రారంభించారు. అమలాపురం బ్రాంచి చీఫ్ మేనేజర్ జీవీ సుబ్బారావు, ఆర్‌బీవో చీఫ్ మేనేజర్లు బి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎస్వీ సత్యనారాయణ, సి.రమేష్‌బాబు, బ్యాంకు స్టేట్ మేనేజర్ రామకృష్ణ, ఏటీఎం ఛానల్ మేనేజర్ కేఈ ప్రేమానంద్ తదితరులు పాల్గొన్నారు.



* ఎర్రవంతెన నుంచి చల్లపల్లి వెళ్లే మార్గంలో కామనగరువు గ్రామం వద్ద ప్రమాదకరంగా కనిపిస్తుందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా ప్రధాన రహదారి కోతకు గురవుతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు. రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు.

* సమనస గ్రామంలో ప్రాథమిక పాఠశాల నుంచి సవరప్పాలెం వెళ్లే రహదారి తవ్వి వదిలేశారని ప్రయాణికులు వాపోతున్నారు. రాళ్లు లేచిపోయి ఉండటంతో ప్రయాణం నరకప్రాయంగా మారిందని వాపోతున్నారు. రహదారి నిర్మాణానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

రైతుబజారు ధరలు

రైతు బజారులో కూరగాయల ధరలను ఎస్టేటు అధికారి సి.హెచ్.రామకృష్ణ తెలిపారు.

సోమవారం నాటి ధరలిలా(రూపాయిలలో) టమోటా 14, వంకాయలు 32, బెండకాయలు 38, పచ్చిమిర్చి 28, బీరకాయలు 50, దొండకాయలు 27, బంగాళాదుంపలు 14, క్యారెట్ 60, ఉల్లిపాయలు 35, 40 కంద 30, క్యాబేజీ 25, అల్లం 50, అనబకాయ 15, దోసకాయ 28, చిలకడ దుంపలు 35, బీట్‌రూట్ 35, కాలిఫ్లవర్ 15, చిక్కుడుకాయలు 30.

- న్యూస్‌టుడే, కె.అగ్రహారం

చలనచిత్రాలు

అమలాపురం: **శ్రీ వెంకటరమణ (ఏసీ):** 2 కంట్రీస్, **వెంకటరామా(ఏసీ):** జుమాంజి, **వెంకట పద్మావతి సినీప్లెక్స్ (వి.పి.సి): స్క్రీన్: I** ఎంసీఏ, **స్క్రీన్:2** జవాన్ **శేఖర్ (ఏసీ) స్క్రీన్: I** హలో, **స్క్రీన్:2** ప్రోజెక్ట్-2, **రమా(ఏసీ):** ఒక్కక్షణం, **శ్రీ గణపతి:** ఆక్సిజన్.


పల్లె ముంగిట పండుగొచ్చింది!

- నేటి నుంచి జన్మభూమి గ్రామసభలు
- రేషన్ కార్డులు, పింఛన్లకు ఎదురుచూపులు
- దరఖాస్తు చేసుకునే అవకాశం

అమలాపురం, న్యూస్‌టుడే: గ్రామాల్లో జన్మభూమి-మాఊరు' పేరిట పండుగ వాతావరణం కనిపించనుంది. ప్రభుత్వం ఏటా నిర్వహిస్తోన్న 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభిస్తుండడంతో లబ్ధిదారుల్లో ఆశలు రేకెత్తుతున్నాయి. నియోజకవర్గంలోని అమలాపురం పట్టణంతో పాటు గ్రామీణ మండలం, అల్లవరం, ఉప్పలగుప్తం మండలాల్లో మంగళవారం నుంచి జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు ప్రారంభం కాబోతున్నాయి. ఉదయం, మధ్యాహ్నం ఇలా రోజుకు రెండు గ్రామాల చొప్పున గ్రామసభలు నిర్వహించి ఈ నెల 11 వరకు నిర్విరామంగా జరిపేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమైంది. ప్రతి మండలానికి మండల ప్రత్యేకాధికారితో పాటు తహసీల్దార్, ఎంపీడీవోలు ప్రధాన పర్యవేక్షకులుగా వ్యవహరించనున్నారు. వీరిపై అమలాపురం ఆర్డీవో బి.వెంకటరమణ, ఆయనతో పాటు డివిజన్ మొత్తం మీద ఐఏఎస్ అధికారి పాండా మొత్తం కార్యక్రమాల తీరుపై సమీక్షించనున్నారు. ప్రధానంగా లోగడ దరఖాస్తు చేసుకున్నవారికి వారి అర్హతను బట్టి వారికి మంజూరైన రేషన్‌కార్డులు, పింఛన్లు, ఉపకారవేతనాలు ఇలా ప్రభుత్వం ద్వారా అందించే లబ్ధిని ప్రజాప్రతినిధులు, అధికారుల చేతుల మీదుగా పంపిణీ చేయడంతో పాటు కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికీ ఈగ్రామసభల్లో అవకాశం కలుగనుంది. ఈ నేపథ్యమే గ్రామాల్లో పండుగ వాతావరణానికి కారణంగా నిలుస్తోంది.

నియోజకవర్గంలో ఇలా...

మండలం	గ్రామాలు	రేషన్‌కార్డులకోసం దరఖాస్తులు	పింఛన్ల కోసం
అమలాపురం	22	639	840
అల్లవరం	21	600	550
ఉప్పలగుప్తం	17	345	600



ఎదురుచూపులు..

నియోజకవర్గంలో సుమారు 2,000 మంది పింఛన్ల కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. అదే విధంగా రేషన్‌కార్డుల కోసం దాదాపు 1800 మంది గత జన్మభూమిలో దరఖాస్తు చేసుకున్న వారు వేచిచూస్తున్నారు. వీరితోపాటు చంద్రన్న బీమా పథకంలో భాగంగా డీఆర్‌డీఏ ద్వారా అందించే ఉపకారవేతనాలు కోసం కూడా సుమారు 6000 మంది విద్యార్థులు ఉన్నారు. వీరందరికీ జన్మభూమి-మాఊరు కార్యక్రమం వేదికగా మంజూరు పత్రాలను అందివ్వనున్నారు. క్రొత్తగా వివాహం చేసుకున్నవారు, పింఛన్లుకు అర్హులైనవారు ఇదే కార్యక్రమం వేదికగా ఆర్జీలు సమర్పించేందుకు సన్నద్ధమవుతున్నారు. వ్యవసాయ, పశుసంవర్ధక, ఉద్యాన, విద్యుత్తు తదితర శాఖల ద్వారా ప్రభుత్వ లభించే లబ్ధిని పొందేందుకు లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు.

నిరీక్షణ కల ఫలించేనా...

చాలామంది అర్హులై ఉండికూడా గత రెండు జన్మభూమి కార్యక్రమాల నుంచి రేషన్ కార్డులకు, పింఛన్ల లబ్ధికి దూరంగా ఉన్నవారు ఉన్నారు. దీనికి సాంకేతిక లోపాలు వీరిపట్లా శాపంగా మారాయి. నిజానికి అర్హత కలిగేలా అన్ని అవకాశాలున్నా లోగడ ఆధార్‌నమోదు, ఇతరాత్రా విషయాల్లో జరిగిన తప్పిదాల వల్ల వీరు నేటికీ లబ్ధిని పొందని స్థితి కనిపిస్తోంది. ఈజాబితాల్లో ఉన్నవారు ఈజన్మభూమికోసం నిరీక్షిస్తున్నవారు గ్రామాల్లో చాలామంది ఉన్నారు.

చివరకు సాధికార సర్వే ఆధారంగానే..

రేషన్‌కార్డుల మంజూరులో దరఖాస్తులు వచ్చినన్నీ పౌరసరఫరాల శాఖ వెబ్‌సైట్లో నమోదు చేశామని అధికారులు చెపుతుండగా తాజా పరిస్థితులను పరిశీలిస్తే అప్‌లోడ్‌చేసిన వాటిలో సాధికార సర్వే ప్రకారం అర్హతను నిర్ణయించి వెబ్‌సైట్లో మంజూరు అయినట్లు కనిపిస్తోందని చెబుతున్నారు. ఉదాహరణకు అల్లవరం మండలంలో గత జన్మభూమిలో 600 వరకు దరఖాస్తులు వచ్చాయి. వీటన్నిటిని వెబ్‌సైట్లో అప్‌లోడ్‌చేశారు. ప్రస్తుతం మంజూరైన కార్డుల్లో ఇప్పటివరకు 150 మాత్రమే చూపిస్తున్నాయి. మిగిలినవన్నీ తిరస్కరణ గురైనట్లు చూపిస్తోంది. ఎందుకు తిరస్కరించాల్సి వచ్చిందో కూడా సవివరంగా అందులో స్పష్టంగా కనిపిస్తోందంటున్నారు.



రేషన్ కార్డుకోసం గత ఎనిమిదేళ్లుగా నిరీక్షిస్తున్నానని చెపుతున్న లబ్ధిదారుడు సుబ్బారావు

ఈసారైనా ఇవ్వండి..

నాకు వివాహమై పదేళ్లు అవుతోంది. నాకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గతంలో రెండు సార్లు రేషన్ కార్డుకోసం దరఖాస్తు చేసుకున్నాను. కానీ ఎందుచేతనో నేటికీ కార్డు మంజూరు కాలేదు. ఈసారి జన్మభూమి-మాఊరు కార్యక్రమంలోనైనా కార్డు వస్తే చాలా సంతోషిస్తాం. అధికారులు చర్యలు తీసుకుని నాకు కార్డు ఈకార్యక్రమంలోనైనా ఇస్తే నిజంగా ఈ జన్మభూమి-మాఊరు పండుగ లాంటిదే.

- బొమ్మిడి సుబ్బారావు(సీతారామపురం, కొమరగిరిపట్నం)

విశ్రాంత ఉద్యోగుల నూతన కార్యవర్గం

బండారులంక(అమలాపురం గ్రామీణం), న్యూస్‌టుడే: బండారులంక విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చింతా లక్ష్మీసత్యనారాయణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా గుత్తుల సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షుడిగా పేరి లక్ష్మీనరసింహం, ఆర్థిక కార్యదర్శిగా సి. హెచ్.చిరంజీవి, కార్యవర్గ సభ్యులుగా అందే ఆదినారాయణ, మావూరి వీర వెంకటసుబ్బారావు, అల్లక బుద్దేశ్వరరావు, బి.వి.లక్ష్మీపతి, పేరి వరదరాజులు, తులా గోవిందరావు, గొలకోటి సూర్యారావు, మామిడిశెట్టి గంగారామ్ ప్రమాణస్వీకారం చేశారు. సంఘం ద్వారా సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని తీర్మానించారు. కార్యక్రమాన్ని కె.వి.ప్రసాదరావు, బి.వి.ఎన్. మల్లేశ్వరరావు తదితరులు పర్యవేక్షించారు.



వీఆర్వో శేషావతరం దంపతులను సన్మానిస్తున్న తహసీల్దార్లు సుబ్బారావు, రమేష్

పోలవరం పాదయాత్ర విజయవంతానికి పిలుపు

ఉప్పలగుప్తం(గడియారస్తంభం): పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ప్రభుత్వాల అలసత్వాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 7న నిర్వహించబోయే పోలవరం పాదయాత్రను విజయవంతం చేయాలని పీసీసీ ఉపాధ్యక్షుడు ఏజేవీ బుచ్చిమహేశ్వరరావు పిలుపునిచ్చారు. ఉప్పలగుప్తంలో సోమవారం పీసీసీ సీనియర్ నాయకుడు చీకట్ల అబ్బాయి స్వగృహంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు సాధనకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే పోలవరం పాదయాత్ర 7న ధవళేశ్వరంలో పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి పర్యవేక్షణలో పుదుచ్చేరి ముఖ్యమంత్రి నారాయణస్వామి ప్రారంభిస్తారన్నారు. సుమారు 54 కిలోమీటర్ల మేర జరిగే ఈ పాదయాత్ర అనంతరం పోలవరం స్పిల్‌వే వద్ద జరిగే బహిరంగ సభకు మాజీ మంత్రి మల్లిఖార్జునఖార్గే హాజరుకానున్నారన్నారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పండు సత్యనారాయణ, బ్లాక్ 2 అధ్యక్షుడు చిక్కం సూర్యమోహన్, శ్రావణిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీసీసీ ఉపాధ్యక్షుడు బుచ్చిమహేశ్వరరావు తదితరులు

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

ఉప్పలగుప్తం(గడియారస్తంభం), న్యూస్‌టుడే: ప్రభుత్వోద్యోగులు అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు దానంతట అదే వస్తుందని తహసీల్దారు సలాది సుబ్బారావు అన్నారు. విలసవిల్లి గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న అడబాల శ్రీరామ శేషావతరం సోమవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దారు కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన సభలో వీఆర్వో దంపతులను సత్కరించారు. కాట్రేనికోన తహసీల్దారు ఎన్.రమేష్ మాట్లాడుతూ.. 26 ఏళ్ల పాటు రెవెన్యూశాఖలో పనిచేస్తూ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. డిప్యూటీ తహసీల్దారు ఝాన్సీ, ఎంఆర్ఐ కళాజ్యోతి, వీఆర్వోల సంఘ నాయకులు ఎన్.పల్లంరాజు, వినోద్, మహదశ శ్రీరామ్, నంద్యాల బాలాజీ, వీఆర్ఏల సంఘ నాయకులు, రేషన్ డీలర్లు హాజరయ్యారు.

అమలాపురం



కొత్త సంవత్సర వేడుక.. సంబరాల మాలిక!

● భక్తులతో ఆలయాలు కిటకిట ● ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షల వెల్లువ

అమలాపురం, న్యూస్‌టుడే: నియోజకవర్గ వ్యాప్తంగా ఆంగ్ల నూతన సంవత్సరాది వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. యువత కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. అమలాపురం ఎంపీ డాక్టర్ పండల రవీంద్రబాబు స్థానిక కాటన్ అతిథి గృహంలో లూయీ బ్రెయిలీ అసోసియేషన్‌కు చెందిన విద్యార్థుల సమక్షంలో కేకు కోసి పిల్లలకు తినిపించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని, గొప్పస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పలువురు తెదేపా నాయకులు, ప్రజాప్రతినిధులు ఎంపీని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

✤ అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు క్యాంపు కార్యాలయంలో జరిగిన కొత్త సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

✤ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి గిడుగు రుద్రరాజుకు కాంగ్రెస్ నాయకులు నూతన సంవత్సరాది శుభాకాంక్షలు చెప్పారు. వైకాపా నియోజకవర్గ కన్వీనర్ పినిపే విశ్వరూప్ ఆ పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కోశారు.

✤ అమలాపురం చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో అధ్యక్షుడు కల్వకొలను తాతాజీ కేకు కోశారు. రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ మెట్ల రమణబాబుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. పురపాలక అధ్యక్షుడు చిక్కాల వినాయకరావును పలువురు కౌన్సిలర్లు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆర్డీవో బి.వెంకటరమణను రెవెన్యూ డివిజన్ పరిధిలోని పలువురు తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర రెవెన్యూ అధికారులు కలిశారు. డీఎస్పీ ఏఎల్‌వీ ప్రసన్నకుమార్‌ను పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

✤ అల్లవరం ఎంపీపీ చింతా ఝున్సీలక్ష్మీగౌరి, జడ్పీటీసీ వేగిరాజు వెంకటసత్యప్రవీణకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఆల్డా ఛైర్మన్ యాళ్ల దొరబాబును బెండమూర్లంకలోని ఆయన స్వగృహం వద్ద పలువురు కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. ఏఎంసీ మాజీ ఛైర్మన్ గునిశెట్టి చినబాబు స్థానిక పూలతోట ఐపీసీ చర్చిలో కేకు కోశారు.

✤ స్థానిక గాంధీబజారులోని బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. కేంద్రం ఇన్‌ఛార్జి బీకే శ్రీదేవి ఆధ్వర్యంలో బ్రహ్మకుమారీలు కేకు కోశారు.

అమలాపురం గ్రామీణం: గ్రామీణ మండలంలోని పలు గ్రామాల ప్రజలు కొత్త ఏడాదికి ఘనంగా స్వాగతం పలికారు. ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు జయవెంకటలక్ష్మిని పలువురు కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. కిమ్స్ వైద్య కళాశాలలో ఛైర్మన్ కె.వి.వి.సత్యనారాయణరాజు(చైతన్య రాజు), ఎండీ, ఎమ్మెల్సీ కె.రవికిరణ్‌వర్మ కేకు కోశారు.


లూయీ బ్రెయిలీ అసోసియేషన్ విద్యార్థులతో కలిసి కేకు కోస్తున్న ఎంపీ రవీంద్రబాబు

ఉప్పలగుప్తం(గడియారస్తంభం): మండలంలో అన్ని గ్రామాల్లో సోమవారం కొత్త సంవత్సరం వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు సంబరాలు జరుపుకొన్నారు. ఉప్పలగుప్తం పెద్దూరు ఆర్‌సీఎం చర్చిలో పినిపే జయరాజ్ పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో జేఎల్ఎన్ దీక్షితులు, తహసీల్దారు సలాది సుబ్బారావు తదితర అధికారుల ఆధ్వర్యంలో ప్రభుత్వోద్యోగులు ఎమ్మెల్యే, ఉన్నతాధికారులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.


ఎమ్మెల్యే ఆనందరావుకు శుభాకాంక్షలు చెబుతున్న అల్లవరం మండల ప్రభుత్వోద్యోగులు


ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి గిడుగు రుద్రరాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు


నూతన సంవత్సరాది కేకు కోస్తున్న బ్రహ్మకుమారీలు

అన్నప్రసాద ట్రస్టుకు విరాళం

అయినవిల్లి(అంబాజీపేట), న్యూస్‌టుడే: సిద్ధి వినాయకుడి ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న ట్రస్టుకు అమలాపురంలోని వెంకటరమణ థియేటర్ యాజమాని కె.సూర్యనారాయణరాజు రూ.10,116 విరాళాన్ని సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో దాతకు సిద్ధి వినాయకుని చిత్రపటాన్ని అందజేశారు.


కార్యక్రమంలో పాల్గొన్న కామేశ మహర్షి, తదితరులు

ఆదర్శవంత జీవనంతో గుర్తింపు

అమలాపురం, న్యూస్‌టుడే: ఆదర్శవంత జీవనంతో సమాజంలో తమకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు పొందవచ్చని కామాక్షీ పీఠాధిపతి కామేశ మహర్షి అన్నారు. మండలంలోని కొమరగిరిపట్నంలో సీతారామాలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చేసిన ఆధ్యాత్మిక ప్రవచనాలు ఆలోచింపజేశాయి. శ్రీరాముడు ఆదర్శవంతమైన జీవనం కొనసాగి ప్రాణకోటికి ఆదర్శంగా నిలిచారని గుర్తుచేశారు. వేంకటేశ్వరస్వామి, సత్యనారాయణస్వామి, లక్ష్మీగణపతి, హనుమంతుని ఆలయాలన్నీ సీతారామ మందిరంలో అంతర్భాగంగా ఉండటం.. ఇక్కడి ప్రత్యేకతగా అభివర్ణించారు. పురాతన ఆలయాన్ని యథాతథంగా పునర్నిర్మించడంలో అభినందనీయమని కొనియాడారు. తదుపరి ఆయన్ను సెన్సార్‌బోర్డు మాజీ సభ్యుడు, ఆలయ ధర్మకర్తల్లో ఒకరైన నడింపల్లి సీతారామరాజు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఎంఎస్ఎన్ రాజు, బుజ్జిరాజు, మెట్ల నరసింహం, అల్లూరి వెంకటేశ్వరరాజు, మంగళంపల్లి సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల కాలమానిని ఆవిష్కరణ

అమలాపురం, న్యూస్‌టుడే: ఆంగ్ల నూతన సంవత్సరాది సందర్భంగా ముద్రించిన తపాలా ఉద్యోగుల కాలమానిని సోమవారం అమలాపురం సబ్‌డివిజన్ తపాలా సూపరింటెండెంట్ జి.షణ్ముఖేశ్వరరావు ఆవిష్కరించారు. ఆయనకు తపాలా ఉద్యోగులు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ క్లాస్‌సి కార్యదర్శి ఎం.ఏకాంబరం, టి.రవికృష్ణ, డివిజన్ కార్యదర్శి ఎంవీఎస్ నరసింహం, ఆచార్యులు, వైవీ రమణ, ఎ.వెంకటరాజు, కె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

యువజన మిత్ర సంఘం ఆధ్వర్యంలో..

స్థానిక అగ్నికుల క్షత్రియ యువజన మిత్ర సంఘ కార్యాలయం సోమవారం నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌కుమార్, శ్రీరామ్ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ కొల్లు శ్రీనుబాబు, సంఘ నాయకులు చిప్పల సుబ్రహ్మణేశ్వరరావు, పెదసింగ్ అభిమన్యుడు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేకు కోసి మిఠాయిలు పంచారు.


వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న దాసరి ఆంద్రేయ్ తదితరులు

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

ఉప్పలగుప్తం(గడియారస్తంభం), న్యూస్‌టుడే: నిత్యం ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత పొందవచ్చని దహించు అగ్ని దైవజనుడు దాసరి ఆంద్రేయ్ అన్నారు. స్థానిక ఎన్.కొత్తపల్లిలో దహించు అగ్ని ప్రార్థనా మందిరంలో సోమవారం ఆంగ్ల నూతన సంవత్సరాది సందర్భంగా ప్రత్యేక ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 100 మంది వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. చల్లపల్లిలో సీయోను ప్రార్థనామందిరంలో దైవజనులు హెప్సీబా ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు గీతాలాపన చేశారు. సర్పంచి కొల్లు అమ్మెలు చేతులమీదుగా వృద్ధులు, సంఘ విశ్వాసులు, సండే స్కూల్ పాఠశాల విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

నేడు లక్షచామంతి పూజ

కె.అగ్రహారం, న్యూస్‌టుడే: స్థానిక మెయిన్‌రోడ్‌లో వెలసిన శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో మంగళవారం లక్షచామంతి పూజ నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ ఛైర్మన్ మోండూరి వెంకట్రామయ్య తెలిపారు. ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు, హోమాలు జరుగుతాయని చెప్పారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు.

డిమాండ్లు నెరవేర్చకుంటే ఉద్యమం మరింత ఉద్ధృతం

అల్లవరం, న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధిలో భాగంగా 18 డిమాండ్లు నెరవేర్చకుంటే ఆందోళన మరింత ఉద్ధృతం చేస్తామని ఓడలరేవు గ్రామస్థులు స్పష్టం చేశారు. ఓడలరేవులోని ఓఎన్జీసీ ఆఫ్‌షోర్ వశిష్ట క్షేత్రం వద్ద మూడు రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి నాలుగో రోజుకు చేరుకున్నాయి. క్షేత్రం వద్ద షామియానాలు వేసి నిరసన తెలుపుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ఎన్నోసార్లు విన్నవించినా నేటికీ స్పందించకపోవడం దారుణమన్నారు. తమ డిమాండ్లపై చర్యలు చేపట్టకుంటే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ ఛైర్మన్ కొల్లు బాబ్జి, కొప్పాడి వెంకటరామకృష్ణారావు, గుండుమేను శ్రీనివాసరావు, పెమ్మాని వెంకటరామారావు, శ్రీహరి, కలిగితి సత్యనారాయణ, రేకాడి లోవరాజు, చిలకలపూడి ఏసుబాబు, మధుర కుమారస్వామి, నల్లి పోతురాజు, తోటే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


ఓడలరేవు ఓఎన్జీసీ వశిష్ట క్షేత్రం ముందు నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

పంచాయతీ ముందు...

ఓడలరేవులోని పంచాయతీ కార్యాలయం ముందు కొన్ని రోజులుగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 13వ రోజుకు చేరుకున్నాయి. ఓఎన్జీసీ అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణిని గ్రామానికి చెందిన పలువురు విమర్శించారు. తమ డిమాండ్లు సాధించేవరకు ఉద్యమాన్ని వీడేదిలేదన్నారు. ఈదీక్షల్లో పెచ్చెట్టి జ్యోతి, గుబ్బల దుర్గ, మందపాటి వీరరాఘవులు, పోన్నమండ సత్యవతి, చిలకలపూడి సంధ్య, దాసరి నాగమణి, వాతాడి రాము, పెమ్మాడి శ్రీరంగనాయకులు, గుబ్బల రాధాకృష్ణ, మధుర సతీష్, దడాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

'సీఎం పర్యటన రోజును బ్లాక్‌డేగా పాటించాలి'


అమలాపురం, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమానికి ముమ్మిడివరం నియోజకవర్గం చెయ్యేరు గున్నేపల్లికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వస్తున్న సందర్భంగా ఆ రోజును బీసీలు బ్లాక్‌డేగా పాటించాలని దక్షిణ భారత వెనుకబడిన తరగతుల ఐకాస ఉపాధ్యక్షుడు మల్లాడి సత్తిబాబు, బీసీ సంఘ నాయకుడు కుడిపూడి సూర్యనారాయణరావులు సంయుక్తంగా పిలుపునిచ్చారు. అమలాపురం శెట్టిబలిజ గ్రంథాలయంలో సోమవారం రాష్ట్ర బీసీ ఐకాస అత్యవసర సమావేశం కుడిపూడి సూర్యనారాయణరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణరావు మాట్లాడుతూ కోనసీమ వ్యాప్తంగా జన్మభూమి కార్యక్రమాల వద్ద నల్లజెండాలతో బ్లాక్‌డేగా పాటించాలన్నారు. కాపులకు బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం దారుణమన్నారు. రాజ్యాంగ విరుద్ధమైన ఈచర్యలు వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మరో నాయకుడు మల్లాడి సత్తిబాబు మాట్లాడుతూ దివంగత ఎన్టీఆర్ బీసీలకు పంచాయతీ, స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించారని, బీసీలకు జాతీయస్థాయిలో కూడా పలు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించారన్నారు. బీసీ ఐకాస యువత అధ్యక్షుడు గుత్తుల శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ముమ్మిడివరం వస్తున్న రోజున బీసీల విద్రోహ దినంగా పాటించి నల్లజెండాలతో ర్యాలీ నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో విత్తనాల శ్రీనివాసరావు, చప్పిడి శ్రీనివాసరావు, కరుణాకర్, భైరిశెట్టి రామారావు, కాశ్ని సూర్యనారాయణ, దంగేటి కొండబాబు, కుడిపూడి వెంకటేశ్వరరావు, కుడిపూడి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

చలనచిత్రాలు అనపర్తి: **సత్యగౌరి:** 2 కంట్రీస్, **సూర్యశ్రీ** - ఎం.సి.ఎ, రంగంపేట: **జానకీరామ:** ఒక్కక్షణం, మండపేట: **సప్తగిరి:** ఒక్కక్షణం, **సప్తగిరి మినీ:** సప్తగిరి ఎల్ఎల్‌బి, **అంబిక:** ఎం.సి.ఎ, **సత్యశ్రీ:** 2 కంట్రీస్, **విజయ:** 2 కంట్రీస్, **రాజరత్న:** హలో, **రాజరత్న మినీ:** జూమాంజీ.

అనపర్తి

క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ

పందలపాక (బిక్కవోలు): పందలపాక క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం తొలి రోజు పురస్కరించుకుని సోమవారం ఉదయం గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. పాస్టర్ గంటా జోసఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో గ్రామస్థులకు శుభం జరగాలని ఆకాక్షించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



అనపర్తి, ద్వారపూడి రైల్వేస్టేషన్లలో బయలుదేరు రైళ్ల వివరాలు

నెంబరు	నుంచి-వరకు	సమయం (అనపర్తి)	సమయం (ద్వారపూడి)
	విజయవాడ వైపు		
	ఎక్స్‌ప్రెస్‌ల సమాచారం		
నెంబరు	రైలు పేరు	రాక	రాక
17479	పూరీ-తిరుపతి(బుధ, ఆది కాకుండా)	02.26	02.32
17481	బిలాస్‌పూర్-తిరుపతి(బుధ, ఆది)	02.26	02.32
18645	హౌరా-హైదరాబాద్ (ఈస్ట్‌కోస్ట్)	--	07.04
17240	విశాఖపట్నం-గుంటూరు(సింహాద్రి)	09.55	10.02
13351	ధనబాద్-అలెప్పీ(బొకారో)	13.15	13.22
12717	విశాఖపట్నం-విజయవాడ(రత్నాచల్)	15.09	--
17644	కాకినాడ-చెన్నైఎగ్మోర్(సర్కార్)	15.30	15.36
17488	విశాఖపట్నం-తిరుపతి(తిరుమల)	16.42	16.47
12727	విశాఖపట్నం-హైదరాబాద్ (గోదావరి)	20.06	--
12737	కాకినాడ-సికింద్రాబాద్(గౌతమి)	--	21.11
	ప్యాసింజర్ రైళ్లు		
57232	కాకినాడ-విజయవాడ	05.36	5.42
57458	కాకినాడ-తిరుపతి	08.12	8.19
57226	విశాఖపట్నం-విజయవాడ	12.54	13.00
57296	విశాఖపట్నం-రాజమండ్రి	22.00	22.04
57230	విశాఖపట్నం-మచిలీపట్నం	22.55	23.17
57272	రాయగడ-విజయవాడ	00.20	00.28
	సామర్లకోట వైపు		
	ఎక్స్‌ప్రెస్ రైళ్లు		
17480	తిరుపతి-పూరి(సోమ, శుక్రకాకుండా)	00.49	00.42
17482	తిరుపతి-బిలాస్‌పూర్(సోమ, శుక్ర)	00.49	00.43
12728	హైదరాబాద్-విశాఖపట్నం(గోదావరి)	02.02	-
12738	సికింద్రాబాద్-కాకినాడ(గౌతమి)	--	06.02
17487	తిరుపతి- విశాఖపట్నం(తిరుమల)	06.34	6.27
17643	చెన్నైఎగ్మోర్-కాకినాడ(సర్కార్)	08.34	8.28
12718	విజయవాడ-విశాఖపట్నం(రత్నాచల్)	08.39	--
13352	అలెప్పీ-టాటా(బొకారో)	10.39	10.33
17239	గుంటూరు-విశాఖపట్నం(సింహాద్రి)	13.44	13.38
18646	హౌరా-హైదరాబాద్ (ఈస్ట్‌కోస్ట్)	--	19.38
	ప్యాసింజర్ రైళ్లు		
57271	విజయవాడ-రాయగడ	01.38	1.32
57229	మచిలీపట్నం-నర్సాపూర్	03.14	03.08
57235	రాజమహేంద్రవరం-విశాఖపట్నం	11.45	11.39
57225	విజయవాడ-విశాఖపట్నం	13.10	13.04
57457	తిరుపతి-కాకినాడ పోర్టు	18.50	18.44
57231	విజయవాడ-కాకినాడపోర్టు	21.11	21.05

అంతటా నూతనోత్సాహం

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

అనపర్తి, న్యూస్‌టుడే : అనపర్తి నియోజకవర్గంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం రామవరంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన మాట్లాడారు. నాలుగు మండలాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఎమ్మెల్యే భారీ కేకు కోసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మూలారెడ్డిలను గజమాలలతో సత్కరించారు. దీంతో ఎమ్మెల్యే స్వగృహం వద్ద సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షుడు నళినీకాంత్, ఎంపీపీ ఉమా మహేశ్వరి, అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యుడు సత్తి దేవదానరెడ్డి, తేనెల శ్రీనివాస్, రామ్మూర్తిరెడ్డి, సురేష్‌రెడ్డి, ద్వారంపూడి రామ్మూర్తిరెడ్డి, నాలుగు మండలాల కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు. అచ్చంపేటలో ఉప ముఖ్యమంత్రి చినరాజప్పను, తునిలో ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడును ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

✦ అనపర్తి నియోజకవర్గ ప్రజలందరు ఆయూరారోగ్యాలతో ఉండాలని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త సూర్యనారాయణరెడ్డి అన్నారు. అనపర్తిలో సోమవారం జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో కేకు కోసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, ఆదినారాయణరెడ్డి, సత్తి వీర్రెడ్డి, వీర్రాఘవరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, నియోజకవర్గంలో నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బిక్కవోలు: బిక్కవోలు మండల పరిషత్తు మాజీ ఉపాధ్యక్షుడు రాఘవరెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా కాల్చారు. ఇక్కడ పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. బలభద్రపురంలో యువకులు మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ వేడుకల్లో నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి, ఆత్మ ఛైర్మన్ మల్లిడి సత్యనారాయణరెడ్డి, గోపాలస్వామి దేవస్థానం ఛైర్మన్ సప్పా శ్రీనివాస్, తెదేపా నేతలు బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

రంగంపేట: మండలం అంతటా సోమవారం సందడి నెలకొంది. వడిశలేరులోని జడ్పీ ఉపాధ్యక్షుడు పెండ్యాల నళినీకాంత్, ఎంపీపీ నీలపాల వీరవేణి, పీహెచ్‌సీ ఛైర్మన్ త్రిమూర్తులుకు మండలంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రామవరంలోని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. దేవాలయాలు, క్రైస్తవ మందిరాలు, మసీదుల్లో కొత్త సంవత్సర వేళ ప్రార్థనలు చేశారు.



జడ్పీ ఉపాధ్యక్షుడు నళినీకాంత్‌కు శుభాకాంక్షలు చెబుతూ...

గ్రామాల్లో సందడి

పెదపూడి: నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఉదయం నుంచి గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. నూతన సంవత్సరం తొలి రోజు సోమవారం కావడంతో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గోదావరి డెల్టా ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు మార్ని వెంకట రామారావు, పెదపూడి సొసైటీ అధ్యక్షుడు పుట్టా గంగాధర చౌదరి, తెదేపా మండల అధ్యక్షుడు జుత్తు కృష్ణ, ఎంపీపీ జత్తుక సూర్యకుమారి, జడ్పీటీసీ సభ్యుడు చిర్రా వరప్రసాద్, తెదేపా నేతలు అనపర్తి శాసనసభ్యుడికి శుభాకాంక్షలు తెలపడానికి కార్యకర్తలతో వెళ్లారు. వైకాపా నాయకులు ర్యాలీగా వెళ్లి నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి సూర్యనారాయణరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.



ఉప ముఖ్యమంత్రి చినరాజప్పకు శుభాకాంక్షలు చెబుతున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, తదితరులు



బలభద్రపురంలో జరిగిన వేడుకల్లో యువత కేరింతలు

సోమేశ్వర స్వామి ఆలయంలో లక్షపత్రి పూజలు

పెదపూడి, న్యూస్‌టుడే: పెదపూడిలోని శ్రీశ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం లక్షపత్రి పూజలు ఘనంగా నిర్వహించారు. ధనుర్మాస పౌర్ణమి సందర్భంగా స్వామి వారికి ఉదయం విశేష అభిషేకాలు, నిత్య పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో 20 మంది దంపతులతో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం స్వామి వారికి లక్షపత్రి పూజలు, హోమాలు, శాంతి కల్యాణం నిర్వహించి స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారి దర్శనం చేసుకున్నారని లక్షపత్రి పూజ నిర్వాహకుడు డాక్టర్ చింతపల్లి కామేశ్వరరావు తెలిపారు.



పెదపూడి సోమేశ్వరస్వామి ఆలయంలో లక్షపత్రి పూజలు నిర్వహిస్తున్న పండితులు

చేతిరాత పోటీల్లో మెళ్లూరు విద్యార్థుల ప్రతిభ

మెళ్లూరు (బిక్కవోలు), న్యూస్‌టుడే: అందమైన దస్తూరి ఆత్మ విశ్వాశానికి ప్రతీక అంటారు. ఎంత చక్కని దస్తూరితో రాయగలిగితే ఆ మనిషి అంత మంచి నిర్ణయాలు తీసుకుంటారని చెబుతారు. విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించగలుగుతారు. బిక్కవోలు మండలం మెళ్లూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి దస్తూరి పోటీల్లో తమ ప్రతిభ చాటుకున్నారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన సాహితీ కళాభారతి మరో సంస్థతో కలసి సంయక్తంగా చేతిరాత పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు అంతర్జాలంలో చూసి, రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 173 పాఠశాలలు, 30 కళాశాలల నుంచి 23 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో అయిదు వేల మంది అందమైన చేతిరాత గల విద్యార్థుల రాతప్రతులు ఎంపిక చేశారు. వీరిలో 800 మంది విద్యార్థులు బహుమతులకు ఎంపికయ్యారు. వారి రాతప్రతులను ప్రాచీన భాష నుంచి ప్రపంచ స్థాయి భాష అనే పుస్తకంలో ముద్రిస్తారు. బహుమతి గ్రహీతలకు ఫిబ్రవరి నెలాఖరున లేదా ఉగాది నాడు ఆ పుస్తక ప్రతులను అందజేస్తారు. ఈ పోటీల్లో మెళ్లూరు పాఠశాలకు చెందిన విద్యార్థులు 27 మంది పాల్గొన్నారు. వారిలో 17 మంది ప్రశంసాపత్రాలు అందుకున్నారు. మిగిలిన 10 మందికి ప్రశంసాపత్రాలతో పాటు వారి చేతిరాత ప్రతులను ప్రచురించే పుస్తకాలను త్వరలో అందజేస్తారు. ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు అంతర్జాలంలో చూసి దరఖాస్తు చేశామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీవీఎల్ఎం మూర్తి తెలిపారు. విద్యార్థులకు చాలా కాలం నుంచి దస్తూరిపై శిక్షణ ఇస్తున్నామన్నారు. ప్రతులు ఆన్‌లైన్‌లో పంపామని, 27 మందికి ప్రశంశాపత్రాలు అందాయని ఆయన చెప్పారు.



చేతిరాత పోటీల్లో ప్రశంసాపత్రాలు అందుకున్న మెళ్లూరు విద్యార్థులు

మద్రిపూడిలో దాడి కేసు

రంగంపేట, న్యూస్‌టుడే : కొత్త సంవత్సర వేడుకల్లో చిన్నపాటి వివాదం తలెత్తడంతో రంగంపేట పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. రంగంపేట మండలం మద్రిపూడిలో వింజుమల్ల శాంతిబాబు తన స్నేహితులతో కలిసి తెల్లవారుజామున 2.30 గంటలకు సౌండ్ బాక్సుల్లో, పాటలతో వేడుకను జరుపుకొన్నారు. సమీపంలో నివసిస్తున్న నీతిపూడి సుబ్రహ్మణ్యం ఆయన అనుచరులు చేతులతో, ప్లాస్టిక్ కుర్చీలతో తలపై కొట్టినట్లు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వరరావు చెప్పారు.

మరో దాడి కేసు..

రంగంపేట మండలం జి.దొంతమూరుకు చెందిన దుప్పలపూడి రాజేష్‌పై అదే గ్రామానికి చెందిన నిందితుడు సోడసాని వీరబాబు దాడి చేసినట్లు అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. నూతన సంవత్సర వేడుకను పురస్కరించుకుని రాజేష్ తన స్నేహితులతో కలిసి వాహనాలపై తిరుగుతుండగా తలపై నిందితుడు దాడి చేశాడని ఫిర్యాదు అందిందని ఎస్సై బి.వెంకటేశ్వరరావు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ద్రాక్షారామ: తాళ్ళపొలం గ్రామం పాఠశాల ఎదురుగా ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్ర గాయాలపాలయ్యారు. ఉట్రుమిల్లి గ్రామానికి చెందిన దుళ్ల సత్యనారాయణ తన సైకిల్‌పై రాత్రి 9.30 సమయంలో ఇంటికి వస్తుండగా, వెనుక నుంచి వచ్చిన వాసంశెట్టి వెంకటేశ్వరరావు మోటారు సైకిల్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సత్యనారాయణతోపాటు వెంకటేశ్వరరావు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. ద్రాక్షారామ ఎస్సై ఎన్.సతీష్‌బాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనపర్తి

6 నుంచి త్యాగరాజ ఆరాధన మహోత్సవాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: నాదసుధ, సద్గురు సంగీత విద్యాలయం, అభ్యుదయ ఫౌండేషన్, అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీత్యాగరాజ ఆరాధన మహోత్సవాలను ఈనెల 6వ తేదీ నుంచి నిర్వహించనున్నారు. భానుగుడి సెంటర్ రిజర్వు పోలీస్‌లైన్ కోదండ రామాలయం ప్రాంగణంలోని త్యాగరాజ స్వామి విగ్రహం వద్ద ఈ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకురాలు పెద్దాడ సూర్యకుమారి తెలిపారు.

విద్యార్థులకు ఐడీ కార్డులు పంపిణీ

పెడపర్తి (అనపర్తి), న్యూస్‌టుడే : పెడపర్తి గ్రామంలోని మెయిన్ పాఠశాలలో సుమారు 67 మంది విద్యార్థులకు దాతలు టై, బెల్టులు, ఐడీ కార్డులు పంపిణీ చేశారని ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డి తెలిపారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో మేడపాటి విఘ్నేశ్వర రెడ్డి దంపతులు సుమారు రూ. ఏడు వేల వ్యయంతో వాటిని సమకూర్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రంగంపేట మండల అధికారుల ఫోన్ నంబర్లు

అధికారి	ఫోన్ నంబరు
తహసీల్దారు	9849903882
ఎంపీడీవో	9652077299
ఎస్సై	9440904854
విద్యుత్తు పంపిణీ సంస్థ ఏఈ	9440812672
ఉపాధి పథకం ఏపీవో	7997713881
గృహ నిర్మాణ సంస్థ జేఈ	7093930488
వ్యవసాయాధికారిణి	8886613604
వైద్యాధికారిణి	9494211366
ఇంజినీరింగ్ అధికారి	8897388899
ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ	9100121152

న్యూస్‌టుడే, రంగంపేట

పెదపూడి మండల అధికారుల ఫోన్ నంబర్లు

తహసీల్దారు	8008803207
ఎంపీడీవో	7702073162
ఇంద్రపాలెం పరిధి సీఐ	9440796521
ఎస్సై	9440904840
వ్యవసాయాధికారి	8886613548
వెలుగు ఏపీఎం	9652304153
విద్యాశాఖాధికారి	9989577595
డ్రైనేజీల శాఖ డీఈ	9491058030
పశువైద్యాధికారి	8790996800
పంచాయతీరాజ్ డీఈ	8985113888
గృహ నిర్మాణ సంస్థ జేఈ	7093990487
ఆర్‌అండ్‌బీ శాఖ జేఈ	9440818534
ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ	9100121150
ఉపాధి హామీ పథకం ఏపీవో	7997713829
జలవనరుల శాఖ ఏఈ	9585431117

న్యూస్‌టుడే, పెదపూడి

నత్తనడకన వంతెన పనులు

గోడల నిర్మాణంలో నాణ్యత లోపాలు

న్యూస్‌టుడే, పెదపూడి

ప్రభుత్వం చేపడుతున్న పనుల్లో అధికారుల పర్యవేక్షణ కొరవడుతోంది. ప్రజాధనంతో చేపట్టే అభివృద్ధి పనులలో గుత్తేదారుడిదే ఇష్టారాజ్యంగా కనిపిస్తోంది. ప్రభుత్వం వ్యవసాయానికి అనుసంధానంగా ఉన్న మురుగునీటి డ్రెయినేజీలపై రైతుల కోసం పుంతరోడ్లు ఉన్న ప్రాంతాలలో చిన్న వంతెనలు నిర్మిస్తోంది. ఈ వంతెనల వల్ల రైతులు పంటలు పండించుకోవడానికి అన్ని రకాల సామగ్రి పొలాలకు తీసుకెళ్లడానికి అనువుగా ఉంటాయి. పెదపూడి మండలం కరకుదురు గ్రామం వద్ద మురుగునీటి డ్రెయినేజీపై గత ఏడాది మే నెలలో వంతెన అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఈ వంతెనకు డ్రెయినేజీల ఆధునికీకరణలో భాగంగా సుమారు రూ.40 లక్షలు కేటాయించారు. దీని నిర్మాణంలో అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నారు. ప్రస్తుతం ఈ వంతెన కాంక్రీటు పనులు ముగించుకుని గోడల వరకు నిర్మాణం చేపట్టి సుమారు ఆరు నెలలు గడుస్తోంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఏ విధమైన పనులు చేపట్టలేదు. మురుగు కాలువకు మధ్యలో గోడలు ఉండటం, పనులు నిలుపుదల చేయడంతో ఈ వంతెనకు అటు, ఇటు కాలువలోని మట్టి గుట్టలు వేయడంతో మురుగు నీరు బయటికి వెళ్లని పరిస్థితి నెలకొంది. గత అక్టోబరు, నవంబరు నెలల్లో వచ్చిన తుపాన్లు రాలేదు కాని, వస్తే స్థానికంగా పొలాలు ముంపునకు గురై పంట నష్టపోవాల్సి వచ్చేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు, అధికారులను, గుత్తేదారులను నిలదీస్తే పక్క నుంచి తాత్కాలికంగా మురుగు నీరు బయటికిపోయే మార్గం ఏర్పాటు చేశారని రైతులు తెలిపారు. ఇప్పటివరకు జరిగిన వంతెన పనులలో నాణ్యత లోపాలు ఉన్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. గోడలకు వేసిన కాంక్రీటులో సిమెంటు తక్కువగా వాడటం, కంకర, ఇసుక ఎక్కువగా వాడటంతో గోడలలో కంకర బయటకు కనబడుతోందన్నారు. అక్కడక్కడా సిమెంటు సంచులు కూడా వదిలేయడంతో గోడలు బీటలు వారే ప్రమాదం ఉందని వారు అన్నారు. వంతెన నిర్మాణంలో అధికారుల పర్యవేక్షణ లేక గుత్తేదారులు ఇష్టం వచ్చినట్లు వంతెనను నిర్మిస్తున్నారని, ఉన్నతాధికారులు వంతెన పనులను పరిశీలించి త్వరగా వంతెన నిర్మాణ పనులు చేపట్టాలని రైతులు వేడుకుంటున్నారు.



వంతెన గోడ మధ్యలో సిమెంటు సంచి, రాళ్లు కనిపించేలా నిర్మించిన గోడ



కరకుదురు వద్ద డ్రెయినేజీ గోడల వరకు చేపట్టిన వంతెన పనులు

నేటి నుంచి జన్మభూమి-మాఊరు

న్యూస్‌టుడే, అనపర్తి

జన్మభూమి కార్యక్రమాన్ని పేద కుటుంబాల వారు పండగలానే భావిస్తారు. జనవరి 2 నుంచి ఈ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించగానే, మా గ్రామంలో ఎప్పుడు గ్రామ సభలు నిర్వహిస్తారా అని ఎదురుచూస్తున్నారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభించేందుకు అధికారులు షెడ్యూల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. ఈసారి కార్యక్రమం కొత్త వెర్షన్.. పది రోజుల పండగ. అందరూ దీన్ని ఆస్వాదిస్తూ ఆనందంగా జరుపుకోవాలి. అన్ని వర్గాలకు మేలు చేయడం కోసమే ఈ కార్యక్రమాన్ని నూతన పంథాలో చేస్తున్నాం.. అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే ప్రకటించారు. అందుకు తగినట్లుగా అధికారులు కూడా తగిన ఏర్పాట్లు చేశారు. డిసెంబరు నెలాఖరుకు ఎవరైతే మీ- సేవ ద్వారా ఆన్‌లైన్లో నమోదు చేసుకున్నారో, వారిలో అర్హులందరికీ కొత్త పింఛన్లు.. అర్హులకు కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేస్తారు. జన్మభూమి గ్రామసభల్లో వాటిని పంపిణీ చేస్తారు. గత జన్మభూమి కార్యక్రమాల్లో మాదిరిగా ఇప్పుడు కూడా ప్రత్యేక వైద్య, పశువైద్య శిబిరాలు నిర్వహిస్తారు. గత నాలుగు జన్మభూమిల కన్నా ఇది కొత్త వెర్షన్ అని ముఖ్యమంత్రి చెప్పడాన్ని పరిశీలిస్తే.. అప్పుడు గ్రామసభ జరిగిన రోజునే జన్మభూమి కార్యక్రమం పూర్తయ్యేది. లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు తీసుకెళ్లిపోయేవారు. తరువాత వాటి కోసం పెద్దగా పట్టింపు లేదు. ప్రస్తుతం అలా కాదు, ప్రతి దరఖాస్తును సాధ్యమైనంత వరకు అక్కడే పరిష్కరిస్తారు. లేని వాటిని ఆన్‌లైన్లో నమోదు చేసి నిర్ధిష్ట సమయంలోగా దాన్ని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి రోజు కూడా మధ్యాహ్నం రెండు గంటల నుంచి నాలుగు గంటల వరకు సదస్సు జరిగిన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెరమీద గాని, టీవీలో గాని ప్రభుత్వ కార్యక్రమాలపై సమీక్షిస్తారు. గ్రామ స్థాయి నోడల్ అధికారి దీన్ని నిర్వహిస్తారు. అన్ని శాఖల గ్రామ స్థాయి ప్రతినిధులు పాల్గొని ఆ గ్రామంలో వాటి పరిస్థితి ఎలా ఉందో గమనించాలి. సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తేవాలి.

నేడు తొస్సిపూడిలో...

తొస్సిపూడి (బిక్కవోలు): నియోజకవర్గానికి సంబంధించి జన్మభూమి -మాఊరు గ్రామసభలు తొస్సిపూడి నుంచే మంగళవారం ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమాలను పురస్కరించుకుని ఏర్పాట్లు పూర్తి చేశామని సర్పంచి సూరారెడ్డి తెలిపారు. పంచాయతీ కార్యాలయం వద్ద జరగనున్న ఈ కార్యక్రమానికి అధికార్లతో పాటు గ్రామస్థులు హాజరు కావాలని ఆయన కోరారు.

పెదపూడి: మండలంలోని రాజుపాలెం, పైన గ్రామాల్లో అయిదో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి.చక్రధరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఇప్పటి వరకూ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, చేపట్టబోయే కార్యక్రమాలపై సమీక్ష, కొత్త రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి అనపర్తి శాసనసభ్యుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హాజరవుతారన్నారు.



ప్రాజెక్టును తయారు చేసిన విద్యార్థులతో ప్రధానోపాధ్యాయిని

హసనబాద విద్యార్థుల ప్రతిభ

ద్రాక్షారామ, న్యూస్‌టుడే : కాకినాడలో గతేడాది జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో హసనబాద జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టు రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని జి.లక్ష్మి చెప్పారు. పాఠశాల ఉపాధ్యాయుడు గుత్తుల గోవిందరాజు పర్యవేక్షణలో విద్యార్థులు 'హోమ్ మేడ్ ఏసీ' ప్రాజెక్టును తయారు చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టును తయారు చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయుడిని సోమవారం ఎమ్మెల్సీ బోస్, మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, గ్రామ సర్పంచి గొల్లపల్లి పార్వతి, ఎస్ఎంసీ ఛైర్మన్ వి. కుమారి స్వాతి అభినందించారు.

గ్రేడింగ్ విధానంతో ఒత్తిడి దూరం

ఇంటర్‌లో ఈ ఏడాది నుంచే అమలు

బిక్కవోలు, న్యూస్‌టుడే: ఈ ఏడాది నుంచి ప్రభుత్వం ఇంటర్ పరీక్షల్లో గ్రేడింగ్ విధానం అమలు చేయనున్నట్లు ప్రకటించడంతో విద్యార్థుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఒత్తిడికి దూరంగా విద్య అభ్యసించవచ్చనే అభిప్రాయం వెల్లడయింది. మార్కులతో సంబంధం లేకుండా గ్రేడింగ్‌లు ఇవ్వడాన్ని విద్యార్థి లోకం ఆహ్వానించింది. కార్పొరేట్ కళాశాలల్లో పేరు ప్రతిష్ఠల కోసం తమ కళాశాల విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఒత్తిడి చేస్తున్నారని విన్పిస్తోంది. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో అటు తల్లిదండ్రులు, కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాల్లో మార్పు రానుంది. అన్ని విధాల గ్రేడింగ్ విధానం సముచితమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గ్రేడింగ్ విధానాన్ని ప్రభుత్వం ఈఏడాది నుంచే అమలు చేయనుంది. ద్వితీయ ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు ఇది వర్తించకపోయినా, ప్రథమ సంవత్సరం ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు గ్రేడింగ్ విధానంలో పరీక్షల ఫలితాలు వెల్లడిస్తారు. మార్కులతో సంబంధం ఉండదు. దీంతో ఒత్తిడి చాలా వరకు తగ్గిపోతుంది. ముఖ్యంగా కార్పొరేట్ కళాశాలల్లో క్రీడలకు ప్రాముఖ్యం ఉండటం లేదు. దీంతో మానసిక వికాశం సన్నగిల్లుతోంది. ఇప్పటికే పదో తరగతి పరీక్షలకు అమలు చేస్తున్న గ్రేడింగ్ విధానాన్నే ఇంటర్‌లో కూడా అమలు చేయాలని నిర్ణయించడంతో అటు కార్పొరేట్ కళాశాలల ఆట కట్టించినట్లు అవుతుంది. విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుంది.



బిక్కవోలులో శ్రీప్రజ్ఞా కళాశాల ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు

మార్కులు తగ్గినా ఇబ్బంది లేదు

పది మార్కులను ప్రాతిపదికగా తీసుకుని గ్రేడింగ్ ఇచ్చారు. నాలుగైదు మార్కులు తగ్గినా గ్రేడ్ తగ్గదు. ఒత్తిడి ఉండదు. ప్రశాంతంగా చదువుకునే అవకాశం విద్యార్థులకు కలుగుతుంది. తల్లిదండ్రులు కూడా ఆందోళన చెందాల్సిన పనిలేదు. తమ పిల్లలకు ఒక మార్కు తగ్గినా పర్సంటేజి తగ్గిపోతుందనే భయం ఉండదు. ఈ విధానం బాగుంది.

- శ్రీనివాస రావు, కమర్స్ అధ్యాపకుడు, బిక్కవోలు

గ్రేడింగ్ విధానం మంచిదే

గ్రేండింగ్ విధానం ప్రవేశ పెట్టడం విద్యార్థులకు చాలా మంచిది. వారి మీద ఒత్తిడి తగ్గుతుంది. కార్పొరేట్ కళాశాలల్లో ర్యాంకుల కోసం విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఈ విధానంలో అంత ఒత్తిడి ఉండదు. విద్యార్థులు చక్కగా చదువుకుని ఆరోగ్యకరమైన పోటీలో పరీక్షలు రాసే అవకాశం ఉంటుంది.

- లలితాదేవి, బోటనీ, అధ్యాపకురాలు.

ప్రణాళికా బద్ధంగా చదువే అవకాశం

గ్రేడింగ్ విధానం వల్ల తొట్రుపాటు, ఒత్తిడి తగ్గిపోతాయి. ప్రణాళికాబద్ధంగా చక్కగా చదువుకోవచ్చు. కార్పొరేట్ కళాశాలల అధ్యాపకులు కూడా తీవ్రమైన ఒత్తిడి తీసుకురారు. పది మార్కుల వరకు ఒకటే స్థాయి కనుక ఆ ర్యాంకు ఎలాగూ సాధిస్తారని ఇబ్బంది పెట్టరు.

- పుష్పపావని, ఇంటర్ ప్రథమ సంవత్సరం, బిక్కవోలు

జగ్గంపేట

మండలానికి 195 రేషన్‌కార్డులు

గోకవరం, న్యూస్‌టుడే: మండలానికి 195 నూతన రేషన్ కార్డులు వచ్చినట్లు తహసీల్దార్ గోపాలకృష్ణ తెలిపారు. మండలం మొత్తం మీద 410 దరఖాస్తులు అందగా వీటిలో 195 కార్డులు వచ్చినట్లు చెప్పారు. వీటిని జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో అందజేస్తున్నట్లు చెప్పారు.

చలనచిత్రాలు జగ్గంపేట: **కృష్ణవేణి** - ఒక్క క్షణం, **జె.వి.ఆర్. సినిమాస్ స్క్రీన్ 1** - ఎం.సి.ఎ., **జె.వి.ఆర్. సినిమాస్ స్క్రీన్ 2-** హలో, **నాగేశ్వర:** 2 కంట్రీస్, **గోకవరం: పద్మప్రియ** - ఎం.సి.ఎ., **శ్రీనివాస:** ఒక్క క్షణం.



వీరవరంలో రైతురథం పథకంలో మంజూరైన ట్రాక్టరును నడుపుతున్న ఎంపీ తోట నరసింహం

రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ప్రభుత్వం కృషి

కిర్లంపూడి, న్యూస్‌టుడే: రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి పంటల సాగులో ఖర్చులు తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని ఎంపీ తోట నరసింహం పేర్కొన్నారు. మండలంలోని వీరవరం గ్రామంలో తోట వేణుగోపాలరావుకు మంజూరైన ట్రాక్టరును ఎంపీ తోట నరసింహం ప్రారంభించారు. అనంతరం పెద్దాపురం డివిజన్ వ్యవసాయ సహాయసంచాలకులు రత్నప్రశాంతి, ఇన్‌ఛార్జి వ్యవసాయాధికారిణి ద్వారకాదేవిలతో కలిసి లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ నరసింహం మాట్లాడుతూ రైతులు పెట్టుబడి తగ్గించుకుని మంచి దిగుబడులు సాధించాలన్నారు. ట్రాక్టర్లతోపాటు అనేక రకాల యంత్రపరికరాలను రాయితీపై అందజేస్తున్నట్లు ఏడీఏ రత్నప్రశాంతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు తోట అయ్యన్న, పంచాయతీ ఉపసర్పంచి తోట వెంకటాచలం, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ తోట బాలు, తోట రామ్‌జీ పాల్గొన్నారు.

జన్మభూమి మాఊరు కార్యక్రమం విజయవంతం చేయాలి

జగ్గంపేట, న్యూస్‌టుడే: మండలంలో ఈనెల 2 నుంచి నిర్వహించే జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇన్‌ఛార్జి ఎంపీడీవో వాసుదేవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిగత, గ్రామ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామస్థులు పాల్గొనాలని ఆయన కోరారు.

గండేపల్లి: 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమం మంగళవారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రమేష్ తెలిపారు. మండలంలోని జడ్.రాగంపేట గ్రామంలో ఆత్మ ఛైర్మన్ కందుల చిట్టిబాబు ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు, మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు నీలాద్రిరావుపేట గ్రామంలో నిర్వహిస్తున్నట్లు వివరించారు.

నేడు మల్లవరంలో...

గోకవరం: మల్లవరం గ్రామంలో మంగళవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటరమణారావు తెలిపారు. గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొనాలని కోరారు.

సింహాద్రిపురంలో

కిర్లంపూడి: జగ్గంపేట నియోజకవర్గ పరిధిలో 5వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని కిర్లంపూడి మండలం సింహాద్రిపురం గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించనున్నారు. ఉదయం 10 గంటలకు జన్మభూమి గ్రామసభను పంచాయతీ కార్యాలయం ఆవరణలో అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నెహ్రూ ప్రజల సమస్యలను అడిగితెలుసుకుంటారు. అనంతరం ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందజేయనున్నారు. మధ్యాహ్నం నుంచి మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో అధికారులు జన్మభూమి గ్రామసభను నిర్వహించనున్నట్లు మండల నోడల్ అధికారిణి, ఏడీఏ రత్నప్రశాంతి తెలిపారు.

ఆశలన్నీ కొత్త ఏడాదిపైనే

పాత సంవత్సరంలోని బాధలు, వేదనలు, సుఖ దుఖాలను, ఓటములను విడిచి పెడుతూ నూతన ఆశలతో, విజయాభివృద్ధి దిశగా వెళ్లడానికి కొత్త సంవత్సరం వేదిక కావాలి. మన నుంచి దొర్లి పోయే ప్రతి నిమిషం, ప్రతి రోజూ విలువైనదే. ప్రతి మనిషిలోనూ మార్పు రావాలి. ఓటములను ఓర్పుతో భరించి గెలుపు కోసం తీవ్ర కృషి చేయడానికి విద్యార్థులు, నిరుద్యోగులు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలి. విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుంటూ అన్ని రంగాల్లోనూ రాణిస్తామంటున్నారు. కొత్త సంవత్సరంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, గోకవరం, కిర్లంపూడి, గండేపల్లి

ఎన్నెన్నో ఆశలతో



కొత్త సంవత్సరంలోకి కోటి ఆశలతో అడుగుపెడుతున్నాం. ఆ దిశగానే ప్రయత్నాలు చేస్తాం. ఉద్యోగ, ఉపాధి పరంగా అవకాశాలు మెరుగు పడాలని కోరుకుంటున్నాం. దీనికి తగట్టు ప్రభుత్వ రంగ సంస్థలు యువతను ఊరిస్తూ రావడం కాకుండా సత్వర చర్యలకు ఉపక్రమించాలి.

– సత్యప్రసన్న, డిగ్రీ ఫైనలియర్, జగపతినగరం.

ఆలోచనాత్మకంగా ఉండాలి



యువత దేశానికి అవసరం. అలాంటి యువత నిర్లక్ష్యంగా మద్యానికి, మత్తుకు బానిసై ఆరోగ్యాలను, ప్రాణాలను కోల్పోతున్నారు. యువత నిర్దిష్ట లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాను.

– బి.నితీషా, బీటెక్

ఉద్యోగ సంవత్సరం కావాలి



కొత్తసంవత్సరంపై నిరుద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. నిరుద్యోగులపాలిట ఇది ఉద్యోగ సంవత్సరం కావాలని కోరుకుంటున్నాం. చదువులు పూర్తిచేసి తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో ఉపాధి అవకాశాలను వెతుక్కోవాల్సిన పరిస్థితి. ఈ పరిస్థితి కొత్త సంవత్సరంలో రాకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలి. *– సతీష్, డిగ్రీ ఫైనలియర్, కిర్లంపూడి.*

పోలవరం పూర్తి చేస్తే మేలు



రైతుల ఆశా కిరణం పోలవరం. నేడు నీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రైతులు పొలాలను అమ్ముకుని పట్టణాలకు పోయే దారుణ పరిస్థితులు దాపురించాయి. త్వరగా పోలవరం ప్రాజక్టు పూర్తి చేసి పంటలకు నీరు ఇవ్వాలి.

– గంగాధర్, ప్రైవేటు ఉద్యోగి

పరిశ్రమలు రావాలి



గతంతో పోలిస్తే ప్రస్తుతం సాంకేతికత చాలా అభివృద్ధి చెందింది. ఏటా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు రాణించాలి. అదేవిధంగా రాష్ట్రంలో ఇతర దేశాలకు చెందిన పరిశ్రమలు రావాలి. ఈ విధంగా ఇక్కడ పరిశ్రమలు పెరగడం ద్వారా చదువులు పూర్తిచేసిన యువతకు తగిన ఉద్యోగ అవకాశాలు ఇక్కడే లభిస్తాయి. పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మరింత వేగవంతం చేయాలి.

– సాయిగౌతమ్
బీటెక్, ద్వితీయ సంవత్సరం

ఉద్యోగ ప్రకటనల కోసం ఎదురు చూపు



ప్రస్తుతం డిగ్రీలు పూర్తిచేసిన విద్యార్థులకు ప్రభుత్వం తగినన్ని ఉద్యోగ అవకాశాలను కల్పించాలి. ఇందు కోసం ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్లు జారీ చేయాలి. గతేడాది చివరలో డీఎస్సీతో పాటు పలు ఉద్యోగ ప్రకటనలు చేశారు. అదేవిధంగా ఈ నూతన సంవత్సరంలోనూ మరిన్ని పోస్టులకు ప్రకటనలు విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేయాలి.

– ప్రకాష్, డిగ్రీ విద్యార్థి

యువతకు భరోసా కల్పించాలి



కొత్త సంవత్సరంలో ఉద్యోగ అవకాశాలు మెరుగుపరచాలి. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి. చదువుకుని ఉద్యోగాలు కోసం ఎదురుచూస్తూ యువత సమయాన్ని వృథా చేసుకోవాల్సి వస్తోంది. ఈ పరిస్థితి నుంచి యువతకు భరోసా కల్పించేలా నూతన సంవత్సరం ఉండాలని కోరుకుంటున్నాను.

– సంధ్య, డీఎడ్, విద్యార్థిని, కిర్లంపూడి

సాంకేతిక విధానాన్ని అలవరచుకోవాలి



ప్రస్తుత సమాజంలో ప్రతి చిన్న పని సాంకేతికతకు ముడిపడి ఉంటుంది. దీన్ని ప్రభుత్వం ఇంకా కచ్చితమైన విధివిధానాలతో అక్రమాలకు అడ్డుకట్ట లేకుండా పక్కాగా నిర్వహించాలి. జీఎస్టీ అమలు వల్ల వ్యాపారాలు మొదట్లో కొంత వరకు ఇబ్బందులు పడినా ప్రస్తుతం అవగాహన చేసుకుంటున్నారు. జీఎస్టీ పక్కాగా అమలుకు ప్రభుత్వం కృషి చెయ్యాలి.

– జి.సత్యనారాయణ, వ్యాపారవేత్త

అజొల్లా సాగుతో రైతులకు మేలు

కిర్లంపూడి, న్యూస్‌టుడే: గ్రామాల్లో పశుపోషకులకు దాణా ఖర్చు తగ్గించి పాలదిగుబడి పెంచేందుకు అనువైన అజొల్లా యూనిట్లను ప్రతిరైతు ఉపయోగించుకోవాలని రిలయన్స్ ఫౌండేషన్ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజరు బర్రే నాగేశ్వరరావు కోరారు. మండలంలోని ముక్కొల్లు గ్రామంలో పలువురు రైతులకు సోమవారం రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా అజొల్లా యూనిట్లను ఏర్పాటు చేశారు. రోజూ పశువులకు రెండుసార్లు కిలో వరకు దాణాలో కలిపి పెట్టడంవల్ల పాలు చిక్కగా ఉండడంతో పాటు అరలీటరు పాలు పెరుగుతాయన్నారు. అజొల్లా తిన్న పశువులు బలంగా ఉండటంతోపాటు దాణా ఖర్చుతగ్గించుకోవచ్చన్నారు. ముక్కొల్లు గ్రామంలో వెలుగుల భాస్కరరావు, బాదంపల్లి రమణ, బండారు వెంకటరమణ, ఎనుగుంటి పద్మనాభం, వాసిరెడ్డి చిన్నారావు, చంద్రరాజులకు ఉచితంగా యూనిట్లు మంజూరు చేసినట్లు రిలయన్స్ ఫౌండేషన్ కృషిమిత్రా అనుకుల నాగరాజు తెలిపారు. ప్రస్తుత రబీపంటకు అనుకూలమైన 1010 వరివిత్తనాలను 20 మంది రైతులకు ఉచితంగా అందజేశారు.

నేడు భీమేశ్వరస్వామి జన్మనక్షత్ర పూజలు

సామర్లకోట: సామర్లకోట భీమేశ్వరుని ఆలయంలో స్వామివారికి మంగళవారం జన్మనక్షత్ర పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో నారాయణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రతి ఏడాది స్వామివారి జన్మనక్షత్రం రోజున ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేస్తారన్నారు. తెల్లవారు జామున 4 గంటల నుంచి 6 గంటల వరకు స్వామివారికి అభిషేకాలు, పూజలు ఉంటాయన్నారు. భక్తులు వచ్చి స్వామివారి అనుగ్రహం పొందాలన్నారు.

జనసేన లక్ష్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తాం

కిర్లంపూడి, న్యూస్‌టుడే: పవన్‌కల్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జనసేన సేవకులుగా ముందుకు సాగుతామని జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు పంతం అనురాగ్ పేర్కొన్నారు. కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామంలో వేణుగోపాలస్వామి ఆలయం సమీపంలో జనసేన కార్యకర్తలు ఏర్పాటు చేసిన పార్టీపతాకాన్ని సీనియర్ లైన్స్‌క్లబ్ సభ్యుడు పంతం కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో పంతం అనురాగ్ మాట్లాడుతూ క్రమశిక్షణగల సైనికులవలే జనసేన కార్యకర్తలుగా పవన్‌కల్యాణ్ ఇచ్చే ప్రతి సూచనను, ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషిచేస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంతం కామరాజు, సురేష్, ఇతర పార్టీ కార్యకర్తలు, అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.



గెద్దనాపల్లి గ్రామంలో జనసేన పార్టీపతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం నినాదాలు చేస్తున్న యువకులు

పల్లె కబుర్లు

జె.కొత్తూరు: మండలంలోని జె.కొత్తూరు గ్రామంలో చేతి పంపులు మరమ్మతులకు గురై నిరుపయోగంగా ఉన్నాయి. పాడైన చేతిపంపులను వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

కాండ్రేగుల: కాండ్రేగులలో శ్మశానవాటిక వద్ద తుప్పలు మొలిచి అధ్వానంగా ఉంది. దీని అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

మర్రిపాక: మర్రిపాకలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పలువురు విన్నవిస్తున్నారు.

కాట్రావులపల్లి: కాట్రావులపల్లి-సీతానగరం మార్గంలో కల్వర్టులు ప్రమాదకరంగా ఉన్నాయి. కల్వర్టుల వద్ద రక్షణ చర్యలు తీసుకోవాలి ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, జగ్గంపేట

జగ్గంపేట

సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: సమాజానికి ఉపాధ్యాయులు మార్గదర్శకులని జిల్లా పరిషత్తు ఛైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్తు కార్యాలయంలో సోమవారం పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం కాలమానిని (క్యాలెండర్) ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఉన్న గౌరవం సమాజంలో ఎవరికీ ఉండదన్నారు. సాధారణ పంచాయతీ సభ్యుడి నుంచి రాష్ట్రపతి స్థాయి పదవిలో ఉన్న వ్యక్తులకు గురువులే మార్గదర్శకులన్నారు. సంఘాల పరంగా తమ సమస్యల కోసం పోరాడటంలో తప్పులేదని, అదే సమయంలో విద్యాప్రమాణాల పెంపునకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ సంఘ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చింతాడ ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భాగవత ప్రవచనాలు ప్రారంభం

గాంధీనగర్, న్యూస్‌టుడే: స్థానిక జగన్నాథపురం విష్ణాలయంలో వారం రోజుల పాటు ప్రతిరోజూ సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు పండిత సులేభావి నరసింహాచార్యులుచే భాగవతంపై జరిగే ప్రవచనాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన ప్రతిఒక్కరికి అవసరమన్నారు.

పొంచి ఉన్న విద్యుత్తు ప్రమాదం

గోకవరం, న్యూస్‌టుడే: గోకవరం గ్రామంలో పలుచోట్ల ఏర్పాటు చేసిన విద్యుత్తు స్తంభాలు కాలం చెల్లడంతో ప్రమాదభరితంగా మారుతున్నాయి. సిమెంటు స్తంభాలతో పాటు పలు చోట్ల ఏర్పాటు చేసిన ఇనుప స్తంభాలది ఇదే విధమైన పరిస్థితి. వీటిని ఏర్పాటు చేసి చాలా కాలం కావడంతో ఇనుప స్తంభాల కింద తుప్పపట్టడంతో పాటు సిమెంటు స్తంభాలు దెబ్బతిని ఊచలు బయటకు కనిపిస్తున్నాయి. గోకవరం గ్రామంలోని పోలీస్‌స్టేషన్ వెనుక, ఎదుట వీధుల్లో పలుచోట్ల ఉన్నవిద్యుత్తు స్తంభాలు ప్రమాదభరితంగా ఉండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గాలీవానలు వంటివి వీచినప్పుడు ఇవి పడిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి గ్రామంలో కూలేందుకు సిద్ధంగా ఉన్న విద్యుత్తు స్తంభాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



గోకవరంలో పోలీస్‌స్టేషన్ వెనుక వీధిలో దెబ్బతిన్న విద్యుత్తు స్తంభం



తంటికొండ గ్రామంలో దమ్ము చక్రాలతో ప్రధాన రహదారిపై వెళుతున్న ట్రాక్టర్.

రోడ్డెక్కుతున్న దమ్ము చక్రాలు

గోకవరం, న్యూస్‌టుడే: దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు రోడ్డెక్కుతున్నాయి. దీంతో లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రహదారులు మూణ్నాళ్ల ముచ్చటగానే తయారవుతున్నాయి. గోకవరం మండలంలో రబీ సాగు ప్రారంభమైంది. కృష్ణునిపాలెం, తంటికొండ, కొత్తపల్లి, రంపయర్రంపాలెం గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో దమ్ములు జోరుగా సాగుతున్నాయి. పొలాన్ని దమ్ము చేసేందుకు వచ్చిన ట్రాక్టర్లకు ఉన్న దమ్ము చక్రాలను తీసిన అనంతరం రోడ్డుపైకి తీసుకురావాలి. కానీ ఇందుకు భిన్నంగా దమ్ము అనంతరం అదే చక్రాలతో గ్రామాల్లో ఇష్టానుసారంగా తిప్పుతున్నారు. దీంతో ఆయా గ్రామాల్లో లక్షలాది రూపాయలతో నిర్మించిన రోడ్లు దెబ్బతింటున్నా అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికే తంటికొండ, కృష్ణునిపాలెం, ఇటికాయలపల్లి, గుమ్మళ్లదొడ్డి, కామరాజుపేట తదితర గ్రామాల్లో రహదారులు దెబ్బతిన్నాయి. గోకవరం నుంచి కొత్తపల్లి వెళ్లే రోడ్డు ఇదే విధంగా ట్రాక్టర్లు తిరగడంతో చాలా వరకు దెబ్బతిన్నాయి. గతేడాది మళ్లీ కొత్తరోడ్డు నిర్మించారు. ఈ రోడ్డుపైన కూడా అదేవిధంగా దమ్ము చక్రాలతోనే ట్రాక్టర్లు తిప్పడంతో అధ్వానంగా తయారవుతోంది. కనీసం పోలీసుల సహాయంతోనైన ట్రాక్టర్ల యజమానులకు అవగాహన కల్పించి రోడ్లు పాడవకుండా కాపాడాలని పలువురు వేడుకుంటున్నారు.

కోలాహలంగా కొత్త సంవత్సర వేడుకలు

జగ్గంపేట, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరం వేడుకలు సోమవారం కోలాహలంగా జరిగాయి. తమ అభిమాన నాయకులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జగ్గంపేటలో వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముత్యాల శ్రీనివాస్‌కు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పుష్ప గుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అడబాల పెదబాబు, మురారి రవికుమార్, సత్తిబాబు పాల్గొన్నారు. వైకాపా సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒమ్మి రఘురామ్‌కు పలువురు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో బలభద్రపురంలో కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మరోతి శివగణేష్‌కు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ఏలేరు ప్రాజెక్టు కమిటీ మాజీ ఛైర్మన్ జ్యోతుల చంటిబాబుకు పలువురు అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

కిర్లంపూడి: మండలంలో నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఉత్సాహంగా జరుపుకొన్నారు. వీరవరం గ్రామంలో కాకినాడ ఎంపీ తోట నరసింహం అభిమానులు, అనుచరులు, పార్టీనాయకుల నడుమ నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి ఎంపీ నరసింహంకు శుభాక్షాంక్షలు తెలిపారు. భూపాలపట్నం గ్రామంలో జడ్పీటీసీసభ్యుడు వీరంరెడ్డి కాశిబాబు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన తెదేపా నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. కిర్లంపూడిలోని తనని వాసంలో పెద్దాపురం నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జి తోట సుబ్బారావునాయుడు నూతన సంవత్సర వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఏలేరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ చదలవాడ బాబీ నివాసంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఆయనకు కాకినాడ నగరమేయర్ సుంకర పావని, కాకినాడ పట్టణ తెదేపా అధ్యక్షుడు సుంకర తిరుమలకుమార్, జిల్లాతెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి దోమాల గంగాధర్ కలసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని అన్నిగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఆయాగ్రామాల్లో వేడుకలు నిర్వహించారు.

ముగ్గుల పోటీలు

గండేపల్లి: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మండలంలోని పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ కందుల కొండయ్యదొరను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కొర్పు లచ్చయ్యదొరను, ఆత్మఛైర్మన్ కందుల చిట్టిబాబును, చెలగళ్ళ దొరబాబును కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ సభ్యురాలు వెంటకలక్ష్మి, ఎంపీపీ దారా సుశీల, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

★ మండలంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. తాళ్లూరు తదితర గ్రామాల్లో ఈ పోటీలు జరిగాయి. అధిక సంఖ్యలో యువతులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

గోకవరం: నూతన సంవత్సర వేడుకలను మండలంలో ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుంచి పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అదేవిధంగా బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఇలా ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకోవడంతో పాటు పలుచోట్ల కేకులను కోశారు. నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ పలు చోట్ల ఇళ్లముందు ముగ్గులు వేశారు.



వీరవరంలో ఎంపీ తోట నరసింహంకు శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు



జగ్గంపేటలో వైకాపా నేత ముత్యాల శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న వైకాపా శ్రేణులు



బలభద్రపురంలో కేకు కోస్తున్న కాంగ్రెస్‌పార్టీ ఇన్‌ఛార్జి మరోతి శివగణేష్



రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ కందుల కొండయ్యదొరను కలిసిన మండల స్థాయి నాయకులు

సారూ..సమస్యలపై స్పందించాలి మీరు



సీసీ రహదారులకు కానరాని బెర్మ్‌లు

సమస్య: మండలంలోని గొల్లలగుంట శివారున సీతంపేటలో నిర్మించిన సీసీ రహదారులకు అటు ఇటు బెర్మ్‌లు ఏర్పాటు చేయకుండా వదిలేస్తున్నారు. వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి. – **వెంకటరమణ, సీతంపేట**

సమాధానం: సీతంపేటలో నిర్మించిన సీసీ రహదారులకు బెర్మ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. నిర్మాణ పనులు పూర్తిగా చేస్తేనే బిల్లులు విడుదల చేస్తాం.

– జి.వాసుదేవరావు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో, జగ్గంపేట

అధ్వానంగా పారిశుద్ధ్యం

సమస్య: స్థానిక శ్రీరాంనగర్ కాలనీలో పారిశుద్ధ్యం లోపించింది. కాలువ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగు నీరు నిలిచి దుర్వాసన వస్తోంది.

–శ్రీనివాస్, టీచర్సుకాలనీ,జగ్గంపేట

సమాధానం: శ్రీరాంనగర్‌కాలనీలో పారిశుద్ధ్య సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. మురుగునీరు నిల్వ లేకుండా కాలువలు తవ్విస్తాం.

–వై.గణేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి, జగ్గంపేట

- న్యూస్‌టుడే, జగ్గంపేట





నిలిచిన మురుగు నీరు

సమస్య: గోకవరం పంచాయతీ సంజీవయ్యనగర్‌లో రోడ్డు పక్కనే మురుగునీరు నిలిచిపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఇక్కడ సరైన కాలువ వ్యవస్థ లేకపోవడంతో ఈసమస్య తలెత్తుతోంది. ఈ విధంగా నిలిచిన మురుగునీరులో దోమలు పెరగడంతో అవస్థలు పడుతున్నాం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించాలి. **- రాజు, సంజీవయ్యనగర్.**

సమాధానం: మురుగునీరు నిలిచిపోతున్న ప్రాంతాన్ని పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషిచేస్తాం.

– శ్రీనివాస్, ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ.

- న్యూస్‌టుడే, గోకవరం

మీరూ... పంపండి

మీ ప్రాంతంలో రోడ్లు నరకానికి నకళ్లుగా మారాయా... మురుగునీరు సక్రమంగా పారడం లేదా... అపరిశుభ్రత ఎక్కువగా ఉందా... తాగునీటికోసం ఇబ్బందులు పడుతున్నారా... ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్నారా... సమస్యలపై మీరూ స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్య ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

వాట్సాప్ నంబర్లు:
జగ్గంపేట: 80085 74201
గోకవరం: 80086 22066
కిర్లంపూడి: 80085 74203
గండేపల్లి: 79950 67052

కాకినాడ గ్రామీణం

హలో ఈనాడు

సమస్య: వలసపాకలలోని రామాలయానికి సమీప వీధిలో సీసీ రోడ్డుకు బెర్ములు వేయకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. రోడ్డుకు ఇరువైపులా బెర్ములు ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

– సత్తిబాబు, గ్రామస్థుడు

సమాధానం: రోడ్డును పరిశీలించి సీసీ రహదారికి గ్రావెల్‌తో బెర్ములు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం.

– వెంకటేశ్వరరావు, ఇన్‌ఛార్జి మండల ఇంజినీరింగ్ అధికారి

సమస్య: సిరిపురం హరిజనపేటలోని పాఠశాల వీధిలో రెండురోజుల నుంచి వీధిదీపాలు సరిగా వెలగక ఇబ్బందులు పడుతున్నాం. సమస్యను పరిష్కరించాలి.

– శ్రీనివాసు, గ్రామస్థుడు

సమాధానం: వెంటనే సిబ్బందిని పంపించి స్థానిక వీధిలో విద్యుద్దీపాలకు మరమ్మతులు చేయిస్తాం.

– నున్న సూర్యకుమారి, సర్పంచి

న్యూస్‌టుడే, కరప

సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు
సర్పవరం జంక్షన్ - 80085 74325
కరప - 91775 05761
ఉదయం 10 - మధ్యాహ్నం 12 గం॥ల మధ్య

జూదరుల అరెస్టు

కాకినాడ క్రైం: పేకాట శిబిరాలపై సోమవారం తెల్లవారుజామున దాడి చేసి 16 మందిని అదుపులోకి తీసుకున్నట్లు మూడో పట్టణ సీఐ వి.దుర్గారావు తెలిపారు. ఆ వివరాల మేరకు.. పల్లంరాజునగర్‌లోని నిర్మానుష్య ప్రదేశంలో ఆరుగురు సభ్యుల బృందం జూదం ఆడుతూ పట్టుబడింది. వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు రూ.90 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. రాగంపేటలో మరో శిబిరంపై దాడి చేసి మరో 10 మందిని అదుపులోకి తీసుకుని రూ. 27 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు సీఐ తెలిపారు.



రైల్వే సమాచారం

భానుగుడి సెంటర్: కాకినాడ పోర్టు, టౌన్ రైల్వే స్టేషన్‌ల నుంచి వివిధ ప్రాంతాలకు ప్రతి రోజూ రైళ్లు బయలుదేరుతున్నాయి. టౌన్ స్టేషన్ నుంచి బయలుదేరే రైళ్ల వివరాలిలావున్నాయి.

నెంబరు	పేరు	వెళ్లే ప్రాంతం	రోజులు	సమయం
17204	ఎక్స్‌ప్రెస్	భావ్‌నగర్	గురు	04.00
57255	పాసింజర్	విశాఖపట్నం	ప్రతి రోజు	04.40
57232	పాసింజర్	విజయవాడ	ప్రతి రోజు	04.55
17206	ఎక్స్‌ప్రెస్	సాయినగర్ షిర్డీ	సోమ, బుధ, శని	06.15
57458	పాసింజర్	తిరుపతి	ప్రతి రోజు	07.10
17221	ఎక్స్‌ప్రెస్	ముంబయి	బుధ, శని	08.55
17644	సర్కార్	చెన్నై(చెంగల్‌పేట)	ప్రతి రోజు	14.33
17210	శేషాద్రి	బెంగళూరు సిటీ	ప్రతి రోజు	17.35
12775	కోకనాడ	సికింద్రాబాద్(ఏసీ)	ఆది, మంగళ, గురు	20.10
12737	గౌతమి	సికింద్రాబాద్	ప్రతి రోజు	20.33
77271	పాసింజర్	కోటిపల్లి	మంగళవారం లేదు	9.30

✤ వివిధ ప్రాంతాల నుంచి కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్‌కు చేరుకునే రైళ్ల వివరాలు:

17209	శేషాద్రి	బెంగళూరు సిటీ	ప్రతి రోజు	06.45
12738	గౌతమి	సికింద్రాబాద్	ప్రతి రోజు	06.50
12776	కోకనాడ	సికింద్రాబాద్(ఏసీ)	సోమ, బుధ, శుక్ర	07.20
17643	సర్కార్	చెన్నై ఎగ్మోర్	ప్రతి రోజు	09.40
17222	ఎక్స్‌ప్రెస్	ముంబయి	గురు, ఆది	12.42
17205	ఎక్స్‌ప్రెస్	సాయినగర్ షిర్డీ	మంగళ, గురు, ఆది	19.20
57457	పాసింజర్	తిరుపతి	ప్రతి రోజు	19.55
17203	ఎక్స్‌ప్రెస్	భావ్‌నగర్	శని	21.00
57256	పాసింజర్	విశాఖపట్నం	ప్రతి రోజు	21.15
57231	పాసింజర్	విజయవాడ	ప్రతి రోజు	22.18
77277	పాసింజర్	కోటిపల్లి	మంగళవారం లేదు	14.00

చలనచిత్రాలు

తిరుమల - జుమాంజీ, **వీర్‌కమల్**- 2 కంట్రీస్, **ఆనంద్**- 2 కంట్రీస్, **అంజని** - ప్రాజెక్ట్ జెడ్, **సంగీత్**- ఒక్కక్షణం, **గీత్**- జుమాంజీ(మార్నింగ్ షో, మ్యాట్నీ), టైగర్ జిందాహై(ఫస్ట్ షో, సెకండ్ షో), **దేవీస్క్రీన్ 1**- ఎంసీఏ, **దేవీస్క్రీన్ 2**- ఒక్కక్షణం, **దేవీస్క్రీన్ 3**- 2 కంట్రీస్, **శ్రీప్రియ**- ఎంసీఏ, **పద్మప్రియ** - హలో, **సిఅండ్‌సి 1**- ఎంసీఏ, **సిఅండ్‌సి 2**- హలో, **లక్ష్మి** - ఒక్కక్షణం, **సత్యగౌరి** - గృహం.



2వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ సత్తిబాబుకు శుభాకాంక్షలు చెబుతున్న కాలనీవాసులు



సర్పవరంజంక్షన్‌లో ఎంపీడీవో విశ్వనాథరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న బాలయోగి గురుకులం ఉపాధ్యాయులు



కమాండెంట్ కోటేశ్వరరావుకు శుభాకాంక్షలు చెబుతున్న బెటాలియన్ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

సర్పవరంజంక్షన్, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయాల్లో పూజలు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రాజకీయ నాయకులు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద సంఖ్యలో సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. విద్యార్థులు పాఠశాలల్లో ఉపాధ్యాయులకు, తోటి వారికి శుభాకాంక్షలు తెలిపి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.

వలసపాకల ఎమ్మెల్యే కార్యాలయంలో..

వలసపాకలలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కాకినాడ డీఎస్పీ రవివర్మ, ట్రాఫిక్ డీఎస్పీ కె.సత్యనారాయణ ఆధ్వర్యంలో సీఐలు చైతన్య కృష్ణ, రాంబాబు, ఎస్సైల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గంలోని అర్బన్, కరప, కాకినాడ గ్రామీణ మండలాల నుంచి తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని భగవంతుడిని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి, దాయన రాంప్రసాద్, బోళ్ల కృష్ణమోహన్, రాందేవ్ సీతయ్యదొర, పుల్లా ప్రభాకరరావు, బెజవాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

2వ డివిజన్‌లో..

కాకినాడ 2వ డివిజన్ వైద్యనగర్‌లో వైకాపా పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షుడు కురసాల కన్నబాబు కార్యాలయం వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు కన్నబాబుకు పూలమాలలు, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.సీతారామాంజనేయులు, కురసాల సత్యనారాయణ, పెదపాటి నాగబాబు, పుల్లా కోటేశ్వరరావు, జంగా గగారిన్, గుర్రాల స్టీఫెన్ పాల్గొన్నారు. బొందగుంటలోని డిప్యూటీ మేయర్ కాలా సత్తిబాబు కార్యాలయంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఆయనకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. సర్పవరంలోని ఎంపీపీ పుల్లా సుధ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని మండలస్థాయి అధికారులు, నాయకులు, కార్యకర్తలు ఎంపీపీకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వనాథరెడ్డి, తహసీల్దార్ జె.సింహాద్రి, ఈవోపీఆర్డీ మణీశ్వరరావు, సర్పంచి బొండాడ విజయ, ముద్దన సూర్యప్రకాష్, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

3వ ఏపీఎస్పీ బెటాలియన్‌లో..

3వ ఏపీఎస్పీ బెటాలియన్‌లో పోలీసు అధికారులు, సిబ్బంది నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. కమాండెంట్ జంగారెడ్డి కోటేశ్వరరావు, అదనపు కమాండెంట్ ముద్రగడ నాగేంద్రరావుకు పోలీసు అధికారులు, సిబ్బంది ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు పి.లోక్‌నాథ్‌బాబు, ఎస్.దేవానందరావు, వి.జయప్రసాద్, ఆర్‌ఐలు వి.నారాయణరావు, కె.బాలకృష్ణ, డి.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ శ్రీపాద సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు ఎ.సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న డీఎస్పీ రవివర్మ, ఇతర పోలీసు అధికారులు

ఆర్‌ఎస్‌ఎస్ ప్రముఖుల సంతాపం

గాంధీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జ్యేష్ఠ కార్యకర్త నముడూరి వీరవెంకట సత్యనారాయణమూర్తి సోమవారం ఆయన స్వగృహంలో మరణించారు. సత్యనారాయణ ఆర్‌ఎస్‌ఎస్‌లో పలు ఉత్తమ విభాగాల్లో బాధ్యతలు నిర్వర్తించారు. సహకార శాఖలో సబ్‌రిజిస్ట్రార్‌గా పనిచేశారు. సంస్కార భారతి రాష్ట్ర అధ్యక్షుడిగా సేవలందించారు. నాటక రంగంలో అనేక పురస్కారాలు సాధించారు. ఆయన మృతికి ఆర్‌ఎస్‌ఎస్ ప్రముఖులు, కార్యకర్తలు సంతాపాన్ని తెలిపారు. పార్థివ దేహాన్ని ఆయన కోరిక మేరకు రంగరాయ వైద్య కళాశాలకు, నేత్రాలను బాదం బాలకృష్ణ ఐబ్యాంకుకు అందజేశారు.

వైభవంగా దశావతార అలంకారం

గాంధీనగర్, న్యూస్‌టుడే: స్థానిక దేవాలయం వీధిలోని ప్రసిద్ధి చెందిన వేణుగోపాలస్వామి ఆలయంలో దశావతార అలంకార మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం స్వామివారిని వరాహ అవతారంలో అలంకరించారు. ఆలయ అర్చకుడు పొందూరు రామకృష్ణామాచార్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీకృష్ణ పరమాత్మను వరాహ అవతారంలో రజిత కవచాలతో అలంకరించారు. స్వామివారి రజిత అవతారాన్ని సమర్పించిన దాత బంగారు సుబ్బారావు, లక్ష్మీకాంతమ్మ కుటుంబ సభ్యులు పూజల్లో పాల్గొన్నారు. ఉదయం సత్కళావాహిని వారిచే శ్రీకృష్ణ గానామృతాన్ని ఇ.వి.కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో మహిళలచే కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అడబాల శ్రీనివాస్, ఛైర్మన్ యక్కల ప్రసాదరావు, కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



ఆలయం వద్ద కోలాటం నిర్వహిస్తున్న మహిళలు

వృద్ధులకు దుస్తుల పంపిణీ

గైగోలుపాడు(సర్పవరంజంక్షన్), న్యూస్‌టుడే: శరీరానికి మాత్రమే వృద్ధాప్యం వస్తుందని, మనసుకు కాదని లయన్స్‌క్లబ్ జిల్లా ఛైర్మన్ కొవ్వూరు మునిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కాకినాడ అర్బన్ 50వ డివిజన్‌లోని గైగోలుపాడు రాజేంద్రనగర్ లయన్స్‌క్లబ్ దత్తత సంస్థ ఆదర్శ వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ సిటీ సభ్యుడు బి.సురేష్‌బహదూర్ సౌజన్యంతో సుమారు రూ.8 వేల విలువైన దుస్తులను వృద్ధులకు పంపిణీ చేశారు. రెండు రోజుల భోజన సౌకర్యానికి అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షుడు లంకసాని సత్యనారాయణ, ఆర్.రవిశంకర్‌పట్నాయక్, సిద్ధార్థమూర్తి, డాక్టర్ జె.కృష్ణప్రసాద్, రీజియన్ ఛైర్మన్ చిట్టినీడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సేవలు సద్వినియోగం చేసుకోవాలి

కరప, న్యూస్‌టుడే: వివిధ ప్రమాదాల్లో గాయపడి రక్తం అవసరమైన వారికి రక్తదానం చేయడం వల్ల మరొకరి ప్రాణాలను నిలబెట్టిన వారమవుతామని కల్పవృక్ష ఫౌండేషన్ సభ్యులు పేపకాయల శివశంకర్, పీఎం వెంకటేష్ పేర్కొన్నారు. కరపలో సోమవారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావాల్సిన వారు తమ సంస్థను సంప్రదిస్తే వారికి రక్తం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సీహెచ్.పరశురాం, విజయ్‌కాంత్, డి.జయప్రసాద్, వి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట

4న కబడ్డీ క్రీడాకారుల ఎంపిక

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: సంక్రాంతి పురస్కరించుకుని రావులపాలెం సీఆర్సీలో 14 నుంచి 16వ తేదీ వరకు మూడు రోజులపాటు బాలికలు, బాలురకు నిర్వహించే కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఆత్రేయపురం మండల క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం ఈ నెల 4న గ్రామంలోని మహాత్మాగాంధీ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉదయం 10 గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు నంబూరి రవిరాజు సోమవారం తెలిపారు. 25 ఏళ్ల లోపు వయస్సున్న వారు అర్హులన్నారు. ఎంపికలో పాల్గొనే వారు తమ ఆధార్‌కార్డుతో హాజరు కావాలని తెలిపారు.

హుండీ ఆదాయం లెక్కింపు

వానపల్లి(కొత్తపేట), న్యూస్‌టుడే: వానపల్లిలో ఉన్న గ్రామదేవత పళ్లాలమ్మ అమ్మవారి హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. హుండీ ఆదాయం మొత్తం రూ.55,829లు సమకూరినట్లు ఈవో భాగవతుల వెంకటరమణ తెలిపారు. 2017 డిసెంబరు నెల ఆదాయం లెక్కించగా వివిధ పూజా రసుముల ద్వారా రూ.51,129లు, చీరలు, జాకెట్‌లు చెల్లింపుల ద్వారా రూ.4,700లు చొప్పున సమకూరినట్లు ఆయన తెలిపారు.

బస్సుల రాకపోకల సమయాలు



✦ **రాజమహేంద్రవరం బస్సుస్టాండు నుంచి ఆత్రేయపురం మీదుగా రావులపాలెం వైపు బయలుదేరు సమయం** ఉదయం 5.30, 6.05 (వద్దిపర్రు), 6.45, 7.25, 8.05, 8.45, 9.20 (వద్దిపర్రు), 9.55, 10.35, 11.15, 12.00, 12.40 (వద్దిపర్రు), మధ్యాహ్నం 1.20, 2.00, 2.40, 3.20, 4.00 (వద్దిపర్రు), 4.40, 5.20, సాయంత్రం 6.00, 6.40, రాత్రి 7.20 (వద్దిపర్రు), 8.00, 9.20

✦ **రావులపాలెం బస్సుస్టాండు నుంచి ఆత్రేయపురం మీదుగా రాజమహేంద్రవరం వైపు ఉదయం** 5.10, 5.50, 6.30, 7.10, 7.45(వద్దిపర్రు), 8.20, 9.00, 9.40, 10.20, 11.00(వద్దిపర్రు), 11.45, 12.25, మధ్యాహ్నం 1.05, 1.40, 2.20(వద్దిపర్రు), 3.00, 3.40, 4.20, 5.00, 5.40(వద్దిపర్రు), సాయంత్రం 6.20, రాత్రి 7.00, 7.40, 8.30, 10.00(వద్దిపర్రు).

✦ **ఆత్రేయపురం బస్సుస్టాండు నుంచి రాజమహేంద్రవరం వైపు ఉదయం** 5.30, 6.10, 6.50, 7.30, 8.05(వద్దిపర్రు), 8.40, 9.20, 10.00, 10.40, 11.20(వద్దిపర్రు), 12.05, మధ్యాహ్నం 12.45, 1.25, 2.00, 2.40(వద్దిపర్రు), 3.20, 4.00, 4.40, 5.20, సాయంత్రం 6.00(వద్దిపర్రు),. 6.40, రాత్రి 7.20, 8.00, 8.50, 10.20(రేవు మీదుగా వద్దిపర్రులో నైట్‌హాల్ట్)

✦ **ఆత్రేయపురం బస్సుస్టాండు నుంచి రావులపాలెం వైపు ఉదయం** 6.30, 7.05(వద్దిపర్రు), 7.45, 8.25, 9.05, 9.45, 10.20(వద్దిపర్రు), 10.55, 11.35, 12.15, మధ్యాహ్నం 1.00, 1.40(వద్దిపర్రు), 2.20, 3.00, 3.40, 4.20, సాయంత్రం 5.00, 5.40, 6.20, రాత్రి 7.40, 8.20(వద్దిపర్రు), 8.40, 9.00, 9.40, 10.20.

–న్యూస్‌టుడే, ఆత్రేయపురం

అధికారుల చరవాణి నంబర్లు

* తహసీల్దారు	:	80088 03202
* ఎంపీడీవో	:	96520 77166
* విద్యాధికారి	:	94911 91091
* ఆర్.డబ్ల్యు.ఎస్ ఏఈ	:	91001 21184
* పంచాయతీరాజ్ ఏఈ	:	98492 55393
* గృహనిర్మాణ ఏఈ	:	70939 30502
* ఈవోపీఆర్డీ	:	77027 00846
* వ్యవసాయాధికారి	:	88866 13561
* ఉద్యాన శాఖాధికారి	:	83744 49042
* ఎస్.ఐ	:	94409 04839
* ఐసీడీఎస్ సూపర్‌వైజర్	:	99494 88093
* పీహెచ్‌సీ వైద్యాధికారి	:	94939 75579
* ట్రాన్స్‌కో ఏఈ	:	94408 12659
* సబ్‌రిజిస్ట్రార్	:	98494 86837
* పశువైద్యాధికారి	:	99080 90830
* ఆర్.అండ్.బి ఏఈ	:	94408 18557
* వెలుగు	:	79933 25066

–న్యూస్‌టుడే, ఆత్రేయపురం

నేడు లక్షచామంతి పూజ

కె.అగ్రహారం, న్యూస్‌టుడే: స్థానిక మెయిన్‌రోడ్‌లో వెలసిన శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో మంగళవారం లక్షచామంతి పూజ నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ ఛైర్మన్ మోండూరి వెంకట్రామయ్య తెలిపారు. ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు, హోమాలు జరుగుతాయని చెప్పారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు.

వాడవాడలా నూతనోత్సాహంతో వేడుకలు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను గ్రామాల్లోని ప్రజలు సోమవారం ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎంపీపీ వాకలపూడి వెంకటకృష్ణారావు పేరవరంలోని ఆయన స్వగృహంలో అభిమానుల మధ్య కేక్ కోసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. కొత్తపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ వేగేశ్న చంద్రరాజు, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు మద్దూరి సుబ్బారావు, డీసీసీబీ డైరెక్టర్ చిలువూరి రామకృష్ణంరాజు, మండల తెదేపా అధ్యక్షులు ముళ్లపూడి భాస్కరరావు గృహం, మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. వాడపల్లి వేంకటేశ్వరస్వామి, ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయాలు భక్తజనంతో శోభిల్లాయి. క్రైస్తవ దేవాలయాల్లో నూతన సంవత్సర ఆరాధన వేడుకలు నిర్వహించారు. మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. రంగవల్లులు, ఇతర అలంకరణలతో గృహాలు కళకళలాడాయి.

✦ ఆత్రేయపురం రేవులోని పెంతేకోస్తు క్రైస్తవ దేవాలయంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర ఆరాధన వేడుకల్లో ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పాల్గొని విశ్వాసులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రార్థనాలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం ఈ వేడుకల్లో పాల్గొన్న జిల్లా సమాచార శాఖ డి.డి ఫ్రాన్సిస్‌ను ఘనంగా సత్కరించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో నేతలు కోట చెల్లయ్య, చిలువూరి బాబిరాజు, సాకా ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెం గ్రామీణం: రావులపాలెం మండలంలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. మండల పరిధిలోని రావులపాడులోని షటిల్ బ్యాడ్మింటన్ యువకులు నూతన కేక్ కోసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మట్టా తిరుమల, నెక్కంటి గంగాధర్, సత్యరామకృష్ణ, సతీష్, చైతు, వంశీ, తేజ తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెం పట్టణం: రావులపాలెంలో నూతన సంవత్సర వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఒకరికొకరు గ్రీటింగ్స్ అందించుకుంటూ ఆనందంగా గడిపారు. తహసీల్దారు కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్ వద్ద, పంచాయతీ కార్యాలయం వద్ద అధికారులు, ప్రజలు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు ప్రాంతాల్లో యువకులు కేక్ కోసి సందడి చేశారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేడుకలు జరుపుకున్నారు.

కొత్తపేట: కొత్తపేట మండలంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామగ్రామాన పండుగ వాతావరణం నెలకొంది. ఆలయాలు, చర్చిలు భక్తులతో కిటకిటలాడాయి. యువతీ యువకులు, విద్యార్థులు, ఆత్మీయులు, స్నేహితులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. 2018కి స్వాగతం పలుకుతూ ఉత్సాహంగా గడిపారు.

✦ ఏడాదంతా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని శాసనమండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ తెదేపా బాధ్యుడు బండారు సత్యానందరావులు ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాసనమండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, మండల పరిషత్తు అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి గృహాల వద్దకు నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అధికారులు చేరుకుని పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలతో శుభాకాంక్షలు తెలిపారు. వాడపాలెంలో నియోజకవర్గ తెదేపా బాధ్యుడు బండారు సత్యానందరావుకు ఆయన కుమారుడు యువనేత బండారు సంజీవ్‌కు నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. తెదేపా మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు బీర ఇస్సాక్ సత్యానందరావుతో 50 కిలోల కేక్‌ను కోయించి ఆకర్షణగా నిలిచాడు. ఏనుగులమహల్‌లో జడ్పీటీసీ సభ్యుడు ధరణాల రామకృష్ణ, సర్పంచి మిద్దే అనురాధ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సలాది రామకృష్ణ, మండల తెదేపా అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాస్, వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గొల్లపల్లి డేవిడ్‌రాజు, మండల వైకాపా కన్వీనర్ ముత్యాల వీరభద్రరావుల ఇంటి వద్దకు వెళ్లి ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.



గోపాలపురంలో శాసనసభ్యుడు చిర్ల జగ్గిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు



విద్యాశాఖాధికారికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్టీయూ నాయకులు



నియోజకవర్గ తెదేపా బాధ్యుడు బండారు సత్యానందరావుతో నాయకులు, కార్యకర్తలు

రావులపాలెం గ్రామీణం: రావులపాలెం మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని సర్పంచులు, ఎంపీటీసీలు, నేతలు ఇళ్లకు పంచాయతీ సిబ్బంది, స్థానిక నేతలు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. గోపాలపురంలోని శాసనసభ్యుడు చిర్ల జగ్గిరెడ్డి ఇంటికి కొత్తపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన నేతలు, అధికారులు వెళ్లి ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ నాయకుడు ఆకుల రామకృష్ణకు ఆ పార్టీ నాయకులు, ఆయన అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో సి.ఐ పెద్దిరాజుకు సర్కిల్ పరిధిలోని పోలీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో సర్పంచి నెక్కంటి వెంకన్న, మట్టా బాబ్జి, అధికారి నాగు, కుడుపూడి వెంకటేశ్వరరావు, కాసా చాముండేశ్వరి సాగర్, నెక్కంటి సత్యనారాయణ, వెలిచేటి శ్రీనివాసు, ఆనే ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.



శాసనమండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యంకు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ శ్రేణులు, అధికారులు

బడుగువానిలంక(ఆలమూరు): ఆలమూరు మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. బడుగువానిలంకలో పింఛన్ల పంపిణీ మొదటిరోజు కావటంతో లబ్ధిదారుల మధ్య సర్పంచి అత్తిలి ఉమావతి, ఎంపీటీసీ సభ్యులు పాలూరి సుబ్బలక్ష్మి, గోవిందు, దూలం రాంబాబు తదితరులు కేక్ కట్‌చేసి పింఛనుదార్లకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా అన్ని వీధుల్లోనూ రంగవల్లులు ఆకట్టుకున్నాయి.

నేతల ఇళ్ల వద్ద సందడి

రావులపాలెం పట్టణం: నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన అభిమానులు, నేతలు, అధికారులు, ప్రజలతో నేతల ఇళ్ల వద్ద సందడి నెలకొంది. రావులపాలెంలోని డీసీఎమ్మెస్ ఛైర్మన్ కె.వి.సత్యనారాయణరెడ్డి ఇంటికి నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ఆయన అభిమానులు, నాయకులు, అధికారులు సోమవారం తరలి వచ్చి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బండారు సత్యానందరావు తనయుడు బండారు సంజీవ్, ఎ.ఎం.సి ఛైర్మన్ వేగేశ్న చంద్రరాజు, సర్పంచులు పల్లి భీమారావు, పోతుమూడి విజయలక్ష్మి, నెక్కంటి వెంకన్న తదితరులు కె.వి.కి పుష్పగుచ్ఛాలు ఇచ్చి పూలమాలలతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సి.ఐ బి.పెద్దిరాజు ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని ఎస్.ఐ.లు కె.వి ఇంటికి వచ్చి కేక్ కోయించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ కోట చెల్లయ్య, జడ్పీ ప్రతిపక్షనేత సాకా ప్రసన్నకుమార్, తెదేపా నాయకుడు కుడుపూడి శ్రీనివాసులకు అభిమానులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కొవ్వూరి జగన్నాథరెడ్డి, కార్యదర్శి దుర్గాప్రసాదు, సతీష్‌రాజు, మండవిల్లి నగేష్, దాసరి ప్రసాదు, గుర్రాల నాగభూషణం, గాడి కృష్ణఫర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్లలో ధరలు (ఒక కిలో రూ.లలో)

కొత్తపేట: టమోటాలు 33, వంకాయలు 14, పచ్చిమిర్చి 22, కాకరకాయలు 20, బీరకాయలు 20, దొండకాయలు 16, బెండకాయలు 20, చిక్కుళ్లు 27, గోరు చిక్కుళ్లు 26, క్యాబేజీ 37, క్యారట్ 60, బీట్‌రూట్ 40, చామదుంపలు 29, కంద 22, బంగాళా దుంపలు 12, ఉల్లిపాయలు 30, అల్లం 40, బొబ్బర్లు 22, పొట్లకాయ 10, ఆనపకాయ 7, అరటికాయ 3, ఆకాకర 60, దోసకాయ 12, కీరదోసకాయలు 24, క్యాప్సికం 64, చిలకడ దుంప 20, బీన్స్ 46, బఠాణిగింజలు 50, మునక్కాయ 3 నుంచి 7, మామిడికాయలు 70, చింతకాయలు 18, కొత్తిమీర 50, ఆకుకూర 5.

రావులపాలెం గ్రామీణం: ఉల్లిపాయలు 30 నుంచి 40, బంగాళాదుంపలు 12, వంకాయలు 20, టమోటాలు 10, బెండకాయలు 30, కాకరకాయలు 22, మిర్చి 20, బీరకాయలు 24, కాలీఫ్లవర్ 6 నుంచి 10, క్యారెట్ 36, క్యాబేజీ, 18, దొండకాయలు 20, గోరుచిక్కుడు 26, దోసకాయలు 17, పొట్లకాయ 10, అరటికాయ 5, ఆనపకాయ 10, మునక్కాయ 4 నుంచి 8, బీట్‌రూట్ 28, కీర 24, క్యాప్సికం 45, చేమ 29, బీన్స్ కాయలు 45, గింజలు 55, మామిడికాయలు 70, చిలకడ దుంపలు 20 నుంచి 35, బఠాణీలు 50, ఆకుకూర కట్ట 5, ముల్లంగి 24, అల్లం 30, ఆకాకర 60, చిక్కుడు కాయలు 20 నుంచి 35, కొత్తిమీర 12. బొబ్బర్లు 22, చింతకాయలు 20.



కొత్తపేట

చలనచిత్రాలు

కొత్తపేట: శ్రీలక్ష్మీనారాయణ: ఎంసీఏ, శ్రీ సత్య: 2 కంట్రీస్, సత్యచంద్ర: ఒక్క క్షణం, **రావులపాలెం:** పద్మశ్రీ: ఎంసీఏ, అక్షర స్క్రీన్1: హలో, అక్షర స్క్రీన్2: ఒక్క క్షణం, వెంకటేశ్వర: 2 కంట్రీస్

అంకితభావంతో పనిచేసేవారికి గుర్తింపు

రావులపాలెం పట్టణం: అంకితభావంతో విధులు నిర్వర్తించే ఉద్యోగులకు ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని సీఐ బి.పెద్దిరాజు, రాఘవేంద్రకంటి ఆసుపత్రి వైద్యుడు రామారావులు అన్నారు. పదవీవిరమణ చేసిన పోలీసు సిబ్బందికి రావులపాలెంలోని కంటి ఆసుపత్రి వద్ద సోమవారం సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. సి.ఐ పెద్దిరాజు, వైద్యుడు రామారావులు సిబ్బందిని పూలమాలలు, శాలువాలతో వారిని సత్కరించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ స్వామి, హరికృష్ణ శ్రీనివాస్ సుధాకర్, బ్రహ్మజీ చక్రవర్తి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ సమాచారవాణి ఆవిష్కరణ

ఆలమూరు, న్యూస్‌టుడే: రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) రూపొందించిన సమాచార వాణి-2018 పుస్తకాన్ని మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఈదల నల్లబాబు సోమవారం ఆవిష్కరించారు. మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయుల వివరాలు, ఫోన్ నంబర్లు తదితర సమాచారాన్ని ఇందులో ముద్రించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ అధ్యక్షుడు అద్దరి శ్రీనివాసరావు, జి.ఎస్.చక్రవర్తి, రాజగోపాల్, యేసురాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు అమ్మవార్ల ఆలయంలో పౌర్ణమి పూజలు

రావులపాలెం గ్రామీణం: రావులపాలెం మండలం రావులపాడులోని ఆదిలక్ష్మి, పాటమ్మవార్ల ఆలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకుడు వాసు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి ఆలయంలో అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించడంతోపాటు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయంలో హోమం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. గ్రామస్థులు పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని ఆయన కోరారు.



చింతలూరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో లక్ష పత్రి పూజ నిర్వహిస్తున్న దృశ్యం

భక్తిశ్రద్ధలతో లక్షపత్రి పూజ

చింతలూరు(ఆలమూరు): ఆలమూరు మండలం చింతలూరులో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం లక్షపత్రి పూజ, శాంతి కల్యాణం ఘనంగా నిర్వహించారు. కరకుదురు పీఠాధిపతి వాడపల్లి గోపాలాచార్యుల ఆధ్వర్యంలో వేదపండితులు ఈ పూజా కార్యక్రమాలు జరిపారు. మండలంలోని పది గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



జొన్నాడలో గోదావరికి అఖండ హారతి ఇస్తున్న దృశ్యం

ఘనంగా అఖండ హారతి

జొన్నాడ(ఆలమూరు): ఆలమూరు మండలం జొన్నాడ గౌతమీ గోదావరికి పుష్యశుద్ధ పౌర్ణమి సందర్భంగా అఖండ హారతి కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు ద్విభాష్యం రవికృష్ణశర్మ ఆధ్వర్యంలో మహిళలు లలిత, విష్ణుసహస్ర పారాయణం, లక్ష్మీఅష్టోత్తరం, కనకధారాస్తోత్ర పారాయణం పరిస్తూ ఊరేగింపుగా గోదావరి తీరానికి చేరుకుని గోదావరి మాతకు అఖండ హారతి ఇచ్చారు.

సమస్యలివి... పరిష్కరించండి



ప్రమాదకరంగా గుంతలు

సమస్య: కొత్తపేట పంచాయతీ రహదారిలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. దీంతో ఈ రహదారిలో రాకపోకలు సాగించే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ అధికారులు స్పందించి రహదారిపై గుంతలు పూడ్చివేసేందుకు చర్యలు తీసుకోవాలి. **- రాజు, కొత్తపేట**

సమాధానం: రహదారిలో ఏర్పడిన గుంతలను పూడ్చివేసేందుకు చర్యలు తీసుకుంటాం. **-వి.వెంకటరామన్న, కార్యదర్శి, కొత్తపేట**

రహదారిపై విద్యుత్తు స్తంభాలు

సమస్య: ఆత్రేయపురం నుంచి లొల్ల వెళ్లే మార్గంలో విద్యుత్తు స్తంభాలను పక్కకు మార్చు చేయకుండానే సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. రహదారిపై విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. స్తంభాలు పక్కకు మార్చు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలి. **-ఎం.సుధాకర్, ఆత్రేయపురం**



సమాధానం: గుత్తేదారులతో మాట్లాడి విద్యుత్తు స్తంభాలను మార్చు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. **-సి.హెచ్.కృష్ణమూర్తి, ట్రాన్స్‌కో ఏఈ, ఆత్రేయపురం సబ్‌స్టేషన్**



మురుగు పారేదెలా?

సమస్య: ఆలమూరులో చాలాచోట్ల మురుగు కాలువల్లో పూడిక, చెత్త పేరుకుపోవడంతో మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి రోడ్డుపైకి ప్రవహిస్తోంది. రజకపేట, శెట్టిబలిజపేట, సిద్ధార్థ కాలనీ తదితర ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. కాలువల్లో చెత్త, పూడిక తొలగించి సమస్య పరిష్కరించాలి. **-ఎస్.బాబ్జి, ఆలమూరు**

సమాధానం: చెత్తను ఎక్కడపడితే అక్కడ, మురుగుకాల్వల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయటంవలన సమస్య పెరుగుతోంది. పూడికలు తొలగించి మురుగుకాల్వల్లో నీరు ప్రవహించేలా ప్రత్యేక చర్యలు చేపడతాం. **-పి.బొజ్జిరాజు, ఈవోపీఆర్డీ**

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే... మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సప్ నెంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి. నియోజకవర్గంలోని ఏ గ్రామం వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు. -ఆత్రేయపురం, రావులపాలెం గ్రామీణం, కొత్తపేట

వాట్సాప్ నంబర్లు
80086 22300
80085 74181
80085 52698

సత్యసాయి అమృతహస్తం ప్రథమ వార్షికోత్సవం

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: రావులపాలెం మండలం ఊబలంకలోని సత్యసాయి సేవాసంస్థల్లో పేదలకు ప్రతిరోజూ భోజనాలు అందించేందుకు చేపట్టిన అమృతహస్తం కార్యక్రమం ప్రథమ వార్షికోత్సవాన్ని ఆ సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు బిక్కిన సీతారాంబాబు హాజరై మాట్లాడుతూ సత్యసాయి సేవాసంస్థల్లో నిర్వహిస్తున్న దీనజనోద్ధరణ పథకంలో ఏ ఆదరణలేని పేదలకు రెండుపూటలా భోజనాలు అందించడం ఎంతో గొప్ప విషయమన్నారు. 12మంది పేదలకు ప్రతినెలా నిత్యావసర వస్తువులను కూడా అందించడం ద్వారా వారిని ఆదుకునేందుకు సంస్థ కృషి చేస్తోందన్నారు. అనంతరం పలువురు సేవామూర్తులను సత్కరించారు. ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో మేడపాటి భాస్కరరెడ్డి, నల్లమిల్లి వీరరాఘవరెడ్డి, కొవ్వూరి సత్యం, పడాల సత్యనారాయణరెడ్డి, మన్యం పర్వతవర్ధనరావు, తేతలి సోమసుందరరెడ్డి, చిన్నం చంటిరెడ్డి, వంటెద్దు బంగారయ్య, మేడపాటి సూరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఊబలంకలో పేదలకు భోజనాలు అందిస్తున్న సంస్థ సభ్యులు

నార్కెడమిల్లిలో ఘర్షణ

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: నార్కెడుమిల్లి గ్రామంలోని ఒక మద్యం దుకాణం సమీపంలో ఇరువర్గాల వారి మధ్య ఘర్షణ రేగి ఉద్రిక్తత పరిస్థితులకు దారితీసింది. స్థానికుల వివరాల ప్రకారం పాత కక్షలు నేపథ్యంలో నార్కెడుమిల్లి గ్రామంలోని ఇరుసామాజిక వర్గాల మధ్య ఆదివారం రాత్రి ఘర్షణ రేగింది. విషయం తెలుసుకున్న ఆత్రేయపురం ఎస్.ఐ జేమ్స్‌రత్నప్రసాదు సంఘటన స్థలికి చేరుకుని వారిని సముదాయించి ఇళ్లకు పంపించి వేశారు. కాగా సోమవారం సాయంత్రం మళ్లీ ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తడంతో ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. సమాచారం అందుకున్న వెంటనే రావులపాలెం సీఐ బి.పెద్దిరాజు సిబ్బందితో రంగప్రవేశం చేశారు. ఇరువర్గాల పెద్దలను అంకంపాలెంలో సమావేశపర్చి చర్చించారు. ఏదైనా సమస్యలు ఉత్పన్నమైనప్పుడు శాంతియుతంగా చర్చించుకుని పరిష్కరించుకోవాలే తప్ప ఇలా కవ్వింపు చర్యలకు పాల్పడి శాంతి భద్రతలకు విఘాతం కల్గించకూడదన్నారు. ఇరువర్గాల వారికి పోలీసులు నచ్చచెప్పడంతో శాంతియుత వాతావరణం నెలకొంది. దీంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

ఇరువర్గాల దాడుల్లో పలువురికి గాయాలు

అవిడి(కొత్తపేట), న్యూస్‌టుడే: నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ద్విచక్ర వాహనాలతో రెండు సామాజిక వర్గాలకు చెందిన యువకులు ఆదివారం అర్ధరాత్రి కొత్తపేట మండలం అవిడిలో తిరుగుతుండగా వారి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణలో పలువురు గాయపడ్డారు. రెండు ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘర్షణలో వేర్వేరు వర్గాలకు చెందిన చిల్లి సురేష్‌కుమార్, ఎరుబండి సత్తిపండులు తీవ్రంగా గాయపడగా మరికొందరు స్వల్పంగా గాయపడ్డారు. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి అల్లరి మూకలను చెదరగొట్టారు. గాయపడిన వారిని కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రామానికి చెందిన సూరవరపు రాజా మరికొంత మంది కులం పేరుతో దూషించి గాయపరచినట్లు అదే గ్రామానికి చెందిన చిల్లి సురేష్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేయగా దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. అలాగే అవిడికి చెందిన ఎరుబండి సత్తిపండు తనను అదే గ్రామానికి చెందిన అజ్జరపు వెంకటేష్ మరికొంత మంది కలిసి దాడి చేసి గాయపరచినట్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విగ్రహాల ధ్వంసం

సోమవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో స్థానిక కచేరీచావిడి వద్ద ఉన్న అంబేడ్కర్, రంగా విగ్రహాలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడాన్ని గుర్తించినట్లు ఎస్సై డి.విజయ్‌కుమార్ తెలిపారు. అమలాపురం డీఎస్పీ ఎ.వి.ఎల్.ప్రసన్నకుమార్, సీఐ బి.పెద్దిరాజు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గాల నాయకుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు పహారా ఏర్పాటు చేశారు.



వివరాలు అడిగి తెలుసుకుంటున్న డీఎస్పీ ప్రసన్నకుమార్

జన్మభూమి గ్రామసభలకు ఏర్పాట్లు పూర్తి

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: మండలంలో జన్మభూమి గ్రామసభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎంపీడీవో జె.ఎ.ఝాన్సీ తెలిపారు. వాడపల్లిలో మంగళవారం ఉదయం 10 గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 17 గ్రామాలకు సంబంధించిన పేదలకు తెల్లరేషన్ కార్డులు పంపిణీ, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేయనున్నట్లు తెలిపారు.

రావులపాలెం గ్రామీణం: రావులపాలెం మండలంలోని ముమ్మిడివరప్పాడు, కేతరాజుపల్లిలో మంగళవారం జన్మభూమి గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీవో వై.ఉమామహేశ్వరరావు తెలిపారు. ముమ్మిడివరప్పాడులో మంగళవారం ఉదయం 10 గంటలకు, కేతరాజుపల్లిలో 2 గంటలకు గ్రామసభలు ప్రారంభమవుతాయన్నారు.

రావులపాలెం పట్టణం: జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా పది అంశాలపై ప్రజలకు కార్యదర్శులు అవగాహన కల్పించాలని ఈవోపీఆర్డీ ఎల్.దుర్గాప్రసాద్ సూచించారు. రావులపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలోనూ జన్మభూమి గ్రామసభలు జరిగిన సమయంలో సభలు అనంతరం ఆయా ప్రాంగణాల వద్ద టీవీ ఏర్పాటు చేసి పది అంశాలపై లైవ్ ప్రోగాం ద్వారా అవగాహన కల్పించాలన్నారు.

మండపేట

రహదారిపైకి మురుగు

అంగర: అంగరలోని ఇస్లాం కాంప్లెక్స్ సమీపంలో మురుగునీరు రోడ్డెక్కుతోంది. డ్రెయిన్ సదుపాయం లేక ఈ సమస్య తలెత్తుతోంది. దీంతో ఆ ప్రాంతం అధ్వానంగా మారుతోంది. అధికారులు స్పందించి మురుగు పోయేలా మార్గం ఏర్పాటు చేయాలి.

-పి.వీర వెంకట సత్యమూర్తి, అంగర

వివరణ: సమస్యను గుర్తించాం. త్వరలో డ్రెయిన్ నిర్మాణం చేపట్టనున్నారు. మురుగు పోయేలా తాత్కాలిక మార్గం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం.

-నాగార్జున, ఇన్‌ఛార్జి కార్యదర్శి



రోడ్డుపై పారుతున్న మురుగునీరు

వాట్సప్ నంబర్లు:
80085 74183
80085 74185
80085 65533

చలనచిత్రాలు

మండపేట: **సప్తగిరి:** ఒక్క క్షణం, **సప్తగిరి మినీ:** సప్తగిరి ఎల్ఎల్‌బి, **అంబిక:** ఎంసీఏ, **సత్యశ్రీ:** టూ కంట్రీస్, **విజయ:** 2 కంట్రీస్, **రాజరత్న:** హలో, **రాజరత్న మినీ:** జుమాంజీ, అంగర: **శ్రీ భీమేశ్వర థియేటర్:** ఎంసీఏ, **వెంకట మాణిక్యాంబ:** 2 కంట్రీస్



ఎమ్మెల్యేకు బొకే అందజేస్తున్న ఆలమూరు తాలూకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చుండ్రు సత్యనారాయణమూర్తి, తదితరులు



ఛైర్మన్‌కు శుభాకాంక్షలు చెబుతున్న కౌన్సిలర్లు



వేగుళ్ల పట్టాభిరామయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైకాపా నేతలు, వ్యాపారులు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

మండపేట, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను సోమవారం మండపేటలో ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులకు ఉద్యోగులు, అభిమానులు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నివాసం వద్ద సందర్శకుల తాకిడి ఎక్కువైంది. మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, డివిజన్, మండల స్థాయి అధికారులు, నియోజకవర్గ పరిధిలో తెదేపా ప్రజాప్రతినిధులు, నాయకులు, కారక్యకర్తలు, మున్సిపల్ కౌన్సిలర్లు, పురపాలక సంఘం అధికారులు, వ్యాపార సంస్థల ప్రతినిధులు, రైస్‌మిల్లర్లు ఉదయం నుంచి ఎమ్మెల్యే నివాసానికి వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు వి. సాయికుమార్‌కు తెదేపా ప్రముఖులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

◗ ఆలమూరు రోడ్డులోని మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ కార్యాలయం వద్ద ఉదయం నుంచి సందడి నెలకొంది. మున్సిపల్ కౌన్సిలర్లు పురపాలక సంఘం అధికారులు, పట్టణ పరిధిలోని పురపాలక సంఘం ఉపాధ్యాయులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు ఛైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

◗ వైకాపా నియోజకవర్గ కో-ఆర్డినేటర్ వేగుళ్ల పట్టాభిరామయ్య కార్యాలయం సందర్శకులతో కళకళలాడింది. వైకాపా కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు శాఖల ఉద్యోగులు, అభిమానులు ఆయనను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

◗ పీసీసీ అధికారప్రతినిధి కామన ప్రభాకరరావును కాంగ్రెస్ కార్యాలయం వద్ద పార్టీ కార్యకర్తలు, అభిమానులు కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

◗ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు నల్లమిల్లి వీర్రెడ్డికి ఆయన నివాసం వద్ద పలువురు భారీ గజమాల వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

రాయవరం: ఎమ్మెల్సీ వి.వి.వి.చౌదరిని కూర్మాపురంలోని ఆయన స్వగృహంలో ఎంపీపీ మాకన మీనాక్షి, సురేష్‌కుమార్ దంపతులతో పాటు మండపేట, రామచంద్రపురం, అనపర్తి నియోజకవర్గాలకు చెందిన తెదేపా నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుకు శుభాకాంక్షలు చెప్పేందుకు ఎంపీపీ మీనాక్షి, జడ్పీటీసీ సభ్యురాలు చిన్నం అపర్ణాదేవి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల అధికారులు మండపేట తరలి వెళ్లారు. వైకాపా, భాజపా నేతల ఇళ్ల వద్ద అభిమానులు, కార్యకర్తల సందడి కనిపించింది.



ప్రభాకరరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

మంత్రులను కలిసిన ఎమ్మెల్యే


నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు మంత్రులు, ఎంపీలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి, హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, అమలాపురం ఎంపీ పండుల రవీంద్రబాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

◗ ఎంపీపీ గోసాలసుజాతకు ఎంపీడీవో అడపా వెంకటలక్ష్మి, మండలస్థాయి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీటీసీ సభ్యురాలు పిల్లిమీనా, మండల ఉపాధ్యక్షుడు వైట్లభాస్కరావుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిషత్తు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులకు ఉద్యోగులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్సీ వి.వి.వి.చౌదరికి పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎంపీపీ మాకన మీనాక్షి దంపతులు

అనపర్తి, ద్వారపూడి రైల్వేస్టేషన్లలో బయలుదేరు రైళ్ల వివరాలు



నెంబరు	నుంచి-వరకు	సమయం (అనపర్తి)	సమయం (ద్వారపూడి)
	విజయవాడ వైపు		
	ఎక్స్‌ప్రెస్‌ల సమాచారం		
నెంబరు	రైలు పేరు	రాక	రాక
17479	పూరీ-తిరుపతి(బుధ, ఆది కాకుండా)	02.26	02.32
17481	బిలాస్‌పూర్-తిరుపతి(బుధ, ఆది)	02.26	02.32
18645	హౌరా-హైదరాబాద్ (ఈస్ట్‌కోస్ట్)	--	07.04
17240	విశాఖపట్నం-గుంటూరు(సింహాద్రి)	09.55	10.02
13351	ధనబాద్-అలెప్పీ(బొకారో)	13.15	13.22
12717	విశాఖపట్నం-విజయవాడ(రత్నాచల్)	15.09	--
17644	కాకినాడ-చెన్నైఎగ్మోర్(సర్కార్)	15.30	15.36
17488	విశాఖపట్నం-తిరుపతి(తిరుమల)	16.42	16.47
12727	విశాఖపట్నం-హైదరాబాద్ (గోదావరి)	20.06	--
12737	కాకినాడ-సికింద్రాబాద్(గౌతమి)	--	21.11
	ప్యాసింజర్ రైళ్లు		
57232	కాకినాడ-విజయవాడ	05.36	5.42
57458	కాకినాడ-తిరుపతి	08.12	8.19
57226	విశాఖపట్నం-విజయవాడ	12.54	13.00
57296	విశాఖపట్నం-రాజమండ్రి	22.00	22.04
57230	విశాఖపట్నం-మచిలీపట్నం	22.55	23.17
57272	రాయగడ-విజయవాడ	00.20	00.28
	సామర్లకోట వైపు		
	ఎక్స్‌ప్రెస్ రైళ్లు		
17480	తిరుపతి-పూరి(సోమ, శుక్రకాకుండా)	00.49	00.42
17482	తిరుపతి-బిలాస్‌పూర్(సోమ, శుక్ర)	00.49	00.43
12728	హైదరాబాద్-విశాఖపట్నం(గోదావరి)	02.02	-
12738	సికింద్రాబాద్-కాకినాడ(గౌతమి)	--	06.02
17487	తిరుపతి- విశాఖపట్నం(తిరుమల)	06.34	6.27
17643	చెన్నైఎగ్మార్-కాకినాడ(సర్కార్)	08.34	8.28
12718	విజయవాడ-విశాఖపట్నం(రత్నాచల్)	08.39	--
13352	అలెప్పీ-టాటా(బొకారో)	10.39	10.33
17239	గుంటూరు-విశాఖపట్నం(సింహాద్రి)	13.44	13.38
18646	హౌరా-హైదరాబాద్ (ఈస్ట్‌కోస్ట్)	--	19.38
	ప్యాసింజర్ రైళ్లు		
57271	విజయవాడ-రాయగడ	01.38	1.32
57229	మచిలీపట్నం-నర్సాపూర్	03.14	03.08
57235	రాజమహేంద్రవరం-విశాఖపట్నం	11.45	11.39
57225	విజయవాడ-విశాఖపట్నం	13.10	13.04
57457	తిరుపతి-కాకినాడ పోర్టు	18.50	18.44
57231	విజయవాడ-కాకినాడపోర్టు	21.11	21.05

నేడు జన్మభూమి-మా ఊరు ప్రారంభం

రాయవరం, న్యూస్‌టుడే: మండలంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో ఎ.వెంకటలక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ నదురుబాద, వి.సావరం గ్రామాల్లో మండల పరిషత్తు, రెవెన్యూ శాఖల నోడల్ అధికారుల బృందం సమావేశాలను నిర్వహిస్తాయన్నారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే సమావేశాలకు ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు పాల్గొంటున్నారన్నారు. అర్జీదారులు సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

కపిలేశ్వరపురం: మండలంలో మంగళవారం నుంచి ఈ నెల 11వ తేదీ వరకు జరిగే జన్మభూమి-మాఊరు గ్రామసభల షెడ్యూల్‌ని ఎంపీడీవో వి.అబ్రహంలింకన్ ప్రకటించారు. 19 పంచాయతీల్లో ఎంపీడీవో, తహసీల్దారు వివిధ శాఖల అధికారులతో కలిసి రెండు బృందాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఎంపీడీవో వి.అబ్రహంలింకన్, తహసీల్దారు సాయిసత్యనారాయణ బృందం సందర్శించే గ్రామాలు తేదీల వారీగా ఇలా ఉన్నాయి. 2న నేలటూరు, వల్లూరు, 3న వడ్లమూరు, నిడసనమెట్ట, 4న విరామం కాగా, 5న నల్లూరు, కోరుమిల్లి - అచ్యుతాపురం, మాచర, 6న అంగర, వాకతిప్ప - పడమరఖండ్రిక, నాగులచెరువు, 7న తాతపూడి, కపిలేశ్వరపురం, 8న అద్దంకివారిలంక, కేదార్లంక, 9న టేకి, కాలేరు, 11న వెదురుమూడిలో జరిగే గ్రామసభతో కార్యక్రమం ముగుస్తుందన్నారు.

నేలటూరు(అంగర): నేలటూరు, వల్లూరు గ్రామాల్లో మంగళవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అబ్రహం లింకన్ తెలిపారు. నేలటూరులో స్థానిక రామాలయం, వల్లూరులో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

రేపటి నుంచి..

మండపేట రూరల్: రేపటి నుంచి మండలంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అడపా వెంకటలక్ష్మి సోమవారం తెలిపారు. 3వ తేదీ బుధవారం మారేడుబాక, అర్తమూరు గ్రామాల్లో మధ్యాహ్న 2 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. 4న ఏడిద, ఏడిదసీతానగరంలో, 7న ద్వారపూడి, జడ్.మేడపాడులో, 10న పాలతోడు, వెలగతోడు, తాపేశ్వరం, మెర్నిపాడు గ్రామాల్లో సభలు జరుగుతాయన్నారు. 11న కేశవరం, ఇప్పనపాడుగ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు జరుగుతాయని వెంకటలక్ష్మి పేర్కొన్నారు.

సేవా కార్యక్రమాలకు తోడ్పాటునివ్వండి

పసలపూడి(రాయవరం): వేమన రెడ్డి సంక్షేమ సంఘం ద్వారా సేవా కార్యక్రమాలకు చేయూతనివ్వాలని వాస్తు సిద్ధాంతి కె.వి.రెడ్డి కోరారు. సోమవారం పసలపూడిలో సంక్షేమ సంఘ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి, సమాజ సంక్షేమానికి పాటుపడేలా కుల సంఘాలు ఉండాలన్నారు. సహకార సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులు నల్లమిల్లి వెంకటరెడ్డి(చినకాపు), కర్రి సముద్రారెడ్డి మాట్లాడుతూ సంఘం ద్వారా పలు సేవా కార్యక్రమాలను చేపట్టనున్నామన్నారు. సంఘ కార్యనిర్వాహక కమిటీ జిల్లా అధ్యక్షుడు కర్రి శ్రీనివాసరెడ్డి, న్యాయ సలహాదారులు పొతంశెట్టి సాయిరామ్మోహనరెడ్డి, గ్రామ సంఘ అధ్యక్షుడు చింతా సుబ్బారెడ్డి, కొవ్వూరి భాస్కరరెడ్డి తదితరులు సంఘ ఐక్యతకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో కొవ్వూరి సుధాకరరెడ్డి, కర్రి గోపాలరెడ్డి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, ఎస్.ఎస్.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అంగరలోని ఓ ఇంటి ముందు ముగ్గు వేస్తున్న చిత్రం

ఆకట్టుకున్న రంగవల్లులు

అంగర: నూతన సంవత్సరం వేడుకలను వివిధ వర్గాల ప్రజలు సోమవారం ఉత్సాహంగా జరుపుకొన్నారు. మహిళలు 2018కు స్వాగతం పలుకుతూ ఇళ్ల ముంగిట వివిధ ఆకృతుల్లో రంగవల్లులు తీర్చిదిద్దారు.

రహదారులు అధ్వానం

కపిలేశ్వరపురం, న్యూస్‌టుడే అంగర నుంచి మండలకేంద్రం కపిలేశ్వరపురం చేరుకునే మార్గంలో 1.5 కి.మీ. రహదారి అధ్వానంగా ఉంది. గోదావరి పుష్కరాల సమయంలో కపిలేశ్వరపురం నుంచి మండపేట వరకు 16 కిలోమీటర్ల రహదారిని 7 మీటర్లకు విస్తరించి అభివృద్ధి చేసినా.. ఈ 1.5 కిలోమీటర్ల రహదారికి నిధులు కొరత రావడంతో ఇరుకైన 3 మీటర్ల రహదారిగానే వదిలేశారు. గతుకులు, గుంతలమయంగా ఉన్న ఈ రహదారి ఇరువైపులా బాగా పెరిగిన పొదలు, ముళ్లచెట్లతో ఉండి, వర్షం వచ్చినపుడు నీళ్లతో నిండిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కపిలేశ్వరపురం మండల శివారు గ్రామమైన వాకతిప్ప నుంచి కూళ్ల గ్రామం (కె.గంగవరం మండలం) చేరుకునే సుమారు 3 కి.మీ రహదారి ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. ఏడెనిమిదేళ్లగా వాహనచోదకులకు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఈ రహదారుల సమస్యలపై ఆ గ్రామస్థులు, పరిసర గ్రామాల ప్రజల నుంచి నిరసన వ్యక్తమవుతున్నా అధికారులు స్పందించడంలేదు. వెంటనే రహదారులను నిర్మించి ప్రజల ఇబ్బందులు తొలగించాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సమస్యలపై ర.భశాఖ ఏఈ టి.వి. సూర్యనారాయణ వివరణ కోరగా రహదారి నిర్మాణాలకు ప్రతిపాదన చేశామని నిధులు మంజూరైతే రానున్న వేసవిలో నిర్మించే అవకాశం ఉందన్నారు.



గత ఏడాది వర్షాకాలంలో కపిలేశ్వరపురం రహదారిలో వాహనాల ఇబ్బంది

చెట్లను పెంచితేనే మనుగడ

రాయవరం, న్యూస్‌టుడే: పెరుగుతున్న కాలుష్య నివారణకు ఇంటింటా చెట్లను పెంచాలని రాయవరం శ్రీరామయ్య జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పప్పు శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం చెన్నై సత్యభామ విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ విద్యార్థుల 'టీం మిరాకి' సంస్థ ఆధ్వర్యంలో మొక్కల సంరక్షణపై జరిగిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమలు, వాహనాల నుంచి వెలువడే కాలుష్యంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, వీటిని అధిగమించేందుకు ఖాళీ స్థలాల్లో చెట్లను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం క్రీడాప్రాంగణంలో సేవ్ ట్రీస్ (చెట్లను రక్షిద్దాం) అంటూ విద్యార్థులు ప్రతిజ్ఞ చేస్తూ ఆంగ్ల అక్షరమాలలో ఒదిగారు. కార్యక్రమాన్ని టీం సభ్యులు దండు శ్రీసాయిరాఘవ, మల్లిపూడి రామవివేక్, మల్లిడి అఖిల్‌రెడ్డి, మేకా గణేష్, రెడ్డి సురేష్ చంద్ర, దేవిశెట్టి శ్రీహర్ష పర్యవేక్షించారు. పాఠశాలల్లో మొక్కల పెంపకంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నదే తమ ఆశయమని టీం మిరాకి టీం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు నల్లమిల్లి అప్పారెడ్డి, ఎస్.ఎ.రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



చెట్లను రక్షిద్దామంటూ ఆంగ్ల అక్షరాల్లో ఒదిగిన జడ్పీ పాఠశాల విద్యార్థులు

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ: స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు సహకారం అందించాలని కమిషనర్ విజయ్‌రామరాజు పేర్కొన్నారు. ఏపీటీఎఫ్ ప్రతినిధులు కమిషనర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

మండపేట, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆంగ్ల సంవత్సర ఉత్సవాలకు దూరంగా ఉండాలని దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు ఆలయాల్లో ఎటువంటి ప్రత్యేక ఏర్పాట్లు చేయలేదు. నూతన సంవత్సరంలో తమకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని కోరుతూ భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలువపువ్వు సెంటరు వద్ద వేంకటేశ్వర స్వామి ఆలయం, జనార్దన అగస్త్యేశ్వరస్వామి ఆలయం, బురుగుంట చెరువు వద్ద ఉన్న శ్రీరామ క్షేత్రాన్ని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.



ఆలయంలో క్యూకట్టిన భక్తులు

నేడు అగస్త్యేశ్వర స్వామికి అన్నాభిషేకం

మండపేట: స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం 66వ వార్షిక అన్నాభిషేకం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించనున్నట్లు తెలిపారు.



రాజగోపాలస్వామివారికి తులసీనామార్చన

లక్ష నాగవళీదళార్చన

వెదురుపాక (రాయవరం): వెదురుపాకలో తుల్యభాగ నదీతీరాన వెలసిన అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం లక్ష నాగవళీదళార్చన నిర్వహించనున్నారు. ఆలయ అర్చకులు పుల్లేటికుర్తి సూర్యనారాయణ శర్మ మాట్లాడుతూ మంగళవారం ఉదయం 7 గంటల నుంచి పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నామన్నారు.

లక్ష తులసీనామార్చన

ద్వారపూడి(మండపేట రూరల్): ద్వారపూడి శ్రీరుక్మిణీ సత్యభామసమేత శ్రీరాజగోపాలస్వామివారి ఆలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని సోమవారం లక్షతులసీనామర్చన ఘనంగా నిర్వహించారు. త్రినాథాచార్యులు బృందం ప్రత్యేక పూజలు నిర్వహించింది. ధర్మకర్తల మండల సభ్యులు, ఆలయ ఈవో పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామికి లక్ష పత్రిపూజ

నదురుబాద(రాయవరం): నదురుబాదలో రుక్మిణీ, సత్యభామా సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో లక్ష పత్రి పూజను సోమవారం ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా వేదపండితులు వేదాంతం జనార్దనాచార్యులు, అంగర శింగరాచార్యుల ఆధ్వర్యంలో లక్ష తులసీ దళాలతో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ వుండవిల్లి సుబ్బారాయుడు, వనుం శ్రీనివాసరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: నూతన సంవత్సరం సందర్భంగా ఉదయాన్నే ఆలయాలను సందర్శించారు. వివిధ చర్చిలకు చెందిన క్రైస్తవులు కొవ్వొత్తులతో వీధుల్లో తిరిగి ప్రధాన కూడళ్లలో క్రీస్తుసందేశం వినిపించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.





నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పీఠం ప్రతినిధులు

భక్తులతో కిటకిటలాడిన విజయదుర్గాపీఠం

వెదురుపాక(రాయవరం): వెదురుపాక విజయదుర్గా పీఠం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. నూతన ఆంగ్లనామ సంవత్సరాన్ని పురస్కరించుకుని వివిధ గ్రామాల భక్తులు అమ్మవారిని దర్శించి కుంకుమార్చనలు నిర్వహించారు. భక్తులు పీఠాధిపతి వాడ్రేవు వెంకట సుబ్రహ్మణ్యం(గాడ్) ఆశీస్సులందుకున్నారు. పీఠం నూతన సంవత్సర తిథి, నక్షత్రాల కాలమాన పట్టికను పీఠాధిపతి సమక్షంలో పీఠం పర్యవేక్షకుడు వి.వి.బాపిరాజు, పీఆర్వో బాబీలు ఆవిష్కరించారు.

క్రైస్తవుల శాంతియాత్ర

అంగర: అంగరలోని రేమా పెంతుకోస్తు ప్రార్థనా మందిరం ఆధ్వర్యంలో క్రీస్తు ఆరాధకులు సోమవారం శాంతి యాత్ర నిర్వహించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని చర్చి నిర్వాహకులు పాస్టరు ఖండవల్లి జయబాబు క్రీస్తు గీతాలను ఆలపిస్తూ, బైబిల్ సారాంశాన్ని వివరించారు. అంగర, పడమరఖండ్రికల్లో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో అంగర, వెదురుమూడి, నల్లూరు, పడమరఖండ్రిక గ్రామాలకు చెందిన క్రీస్తు ఆరాధకులు పాల్గొన్నారు.



అంగరలో శాంతియాత్ర నిర్వహిస్తున్న చిత్రం

ప్రత్యేక అలంకరణలో వైభవ వేంకటేశ్వరస్వామి

వల్లూరు(అంగర): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండలంలోని ప్రధాన ఆలయాలు భక్తులతో కిటకిలాడాయి. అంగరలోని శ్రీవైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు బాలబాలాజీ ఆచార్యులు స్వామికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేశారు. భక్తులు గోవింద పారాయణం ఆలపించారు.



నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

మండపేట: పీఎంపీ అసోసియేషన్ 55వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని సుబ్బారాయుడు మెమోరియల్ ఆసుపత్రి అధినేత, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బిక్కిన కృష్ణార్జునచౌదరి, మధుమేహ వ్యాధి నిపుణుడు డాక్టర్ బిక్కిన తాతబ్బాయి చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి క్యాలెండర్లు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఎంపీ అసోసియేషన్ సభ్యులు కోన సత్యనారాయణ, శెట్టి సత్యనారాయణ, జివి రమణ, వికెరాజు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల ప్రగతిని ప్రజలకు వివరించాలి

రాయవరం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో విద్యా ప్రమాణాల ప్రగతి, ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సంక్షేమ సౌకర్యాలను జన్మభూమి మాఊరు సభలో ప్రజలకు వివరించాలని ఎంఈవో పి.ముక్తేశ్వరరావు ప్రధానోపాధ్యాయులకు సూచించారు. సోమవారం మానవ వనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు పంపిణీ చేస్తున్న ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, మరుగుదొడ్ల వినియోగం, అదనపు తరగతి గదుల నిర్మాణం, పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్న మౌలిక సదుపాయాలపై ఆయా గ్రామాల్లో జరిగే సదస్సుల్లో పాఠశాలల తరపున నియమించిన నోడల్ అధికారి వివరించాలన్నారు. దీనివల్ల పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరిగే అవకాశం ఉందన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్రీడా పోటీలు నిర్వహించి, జన్మభూమి మా ఊరు సమావేశాల్లో బహుమతులు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో జడ్పీ, యూపీ, ప్రధాన ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నోడల్ అధికారులుగా వ్యవహరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రాథమిక, యూపీ, జడ్పీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో ముక్తేశ్వరరావు

వెంకాయమ్మ మృతికి సంతాపం

అర్తమూరు(మండపేట రూరల్), న్యూస్‌టుడే: నారాయణ రెడ్డి గ్రూప్స్, హాస్పటల్స్ అధినేత, ఏపీ గన్నీ మర్చెంట్స్ అసోషియేషన్ ఛైర్మన్ కర్రి నారాయణరెడ్డి మాతృమూర్తి వెంకాయమ్మ(80) అనారోగ్యంతో శనివారం రాత్రి మృతిచెందారు. ఆదివారం వెంకాయమ్మ అంతిమ సంస్కారంలో వివిధ పార్టీల నాయుకులు పాల్గొన్నారు. సోమవారం ఎస్.బి.ఎస్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ అధినేత సత్తిబులిస్వామిరెడ్డి, తాపేశ్వరం సొసైటీ అధ్యక్షుడు పడాలరామకృష్ణారెడ్డి, అనపర్తికి చెందిన ప్రముఖ వైద్యులు సత్తిసూర్యనారాయణరెడ్డి, మండపేటకు చెందిన పారిశ్రామిక వేత్త కొనగళ్ల సత్తిపండు, దాసరి తిరుమలరావు, తదితరులు వెంకాయమ్మ కుమారులు నారాయణరెడ్డి, బాపిరెడ్డిని పరామర్శించారు.



వెంకాయమ్మ

సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: సమాజానికి ఉపాధ్యాయులు మార్గదర్శకులని జిల్లా పరిషత్తు ఛైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్తు కార్యాలయంలో సోమవారం పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం కాలమానిని (క్యాలెండర్) ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఉన్న గౌరవం సమాజంలో ఎవరికీ ఉండదన్నారు. సాధారణ పంచాయతీ సభ్యుడి నుంచి రాష్ట్రపతి స్థాయి పదవిలో ఉన్న వ్యక్తులకు గురువులే మార్గదర్శకులన్నారు.

చలనచిత్రాలు ముమ్మిడివరం: **శ్రీ కృష్ణా**: 2 కంట్రీస్, **శ్రీ వెంకటేశ్వరా**: ఎంసీఏ, కాట్రేనికోన: **పరమేశ్వరి:** ఎంసీఏ, తాళ్లరేవు: **దేవిమహల్:** ఆక్సిజన్, యానాం: **శ్రీ పద్మ పిక్చర్ ప్యాలస్** ఎంసీఏ, **వీరేశ్వరా:** ఒక్క క్షణం, **అమలాపురం: శ్రీ వెంకటరమణ(ఏసీ):** 2 కంట్రీస్, **వెంకటరామా(ఏసీ):** జుమాంజి, **వెంకట పద్మావతి సినీప్లెక్స్ (వి.పి.సి): స్క్రీన్-1 :** ఎంసీఏ, **స్క్రీన్-2:** జవాన్, **శేఖర్ (ఏసీ)స్క్రీన్-1 :** హలో, **స్క్రీన్-2:** ప్రాజెక్ట్-2, **రమా(ఏసీ):** ఒక్క క్షణం, **శ్రీ గణపతి:** ఆక్సిజన్

ముమ్మిడివరం



ఐ.పోలవరం: మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయంలో బుధవారం నిత్యాభిషేకాలుంటాయి. ఆలయంలో వసతిగదులు అందుబాటులో లేవు. స్వామివారి నిత్యకల్యాణాలు ఆరు ఖాళీగా ఉన్నాయి. సోమవారం 72 మంది భక్తులు నిత్యకల్యాణంలో పాల్గొన్నారు. ఆలయానికి రూ.19,772ఆదాయం లభించింది. నిత్యాన్నదాన పథకానికి రూ.4,550 ఆదాయం సమకూరింది. అన్నదాన పథకంలో 176 మంది భక్తులు భోజనాలు చేశారు.

సచిత్రంగా పంపండి

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే... మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సాప్ నెంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి. నియోజకవర్గంలోని ఏ గ్రామం వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు.

ఫోన్ నెంబర్లు:

ముమ్మిడివరం..	80085 74166
కాట్రేనికోన..	79950 67044
ఐ.పోలవరం..	80085 74167
తాళ్లరేవు..	80085 74945
యానాం..	80085 74169

రాకపోకలకు అడ్డుగా...



సమస్య: పోలేకుర్రు పంచాయతీ పరిధిలోని తోటపేట ప్రాథమిక పాఠశాలకు చెందిన పైకా భవనం వద్ద కంకర గుట్ట అడ్డుగా ఉంది. కొబ్బరి చెట్టు ఆకులు పైకా భవనాన్ని కమ్మేశాయి. పైకా భవనం వద్ద పరిసరాలు శుభ్రం చేయాలి.

- స్థానికుడు, తోటపేట

సమాధానం: పోలేకుర్రు పంచాయతీ తోటపేట ప్రాథమిక పాఠశాలకు చెందిన పైకా భవనం వద్ద అడ్డంకులను గ్రామ పెద్దల సహకారంతో తొలగిస్తాం. పైకా భవనం వద్ద శుభ్రం చేయిస్తాం.

- ఎ.మంగాయమ్మ, ఎంఈవో, తాళ్లరేవు

పేరుకుపోతున్న చెత్త



సమస్య: జి.వేమవరం పంచాయతీ పరిధి మట్లపాలెం కాలనీ ప్రాథమిక పాఠశాల మైదానంలో చెత్త కుండీ వద్ద అపరిశుభ్రత నెలకొంటోంది. చెత్త తొలగించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. పక్కనే పిల్లలు ఆటలాడుకుంటున్నారు.

- ఆర్.సూరిబాబు, మట్లపాలెం కాలనీ.

సమాధానం: మట్లపాలెం కాలనీ ప్రాథమిక పాఠశాల మైదానంలో ఉన్న చెత్త కుండీని తొలగించేందుకు ప్రజలు సహకారం తీసుకుంటా. ఆట స్థలం శుభ్రంగా ఉండేలా చూస్తా.

- ఎన్.లక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు, మట్లపాలెం

నేటి నుంచి జన్మభూమి-మావూరు

✦ 10 రోజుల పాటు గ్రామాల్లో కార్యక్రమాలు..
✦ పింఛన్లు, రేషన్ కార్డుల పంపిణీకి రంగం సిద్ధం



గత జన్మభూమి సభ (పాత చిత్రం)

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: జన్మభూమి-మావూరు కార్యక్రమాలు మంగళవారం నుంచి 11వ తేదీ వరకూ 10 రోజుల పాటు నిర్వహించడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సిద్ధమయ్యారు. గతంలో జరిగిన జన్మభూమి-మావూరు కార్యక్రమంలా కాకుండా ఈసారి ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు. గతంలో రోజూ మండలంలోని ఒకటి, రెండు గ్రామాలను షెడ్యూలు ప్రకారం ఎంపికచేసి అక్కడ సభను పూర్తి చేసేవారు. ప్రస్తుతం అలా కాకుండా ప్రతి గ్రామంలో పండుగ వాతావరణం ఉండేలా సాంస్కృతిక, ఆటల పోటీలు నిర్వహించడం, ఏదో ఒక అంశంపై చర్చించే ప్రక్రియ చేపడుతున్నారు. దీనివల్ల ప్రజలకు తమ సమస్యలను విన్నవించుకోవడంతో పాటు.. పూర్తి స్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికారులకు తమ విజ్ఞాపనను వివరించవచ్చు. నియోజకవర్గంలో ముమ్మిడివరం నగర పంచాయతీతో పాటు, ముమ్మిడివరం, ఐ.పోలవరం, కాట్రేనికోన, తాళ్లరేవు మండలాల్లోని 63 గ్రామాల్లో ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. గత జన్మభూమిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం నుంచి మీకోసం, మీసేవ, 1100 కాల్‌సెంటర్ (ప్రజలే ముందు) ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిస్థితి, నిధుల కేటాయింపుతో సంబంధం లేకుండా (ఆర్థికేతర) అర్జీలను అప్పటికపుడు పరిష్కరించడానికి చర్యలు చేపట్టనున్నారు. ఆర్థిక లావాదేవీలతో ముడిపడి ఉన్న అర్జీలను పరిశీలన అనంతరం పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు.

సర్వం సిద్ధం..

ప్రస్తుతం నిర్వహిస్తున్న జన్మభూమి-మావూరు కార్యక్రమంలో పింఛన్లు, రేషన్ కార్డులు, ఎస్సీ, బీసీ, కాపు కార్పొరేషన్ల ద్వారా లబ్ధిదారులకు బ్యాంకు లింకేజీ రుణాల ప్రక్రియ చేపడతారు. గత జన్మభూమి, జిల్లా, మండల స్థాయిల్లోని ప్రజావాణి, మీకోసం పోర్టల్ ద్వారా వచ్చిన అర్జీల ప్రకారం నియోజకవర్గంలో 3,200 పింఛన్లకు అర్హులను ఆన్‌లైన్ చేశారు. ప్రస్తుతం నియోజకవర్గానికి రెండు వేల పింఛన్లు మంజూరయ్యాయి. ప్రస్తుతం జన్మభూమి పింఛన్ల పంపిణీ ప్రక్రియ ఆలస్యమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. మంజూరు విషయంలో పూర్తిస్థాయిలో స్పష్టత లేదు. రేషన్ కార్డులకు సంబంధించి నియోజకవర్గంలో రెండు వేలు మంజూరయ్యాయి. వాటిని లబ్ధిదారులకు గ్రామ సభల్లో పంపిణీ చేయడానికి రెవెన్యూ అధికారులు ఏర్పాట్లు చేశారు. వీటికోసం దరఖాస్తు చేసుకున్న వారు రెండు వేల కంటే ఎక్కువమంది ఉన్నట్లు సమాచారం. ప్రజాసాధికార సర్వే, ఇతర నిబంధనల ఆధారంగా వారందరినీ వడబోసినట్లు అధికారులు చెబుతున్నారు. ఎస్సీ, బీసీ, కాపు కార్పొరేషన్ రుణాల పంపిణీ విషయంలోనూ జన్మభూమి కార్యక్రమంలో ఇబ్బందులు తలెత్తే పరిస్థితి కనిపిస్తోంది. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నియోజకవర్గంలో 260 మంది లబ్ధిదారులకు బ్యాంకు లింకేజీ రుణాలకు గ్రౌండింగ్ చేయాల్సి ఉండగా 20 శాతం కూడా చేయలేదు. బీసీ, కాపు కార్పొరేషన్ల ద్వారా అందించే రుణాల విషయంలోనూ ఈ ఇబ్బందులున్నాయి.

ఒకే దరఖాస్తుకు అవకాశం..

జన్మభూమి కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్యలకు అర్జీల కోసం నానాపాట్లు పడుతుండడం కనిపిస్తోంది. ఈసారి జన్మభూమిలో ఆ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి అధికారులే ప్రజలకు దరఖాస్తులు ఇచ్చి, వారు దేనికి అర్జీ పెట్టుకోవాలనుకుంటున్నారో.. ఇళ్ల స్థలం, గృహ నిర్మాణానికి, పింఛను, రేషన్ కార్డు, కార్పొరేషన్ రుణాలు ఇలా వారి అర్జీకి సంబంధించి దరఖాస్తులో మార్కు చేసి, ఫోన్ నంబరు, ఆధార్‌కార్డు నంబరు వేసి దరఖాస్తు ఇస్తే చాలు అర్జీదారుడికి రశీదు ఇచ్చి సదరు అర్జీని ఆన్‌లైన్ చేస్తారు. ఈ దరఖాస్తుల పరిష్కారంలో ప్రత్యేకంగా దృష్టి సారిస్తారు.

ముమ్మిడివరం మండల షెడ్యూలు ఇలా..

ఈ నెల 2న అన్నంపల్లి, కమిని, 3న ఠాణేలంక, కొమానపల్లి, 4న గేదెల్లంక, 5న కర్రివానిరేవు, గాడిలంక, 6న చినకొత్తలంక, మర్లపాలెం, 7న అయినాపురం, 8న పళ్లవారిపాలెం, లంక ఆఫ్ ఠాణేలంక, 9న కొత్తలంక, క్రాపచింతలపూడి, 10న సి.హెచ్.గున్నేపల్లి (ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన) 11న అనాతవరం గ్రామంలో జన్మభూమి-మావూరు కార్యక్రమం ఉంటుంది. నగర పంచాయతీ పరిధిలో ఈనెల 2న 1, 17, 18 వార్డులు, 3న 19, 20, 4న 4, 5, 6 వార్డులు, 5న 7, 6న 8, 10 వార్డులు, 7న 5 కెరన్, 8న 9 వార్డు, 9న 12, 13, 11, 16 వార్డులు, 10న 14, 15 వార్డులు, 11న 2, 3 వార్డుల్లో కార్యక్రమాలు నిర్వహిస్తారు.



పవన్‌కల్యాణ్‌ను సత్కరిస్తున్న కడియాల విజయ్‌కుమార్

యోగాలో ప్రతిభ సాధించిన విద్యార్థికి సత్కారం

జి.వేమవరం(తాళ్లరేవు): స్టూడెంట్ ఒలింపిక్ అసోసియేషన్ ఇటీవల మలేషియాలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా పోటీల్లో రెండో స్థానం సాధించిన గుత్తుల పవన్ కల్యాణ్‌ను జి.వేమవరం పంచాయతీ మట్లపాలెం కాలనీలో సత్కరించారు. విమోచన ప్రేయర్ చర్చి పాస్టర్ కడియాల విజయకుమార్, కాశీ రాజేశ్వరిల చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పెన్మెత్స ఠాగూర్ రాజు, గుత్తుల శ్రీనివాసరావు, సండే స్కూల్ టీచర్ డానియల్, మానేపల్లి యేసుబు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రుద్ర మహాయాగం



పూర్ణాహుతి నిర్వహిస్తున్న చిత్రం

ఐ.పోలవరం: కేశనకుర్రులోని ఉమా వ్యాసేశ్వరస్వామి ఆలయంలో 11 రోజుల పాటు నిర్వహిస్తున్న రుద్ర మహాయాగం సోమవారంతో ముగిసింది. చివరి రోజు పూర్ణాహుతి, కుంభాభిషేకం, శాంతికల్యాణం నిర్వహించి అన్నదానం చేశారు. యాగబ్రహ్మ యూవని వెంకటకృష్ణరామచంద్ర సోమయాజి ఘనాపాటి ఆధ్వర్యంలో వేదపండితులు పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

అంబేడ్కర్ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

యానాం: యానాం బుద్ధ పార్కులో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సంక్షేమ సంఘం 2018 సంవత్సరం క్యాలెండర్‌ను రిపబ్లికన్ పార్టీ నాయకుడు మోకా మోహన్‌రావు సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత పరిపాలనాధికారి నామాడి అప్పారావు, తిరుకోటి నాగేశ్వరరావు, దుగ్గదుర్తి అప్పారావు, జల్లి రాఘవేంద్రరావు, గిడ్డి శ్రీహరి, జగడం వెంకటేశ్వరావు, రఘు, నల్లా సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

నేటి సభలు ఇలా..

కాట్రేనికోన: నేటి నుంచి ప్రారంభమయ్యే జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం బలుసుతిప్ప, పల్లంకుర్రు పంచాయతీల్లో నిర్వహించనున్నామని ఎంపీడీవో డి.రాంబాబు తెలిపారు. అధికారులు పూర్తిస్థాయి వివరాలతో సభలకు రావాలన్నారు. ప్రజాప్రతినిధులంతా పాల్గొనాలని ఆయన కోరారు.

పుదుచ్చేరి మాజీ గవర్నర్ చెడ్డీలాల్ జయంతి

యానాం: పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా పనిచేసి షెడ్యూల్డ్ కులాల సంక్షేమానికి కృషి చేసిన చెడ్డీలాల్ జయంతిని సోమవారం యానాంలో నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్‌నగర్‌లోని దీనపోషక సమాజంలో నిర్వహించిన కార్యక్రమానికి సీనియర్ ఎస్సీ నాయకుడు, జనమిత్ర గౌరవ సంపాదకుడు పొనుగమట్ల విష్ణుమూర్తి అధ్యక్షత వహించారు. చెడ్డీలాల్ చేసిన సేవల గురించి తెలియజేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దీనపోషక సమాజం అధ్యక్షుడు గిడ్డి శ్రీహరి, అంబేడ్కర్ సంక్షేమసంఘం అధ్యక్షుడు జగడం వెంకటేశ్వరరావు, కొమ్మాబత్తుల రఘు, నల్లా సూర్యప్రకాశరావు, గ్రామపెద్దలు మధుర సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఫ్లెక్సీపై వివాదం

పల్లంకుర్రు(కాట్రేనికోన): పల్లంకుర్రు పంచాయతీ పరిధిలో ఆదివారం అర్ధరాత్రి కొంతమంది పెట్టిన ఫ్లెక్సీని గుర్తుతెలియని వ్యక్తులు చింపివేయడంతో సోమవారం వివాదం నెలకొంది. బట్టుచెరువు సమీపంలో వరిగట్టుకు చెందిన కొందరు యువకులు పల్లంకుర్రు కూడలిలో ఆదివారం రాత్రి అంబేడ్కర్ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. గుర్తుతెలియని కొందరు దాన్ని చింపివేశారు. దీనిపై ఆగ్రహం చెందిన వరిగట్టు, పల్లంకుర్రు యువకులు సోమవారం ఉదయం పల్లంకుర్రులో ధర్నా నిర్వహించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై దుర్గాశేఖర్‌రెడ్డి నిరసనకారులతో మాట్లాడారు. నిందితులను పట్టుకుంటామని ఎస్సై వారికి హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. కుమ్మరి వెంకటేష్, కె.రమేష్‌బాబు, ఎన్ చిన్నాజీ, కాశి వినాయక్, ఎన్.దుర్గాప్రసాద్, ఎం.లోవరాజు పాల్గొన్నారు.

సీతారామపురంలో పేదలకు వస్త్రదానం

సీతారామపురం,(తాళ్లరేవు): లయన్స్‌క్లబ్ అంతర్జాతీయ సమాఖ్య వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ సేవా కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సీతారామపురం కియోస్క్ బ్యాంక్ మేనేజర్ గుడాల విక్టోరియారాణి, నానిల ఆర్థిక సహకారంతో సోమవారం 80మంది వృద్ధ మహిళలకు చీరలు, 60మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సీతారామపురం దివ్యాంగుల పాఠశాలలో లయన్స్‌క్లబ్ సభ్యులు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డీసీ నడింపల్లి వినోద్, రీజియన్ ఛైర్మన్ వేలూరి సూరిబాబు, అధ్యక్ష, కార్యదర్శులు పెన్మెత్స శ్రీనివాసరాజు, గాదిరాజు సతీష్, చోడే శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

ముమ్మిడివరం: ముమ్మిడివరంలోని శివాలయం వద్ద శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య బ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో గంటి కామేశ్వరి పర్యవేక్షణలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ముమ్మిడివరానికి చెందిన వైద్యులు జంధ్యాల మాధవి, సాంబశివకుమార్‌లు హాజరయ్యారు. పలువురు మహిళలు పాల్గొని రంగవల్లులు వేశారు. ఉత్తమంగా నిలిచిన ముగ్గులను ఎంపిక చేసి నగర పంచాయతీ వైస్ ఛైర్‌పర్సన్ దివి మహాలక్ష్మి చేతుల మీదుగా బహుమతులు అందించారు.

బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

మెట్టకూరు(యానాం): ఈ నెల 10 నుంచి 13 వరకు ఏలూరులో నిర్వహించే 63వ జాతీయ బ్యాడ్మింటన్ పోటీలకు రీజెన్సీ జూనియర్ కళాశాల విద్యార్థి ఎన్. మహాలక్ష్మీప్రసాద్ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మార్తాండప్రసాద్ తెలిపారు. ఈ విద్యార్థి పుదుచ్చేరిలో నిర్వహించే బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరంలో పాల్గొనేందుకు మంగళవారం బయల్దేరుతున్నట్లు చెప్పారు.

ముమ్మిడివరం

కొంగొత్త ఆకాంక్షలు.. శుభాకాంక్షలు

వాడవాడలా నూతన సంవత్సర వేడుకలు

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు ఐ.పోలవరం మండలంలో ఘనంగా నిర్వహించారు. మురమళ్లలోని ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు క్యాంపు కార్యాలయం కార్యకర్తలతో కోలాహలంగా మారింది. కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. నియోజకవర్గంలోని ముమ్మిడివరం, ఐ.పోలవరం, తాళ్లరేవు, కాట్రేనికోన మండలాల్లో విధులు నిర్వర్తిస్తున్న వివిధశాఖల అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. మురమళ్లలోని వీరేశ్వరస్వామి ఆలయ పండితులు ఎమ్మెల్యేకు వేద ఆశీర్వచనం పలికి దీవించారు. ఈనియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన కార్యకర్తలు, అభిమానులు, అధికారులకు ఎమ్మెల్యే తేనీటి విందు ఏర్పాటు చేశారు.

యానాం: యానాంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఇళ్ల ముందు రంగవల్లులు వేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఫ్రెంచ్ సంప్రదాయం ప్రకారం ప్రముఖులందరినీ ప్రజలు కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం ఆచారంగా అనేక దశాబ్దాలుగా కొనసాగుతోంది. అదేవిధంగా పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు, పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ గుజ్జు గౌరీసరోజ, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నితిన్‌గౌహాల్, సబ్‌జడ్జి ఎ.ఎస్.హరిహరకుమార్‌లను పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మల్లాడి కృష్ణారావు ఇంటి వద్ద ఉదయం నుంచే కార్యకర్తల సందడి కనిపించింది. అగ్నికుల క్షత్రియ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ కేక్‌ను మల్లాడి కోశారు. పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావుతో సహా అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిడ్ల చంద్రరావు, దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కాపగంటి ఉమాశంకర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.ఎ.సిరాజుద్దీన్, ఎం.ఎ.కె.జిలాని, మట్టపర్తి సుబ్బారావు, పబ్బినీడి రామారావు, వివిధ సంఘాలు ప్రతినిధులు, పలు గ్రామాల యువజన, మహిళాసంఘాలు పెద్దలు, అభిమానులు పెద్దఎత్తున మల్లాడిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. యానాంలోని అన్ని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పలువురు ప్రత్యేక పూజలు చేశారు.



పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న పరిపాలనాధికారి దవులూరి బృందం

ఎన్.ఆర్.కాంగ్రెస్ ఇన్‌ఛార్జికి శుభాకాంక్షలు....

యానాంలోని ప్రధాన ప్రతిపక్ష పార్టీ ఆలిండియా నమదురాజ్యం కాంగ్రెస్ ఇన్‌ఛార్జి తిరుకోటి బైరవస్వామిని పలువురు పార్టీ ప్రతినిధులు, అభిమానులు కలిసి సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నల్లా వెంకన్న, చింతలపూడి సత్యనారాయణ, తిరుకోటి నాగేశ్వరరావు, మల్లాడి శామ్యూల్, గుర్రపు ప్రహ్లాదుడు, మాగాపు సుబ్బారావు, రేఖాడి ఆదినారాయణ, అచ్చియ్య, నిమ్మకాయల శ్రీను, మెల్లం చిన్నా తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ముమ్మిడివరం: 2018 నూతన సంవత్సరం వేడుకలు ముమ్మిడివరంలో ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఏడాది పొడవునా తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడంలో విజయం సాధించాలని ఒకరినొకరు ఆకాంక్షించారు. ముమ్మిడివరం మండలంలోని అధికారగణం, ప్రజాప్రతినిధులు మురమళ్లలోని ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ఇంటికి వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముమ్మిడివరం ఎంపీడీఓ డి.రాంబాబు, తహసీల్దార్ ఎం.వీర్రాజు, డి.ఇ రమాకాంతరావు, ఇతర అధికారులు, ఏఎంసీ ఛైర్మన్ దొరబాబు, ఎంపీపీ పితాని సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు శీలం సత్యనారాయణ తదితరులు ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ముమ్మిడివరంలోని నలమాటి నాగబాబు కల్యాణ మండపంలో వైకాపా నాయకులు నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. వైకాపా నియోజకవర్గ కోఆర్డినేటర్ పితాని బాలకృష్ణ భారీ కేక్‌ను కోసి కార్యకర్తలకు పంచారు.



మురమళ్లలో నూతన సంవత్సర కేక్‌ను కోస్తున్న ఎమ్మెల్యే బుచ్చిబాబు

కాట్రేనికోన: మండలంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. భక్తులు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కాట్రేనికోన, గొరగనమూడి, పల్లంకుర్రు, ఐ.చెరువు, రామస్వామితోట, కుండలేశ్వరం, నడవపల్లి, కొప్పిగుంట, సహా పలుచోట్ల ఉన్న క్రైస్తవ ఆలయాల్లో ప్రార్థనలు నిర్వహించారు. ఎస్సై దుర్గాశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

ఉదయం ఎస్టీయూ నాయకులు ఆధ్వర్యంలో మండలాధ్యక్షుడు ఎ.సత్యనారాయణమూర్తి, జడ్పీటీసీ సభ్యుడు ఎన్.నాగేశ్వరరావు, ఎంఈవో సత్యప్రసాద్ తదితరులను కలిసి ఎస్టీయూ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వి.సుధాకర్, ఏవీఆర్ వర్మ, వి.నర్సింహమూర్తి, రమేష్, శ్రీనువాసు, స్వామి, పల్లారావు, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు. కాట్రేనికోన సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ నాగరాజు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జరిపారు. లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ.శ్రీనివాస్, కొంకి రవి, చింతా రాంబాబు, డీఎల్ఎన్ మూర్తి, సురేష్ పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ

కాట్రేనికోన: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కాట్రేనికోన పంచాయతీ పరిధి బ్రమ్మన్నచెరువులోని బేతేలు ప్రార్థన మందిరంలో కాట్రేనికోనకు చెందిన యాళ్ల సుశీలా అబ్బులు, అదే గ్రామానికి చెందిన కోలా ప్రసాద్‌లు మహిళలకు చర్చిలో చీరలు పంపిణీ చేశారు. తమ చర్చిలో ఏటా చీరల పంపిణీ చేస్తామని సంఘ కాపరి ఆర్.కృపానందం తెలిపారు. ఈ సందర్భంగా దాతలను పలువురు గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘ విశ్వాసులు జగడం బాలయోగి, మావుళ్లు, అబ్బులు, ధర్మరాజు, సహ పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

తాళ్లరేవు మండలంలో..

తాళ్లరేవు: తాళ్లరేవు మండలంలోని 17 పంచాయతీల పరిధిలో వాడవాడలా నూతన సంవత్సర ఉత్సవాలు నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఉదయం మండల పరిషత్తు అధ్యక్షురాలు టేకుమూడి అనంతలక్ష్మికి ఎంపీడీవో సి.హెచ్.చినబాబు, తహసీల్దార్ లోడా జోసఫ్, మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త కోరంగిలో జడ్పీటీసీ సభ్యురాలు పొన్నమండ రామలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపారు. తాళ్లరేవు సర్పంచి వాసంశెట్టి శ్రీనివాస్‌ను పంచాయతీ కార్యాలయంలో మండల ప్రజాసంఘాలు, కార్మిక సంఘాల నాయకులు, వార్డుసభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెదేపా మండల శాఖ ఆధ్వర్యంలో మురమళ్ల పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబుకు శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్దఎత్తున తరలివెళ్లారు. కొత్త సంవత్సరంలో పత్తిగొందిలోని పాలకనకదుర్గమ్మ ఆలయంలో సోమవారం కుంకుమ పూజలు చేశారు. కొత్తకోరంగి దుర్గామల్లేశ్వర పంచాయతనీ ఆలయంలో పూజలు చేశారు. తాళ్లరేవు వీర్వేశ్వరస్వామి, కేశవస్వామి ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.



తాళ్లరేవు పంచాయతీ కార్యాలయంలో సర్పంచికి పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న మండల కార్మిక సంఘాల నాయకులు



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సత్యనారాయణమూర్తి తదితరులు

పెద్దాపురం

చలన చిత్రాలు పెద్దాపురం: **లలిత:** 2 కంట్రీస్, **శ్రీలలిత:** ఎంసీఏ, **వీరభద్ర:** ఒక్కక్షణం, **అరుణశ్రీపిక్చర్స్ (శోభ):** హలో, సామర్లకోట: **జయలక్ష్మి కాంప్లెక్స్:** ఒక్క క్షణం, 2 కంట్రీస్, **సత్యకృష్ణ:** ఖాకి, **విఘ్నేశ్వర :** ఎంసీఏ.

భాగవత ప్రవచనాలు ప్రారంభం

గాంధీనగర్, న్యూస్‌టుడే: స్థానిక జగన్నాథపురం విష్ణాలయంలో వారం రోజుల పాటు ప్రతిరోజూ సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు పండిత సులేభావి నరసింహాచార్యులుచే భాగవతంపై జరిగే ప్రవచనాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన ప్రతిఒక్కరికి అవసరమన్నారు.



వృద్ధురాలికి నగదును అందజేస్తున్న భీమ్‌రావ్ చేయూత యువజన సంఘం సభ్యులు

నిరుపేద వృద్ధులను ఆదుకోవాలి

జి.రాగంపేట(పెద్దాపురం రూరల్), న్యూస్‌టుడే: నిరుపేద వృద్ధులను ప్రతి ఒక్కరూ ఆదరించి వారికి చేయూతనివ్వాలని భీమ్‌రావ్ చేయూత యువజన సంఘం సభ్యులు పేర్కొన్నారు. మండలంలోని జి.రాగంపేట గ్రామంలో స్థానిక 1వ వార్డులో బత్తిన సూరీడమ్మ అనే నిరుపేద వృద్ధురాలికి సోమవారం ఆర్థికసాయం అందజేశారు. ప్రతినెల ఓ నిరుపేద కుటుంబానికి సంఘం ఆధ్వర్యంలో చేసే ఆర్థికసాయం కార్యక్రమంలో భాగంగా ఈనెల సూరీడమ్మకు అందించినట్లు చెప్పారు. బియ్యం, నిత్యావసర సరకులు, కొంత నగదును ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ సమస్యలతో సతమతమవుతున్న నిరుపేద వృద్ధులను ఆదుకోవడంతో వారికి కొంతమేర మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పి.సునీల్, ఎమ్.మోహన్, ఆర్.గాంధీ, పి.సంతోష్, అనిల్ సూర్య, జాన్, మాతాటి ఏసు, బుంగా బాసుబాబు పాల్గొన్నారు.

నేటి నుంచి జన్మభూమి- మా ఊరు సభలు

సామర్లకోట, న్యూస్‌టుడే: సామర్లకోట పట్టణంలో మంగళవారం నుంచి జన్మభూమి మా ఊరు సభలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమం ఏర్పాటు చేసిందన్నారు. పట్టణంలో 30 వార్డులకు సంబంధించి సభలు నిర్వహించేందుకుగాను అధికారులను రెండు బృందాలుగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 2వ తేదీన ఉదయం 9 గంటలకు 2, 4 వార్డులకు బ్రౌన్‌పేట అంబేడ్కర్ పార్కులో , 1,29 వార్డులకు బీబీఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో , 3న 5,6, 28,30, 4వ తేదీన 3,9, 25,26,27, 5వ తేదీన 7,8, 22,23,24, 6వ తేదీన 10,11, 16,17,18 వార్డులకు, 8న 12, 13,14,15,19 వార్డులకు, 9వ తేదీన 20, 21 వార్డుల్లో సభలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

పెద్దాపురం: 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెద్దాపురం పట్టణంలోని 1,2,3,4 వార్డుల్లో సభలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శేషాద్రి, తహసీల్దార్ వరహాలయ్య పేర్కొన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు ఉంటాయన్నారు. పెద్దాపురం పట్టణానికి, మండలానికి కలిపి 991 దరఖాస్తులను రేషన్‌కార్డుల కోసం అప్‌లోడ్ చేసి పంపగా 273 కార్డులు మంజూరు చేశారన్నారు. వీటిని గ్రామ సభల్లో లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. ఈ వార్డు సభలకు మున్సిపల్ ఛైర్మన్, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొంటారన్నారు.

సామర్లకోటరూరల్: ఈనెల 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు మండలంలోని గ్రామాల్లో జన్మభూమి మాఊరు గ్రామ సభలను నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని 18 గ్రామాల్లో ఎంపీడీవో, తహసీల్దారు రెండు బృందాలుగా గ్రామ సభలను నిర్వహించనున్నారు. 2వ తేదీన చంద్రంపాలెం, నవర, 3న కాపవరం, పి.వేమవరం. 4న జి.మేడపాడు, జి.కొత్తూరు. 5న పవర, పంద్రవాడ, 6న పనసపాడు, పెదబ్రహ్మదేవం, 8న అచ్చంపేట, ఉండూరు, 9న మాధవపట్నం, గొంచాల, 10న హుస్సేన్‌పురం, వేట్లపాలెం, 11న బోయినపూడి, వి.కె.రాయపురం గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.



మున్సిపల్ కమిషనర్ శేషాద్రికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న సీవో, మహిళా గ్రూప్ సభ్యులు



మున్సిపల్ ఛైర్మన్ రాజాసూరిబాబురాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న వ్యాపారులు, ఉద్యోగులు, పార్టీనాయకులు



గ్రీటింగులు పంపిణీ చేసుకుంటున్న చిన్నారులు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం పట్టణంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను పట్టణంలోని ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తమ ఉన్నతాధికారులకు బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ ఛైర్మన్ రాజాసూరిబాబురాజుకు పార్టీ నాయకులు, మున్సిపాల్టీలోని వివిధ విభాగాల అధికారులు, కిందస్థాయి సిబ్బంది, ఉపాధ్యాయులు, మున్సిపల్ కౌన్సిలర్లు,



ఆర్డీవో కార్యాలయంలో కేకు కోస్తున్న ఆర్డీవో విశ్వేశ్వరరావు

ఇతరశాఖ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రాంతీయ వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బొడ్డు బంగారుబాబుకు ఆసుపత్రి సిబ్బంది, మున్సిపల్ కౌన్సిలర్లు, గూడ్స్‌వ్యాన్ యూనియన్ నాయకులు, సూర్యబలిజ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అన్నాబత్తుల అంజిబాబుకు ఆ సంక్షేమం సంఘం సభ్యులు, పట్టణ తెదేపా అధ్యక్షుడు రంధి సత్యనారాయణకు పార్టీనాయకులు, కౌన్సిలర్లు, ఆర్డీవో విశ్వేశ్వరరావుకు కార్యాలయం సిబ్బంది, డివిజన్‌లోని 12 మండలాలకు చెందిన తహసీల్దార్లు, ఇతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. సీఐ ప్రసన్న వీరయ్యగౌడ్‌కు పెద్దాపురం సర్కిల్‌లోని ఎస్సైలు, సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ శేషాద్రికి మున్సిపల్‌సిబ్బంది, ఎక్సైజ్‌సీఐ నాగభూషణం ఆయా కార్యాలయాల అధికారులకు కిందస్థాయి సిబ్బంది బొకేలు అందించి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులు, యువతీ, యువకులు, పెద్దలు, మహిళలు గ్రీటింగ్స్ ఇచ్చి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ కొరిపూరి రాజు, ఇతర మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్డీవో కార్యాలయం ఏవో నాంచారయ్య, టీపీవో భాస్కరరావు, మేనేజర్ ప్రసాద్, టీపీఎస్ రాణి సంయుక్త, డీఈఈ రమేష్‌బాబు, ఏఈ సుధాకర్, లోవరాజు సీవో శైలజ పాల్గొన్నారు.

పేదలను ఆదుకోవడంలోనే అసలైన ఆనందం

సామర్లకోట: పేదలను ఆదుకోవడంలో ఎంతో ఆనందం ఉంటుందని మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ గోలి వెంకటలక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ గోలి వెంకటప్పారావు చౌదరి పేర్కొన్నారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా పేదలకు వస్త్రదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తే పేదరికాన్ని రూపుమాపవచ్చన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాలకు చెందిన పేదలకు వస్త్రదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఊబా జాన్‌మోజేష్, పితాని సూర్యనారాయణ, మండల నాయకులు అత్తిలి సీతారామస్వామి, గోపి, మానవహక్కుల సంఘం నాయకులు నూతలపాటి అప్పలకొండ పాల్గొన్నారు.

సామర్లకోటరూరల్: నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాల్లోని అధికారులకు శుభాకాంక్షలు చెప్పేందుకు సిబ్బంది కార్యాలయాలకు చేరుకోగా మండల కార్యాలయాల్లో సందడి వాతావరణం నెలకొంది. మండలంలోని అచ్చంపేటలో ఉపముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉపముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండటంతో ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గ పరిధిలోని ప్రజలు, నాయకులు, కార్యకర్తలు క్యాంపు కార్యక్రమం వద్ద బారులు తీరారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద ఉన్న ఉపముఖ్యమంత్రిని పలువురు నాయకులు గజమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సామర్లకోట మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు కేక్‌ను కోయించి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు గుమ్మళ్ల విజయలక్ష్మి, ఎంపీపీ మార్త, ఉప ఎంపీపీ ఆకునూరి సత్తిబాబు, మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ పాలకుర్తి శ్రీనుబాబు, తెదేపా మండల కమిటీ అధ్యక్షుడు తోటకూర శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బూరిగ ఆశీర్వాదం ఆధ్వర్యంలో నాయకులు ఉపముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌జీవో నాయకులు ఎండీ జియాఉద్దీన్, పసుపులేటి శ్రీనివాసరావు, కె.నాగేశ్వరరావు, మూర్తిబాబు, వీరాజీ, చందరావు పాల్గొన్నారు.



ఉపముఖ్యమంత్రికి శుభాకాంక్షలు చెబుతున్న ఎన్‌జీవో అసోసియేషన్ ప్రతినిధులు

నిర్మాణాలు పూర్తయినా నిరుపయోగం

పెద్దాపురం రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని గుడివాడ గ్రామంలో రెండేళ్ల క్రితం రూ.5లక్షలు ఖర్చు పెట్టి దోబీఖానా భవనాన్ని నిర్మించారు. భవనం నిర్మాణాన్ని ప్రారంభించిన కొత్తలో పనులు నత్తనడకన సాగినప్పటికీ కొంతకాలానికి పనులను పూర్తయ్యాయి. రంగులు కూడా వేశారు. ఏడాదిన్నర కాలంగా భవనం నిరుపయోగంగానే ఉంది. దీనిపై సర్పంచి అంబటి ప్రకాశరావును వివరణ కోరగా భవన నిర్మాణానికి సంబంధించి ఇంకా బిల్లులు విడుదల కాలేదని, అలాగే దోబీఖానా భవనం ఉన్న ప్రాంతమంతా పార్కులా అభివృద్ధి చేసి త్వరలోనే వినియోగంలోకి తీసుకొస్తామన్నారు.



గుడివాడలో నిరుపయోగంగా ఉన్న దోభీఖానా భవనం

రూ.14 లక్షలు వెచ్చించినా...

ఆర్.బి.పట్నం గ్రామంలో రూ.14 లక్షలతో పశువైద్యశాల నిర్మాణాన్ని రెండేళ్ల కిందట ప్రారంభించారు. పనులను ప్రారంభించిన కొంతకాలానికే ఎక్కువశాతం పూర్తిచేశారు. భవనానికి శ్లాబు నిర్మించి ప్లాస్టింగ్ కూడా చేశారు. పనులు పూర్తయినప్పటికీ ఎనిమిది నెలలుగా భవనం నిరుపయోగంగా ఉంది. గ్రామంలోని రైతులు పశువుల ఆసుపత్రిని ఎప్పుడు వినియోగంలోకి తీసుకొస్తారోనని ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం పశువైద్యశాలను స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలోనే నిర్వహిస్తూ సిబ్బందితోపాటు రైతులు కూడా అవస్థలు పడుతున్నారు. ఈ భవనంలో ఇంకా టైల్స్‌ను ఏర్పాటు చేయాలి. ప్రహరీని కూడా నిర్మించి జనవరి నెలాఖరులోపు వినియోగంలోకి తీసుకురానున్నట్లు నాయకులు, సంబంధిత గుత్తేదారుడు చెబుతున్నారు.



ఆర్.బి.పట్నంలో నిర్మాణం పూర్తయినా నిర్వహణకు నోచుకోని పశువైద్యశాల భవనం

పెద్దాపురం

మొక్కల అందజేత

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం పద్మనాభకాలనీకి చెందిన ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు నూతన సంవత్సరం పురస్కరించుకుని వినూత్నంగా పలువురికి సోమవారం మొక్కలు అందజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కళాశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు మున్సిపల్ ఛైర్మన్ రాజాసూరిబాబురాజు, డీఎస్పీ కార్యాలయానికి, పోలీస్‌స్టేషన్‌కు అందజేశారు.



పోలీస్‌స్టేషన్‌కు మొక్కలు అందజేస్తున్న విద్యార్థులు

6 నుంచి త్యాగరాజ ఆరాధన మహోత్సవాలు

గాంధీనగర్: నాదసుధ, సద్గురు సంగీత విద్యాలయం, అభ్యుదయ ఫౌండేషన్, అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీత్యాగరాజ ఆరాధన మహోత్సవాలను ఈనెల 6వ తేదీ నుంచి నిర్వహించనున్నారు. భానుగుడి సెంటర్ రిజర్వు పోలీస్‌లైన్ కోదండ రామాలయం ప్రాంగణంలోని త్యాగరాజ స్వామి విగ్రహం వద్ద ఈ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకురాలు పెద్దాడ సూర్యకుమారి తెలిపారు. ఆ రోజు ఉదయం 7.30 గంటలకు సద్గురు త్యాగరాజస్వామి కీర్తనలతో అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణం వద్ద ఊరేగింపు జరుగుతుందన్నారు. అనంతరం ఏకాదశ ద్రవ్యాభిషేకం, సహస్ర నామార్చన, నీరాజన సేవలు ఉంటాయన్నారు. నగరంలోని సంగీత కళాకారులు, విద్యార్థులచే పంచరత్న సేవ జరుగుతుందన్నారు.

సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: సమాజానికి ఉపాధ్యాయులు మార్గదర్శకులని జిల్లా పరిషత్తు ఛైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్తు కార్యాలయంలో సోమవారం పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం కాలమానిని (క్యాలెండర్) ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఉన్న గౌరవం సమాజంలో ఎవరికీ ఉండదన్నారు. సాధారణ పంచాయతీ సభ్యుడి నుంచి రాష్ట్రపతి స్థాయి పదవిలో ఉన్న వ్యక్తులకు గురువులే మార్గదర్శకులన్నారు. సంఘాల పరంగా తమ సమస్యల కోసం పోరాడటంలో తప్పులేదని, అదే సమయంలో విద్యాప్రమాణాల పెంపునకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ సంఘ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చింతాడ ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

గాంధీనగర్: స్థానిక ఎన్ఎఫ్‌సీఎల్ రోడ్డులోని సత్కళావాహిని 47వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన నృత్య కార్యక్రమాలు సోమవారం సాయంత్రం ప్రేక్షకులను కట్టిపడేశాయి. జగన్నాథపురంలోని బేతా వెంకట్రావు శాస్త్రీయ కూచిపూడి నృత్య ప్రదర్శన ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అలరించింది.

ఆశలన్నీ కొత్త ఏడాది పైనే...

సామర్లకోటరూరల్, న్యూస్‌టుడే

ఏళ్లకు ఏళ్లు గడుస్తున్నా ఏడాది మారుతున్నా తెల్లవారితే క్యాలెండర్ మారుతుంది. ఏడాది సంఖ్య పెరుగుతుంది.. కష్టాలు కామనే తప్ప కొత్తదనం మాత్రం కానరావడం లేదంటున్నారు ప్రజలు. ఎప్పటి లాగే కాకుండా మారుతున్న సాంకేతిక, ఆధునిక యుగంలో వేళ్లూనుతున్న నిరుద్యోగం కుప్పకూలిపోయి నేటి యువతకు ఉపాధి కలగాలని, ఇంటర్‌నెట్ రూపంలో అరచేతిలో ప్రపంచం ఉన్నప్పటికీ కూడా అడుగు బయటకు వేయడానికి రవాణా సదుపాయాలు లేవు. అత్యాధునిక పరికరాలు, పనిముట్లు అందుబాటుల్లోకి వచ్చినా ధరలు మాత్రం సామాన్య రైతులకు అందుబాటులోకి రాలేదు. తాతలనాటి పద్ధతులతోనే సాగు చేయాల్సి రావడం వంటి పరిస్థితులకు చరమగీతం పాడి గడిచిన సంవత్సరాల మాదిరిగా కాకుండా నూతన అధ్యాయానికి కొత్త సంవత్సరం స్వాగతం పలకాలని నియోజక వర్గ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.



పంటలు పండాలి.. పది మందికి అన్నం పెట్టాలి

పది మందికి అన్నం పెట్టే రైతులు నీటి ఎద్దడి, కూలీల కొరత, అధికమైన ధరలు, పెరిగిన సాగు ఖర్చులు, పూర్తి స్థాయిలో అందుబాటులో లేని యంత్రాలు వంటి సమస్యలను అందిగమించి రానున్న ఏడాదిలో సాగులో కొత్త అధ్యాయనానికి నాంది పలకాలని పలువురు రైతులు కోరుతున్నారు. సాంకేతికత అందుబాటులో ఉన్నప్పటికీ కూడా యంత్రాల కొరత వెంటాడుతుండటంతో కూలీలపై ఆధారపడుతుండగా కూలి ధరలు ఆకాశాన్ని అందడంతో సాగు నష్టాల బాటలోనే పయనిస్తుందని రైతులు వాపోతున్నారు. నూతన సంవత్సరంలోనైనా ప్రభుత్వం నీటి ఎద్దడిని నివారించడం, వ్యవసాయ యంత్రాలను రాయితీపై పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడం, ఎరువుల ధరలను నియంత్రించడం, పండించిన పంటలకు కిట్టుబాటు ధర కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



రవాణా సదుపాయాలు కల్పించాలి



ఇంటర్‌నెట్‌తో అరచేతిలో ప్రపంచాన్ని చూసేలా సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినా పల్లెలకు మాత్రం రవాణా సౌకర్యాలు కానరావడం లేదు. నియోజకవర్గ పరిధిలో 40 గ్రామాలు ఉండగా సుమారు 20 గ్రామాలకు పైగా ఆర్‌టీసీ బస్సులు అందుబాటులో లేవు. దీంతో విద్యార్థులు ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నత విద్యను అభ్యసించాలంటే పక్క గ్రామాలకు, కళాశాల విద్య కోసం పట్టణాలకు వెళ్లాల్సి ఉండగా కొందరు సైకిళ్లపైన, నడుచుకుంటూ వెళుతుండగా మరి కొందరు విద్యార్థులు కేవలం ప్రాథమిక స్థాయిలోనే చదువులకు స్వస్తి పలకాల్సిన దుస్థితి నెలకొంది. గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని పలుసార్లు కోరుతున్నా ఫలితం మాత్రం లేదు. ఈ ఏడాదైనా సమస్యను పరిష్కరించాలని పలువురు విద్యార్థులు కోరుతున్నారు.

ఉపాధి అవకాశాలపై ఆశ



విద్యావంతులు రోజురోజుకు అధికమవుతున్న తరుణంలో నిరుద్యోగం కూడా అంతే వేగంగా పెరగడంతో ఈఏడాదైనా ఉపాధి అవకాశాలు పెరగాలని యువత కోరుతున్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉన్న ఖాళీలను పూర్తి చేసేలా ప్రకటనలు ఇవ్వడం ద్వారా ఏళ్ల తరబడి చేస్తున్న నిరీక్షణకు స్వస్తి పలకాలని యువత కోరుకుంటున్నారు. పీజీలు చేసినా ఉద్యోగం రాక ఉపాధి లేక ప్రైవేటు సంస్థల్లో పైరవీలు చేసుకోలేకపోవడంతో ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తారని చూస్తున్నా ఫలితం లేకుండా పోతుందని నిరుద్యోగ యువత వాపోతున్నారు. కొత్త ఏడాది పరిశ్రమలు పెరిగి, ఉద్యోగ అవకాశాలు పెరిగి ఉపాధి మార్గాలను ప్రభుత్వం చూపాలని యువకులు కోరుతున్నారు.

వైద్య సదుపాయాలు పెరగాలి

నియోజకవర్గ పరిధిలోని రెండు మున్సిపాల్టీలు 40 గ్రామాలు ఉండగా పూర్తి స్థాయిలో వైద్యసేవలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా సామర్లకోట మండలంలో వైద్యసేవలు వెనుకబడి ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వేట్లపాలెం పీహెచ్‌సీలో వైద్యుల కొరత, సామర్లకోట సీహెచ్‌సీలో సిబ్బంది, వైద్యులు, సదుపాయాల కొరత కారణంగా చిన్నపాటి గాయమైన కూడా కాకినాడ పొమ్మనే పరిస్థితి నెలకొనడగంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఆసుపత్రి అభివృద్ధికి చేసిన ప్రతిపాదనలు ఈఏడాదైన ఫలించి అసుపత్రి అభివృద్ధికి అవసరమైన నిధులు విడుదలై, పూర్తిస్థాయిలో వైద్యం అందుబాటులోకి రావాలని పలువురు కోరుతున్నారు.

భీమేశ్వరస్వామి ఆలయంలో ఉపముఖ్యమంత్రి పూజలు

సామర్లకోట, న్యూస్‌టుడే: పంచారామ క్షేత్రమైన సామర్లకోట కుమారారామ భీమేశ్వరాలయంలో ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం ఆలయానికి వచ్చేసిన ఆయనకు ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కంటే జగదీష్‌మోహన్, ఈవో నారాయణ మూర్తి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలోని ఉపాలయాలను దర్శించుకున్నారు. అనంతరం గర్భాలయంలో యోగ లింగమూర్తిని దర్శించుకుని అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. బాలాత్రిపురసుందరి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు వేదస్వస్థి చేసి ఆశీర్వచనం పలికారు. ఆయనవెంట తెదేపా రాష్ట్ర ప్రచార కార్యదర్శి మన్యం చంద్రరావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ అడబాల కుమారస్వామి, ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బడుగు శ్రీకాంత్ పాల్గొన్నారు.



ఉపముఖ్యమంత్రికి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందించిన అర్చకులు

నేడు భీమేశ్వరస్వామి జన్మనక్షత్ర పూజలు

సామర్లకోట భీమేశ్వరుని ఆలయంలో స్వామివారికి మంగళవారం జన్మనక్షత్ర పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో నారాయణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రతి ఏడాది స్వామివారి జన్మనక్షత్రం రోజున ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేస్తారన్నారు. తెల్లవారు జామున 4 గంటల నుంచి 6 గంటల వరకు పూజలు ఉంటాయన్నారు. భక్తులు వచ్చి స్వామివారి అనుగ్రహం పొందాలన్నారు.

నైతిక విలువలతో కూడిన విద్యాబోధనే పునాది

పెద్దాపురం, న్యూస్‌టుడే: నైతిక విలువలతో కూడిన విద్యాబోధనే ఉత్తమ సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని మున్సిపల్ ఛైర్మన్ రాజాసూరిబాబురాజు పేర్కొన్నారు. పట్టణ డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ప్రజానాట్యమండలి, ఐద్వా ఆధ్వర్యంలో సోమవారం ఆట పాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీవైఎఫ్ఐ పట్టణ కన్వీనర్ యాసలపు రమేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా వచ్చిన ఛైర్మన్ మాట్లాడుతూ పిల్లల అలవాట్లకు తల్లిదండ్రులు తలలు ఊపకుండా కుటుంబ ఆర్థికపరిస్థితులు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ సమాజంలో వారి జీవన మనగడ పర్యవేక్షించాలన్నారు. సీఐ ప్రసన్న వీరయ్యగౌడ్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు. ఆప్కో డైరెక్టర్ ముప్పన వీర్రాజు మాట్లాడుతూ కార్పొరేట్ విద్యావ్యవస్థ వచ్చిన తర్వాత మానవ సంబంధాలు విచ్ఛిన్నం అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీస్రవంతి అధ్యక్షుడు డాక్టర్ జోశ్యులకృష్ణబాబు పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లో పింఛన్ల పంపిణీ

పెద్దాపురం రూరల్, న్యూస్‌టుడే: నిరుపేద వృద్ధులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆర్.బి.పట్నం వీఆర్వో గోపాలకృష్ణమూర్తి పేర్కొన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు. నూతన సంవత్సరం కావడంతో అధిక సంఖ్యలో లబ్ధిదారులు వచ్చారు. ఉలిమేశ్వరం గ్రామంలో స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి భారతి ఆధ్వర్యంలో పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నూతన సంవత్సర, సంక్రాంతి పండుగలను సంతోషంగా జరుపుకోవాలన్నారు. జి.రాగంపేట, వడ్లమూరు, గోరింట, కాండ్రకోట గ్రామాల్లోనూ పింఛన్లు పంపిణీ చేశారు.

పి.గన్నవరం

చలన చిత్రాలు
పి.గన్నవరం: **శ్రీబాలబాలాజీ** - 2 కంట్రీస్
అయినవిల్లి: **దేవిగణేష్** - ఒక్కక్షణం
అంబాజీపేట: **వీరభద్ర** - ఒక్కక్షణం
పుల్లేటికుర్రు: **కనకదుర్గ** - అదిరింది

అంబాజీపేట అరటి మార్కెట్



రకం	గరిష్ఠం	కనిష్ఠం
కర్పూర	190	50
చక్రకేళి	190	70
అమృతపాణి	130	40
పచ్చఅరటి	130	40
కూరఅరటి	130	50

అయినవిల్లి ఆలయ దర్శిని..



❖ సిద్ధివినాయకుడి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున మేలుకొలుపు, సుప్రభాత సేవలుంటాయి. ఉదయం ఆరు గంటల నుంచి ఉమ్మన్యాసాభిషేకాలు నిర్వహిస్తారు. ❖ నిత్య లక్ష్మీగణపతి హోమం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది. దీనిలో భాగంగా ఆలయ అర్చకుడు అయినవిల్లి సురేష్ మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహిస్తారు. ❖ స్వామి వారికి ఆదివారం 176 ప్రత్యేకాభిషేకాలు జరిగాయి. భక్తులు 700 కొబ్బరి కాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ❖ సిద్ధివినాయకస్వామి ఆలయానికి రూ.2,68,840 ఆదాయం సమకూరింది. నిత్యలక్ష్మీగణపతి హోమంలో 31 మంది భక్తులు పాల్గొని పూజలు చేశారు. 95 మంది కొత్త వాహనాలకు పూజలు చేయించుకున్నారు. 11 మంది చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించారు. ❖ నిత్యాన్నదాన పథకం ద్వారా దూర ప్రాంతాలకు చెందిన 3,062 మంది భక్తులకు ఉచిత భోజన వసతి కల్పించారు.

- న్యూస్‌టుడే, అయినవిల్లి(అంబాజీపేట)

సచిత్రంగా పంపండి

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే... మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సాప్ నంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి.

నియోజకవర్గంలోని ఏ గ్రామం వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు.

వాట్సాప్ నంబర్లు:
పి.గన్నవరం - 80085 74229
అంబాజీపేట - 80085 74178
మామిడికుదురు - 80085 74174



విద్యార్థుల సైకిళ్లకు నీడేదీ?

గంగలకుర్రు అగ్రహారం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సైకిళ్లకు నీడ లేకుండా పోయింది. చిన్నపాటి షెడ్డయినా లేకపోవడంతో విద్యార్థులు తమ సైకిళ్లను పాఠశాల ఆవరణలో ఆరుబయటే నిలపాల్సి వస్తోంది. దీంతో అవి ఎండకు ఎండి, వానకు తడుస్తున్నాయి. షెడ్డు నిర్మించి సైకిళ్లకు నీడ కల్పించాలి.

- పంపిన వారు: కె.వి.సత్యనారాయణ, గంగలకుర్రు అగ్రహారం

వివరణ: గంగలకుర్రు అగ్రహారం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సైకిళ్లు నిలిపేందుకు షెడ్డు నిర్మాణానికి ఎస్ఎస్ఏ ద్వారా నిధుల కోసం ప్రతిపాదనలు తయారు చేసి పంపాం. విరాళాల కోసం దాతలను కూడా సంప్రదించాం. ఎవరైన ముందుకు వస్తే షెడ్డు నిర్మాణం చేపడతాం.

- ఎం.సుభాష్‌బాబు, ఎంఈవో

- న్యూస్‌టుడే, అంబాజీపేట

వేలల్లో వినతులు.. వందల్లో పరిష్కారాలు

● ఇదీ జన్మభూమి అర్జీల పరిస్థితి
● రేషన్ కార్డులు, పింఛన్ల పంపిణీకే ప్రాధాన్యం



జి.పెదపూడిలో తాగునీటి వెతలు(దాచిన చిత్రం)

న్యూస్‌టుడే, నియోజకవర్గ బృందం

ఏడాదికోమారు నిర్వహించే జన్మభూమి కార్యక్రమం గురించి ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. సంబంధిత గ్రామసభల ద్వారా తమ సమస్యలు పరిష్కారమవుతాయని వేలాదిగా వినతులు సమర్పిస్తున్నారు. వాటి పరిష్కారం మాత్రం వందల్లోనే ఉంటోంది. ప్రధానంగా సామాజిక పింఛను, రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికే ఎక్కువగా ప్రయోజనం చేకూరుతోంది. ఈ నెల 2 నుంచి అయిదో విడత జన్మభూమి కార్యక్రమం నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. ఇంత వరకు నాలుగు విడతల్లో కార్యక్రమం జరిగింది. నియోజకవర్గం మొత్తం మీద జరిగిన జన్మభూమి గ్రామసభల్లో వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజల నుంచి సుమారు 22 వేల దరఖాస్తులు అందాయి. వీటిలో సామాజిక పింఛన్లు, రేషన్ కార్డుల కోసం వచ్చినవే సుమారు ఆరు వేల వరకు ఉన్నాయి. వీటిలో 80 శాతం వరకు పరిష్కారమయ్యాయి. ఆ తర్వాత స్థానంలో నివేశన స్థలాల కోసం అందజేసిన దరఖాస్తులున్నాయి. ఇవి సుమారు ఆరు వేల వరకు ఉంటాయి. వీటికి సంబంధించి మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. నియోజకవర్గం మొత్తం మీద సుమారు 70 ఎకరాలు పైబడి గతంలో నివేశన స్థలాలు కోసం సేకరించిన ప్రభుత్వ భూమి ఖాళీగా ఉంది. ఒక్క పి.గన్నవరం మండలంలోనే నివేశన స్థలాల కోసం సుమారు 2,200 దరఖాస్తులు వచ్చాయి. ఈ మండలంలో సేకరించిన భూమిలో 1,200 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వొచ్చు. వీటికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరిగింది. బలహీన వర్గాల గృహ నిర్మాణాలకు సంబంధించి



మానేపల్లిలో అధ్వానంగా మురుగు కాలువ



చిరతపూడిలో నిరుపయోగంగా నివేశన స్థలాలు

ఆయా గ్రామసభల్లో సుమారు మూడువేల పైబడి దరఖాస్తులు వచ్చాయి. అయితే.. ఏడాది కిందట నియోజకవర్గంలో సుమారు అయిదువేల గృహాలు మంజూరు కావటంతో ఈ అర్జీదారులకు చాలా వరకు సమస్య పరిష్కారమైంది. 2016కి పూర్వం అనుమతులు లేకుండా నిర్మించుకున్న ఇళ్లకు సంబంధించి ఇటీవల సర్వే చేపట్టారు. వాటికి మంజూరులు రావలసి ఉంది. కాని అర్హులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో అనవసర జాప్యం జరుగుతోంది. మిగిలిన మండలాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. ఊడిమూడిలంక వద్ద గోదావరి నదిపై రూ.33 కోట్లతో వంతెన నిర్మాణం విషయంలోనూ ప్రయత్నం లోపం కనిపిస్తోంది. దీని కోసం జి.పెదపూడిలో గతంలో జరిగిన జన్మభూమిలో ఆయా లంకగ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు, అధికారులను నిలదీశారు. కాని ఇంత వరకు దీనికి మోక్షం కలగలేదు. కె.ముంజవరం, పసుపల్లి, సాకుర్రు-నందంపూడి, సిరిపల్లి, జి.పెదపూడి తదితర ప్రాంతాల్లో వివిధ రహదారులకు అనుసంధానంగా ఉన్న వంతెనలు శిథిలావస్థకు చేరుకున్నాయి. వీటి స్థానే కొత్త నిర్మాణాలు చేపట్టాలని ప్రజలు జన్మభూమి గ్రామ సభల్లో కోరారు. కాని నేటికీ ఫలితం కానరాలేదు. నియోజకవర్గంలో తాగునీటి సమస్య కూడా అధికంగా ఉంది. జి.పెదపూడి, పి.గన్నవరం, మాచవరం, గంగలకుర్రు, కె.పెదపూడి, తొత్తరమూడి, కె.జగన్నాథపురం తదితర గ్రామాల్లో తాగునీటి సమస్య ఎక్కువగా ఉంది. మాచవరంలో రూ.ఏడు కోట్లతో సమగ్ర రక్షిత నీటి పథకం నిర్మించి ఏడాది దాటిపోయింది. ప్రారంభించే విషయంలో అనవసరమైన జాప్యం జరుగుతోంది. దీనిని ప్రారంభిస్తే మాచవరం పరిసర ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారం అవుతుంది. ఇక గ్రామాల్లో మురుగునీటి పారుదల సమస్య చాలా తీవ్రంగా ఉంది. పి.గన్నవరం, మాచవరం, అయినవిల్లి, మానేపల్లి, ముంగండ, పుల్లేటికుర్రు తదితర గ్రామాల్లో మురుగునీరు పోయేందుకు అనువైన పక్కా డ్రెయిన్లు లేకపోవటంతో ఇళ్ల వద్దే మురుగునీరు నిలిచిపోయి దోమలు ఎక్కువై ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇటువంటి అనేక సమస్యలు గ్రామాల్లో తిష్టవేసి ఉన్నాయి. గ్రామాల్లో మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి కూడా చర్యలు తీసుకోవాలని ఆయా అర్జీ దారులు మొరపెట్టుకుంటున్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

అయిదో విడత జన్మభూమి గ్రామసభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశాం. ఇంత వరకు నిర్వహించిన వివిధ విడతల సభల్లో పలు సమస్యలు పరిష్కారమయ్యాయి. మిగిలిన వాటి పరిష్కారానికీ చర్యలు తీసుకుంటాం. జన్మభూమి గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ సభలు ఎంతగానో దోహదపడతాయి.

- ఎస్.భీష్మానంద్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి, పి.గన్నవరం

సేవాభావంతో సమాజాభివృద్ధికి కృషి చేయాలి

నగరం(మామిడికుదురు), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సేవాభావంతో సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ప్రముఖ న్యాయవాది పొన్నాడ సూర్యారావు పేర్కొన్నారు. మదర్ థెరిసా గ్రామాభివృద్ధి సంఘం 4వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయం సమీపంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సంఘంలోని 165 మంది సభ్యులు సమష్టిగా విరాళాలను అందజేయడం ద్వారా గ్రామంలో సంక్షేమ కార్యక్రమాలను నిరంతరాయంగా నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా ఆయన సంఘ వార్షికోత్సవ సంచికను ఆవిష్కరించారు. సంఘం ఆధ్వర్యంలో ప్రతి నెలా వృద్ధులకు పింఛన్లు, మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ, విద్యార్థులు, క్రీడాకారులకు ప్రోత్సాహం, ఆపన్నులు, బాలింతలకు ఆర్థిక సాయం తదితర సేవా కార్యక్రమాలతో సంఘం పురోగమిస్తోందని పలువురు నాయకులు పేర్కొన్నారు. సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు నీతిపూడి గణేష్ బాబు సంఘ పరంగా 2014 నుంచి చేసే సేవా కార్యక్రమాలను వెల్లడించారు. అనంతరం ఆయన అందరికీ దుస్తులు పంపిణీ చేశారు. వృద్ధులకు పింఛన్లు అందజేశారు. సంఘ సభ్యులకు డైరీలు, క్యాలెండర్లు అందజేశారు. కార్యక్రమంలో న్యాయవాది సత్తిరాజు స్వామి, స్థానికులు ముత్యాల సత్యనారాయణ, నీతిపూడి చంద్రరావు, మంగం సత్యనారాయణ, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.



మదర్ థెరిసా గ్రామాభివృద్ధి సంఘం వార్షికోత్సవ సంచికను ఆవిష్కరిస్తున్న న్యాయవాది సూర్యారావు

కొత్త సంవత్సరంలో నూతనోత్సాహం

మామిడికుదురు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు మండలంలో సోమవారం ఆనందోత్సాహాలతో జరిగాయి. అంతా ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకొంటూ పుష్పగుచ్ఛాలు, పండ్లు అందజేశారు. మండలం నుంచి అనేకమంది అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు, కార్యకర్తలు పలువురు రాజోలు, పి.గన్నవరం ఎమ్మెల్యేలు గొల్లపల్లి సూర్యారావు, పులపర్తి నారాయణమూర్తి ఇళ్లకు వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు. ఎస్టీయూ, యూటీఎఫ్, బీటీయూ సంఘాల ఉపాధ్యాయులు మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈవో పీవీవీ సత్యనారాయణకు కొత్త ఏడాది క్యాలెండర్లు, డైరీలు అందజేసి అభినందనలు తెలిపారు.

జన్మభూమి గ్రామ సభల షెడ్యూల్ ఇలా

పి.గన్నవరం: మండలంలో 2 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే జన్మభూమి గ్రామసభల వివరాలను ఎంపీడీవో ఎం.ప్రభాకరరావు వెల్లడించారు. 2న కుందాలపల్లి, నరేంద్రపురం, ముంగండపాలెం, 3 మొండెపులంక, లంకలగన్నవరం, 4 పోతవరం, ముంగండ, 5 బెల్లంపూడి, యర్రంశెట్టివారిపాలెం, 6 రాజుల్లపాలెం, కె.ముంజవరం, 8 కె.ఏనుగుపల్లి, ఆర్.ఏనుగుపల్లి, వై.కొత్తపల్లి, 9 నాగుల్లంక, వాడ్రేవుపల్లి, మానేపల్లి, 10 జి.పెదపూడి, ఊడిమూడి, 11 పి.గన్నవరంలలో గ్రామసభలు జరుగుతాయన్నారు.

పి.గన్నవరం

అన్నప్రసాద ట్రస్టుకు విరాళం

అయినవిల్లి(అంబాజీపేట), న్యూస్‌టుడే: సిద్ధి వినాయకుడి ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న ట్రస్టుకు అమలాపురంలోని వెంకటరమణ థియేటర్ యాజమాని కె.సూర్యనారాయణరాజు రూ.10,116 విరాళాన్ని సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో దాతకు సిద్ధి వినాయకుని చిత్రపటాన్ని అందజేశారు.

నేడు అయినవల్లిలంకలో కోకో, కొబ్బరి రైతుల సదస్సు

అయినవిల్లి(అంబాజీపేట), న్యూస్‌టుడే: అయినవిల్లిలంకలో మంగళవారం కోకో, కొబ్బరి రైతులకు సదస్సును నిర్వహిస్తున్నట్లు ఉద్యానశాఖ అధికారి అమర్‌నాథ్ తెలిపారు. ఇక్కడికి సమీపంలోని విళ్ల దొరబాబు వ్యవసాయక్షేత్రంలో ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందని, సంబంధిత రైతులు హాజరు కావాలని ఆయన కోరారు.

కొరగాని కోకో గింజలు

- కిలోకు రూ. 95 వరకు ధర పతనం
- రెండు నెలలుగా కొనే నాథుడే కరవు
- ఆందోళనలో అన్నదాతలు

కొబ్బరి పంటనే నమ్ముకుంటే ధరలు ఎప్పుడు ఏలా ఉంటాయో తెలియదు.. కనీసం ఆ తోటల్లో అంతర పంటగా సాగు చేసిన కోకో అయినా ఆదుకుంటుందన్న అన్నదాతల ఆశలు అడియాశలయ్యాయి. కోకో గింజల ధర పతనమవుతోంది. దీనివల్ల రెండు నెలలుగా ఆ గింజలను కోనుగోలు చేసే నాథుడే లేడు. అంతర్జాతీయ మార్కెట్లో కోకో ధరలు భారీగా పతనం కావడం కూడా ఈ దుస్థితికి ఒక కారణంగా కనిపిస్తోంది. నాణ్యమైన కోకో గింజలు ఉత్పత్తికాకపోవడం కూడా ధర క్షీణించడానికి కారణం కావచ్చని ఉద్యానశాఖ అధికారులు అంటున్నారు.

– న్యూస్‌టుడే, అంబాజీపేట



అంబాజీపేటలో కోకో తోట

పి.గన్నవరం నియోజకవర్గంలోని అంబాజీపేట, అయినవిల్లి, పి.గన్నవరం, మామిడికుదురు మండలాల్లోని కొబ్బరి తోటల్లోని సుమారు 440 ఎకరాల్లో అంతరపంటగా కోకో సాగు చేస్తున్నారు. ఎకరానికి 200 కోకో మొక్కలు నాటుతారు. ఇవి మూడేళ్ల నుంచి ఫలసాయాన్నిస్తాయి. ఏడాదికి సగటున ఒక్కోక్క మొక్క నుంచి మూడు కిలోల గింజలు ఉత్పత్తి అవుతాయి. ఈ లెక్కన 200 కోకో మొక్కల నుంచి 600 కిలోల కోకో గింజలు దిగుబడి రావాల్సి ఉంది. అయితే ప్రస్తుతం సగానికి పడిపోయిందని రైతులు అంటున్నారు. పండిన గింజలు కూడా అంత నాణ్యంగా లేవని అంటున్నారు. అయిదేళ్ల నుంచి కోకో సాగు ఆశాజనకంగా ఉంది. ఈ కారణంగానే రైతులు కొబ్బరి తోటల్లో అంతర పంటగా దీనిని సాగు చేసేందుకు ఉత్సాహం చూపుతూ వచ్చారు. ఈ ఏడాది నవంబరు, డిసెంబరు నెలల్లో కోకో గింజల ధర దారుణంగా పతనమైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరానికి సరాసరి నాలుగు క్వింటాళ్ల దిగబడి వచ్చేదని.. ఇప్పుడు సగం అంటే రెండు క్వింటాళ్లకు పడిపోయిందని వారు అంటున్నారు. పైపెచ్చు గింజల నాణ్యత కూడా తగ్గిందని వారంటున్నారు.



గింజలు తీసేందుకు సిద్ధంగా ఉన్న కోకో కాయలు

రూ. 220 నుంచి..

కిలో కోకో గింజల ధర రికార్డుస్థాయిలో కిలో రూ. 220 వరకు పలికింది. ఫలితంగా రైతులు లాభపడ్డారు. ప్రస్తుతం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ధర మాట అటుంచి అసలు గత రెండు నెలలు వీటిని కొనుగోలు చేసేందుకే ఎవరూ ముందుకు రావడం లేదు. ఇప్పుడు కిలో రూ.125లకు మించి కొనుగోలు చేయడం లేదు.

ధర పెరిగే అవకాశం..



ప్రస్తుతం నాణ్యమైన కోకో గింజలు రాకపోవడంతో ధర పతనమైంది. జనవరి నుంచి ధర పెరిగే అవకాశం ఉంది. కోకో తోటల్లో శాస్త్రవేత్తలు, ఉద్యాన అధికారులు సూచనల మేరకు యాజమాన్య పద్ధతులు పాటిస్తే మేలైన దిగుబడులు వస్తాయి. ఇప్పుడు ధర పతనమైనంత మాత్రన కోకో పంటకు దీర్ఘకాలం నష్టం వస్తుందని అనుకోవాల్సిన అవసరం లేదు.

- డి.వెంకటేశ్వరరావు, ఉద్యానశాఖ అధికారి, అంబాజీపేట



పెదపట్నంలంకలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సుభాష్‌చంద్రబోసు

హామీల అమలులో చంద్రబాబు విఫలం : ఎమ్మెల్సీ బోసు

పెదపట్నంలంక(మామిడికుదురు): ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారని ఎమ్మెల్సీ, వైకాపా అమలాపురం పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు పిల్లి సుభాష్‌చంద్రబోసు విమర్శించారు. మండలంలోని పెదపట్నంలంకలో సోమవారం జరిగిన పి.గన్నవరం నియోజకవర్గం స్థాయి పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికార తెదేపా పాలనపై ఇప్పటికే ప్రజలు విసిగిపోయారని, మరో ఆరు నెలల్లో అసంతృప్తి పూర్తిగా బయటపడుతుందన్నారు. పి.గన్నవరం నియోజకవర్గం పార్టీ అభ్యర్థిగా కొండేటి చిట్టిబాబు పేరును ఆయన సమావేశంలో ప్రకటించారు. పార్టీ అధిష్ఠానం సూచించిన ప్రకారం దీనిపై తాను ప్రకటన చేసినట్లు వెల్లడించారు. అంతకు ముందు పార్టీ మామిడికుదురు మండల శాఖ నూతన అధ్యక్షుడిగా నియమితులైన కొమ్ముల రాము, మండల కమిటీ, అనుబంధ కమిటీల బాధ్యల స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు వారిని పుష్పగుచ్ఛాలతో అభినందించారు. నియోజకవర్గం సమన్వయకర్త చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, మాజీ ఎమ్మెల్యేలు కుడుపూడి చిట్టబ్బాయి, పాముల రాజేశ్వరీదేవి, రాష్ట్ర కార్యదర్శి ఎం.మోహనరావు, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల కొండలరావు, పార్టీ స్థానిక నాయకులు పలువురు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ ద్వారా అర్హులకు రుణ సదుపాయాలు

మామిడికుదురు: ఎస్‌బీఐ ద్వారా వివిధ కార్పొరేషన్లకు సంబంధించి అర్హులైన వారికి రుణ సదుపాయాలను కల్పిస్తున్నట్లు మామిడికుదురు శాఖ మేనేజర్ ఎ.మురళీకృష్ణ తెలిపారు. మండలంలోని పాశర్లపూడిలో కొత్తగా ఏర్పాటు చేసిన ఏటీఎంను బ్యాంకు ఖాతాదారుడైన నగరం ఏఎంసీ మాజీ డైరెక్టర్ నయనాల బాబి సోమవారం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఖాతాదారులకు మరిన్ని సౌకర్యాల కల్పనలో భాగంగా జాతీయ రహదారిని ఆనుకుని గ్రామంలో దీనిని అదనంగా ఏర్పాటు చేశామన్నారు. ఈ సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నగదు అధికారులు సీహెచ్ ప్రసాద్, జేఎల్ శ్రీనివాస్, బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

దండోరా జెండా ఆవిష్కరణ

అయినవిల్లి(అంబాజీపేట): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు గ్రామాల్లో సోమవారం దండోరా జెండాను ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించినట్లు మండలశాఖ అధ్యక్షుడు సవరపు అబ్రహం తెలిపారు. దీనిలో భాగంగా క్రాప, శంకరాయగూడెం, శానపల్లిలంకలలో సోమవారం దండోరా జెండా ఆవిష్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాయి బులిరెడ్డి, చేట్ల రామారావు, నేదునూరి సత్యనారాయణ, సవరపు శ్రీను, కె.బాలాజీ, ఆంజనేయులు, ఆనందరావు, భైరవమూర్తి, ఖండవల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

వైకాపా రాష్ట్ర మహిళా విభాగం సంయుక్త కార్యదర్శిగా మంగతాయారు

పుల్లేటికుర్రు(అంబాజీపేట): వైకాపా రాష్ట్ర మహిళా విభాగం సంయుక్త కార్యదర్శిగా పుల్లేటికుర్రు శివారు వ్యాఘ్రేశ్వరానికి చెందిన నీతిపూడి విలసీత మంగతాయారు నియమితులయ్యారు. ఈ మేరకు తనకు నియామకపు ఉత్తర్వులు అందినట్లు ఆమె తెలిపారు. పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు.

అధ్వాన రోడ్లపై అవస్థలు

అంబాజీపేట: అంబాజీపేట, అయినవిల్లి మండలాల్లో రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోక.. ఏళ్లు గడుస్తున్నా మరమ్మతులకు నోచుకోక రాళ్లు తేలి కనిపిస్తున్నాయి. వాటిపై రాకపోకలకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. అంబాజీపేట, అయినవిల్లి మండలాలను కలుపుతూ ఉన్న ముక్కామల నుంచి నేదునూరు రహదారిదీ ఇదే పరిస్థితి. ఇటీవల రోడ్డుపై పడిన గుంతలను కొంత వరకు పూడ్చారు. గతంలో స్థానికులు ఆందోళన చేపట్టడంతో నేదునూరు రోడ్డును ఆధునీకీకరణ పేరిట తవ్వేశారు. రోడ్డు గుంతలు పడి..రాళ్లు తేలుతున్నాయి. భారీ వాహనాలు వెళ్లే సమయంలో దట్టంగా దుమ్ము పైకిలేవడంతో గ్రామస్తులతో పాటు ప్రయాణికులు ఇక్కట్లుపడుతున్నారు. ముక్కామల నుంచి నేదునూరు వంతెన వరకు ఉన్న రోడ్డును పూర్తిస్థాయిలో బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు. అంబాజీపేట మండలంలోని చిరతపూడి, పసుపల్లి గ్రామాలకు వెళ్లే ప్రధాన రోడ్లు అధ్వానంగా మారాయి. పదమూడేళ్ల కిందట వీటిని నిర్మించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు వీటిని ఎవరూ పట్టించుకోకపోవటంతో ప్రజలకు బాధలు తప్పడం లేదు. ఈ రోడ్లు గుంతలమయంగా కనిపిస్తున్నాయి. ఇకనైనా ఈ రోడ్లను బాగుచేయించాలని ప్రజలు కోరుతున్నారు.



అధ్వానంగా చిరతపూడిలో ప్రధాన రోడ్డు

అందరి సహకారంతో మరింత అభివృద్ధి : పులపర్తి

పి.గన్నవరం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో అందిరి సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకుకృషి చేస్తానని ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి అన్నారు. కొత్త సంవత్సరం ప్రజలకు శోభాయమానంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. స్థానిక తెదేపా కార్యాలయం వద్ద సోమవారం జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొని కేకును కోసి అందరికి పంపిణీ చేశారు. నియోజకవర్గం నలుమూలల నుంచి తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు ఎమ్మెల్యే నారాయణమూర్తిని కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీపీ సంసాని లక్ష్మీగౌరికి కూడా పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, తహసీల్దార్ డి.సునీల్‌బాబు, ఎంపీడీవో ఎం.ప్రభాకరరావు, ఎంఈవో కోన హెలీనా, ఎస్.ఐ. ఎస్.రాము, మండల తెదేపా అధ్యక్షుడు ముచ్చర్ల సాయిసత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కట్టా అబ్బు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



పి.గన్నవరంలో ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న తెదేపా నాయకులు, తదితరులు

ఎస్టీయూ క్యాలండర్ ఆవిష్కరణ..

పి.గన్నవరంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే పులపర్తి ఎస్టీయూ క్యాలండర్, డైరీలను ఆవిష్కరించారు. ఎస్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నేరేడిమిల్లి సత్యనారాయణ, కోడేటి మల్లేశ్వరరరావు, నాయకులు జి.ఎన్.ఎం.నాయుడు, తిరుమల బాలబాలాజి, కొలిశెట్టి దుర్గారావు, కె.గోపాలకృష్ణ, పోల్నాటి నాగప్రసాద్, మంగం సుధాకర్, సిహెచ్.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


అనుబంధ కమిటీలతో తెదేపా మరింత బలోపేతం

అంబాజీపేట: అనుబంధ కమిటీలతో తెదేపా గ్రామస్థాయిలో మరింత బలోపేతమవుతుందని ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి అన్నారు. తెదేపా అనుబంధ కమిటీల అధ్యక్ష, కార్యదర్శుల వివరాలను మండలశాఖ అధ్యక్షుడు గణపతి బాబులు ఆధ్వర్యంలో సోమవారం విడుదల చేశారు. మండల తెలుగు యువత అధ్యక్ష, కార్యదర్శులుగా రవణం రాము, ఈతకోట వెంకటసురేష్‌కుమార్, బీసీ విభాగానికి పితాని కేశవ, సీహెచ్‌వీఎస్.రాజు, ఎస్సీ విభాగానికి నాగాబత్తుల వెంకటసుబ్బారావు, యాళ్ల వెంకటరమణ, టీఎన్‌టీయూసీ విభాగానికి మట్టపర్తి శ్రీనివాస్, రంకిరెడ్డి వెంకటేశ్వరరావు, తెలుగు మహిళ అధ్యక్ష, కార్యదర్శులుగా గుమ్మడి నాగమణి, మట్టపర్తి భారతి, తెలుగు రైతుకు వక్కపట్ల వెంకటరత్నం, చప్పిడి శ్రీనివాసరావు, మండల సాంస్కృతిక విభాగానికి గ్రంధి సత్యనారాయణమూర్తి, నిమ్మకాయల నరసింహారావు, మండల మైనార్టీ విభాగానికి మహ్మద్ మహబూబ్‌షరీఫ్, ఆహ్మద్ వల్లిభాషా, వాణిజ్య విభాగానికి గంగుమళ్ల వీరభద్రం, అప్పన అచ్చాపండులను నియమించారు. కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి గూడాల ఫణి పాల్గొన్నారు.

పిఠాపురం

చలనచిత్రాలు **పిఠాపురం: శ్రీసత్య (ఎ.సి.):** హలో, **శివదుర్గ:** 2కంట్రీస్, **వెంకటేశ్వర:** ఒక్క క్షణం, **అన్నపూర్ణ:** ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి). **కాకినాడ: తిరుమల -** జుమాంజీ, **వీర్‌కమల్-** 2 కంట్రీస్, **ఆనంద్-** 2 కంట్రీస్, **అంజని -** ప్రాజెక్ట్ జెడ్, **సంగీత్-** ఒక్కక్షణం, **గీత్-** జుమాంజీ(మార్నింగ్ షో, మ్యాట్నీ), టైగర్ జిందాహై(ఫస్ట్ షో, సెకండ్ షో), **దేవీ స్క్రీన్ 1-** ఎంసీఏ, **దేవీస్క్రీన్ 2-** ఒక్కక్షణం, **దేవీస్క్రీన్ 3-** 2 కంట్రీస్, **శ్రీప్రియ-** ఎంసీఏ, **పద్మప్రియ -** హలో, **సిఅండ్‌సి 1-** ఎంసీఏ, **సిఅండ్‌సి 2-** హలో, **లక్ష్మి -** ఒక్కక్షణం, **సత్యగౌరి -** గృహం.

రైల్వే సమాచారం



సామర్లకోట: తుని రైల్వే స్టేషన్ మీదుగా రాకపోకలు సాగించే వివిధ రైళ్ల సమయాలు ఇలా ఉన్నాయి.

విజయవాడ వైపు

రైలు నెం.	రైలు పేరు			బయలుదేరే సమయం
11020	కోణార్క్	భువనేశ్వర్- ముంబై సిఎస్‌టి	ప్రతిరోజు	00.38
12552	ఏసీ ఎక్స్‌ప్రెస్	కామాఖ్య - యశ్వంత్‌పూర్	శుక్రవారం	01.03
22883	గరీబ్‌రథ్	పూరి - యశ్వంత్‌పూర్	శనివారం	01.08
17479	ఎక్స్‌ప్రెస్	పూరి - తిరుపతి	సోమ,మంగళ, గురు, శుక్ర,శని	02.04
17481	ఎక్స్‌పెస్	బిలాస్‌పూర్ - తిరుపతి	బుధ, శని	02.04
15906	వివేక్	దిబ్రూఘర్ - కన్యాకుమారి	మంగళవారం	03.33
22859	ఎక్స్‌ప్రెస్	పూరి - చెన్నై సెంట్రల్	సోమవారం	03.45
17204	భావనగర్	కాకినాడ పోర్టు - భావనగర్	గురు	04.15
22825	ఎక్స్‌ప్రెస్	షాలిమార్ - చెన్నై సెంట్రల్	బుధ	04.57
57232	ప్యాసింజర్	కాకినాడ పోర్టు - విజయవాడ	ప్రతిరోజు	05.08
17206	ఎక్స్‌ప్రెస్	కాకినాడ పోర్టు - షిరిడీ	సోమ,బుధ,శని	06.30
18645	ఈస్ట్‌కోస్ట్	హౌరా - హైదరాబాద్	ప్రతిరోజు	06.43
22851	వివేక్	సంత్రాగచి - మంగుళూరు	శుక్ర	06.57
57258	ప్యాసింజర్	కాకినాడ పోర్టు - తిరుపతి	ప్రతిరోజు	07.28
12773	ఏపీ ఎక్స్‌ప్రెస్	షాలిమార్ - సికింద్రాబాద్	గురువారం	07.58
12805	జన్మభూమి	విశాఖ - సికింద్రాబాద్	ప్రతిరోజు	08.26
17221	ఎక్స్‌ప్రెస్	కాకినాడ పోర్టు-లోకమాన్యతిలక్ టెర్మినల్	బుధ, శని	09.10
17240	సింహాద్రి	విశాఖ - గుంటూరు	ప్రతిరోజు	09.34
22415	దీదీ ఎక్స్‌ప్రెస్	విశాఖ - న్యూఢిల్లీ	బుధ,శుక్ర,ఆది	10.03
12283	స్వర్ణజయంతి	విశాఖ - హజరత్ నిజాముద్దీన్	సోమ,శుక్ర	10.24
22807	ఏపీ ఎక్స్‌ప్రెస్	సంత్రాగచి - చెన్నై సెంట్రల్	బుధ,శని	10.24
18567	ఎక్స్‌ప్రెస్	విశాఖ - కొల్లామ్	గురు	10.24
18503	ఎక్స్‌ప్రెస్	విశాఖ - సాయినగర్ షిరిడీ	గురు	11.17
13351	బొకారో	ధన్‌బాద్ /టాటానగర్ - అలప్పుజ	ప్రతిరోజు	11.53
12835	ఎక్స్‌ప్రెస్	హటియా - యశ్వంత్‌పూర్	సోమ,బుధ	11.59
12376	ఎక్స్‌ప్రెస్	అసన్‌సోల్ -చెన్నై సెంట్రల్	గురు	11.59
18637	ఎక్స్‌ప్రెస్	హటియా- యశ్వంత్‌పూర్	ఆది	11.59
18111	ఎక్స్‌ప్రెస్	టాటానగర్ - బయప్పన్నహళ్ళి	శుక్ర	11.59
57226	ప్యాసింజర్	విశాఖ -విజయవాడ	ప్రతిరోజు	12.18
12863	ఎక్స్‌ప్రెస్	హౌరా - యశ్వంత్‌పూర్	ప్రతిరోజు	12.59
12717	రత్నాచల్	విశాఖ - విజయవాడ	ప్రతిరోజు	14.36
18047	అమరావతి	హౌరా - వాస్కోడగామా	మంగళ,బుధ, శుక్ర,ఆది	14.50
17644	సర్కార్	కాకినాడ పోర్టు- చెంగల్‌పట్టు	ప్రతిరోజు	14.50
18463	ప్రశాంతి	భువనేశ్వర్-బెంగళూరు సిటీ	ప్రతిరోజు	15.12
17488	తిరుమల	విశాఖ - తిరుపతి	ప్రతిరోజు	16.20
12839	మెయిల్	హౌరా - చెన్నై సెంట్రల్	ప్రతిరోజు	16.28
12845	ఎక్స్‌ప్రెస్	భువనేశ్వర్ - యశ్వంత్‌పూర్	ఆదివారం	16.33
12660	గురుదేవ్	హౌరా - నాగర్‌కోయిల్	గురువారం	16.33
12861	లింక్	విశాఖ-హజరత్ నిజాముద్దీన్	ప్రతిరోజు	17.20
17210	శేషాద్రి	కాకినాడటౌన్-బెంగళూరు సిటీ	ప్రతిరోజు	17.53
17015	విశాఖ	భువనేశ్వర్ - సికింద్రాబాద్	ప్రతిరోజు	18.47
12727	గోదావరి	విశాఖ- హైదరాబాద్	ప్రతిరోజు	19.44
18501	ఎక్స్‌ప్రెస్	విశాఖ - గాంధీగ్రామ్	గురువారం	19.55
18401	ఎక్స్‌ప్రెస్	పూరి - ఓఖా	ఆదివారం	11.55
12737	గౌతమి	కాకినాడపోర్టు-సికింద్రాబాద్	ప్రతిరోజు	20.48
57256	ప్యాసింజర్	విశాఖ - కాకినాడ పోర్టు	ప్రతిరోజు	20.35
22801	ఎక్స్‌ప్రెస్	విశాఖ - చెన్నై సెంట్రల్	శుక్రవారం	20.58
12783	ఏపీ ఎక్స్‌ప్రెస్	విశాఖ - సికింద్రాబాద్	ఆదివారం	21.03
67296	ప్యాసింజర్	విశాఖ - రాజమహేంద్రవరం	ప్రతిరోజు	21.28
22871	ఎక్స్‌ప్రెస్	భువనేశ్వర్ - తిరుపతి	ఆదివారం	21.28
22879	న్యూఫాస్ట్ ఎక్స్‌ప్రెస్	భువనేశ్వర్ - తిరుపతి	శనివారం	21.28
12898	ఎక్స్‌ప్రెస్	భువనేశ్వర్ - పుదుచ్చేరి	మంగళవారం	21.28
22869	ఎక్స్‌ప్రెస్	విశాఖ - చెన్నై సెంట్రల్	సోమవారం	21.35
57230	ప్యాసింజర్	విశాఖ-మచిలీపట్నం-నర్సాపూర్	ప్రతిరోజు	22.28
12739	గరీబ్‌రథ్	విశాఖ - సికింద్రాబాద్	ప్రతిరోజు	22.39
12703	ఫలక్‌నుమా	హౌరా - సికింద్రాబాద్	ప్రతిరోజు	23.34
57272	ప్యాసింజర్	రాయగడ - విజయవాడ	ప్రతిరోజు	23.51

విశాఖపట్నం వైపు

రైలు నెం.	రైలు పేరు			బయలుదేరే సమయం
12704	ఫలక్‌నుమా	సికింద్రాబాద్ - హౌరా	ప్రతిరోజు	00.40
12848	ఎక్స్‌ప్రెస్	యశ్వంత్‌పూర్-భువనేశ్వర్	బుధవారం	00.50
22852	వివేక్	మంగుళూరు - సంత్రాగచి	సోమవారం	00.50
12375	ఎక్స్‌ప్రెస్	చెన్నై సెంట్రల్-అసన్‌సోల్	ఆదివారం	00.50
12836	ఎక్స్‌ప్రెస్	యశ్వంత్‌పూర్-హటియా	గురు, ఆది	00.50
17480	ఎక్స్‌ప్రెస్	తిరుపతి - పూరి	సోమ, శుక్ర	01.08
17482	ఎక్స్‌ప్రెస్	తిరుపతి - బిలాసపూర్	సోమ,శుక్ర	01.08
12551	ఏసీఎక్స్‌ప్రెస్	యశ్వంత్‌పూర్ - కామాఖ్య	ఆదివారం	01.25
57271	ప్యాసింజర్	విజయవాడ - రాయగడ	ప్రతిరోజు	02.06
12728	గోదావరి	హైదరాబాదు - విశాఖ	ప్రతిరోజు	02.22
15905	వివేక్	కన్యాకుమారి - దిబ్రూఘర్	శనివారం	02.40
22826	ఎక్స్‌ప్రెస్	చెన్నైసెంట్రల్ - షాలిమార్	శుక్రవారం	02.40
22860	ఎక్స్‌ప్రెస్	చెన్నైసెంట్రల్ - పూరి	మంగళవారం	02.40
12784	ఏసీఎక్స్‌ప్రెస్	సికింద్రాబాద్ - విశాఖపట్నం	ఆదివారం	02.49
57229	ప్యాసింజర్	మచిలీపట్నం/నర్సాపూర్/విశాఖపట్నం	ప్రతిరోజు	03.28
17016	విశాఖ	సికింద్రాబాద్ - భువనేశ్వర్	ప్రతిరోజు	03.57

వాడవాడలా జన్మభూమి పండుగ

✦ నేటి నుంచి అర్జీల స్వీకరణ ✦ పింఛన్లు, రేషన్‌కార్డుల పంపిణీకి ఏర్పాట్లు

పిఠాపురం పట్టణం, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని మంగళవారం నుంచి పండుగలా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటివరకు కార్యాలయాల్లో ఇచ్చిన అర్జీకి అతీగతీ ఉండేది కాదు. సమస్య చెప్పినా పట్టించుకునే నాథుడే కనిపించేవారు కాదు. అయిదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాల్లో పర్యటించి సభలు నిర్వహించనున్నారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇచ్చిన ప్రతి అర్జీని ఆన్‌లైన్ చేసి సమస్య పరిష్కరించనున్నారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు.

నియోజకవర్గంలో ఇదీ పరిస్థితి..

నియోజకవర్గంలోని అయిదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. ఈనెల 11 వరకు వార్డులు, గ్రామాల వారీగా సభలు నిర్వహించనున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2014లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొత్తం జన్మభూమి సభల ద్వారా అర్జీల్లో ఇప్పటివరకు నియోజకవర్గంలోని పిఠాపురం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలాల్లో 20 వేలకు పైగా సమస్యలకు పరిష్కారం చూపారు. గతంలో ఆన్‌లైన్‌లో సమస్యలను పొందుపరిచేవారు. దీంతో సమస్యలు పరిష్కరిస్తున్నారో లేదో ప్రజలు ఆన్‌లైన్ ద్వారా పరిశీలించుకుంటే తెలిసిపోయేది. నాలుగో విడద కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని రెండు పట్టణాలు, మూడు మండలాల్లోని గ్రామాల పరిధిలో 101 సభలకు గాను 6,130 అర్జీలు వచ్చాయి.

నాలుగో విడతలో నూరు శాతం..

నాలుగో విడత జన్మభూమి కార్యక్రమంలో వచ్చిన అన్ని అర్జీలను నూరు శాతం పరిష్కరించినట్లు అధికారులు ప్రకటించారు. ఇందులో పింఛన్లు, రేషన్‌కార్డులు, గ్యాస్, కొత్తగా ఇంటి రుణాలు, గతంలో కట్టేసుకున్న వాటికి రుణాలు తదితర సమస్యలకు పరిష్కారం చూపారు. స్థలాల వివాదాలు, ఇతరాత్రా సమస్యలుంటే వాటిని అధికారులు పరిష్కారం చూపకపోయినా దానికి ఉన్న ఇబ్బందులు చూపుతూ సంబంధిత అధికారికి బాధ్యతలు అప్పగించారు.

నాలుగో విడత జన్మభూమికి వచ్చిన అర్జీలు

మండలం	వార్డులు-గ్రామాలు	దరఖాస్తులు
పిఠాపురం	30	2593
పిఠాపురం రూరల్	24	1125
గొల్లప్రోలు	20	917
గొల్లప్రోలు రూరల్	10	580
యు.కొత్తపల్లి	17	915



అర్జీలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వర్మ (దాచిన చిత్రం)

పంపిణీ చేసేవి ఇవే..

ఈ జన్మభూమి కార్యక్రమంలో ప్రజలకు పలు పథకాలకు సంబంధించిన లబ్ధి చేకూర్చనున్నారు. రేషన్‌కార్డుల పంపిణీ, పింఛన్లు, ఉపాధి జాబ్‌కార్డులు, గునపాలు, షుగర్ వ్యాధిగ్రస్థులు 30 మాత్రలు, సీఎం సహాయ నిధి, గ్యాస్‌కిట్లు, ఇద్దరు ఆడిపిల్లలు ఉన్నవారికి బాండ్లు, చంద్రన్న బీమా నగదు, మిగిలిన బాండ్లు, ఇతర పథకాలకు సంబంధించిన లబ్ధిని చేకూర్చనున్నారు.

కాగితంపై సమస్య రాయొచ్చు..

ఈ సభల్లో చరవాణి సంఖ్య, రేషన్‌కార్డు, ఆధార్ కార్డు నంబర్లతో సమస్యను తెల్లకాగితంపై రాసి ఇస్తే తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు. అక్కడికక్కడే అర్జీని ఆన్‌లైన్ చేసే ఏర్పాట్లు చేశారు. ఆన్‌లైన్ చేసిన వెంటనే అర్జీదారుడి చరవాణికి సందేశం వస్తుంది. పరిష్కారమైనప్పుడు కూడా సందేశం వస్తుందని చెబుతున్నారు. అర్జీ ఇచ్చి రసీదు తీసుకోవాలని సూచిస్తున్నారు.



గత జన్మభూమి కార్యక్రమంలో అర్జీలు ఇస్తున్న ప్రజలు

వీటికి ప్రధాన్యత

జన్మభూమిలో ఈ సారి కొన్ని అంశాలకు ప్రధాన్యమివ్వనున్నారు. 2న సంక్షేమం-సంతృప్తి, 3న ఆరోగ్యం-ఆనందం, 4న స్వచ్ఛాంధ్రప్రదేశ్, 5న విద్యావికాసం, 6న మౌలిక సదుపాయాలు, 7న సహజ వనరుల అభివృద్ధి, 8న వ్యవసాయం-అనుబంధ రంగాలు, 9న సుపరిపాలన-టెక్నాలజీ, 10న విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్, 11న ఆనందలహరి కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.

సద్వినియోగం చేసుకోవాలి

అధికారులు జన్మభూమిలో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కారం చూపుతారు. ప్రజల ఇబ్బందులు తెలిపేందుకు ఇదో మంచి అవకాశం. జన్మభూమికి ప్రజలంతా హాజరై సద్వినియోగం చేసుకోవాలి. సంక్షేమ పథకాల గురించి ఈ సభల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తారు. 2 నుంచి 11 వరకు వాడవాడలా సభలు జరుగుతాయి.

- ఎస్‌వీఎస్ఎన్.వర్మ, ఎమ్మెల్యే, పిఠాపురం నియోజకవర్గం

ఈ గ్రామాల్లో...

కొత్తపల్లి, న్యూస్‌టుడే: కొత్తపల్లి మండలం రమణక్కపేట, నాగులాపల్లి గ్రామాల్లో మంగళవారం ఉదయం జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నారాయణ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజల సమస్యలను అధికారులు తెలుసుకుని పరిష్కరిస్తారన్నారు.

పిఠాపురం రూరల్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న జన్మభూమి కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభమవుతున్నట్లు ఎంపీడీవో సుబ్బారావు తెలిపారు. ఉదయం విరవ, గోకివాడ, మధ్యాహ్నం బోగాపురం, బి.ప్రత్తిపాడు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

గొల్లప్రోలు: గొల్లప్రోలు పట్టణంలోని 1, 2 వార్డులకు సంబంధించి జన్మభూమి సభ స్థానిక జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద మంగళవారం ఉదయం 9 గంటల నుంచి జరుగుతుందని కమిషనర్ ఎం.రామ్మోహనరావు తెలిపారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 3, 4 వార్డుల జన్మభూమి కార్యక్రమం ఎస్సీపేటలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద జరుగుతుందన్నారు. మండలంలోని దుర్గాడలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సభ జరుగుతుందని ఎంపీడీవో విజయథామస్ తెలిపారు.

ట్రాఫిక్ పద్మవ్యూహం

పిఠాపురం పట్టణం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేళ పిఠాపురం పట్టణంలో రహదారులు కిక్కిరిశాయి.



మార్కెట్ సమీపంలో స్తంభించిన ట్రాఫిక్

గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు పిఠాపురం తరలిరావడంతో రద్దీ పెరిగిపోయి ప్రజలు రాకపోకలకు ఇక్కట్లు ఎదుర్కొన్నారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు చర్చిసెంటర్ నుంచి మార్కెట్ మీదుగా కోటగుమ్మం వరకూ వాహనాలు భారీగా నిలిచిపోయాయి. అడుగుతీసి అడుగు వేసేందుకు కూడా వీలు లేని పరిస్థితి నెలకొంది. దీంతో పిఠాపురం నుంచి కాకినాడ వేళ్లే బస్సులు, వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. ఈ నేపథ్యంలో సాయిబాబా గుడి, చర్చిసెంటర్, మున్సిపల్ కార్యాలయాల దగ్గర నుంచి జాతీయ రహదారివైపునకు వాహనాలు మళ్లింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు మధ్యాహ్నం రెండు గంటల తరువాత పరిస్థితి అదుపులోకి రావడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. పండగ సందర్భాల్లో పోలీసులు ముందుగానే ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సంక్షేమ పథకాలను అమలు చేయాలి

పిఠాపురం పట్టణం: భవన నిర్మాణ కార్మికుల(కార్పెంటర్లు)కు సంక్షేమ పథకాలు అమలు చేయాలని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి కూరాకుల సింహాచలం, కుంచే చిన్నా డిమాండ్ చేశారు. సోమవారం పిఠాపురంలో సంఘం మహాసభ జరిగింది. 50 ఏళ్లు దాటిన వారికి వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా పాటి చిరంజీవి, అధ్యక్ష, కార్యదర్శులుగా పట్నాల గోవిందుచారి, మల్లోజు శ్రీను, ఉపాధ్యక్షుడు, జాయింట్ కార్యదర్శి గొల్లి నేలియ్య, వీరబాబు ఇతరులను ఎన్నుకున్నారు.

చెరకుతోటలో అగ్నిప్రమాదం

పిఠాపురం పట్టణం: పి.దొంతమూరులోని చెరకుతోటలో సోమవారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం జరిగింది. గ్రామానికి చెందిన కౌలు రైతులు నూకరాజు, నగసత్యనారాయణ, సూరిబాబులు కౌలుకు చేస్తున్న పొలంలో ప్రమాదం జరిగింది. విద్యుత్తు తీగలు తెగిపడడం వల్ల మంటలు వ్యాపించాయి. సుమారు రూ.2 లక్షల వరకు ఆస్తినష్టం జరిగిందని అగ్నిమాపకశాఖ అధికారులు అంచనా వేశారు.

పిఠాపురం

పాదగయలో ఎమ్మెల్యే పూజలు

పిఠాపురం పట్టణం, న్యూస్‌టుడే: దక్షిణకాశీగా విరాజిల్లుతున్న ప్రముఖ పుణ్యక్షేత్రం పిఠాపురం పాదగయను ఎమ్మెల్యే వర్మ సోమవారం సందర్శించారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఛైర్మన్ కొండేపూడి సూర్యప్రకాష్‌రావు, ఈవో చందక దారబాబులు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలు చేసి, శేషవస్త్రాలు సమర్పించారు. వేదపండితుల ఆశీర్వాచనాలు అందజేశారు.

వైభవంగా లక్షబిల్వార్చన

తాటిపర్తి(గొల్లప్రోలు), న్యూస్‌టుడే: గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో సోమవారం రాత్రి అయ్యప్పస్వామికి లక్షబిల్వార్చన వైభవంగా నిర్వహించారు. స్థానిక శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ముఖమండపం దగ్గర గారపాటి మహాలక్ష్మి గురుస్వామి ఆధ్వర్యంలో వడిసలేరుకు చెందిన రేగడమిల్లి రామ్‌దేవ్ శర్మ ఈ పూజా కార్యక్రమాన్ని చేశారు. రౌతు గంగాధర గురుస్వామి 18వ శబరిమల యాత్ర సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామి 18 మెట్లను ఏర్పాటు చేసి వివిధ రకాల పుష్పాలు, ఫలాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.



గొల్లప్రోలు- చేబ్రోలు గ్రామాల మధ్య ప్రూర్తయిన విస్తరణ పనులు

జోరుగా జాతీయ రహదారి విస్తరణ పనులు

గొల్లప్రోలు: జాతీయ రహదారి విస్తరణ పనులు జోరుగా సాగుతున్నాయి. కత్తిపూడి నుంచి కాకినాడ సమీపం వరకూ 216 జాతీయ రహదారిని 33 కిలోమీటర్ల పొడవున నాలుగు లైన్ల రహదారిగా విస్తరించే పనులను ఏడాదిన్నరకాలంగా నిర్వహిస్తున్నారు. రూ.250 కోట్లతో ఈ అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ మార్గంలో మూడుచోట్ల కొత్తగా బైపాస్‌రోడ్డు నిర్మాణ పనులు, ఒకచోట బైపాస్‌రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. గొల్లప్రోలు, చేబ్రోలు, కత్తిపూడి శివార్లలో బైపాస్‌రోడ్ల నిర్మాణ పనులు దాదాపు పూర్తికాగా మరో రెండు నెలల్లో వినియోగంలోకి రానున్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్య చాలా వరకూ పరిష్కారమవుతుంది. పిఠాపురం పట్టణ శివారు నుంచి ఉన్న బైపాస్‌రోడ్డు విస్తరణ పనులను కూడా చేపడుతున్నారు. జాతీయ రహదారి విస్తరణ పనులు పూర్తయిన అనంతరం గొల్లప్రోలు-పిఠాపురం పట్టణాల మధ్య హైవేస్ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో టోల్‌గేట్ ప్రారంభించి వచ్చే ఆదాయంతో రహదారి అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిర్ణయించారు.

సొసైటీ కార్యదర్శిగా దుర్గ

కాకినాడ క్రైం: జిల్లా ఎంప్లాయిస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ కార్యదర్శిగా ఎన్.వి.ఎస్.దుర్గ ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా ఎన్నికైన 10 మంది అభ్యర్థులలో 8 మంది మద్దతు దుర్గకు లభించింది. ఆమె ఎన్నికను ఎన్నికల కమిటీ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ దామోదర్, పోలీస్ ఐక్య సంఘం నాయకులు ఎన్నికైన కార్యదర్శితోపాటు సభ్యులను అభినందించారు.



న్యాయమూర్తికి శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీసు అధికారులు



బేతేలు ఆరాధనామందిరంలో ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు



మాజీ మంత్రి మోహన్‌రావును సత్కరిస్తున్న అభిమానులు

అంతటా నూతనోత్సాహం

సందడిగా కొత్త సంవత్సరం వేడుకలు

పిఠాపురం పట్టణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ప్రజల ఆదర అభిమానాలు ఎన్నటికీ మరువలేనివని ఎమ్మెల్యే ఎస్‌వీఎస్‌ఎన్.వర్మ అన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజలు పెద్దఎత్తున తెదేపా కార్యాలయానికి చేరుకున్నారు. నియోజకవర్గంలోని అన్నిశాఖల అధికారులు కూడా ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వర్మ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను మెరుగు పరచడం వల్లే ప్రజాభిమానం పొందగలిగానన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

✪ నియోజకవర్గంలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. ఊరూవాడా నూతనోత్సాహం వెల్లివిరిసింది. పట్టణంలోని సీతయ్యగారితోట వైకాపా కార్యాలయంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ పెండెం దొరబాబు ఆధ్వర్యంలో నూతన సంవత్సర కేక్‌ను కత్తిరించారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా తరలివచ్చారు. మాజీమంత్రి కొప్పన మోహనరావు ఇంటి వద్ద నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం నుంచి అభిమానులు తరలివచ్చి కొప్పన దంపతులను సన్మానించారు. పిఠాపురంలోని అదనపు జిల్లాకోర్టు న్యాయమూర్తి లక్ష్మీనరసింహారెడ్డికి సీఐ అప్పారావు, ఎస్సైలు శుభాకాంక్షలు తెలిపారు. జగ్గయ్య చెరువు ప్రాంతంలో నివాసముంటున్న సీనియర్ సివిల్ జడ్జి డి.అమ్మన్నరాజా, జూనియర్ సివిల్ జడ్జి కె.హరిబాబులకు కూడా పోలీసులు, న్యాయవాదులు, అభిమానులు శుభాకంక్షలు చెప్పారు. పాత యాదవ వీధిలో ఆ సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు, జిల్లా కోర్టు ఏపీపీ మొల్లి నాగమరిడిరాజు కేక్‌ను కత్తిరించారు.

గొల్లప్రోలు: గొల్లప్రోలు పట్టణం, మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. గొల్లప్రోలు నగర పంచాయతీ అధికారులు, సిబ్బందితో కలిసి ఛైర్మన్ శీరం మాణిక్యం కేకును కోసి పంచారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ఛైర్మన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వన్నెపూడిలో ఎంపీపీ బవిరిశెట్టి సత్యఅనంతలక్ష్మి, మండల తెదేపా అధ్యక్షుడు బవిరిశెట్టి రాంబాబు నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. ఎంపీడీవో విజయథామస్, మండల పరిషత్తు, విద్యాశాఖ, రెవెన్యూ, ఇతరశాఖల అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు ఎంపీపీను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తాటిపర్తిలో జడ్పీటీసీ సభ్యుడు మడికి సన్యాసిరావు, గొల్లప్రోలు పోలీసుస్టేషన్‌లో ఎస్సై బి.శివకృష్ణ, మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో విజయథామస్ కేకును కోశారు.

ఆలయాల్లో పూజలు.. చర్చిల్లో ప్రార్థనలు

గొల్లప్రోలు: గొల్లప్రోలు పట్టణం, మండలంలో వివిధ గ్రామాల్లోని చర్చిల్లో నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక బేతేలు ఆరాధనామందిరంలో ఆదివారం రాత్రి నుంచి ప్రారంభమైన ఆరాధనా కార్యక్రమాలు సోమవారం సాయంత్రం వరకు కొనసాగాయి. ఈబీసీకాలనీలోని హోలీచర్చిలో పాస్టర్ మార్కు ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక ఆరాధనా కార్యక్రమం అనంతరం 150 మంది పేదలకు దుప్పట్లు, చీరలు మున్సిపల్ ఛైర్మన్ శీరం మాణిక్యం పంపిణీ చేశారు. పట్టణం, మండలంలోని వివిధ ఆలయాల్లో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. నూతన సంవత్సర ప్రారంభం సందర్భంగా భక్తులు పూజలు నిర్వహించారు.



ఎమ్మెల్యే వర్మకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు, ఉద్యోగులు

కొత్తపల్లి: కొత్తపల్లి మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులు, విద్యార్థులు ఒకరికొకరు గ్రీటింగ్స్ పంచుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకొన్నారు. వాకతిప్పలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి రావు చిన్నారావు కార్యాలయంలో అభిమానులు, కార్యకర్తల మధ్య కేక్ కోశారు.

సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: సమాజానికి ఉపాధ్యాయులు మార్గదర్శకులని జిల్లా పరిషత్తు ఛైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్తు కార్యాలయంలో సోమవారం పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం కాలమానిని (క్యాలెండర్) ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఉన్న గౌరవం సమాజంలో ఎవరికీ ఉండదన్నారు. సాధారణ పంచాయతీ సభ్యుడి నుంచి రాష్ట్రపతి స్థాయి పదవిలో ఉన్న వ్యక్తులకు గురువులే మార్గదర్శకులన్నారు. సంఘాల పరంగా తమ సమస్యల కోసం పోరాడటంలో తప్పులేదని, అదే సమయంలో విద్యాప్రమాణాల పెంపునకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ సంఘ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చింతాడ ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

పిఠాపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజలంతా ఆధ్యాత్మిక భావాలు పెంపొదించుకుంటే మానసిక ప్రశాంతత చేకూరతుందని పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా అన్నారు. శ్రీవిశ్వవిజ్ఞాన ఆధ్యాత్మిక పీఠంలో నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఆధాత్మిక సభ జరిగింది. దీనికి నన్నయ్య విశ్వవిద్యాలయం వీసీ ముత్యాలునాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలనే అనే అంశంపై అవగాహన కల్పించారు. సమయాన్ని వృథా చేయడం వల్ల విజయాన్ని చేరుకోవడం కష్టమవుతుందన్నారు. ఉమర్ ఆలీషా మాట్లాడుతూ ఒత్తిళ్ల నుంచి విముక్తి కలగాలంటే ఆధ్యాత్మికతవైపు మళ్లాలన్నారు. ప్రజలు ఇంటింటా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం వీసీ ముత్యాలునాయుడిని సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఠం కన్వీనర్లు సూరిబాబు, అల్లవరపు నగేష్ తదితరులు పాల్గొన్నారు.



నన్నయ వీసీ ముత్యాలునాయుడికి జ్ఞాపిక అందిస్తున్న డాక్టర్ ఉమర్ ఆలీషా

వ్యక్తి అదృశ్యంపై కేసు

కొండెవరం(కొత్తపల్లి), న్యూస్‌టుడే: వ్యక్తి అదృశ్యంపై కొత్తపల్లి పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల వివరాల ప్రకారం.. కొత్తపల్లి మండలం కొండెవరం గ్రామానికి చెందిన కేదవశెట్టి సత్తిబాబు గత నెల 30న బయటికి వెళ్తున్నానని చెప్పి ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. అప్పటి నుంచి బంధువుల వద్ద, ఇతర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో కుటుంబ సభ్యులు సోమవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

పేకాట శిబిరంపై దాడి

గోర్స(కొత్తపల్లి), న్యూస్‌టుడే: కొత్తపల్లి పోలీసులు పేకాట శిబిరంపై సోమవారం దాడి చేసి ఎనిమిది మందిని అరెస్టు చేశారు. కొత్తపల్లి మండలం గోర్స వెలమపేటలో గత నెల 31 అర్ధరాత్రి కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతుండంగా సమాచారం అందుకున్న ఎస్సై కె.వి.ఎస్ సత్యనారాయణ సిబ్బందితో కలిసి శిబిరంపై దాడులు చేశారు. ఎనిమిది మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.8,480 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

రేషన్‌కార్డుల కోసం 450 దరఖాస్తులు

గొల్లప్రోలు: పట్టణం, మండలంలోని వివిధ గ్రామాల నుంచి కొత్తగా రేషన్‌కార్డుల కోసం 450 దరఖాస్తులు రాగా 410 దరఖాస్తులను ఆన్‌లైన్ చేసినట్లు తహసీల్దారు వై.జయ తెలిపారు. వచ్చిన దరఖాస్తుల్లో రేషన్‌కార్డులు పొందేందుకు అర్హమైనవిగా 410 నిర్ధారణ కావడంతో ఆన్‌లైన్ చేశామన్నారు. కొత్తకార్డులు విడుదలకాగానే గొల్లప్రోలు పట్టణంలో వార్డులవారీగా, మండలంలో గ్రామాలవారీగా పంపిణీ చేస్తామన్నారు.

ప్రత్తిపాడు

చలనచిత్రాలు ఏలేశ్వరం: వెంకటసూర్య - ఎం.సి.ఎ., జయశ్రీ - 2 కంట్రీస్, రౌతులపూడి - మహాలక్ష్మి - ఎం.సి.ఎ., కత్తిపూడి - శ్రీసత్యనారాయణ - హలో, తుని: వీర్రాజు - 2 కంట్రీస్, శ్రీనివాసా - ఎం.సి.ఎ., పాయకరావు పేట: గౌతమ్ - 2 కంట్రీస్, సాయిమహల్ - హలో, సూర్యమహల్ - ఒక్క క్షణం, ఎస్వీసీ శ్రీలక్ష్మి - ఎంసీఏ, కాకరాపల్లి: శ్రీలక్ష్మి - ఎం.సి.ఎ.

పల్లె కబుర్లు

లింగంపర్తి : గ్రామంలోని పార్వతీ భోగేశ్వరస్వామి ఆలయాన్ని భక్తులు దర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.
భద్రవరం : సామాజిక భద్రత పథకం ద్వారా మంజూరైన పింఛన్ల పంపిణీ గ్రామంలో ప్రారంభమైంది.

– న్యూస్‌టుడే, ఏలేశ్వరం



పెద్దనాపల్లిలో వాలీబాల్ ఆటలో విద్యార్థులు

అసౌకర్యాలున్నా... ఆటలంటే మక్కువే

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : గ్రామాల్లో విద్యార్థులు, యువకులకు క్రీడలపై ఆసక్తి ఎక్కువైంది. గతంతో పోలిస్తే అందుబాటులో ఉన్న కొద్దిపాటి స్థలంలోనే ఆటలు ఆడుతూ తమ ఇష్టాన్ని చాటి చెబుతున్నారు. ప్రధానంగా గ్రామాల్లో ఆటలకు చోటే లేకుండా పోతోంది. పరిమితంగా ఉన్న పాఠశాల ప్రాంగణాల్లోనే ఆటలు ఆడుతున్నారు. పెద్దనాపల్లిలో అసౌకర్యాల మధ్యే విద్యార్థులు నిత్యం ఖాళీ సమయాల్లో వాలీబాల్ ఆడతారు. ఓపక్క గడ్డి, ఇనుప సామగ్రి ఉన్నా లెక్కచేయకుండా ఆటలాడుతూ తమ మక్కువను తెలియజెబుతున్నారు. సౌకర్యాలు కల్పిస్తే మరింతగా రాణిస్తామని కోరుతున్నారు.

నిర్మాణం అదిరింది.. ముహూర్తం కుదరనంది!

న్యూస్‌టుడే, రౌతులపూడి

మండల కేంద్రంలో ప్రజలకు సేవలందించే భవనాల ప్రారంభానికి నోచుకోక ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. రూ. లక్షల వ్యయంతో నిర్మించిన భవనాలను ప్రారంభించక ఉపయోగానికి దూరంగా ఉన్నాయి.

ఏళ్లు గడుస్తున్నా.. పట్టించుకోరేం..

రౌతులపూడి ప్రత్యేక మండలం 2002లో ఏర్పడింది. 2005లో మండల పరిషత్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. అప్పట్నుంచి అద్దెభవనంలోనే కార్యకలాపాలు సాగుతున్నాయి. ఇరుకైన గదులతో సమావేశాలు నిర్వహించుకోవడానికి, కార్యకలాపాలు సాగించడానికి ఉద్యోగులు ఇబ్బందులు తప్పడం లేదు. కార్యాలయానికి వచ్చే ప్రజానీకానికి సౌకర్యాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. మండల పరిషత్ కార్యాలయ నిర్మాణానికి దశలవారీగా రూ.80 లక్షలు విడుదల కావడంతో 2008 లో నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అప్పట్నుంచి ఇప్పటివరకూ పనులు కొనసాగుతున్నాయే తప్ప పూర్తి కాలేదు. ఏళ్ల కాలంగా నిర్మాణ పనులు జరుగుతుండడంతో అంతా ఇబ్బందిపడుతున్నారు. కింది అంతస్తు పనులు పూర్తికావడంతో ఇక్కడ కార్యాలయం నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

స్వయం సహాయక సంఘాలకు తప్పని ఇబ్బందులు

మండల పరిధి గ్రామాల్లోని మహిళా సంఘాల సభ్యులు సభలు, సమావేశాలు నిర్వహించుకోవడానికి ప్రభుత్వం మండల కేంద్రాల్లో 2012లో స్త్రీశక్తి భవనాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా రౌతులపూడిలో రూ.25లక్షల నిధులు ఖర్చుచేసి భవన నిర్మాణం చేపట్టారు. అది పూర్తయ్యి ఏడాది గడుస్తున్నా ప్రారంభంలో జాప్యంతో మహిళలకు ఇబ్బందులు తప్పడం లేదు. వెలుగు కార్యకలాపాలు సాగిస్తున్న మండల మహిళా సమాఖ్య కార్యాలయాన్నే సమావేశాలకు ఉపయోగించుకుంటున్నారు. దాంతో అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులకు ఇక్కట్లు తప్పడం లేదు. పూర్తి స్థాయిలో తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయం లేదు. అధికారులు స్పందించి భవనాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అంతా కోరుతున్నారు.



అసంపూర్తి పనులతో మండల పరిషత్ కార్యాలయం



పనులు పూర్తయినా.. ప్రారంభం కాని స్త్రీశక్తి భవనం

త్వరలోనే ప్రారంభిస్తాం



మండల పరిషత్ కార్యాలయ పనులు త్వరలోనే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం. ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి స్త్రీశక్తి భవన విషయాన్ని తీసుకెళ్లి త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం.

– జి.వాసుదేవరావు, మండల ఇంజినీరింగ్ అధికారి, రౌతులపూడి



శుభ్రపడిన ఏలేశ్వరం చర్చి వెనుక వీధి

తొలగిన వ్యర్థాలు

స్పందనకు వందనం

పట్టణంలోని ఆర్‌సీఎం చర్చి వెనుక వీధిలో కాలువను శుభ్రం చేశారు. వ్యర్థాలను చెంతనే ఉన్న రహదారి అంచుపై వేశారు. వెంటనే తొలగించకపోవడంతో వ్యర్థాలు క్రమేపీ రహదారిపై చేరి రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని, తొలగించాలని ఆ ప్రాంతానికి చెందిన అప్పారావు అనే వ్యక్తి వాట్సాప్ ద్వారా సమస్యను చూపుతూ చిత్రాన్ని పంపారు. ఈ నేపథ్యంలో వ్యర్థాలు తొలగించాలి.. శీర్షికన డిసెంబరు 6వ తేదీన 'ఈనాడు'లో చిత్ర వార్త ప్రచురితమైంది. పారిశుద్ధ్య తనిఖీ అధికారి ప్రసాద్ చొరవతో వ్యర్థాలను సిబ్బంది తొలగించి డంపింగ్ యార్డుకి తరలించారు.

– న్యూస్‌టుడే, ఏలేశ్వరం

సమస్యను సచిత్రంగా పంపండి

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే...
మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సాప్ నెంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి. నియోజకవర్గంలోని ఏ గ్రామం వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు.

వాట్సాప్ నంబరు: 80085 65588

నేటి నుంచి గ్రామీణంలో జన్మభూమి సభలు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఎంపీడీవో రత్నకుమారి సోమవారం తెలిపారు. ఏలేశ్వరం గ్రామీణ మండలంలో జనవరి రెండో తేదీ నుంచి 9వ తేదీ వరకు జన్మభూమి గ్రామ సభలు జరుగుతాయన్నారు. వివరాలను ఆమె వెల్లడించారు. ప్రతి రోజూ ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలుగా సభలు నిర్వహిస్తామన్నారు. రెండో తేదీన ఉదయం మర్రివీడు, మధ్యాహ్నం జె.అన్నవరం, 3న తూర్పులక్ష్మీపురం, రమణయ్యపేట, 4న సి.రాయవరం, తిరుమాలి గ్రామాల్లోనూ, అయిదో తేదీన లింగంపర్తిలో సభలు జరుగుతాయి. యర్రవరం, పెద్దనాపల్లి గ్రామాల్లో 6న, 8న భద్రవరం, పేరవరంలో, 9న సిరిపురం గ్రామంలోనూ జన్మభూమి-మాఊరు గ్రామ సభల నిర్వహణకు ఏర్పాట్లు చేశామన్నారు. లిఖిత పూర్వకంగా అర్జీలు ఇవ్వాలని ఎంపీడీవో సూచించారు.



రత్నకుమారి, ఎంపీడీవో

విజయవంతం చేయండి

రౌతులపూడి, న్యూస్‌టుడే : మండలంలోని ప్రధానోపాధ్యాయులంతా జన్మభూమి-మాఊరు సభలను విజయవంతం చేయాలని ఎంఈవో ఎస్వీనాయుడు సూచించారు. సోమవారం మండలవనరుల కేంద్రంలో సమావేశం నిర్వహించి చర్చించారు. కార్యక్రమంలో భాగంగా రోజువారీ చేపట్టాల్సిన కార్యక్రమాలను తెలియజేశారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించాలని సూచించారు.

అర్జీతో ఆధార్ జతచేయాల్సిందే..

పత్తిపాడు, న్యూస్‌టుడే: జన్మభూమి గ్రామసభల్లో అర్జీదారులు తమ ఆధార్ నకలును జతచేసి దరఖాస్తులు అందజేయాలని ఎంపీడీవో వెంకటాచలం తెలిపారు. ప్రతి అర్జీ ఆన్‌లైన్ అవుతుందని చెప్పారు. మంగళవారం నుంచి జరిగే గ్రామసభల నిర్వహణపై గ్రామకార్యదర్శులు వివిధ శాఖల సిబ్బందితో సమావేశమయ్యారు. నిర్వహణపై సూచనలిచ్చారు.

మండలంలోని 20 పంచాయతీల్లో జరిగే జన్మభూమి-మాఊరు వివరాలు వెల్లడించారు. జనవరి 2న పోతులూరు, వాకపల్లి, ఉద్దండ జగన్నాథపురం, 3న ఏలూరు, చినశంకర్లపూడి, 4న బురదకోట, పెద్దిపాలెం, ఇ.గోకవరం, 5న రాచపల్లి, ఒమ్మంగి, 6న శరభవరం, బవురువాక, ఉత్తరకంచి, 8న చింతలూరు వెంకటనగరం లంపకలోవ, 9న పెదశంకర్లపూడి, 10న ధర్మవరం ప్రత్తిపాడుల్లో గ్రామసభలు జరుగుతాయి.

అభివృద్ధికి పునరంకితమవుదాం : ఎమ్మెల్యే వరుపుల

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : మండలంలోని లింగంపర్తిలో ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు ఇంటి వద్ద సోమవారం సందడి నెలకొంది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న అభిమానులు, అధికారులు ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధికి పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. ఏలేశ్వరం మండల తెదేపా కన్వీనర్ గొల్లపల్లి బుజ్జి తదితరులు గజమాలతో ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, డీసీసీబీ ఛైర్మన్ రాజాను అభినందించారు. జడ్పీటీసీ సభ్యుడు జ్యోతుల పెదబాబు, తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త పర్వత రాజబాబు, ప్రచార కార్యదర్శి పర్వత సురేష్, ఏఎంసీ ఛైర్మన్ కొమ్ముల కన్నబాబు, ప్రత్తిపాడు తెదేపా కన్వీనర్ గొంతిన సురేష్ తదితర నాయకుల ఆధ్వర్యంలో కార్యకర్తలు లింగంపర్తి తరలివచ్చారు. ఏలేశ్వరంలో ఛైర్‌పర్సన్ కొప్పాడ పార్వతి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు పైల సుభాష్ చంద్రబోస్, మాజీ సర్పంచి అలమండ చలమయ్య, జడ్పీటీసీ మాజీ సభ్యుడు శిడగం వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ సామంతుల సూర్యకుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు బొదిరెడ్డి గోపీకి అభిమానులు శుభాకాంక్షలు చెప్పారు.



లింగంపర్తిలో ఎమ్మెల్యే సుబ్బారావు, డీసీసీబీ ఛైర్మన్ రాజాను గజమాలతో అభినందిస్తున్న నాయకులు



కొత్త యర్రవరంలో నిర్మాణం

అంగన్‌వాడీకి సమకూరనున్న భవనం

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : మండలంలోని కొత్త యర్రవరంలో అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. భవన నిర్మాణానికి రూ.8లక్షలు మంజూరయ్యాయి. దీర్ఘకాలంగా నిర్మాణం పునాదికి పరిమితమైంది. పనులు నత్తనడకన నిర్వహిస్తుండడంతో జడ్పీటీసీ సభ్యుడు జ్యోతుల పెదబాబు చొరవ చూపారు. సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. అంగన్‌వాడీ కేంద్రం ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతుండడంతో అవస్థలు ఏర్పడుతున్నాయి. పనులు వేగం పుంజుకోవడంతో త్వరలో భవనం అందుబాటుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

ప్రత్తిపాడు

నియోజకవర్గంలో నేడు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలోని గీతాశ్రమంలో ఆధ్యాత్మిక సమావేశం నిర్వహిస్తామని కార్యదర్శి నడిశెట్టి తిరుపతిరావు తెలిపారు. ★ ఏలేశ్వరం మండలంలోని మర్రివీడు, జె.అన్నవరం గ్రామాల్లో జరిగే జన్మభూమి-మా ఊరు సభల్లో ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు పాల్గొంటారు.

రౌతులపూడి : శంఖవరం మండలం మండపం, అన్నవరం, రౌతులపూడి మండలం దిగువశివాడ, గంగవరం గ్రామాల్లో నేడు జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎంపీడీవో ఎం.శ్రీను తెలిపారు. అన్నిశాఖల అధికారులు కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.

నేడు అన్నవరంలో జన్మభూమి కార్యక్రమం

అన్నవరం, న్యూస్‌టుడే : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా నేడు అన్నవరంలో కార్యక్రమం నిర్వహించనున్నామని సర్పంచి రాజాల గంగాభవానీ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు జరిగే జన్మభూమి సభలో ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు పాల్గొంటారన్నారు.

తాటాకు ఇల్లు దగ్ధం.. వృద్ధురాలికి గాయాలు

రౌతులపూడి, న్యూస్‌టుడే : శంఖవరం మండలం వి.వెంకటాపురం గ్రామంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన అగ్నిప్రమాదంలో వృద్ధురాలికి గాయాలయ్యాయి. గ్రామంలో తాటాకింటిలో ఎం.సీతాయమ్మ(70) నివసిస్తోంది. తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో ఇల్లు దగ్ధమైంది. స్థానికులు సీతాయమ్మను రక్షించి సపర్యలు చేశారు. గ్రామస్థులు రెవెన్యూ సిబ్బందికి సమాచారమిచ్చారు.

తోడడం కాదు.. వాడడం తెలుసు

❒ బావి చుట్టూ బోలెడు పంటలు... ❒ సమష్టి వ్యవసాయంతో స్వల్పకాలంలో ఆదాయం ఇచ్చే సాగు

న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

బావి నీటిని ఒకే పంటకోసం తోడేసుకోవడం కాదు.. పలు పంటలకు పొదుపుగా వాడుకోవడం తెలియాలి. స్వల్పకాలిక దిగుబడులను అందించే సాగు చేసి బిజీ అయిపోవాలి. నుయ్యి చుట్టూ ఆదాయాన్ని వెతుక్కోవాలి. ఖరీఫ్ అయ్యాక నేలను బోసిపోనివ్వకూడదు. ఇదే ప్రయత్నం వాకపల్లిలో ఉంది. తక్కువ పెట్టుబడి, ఎక్కువ ఆదాయం ఆనప సాగులో సాధిస్తున్నారు. రెండు నెల్లలో దిగుబడి సాధించాలని క్యాలీఫ్లవర్ పంట పండిస్తున్నారు. మరోపక్క పందిరి చిక్కుడుతో ఆదాయం గడిస్తున్నారు. వంగ, టమాటా.. పచ్చి మిరిప.. ఇతర కూరగాయల దిగుబడులు సాధిస్తున్నారు. మరోపక్క కూర అరటి, చక్ర కేళి. కొబ్బరి సాగవుతున్నాయి. వెరసి 8 ఎకరాల్లో వ్యవ'సాయం' అవుతోంది.

ప్రతీ చుక్కా పంటే..!

వాకపల్లి పరిసర ప్రాంతాల్లో నేలబావులున్నాయి. రైతు, సర్పంచి రొంగల నాగేశ్వరరావు పొలంలోని బావి నీరు మాత్రం అన్ని కాలాల్లోనూ పంట పండించడానికే సద్వినియోగం అవుతోంది. ఆరుగురు రైతులు సమష్టి వ్యవసాయానికి ఈ బావి ఆధారంగా ఉంది. చక్కని జలాలుండడం వల్ల తోడిన నీరు మరునాటికి ఊరడం ఇక్కడ బలం. ఆ నీటిని ఒబ్బిడిగా పండిచుకోవడం వల్ల ఎకరాకు రూ.లక్షకు తగ్గకుండా ఉత్పత్తిని అందిస్తోంది. బావికి మోటారు ఏర్పాటుచేసి ఆరు అంగుళాల బోరు మాదిరి నీటిని తోడుకుంటారు. అందరి రైతుల చేలకు నీరందేలా ఏర్పాటు చేసుకొన్నారు. ఏడు గంటలపాటు బావిలోంచి నీరు తోడితే.. చుట్టూ పంటలకు ఓ తడి సరిపోతోంది. మరునాటికి మళ్లీ నీరు ఊరుతుంది. బావి ఆయకట్టులో పల్లంలో వరి సాగు చేస్తారు. మండు వేసవైనా పచ్చని పంటలకు బావిదే బాధ్యత. పాడి పరిశ్రమకు అవసరమైన గడ్డి కూడా పెంచుతున్నారు.

ఆనప.. ఆదాయం..

ఖరీఫ్, రబీ మార్పు తెలీకుండానే పంటలు బావి చుట్టూ చకచకగా మారుతుంటాయి. ఆనప పాదు పెడితే నేలనే దాచేస్తుంది. ఈ బావి సమీపంలో ఎకరానికి పైగా ఆనప పాదులే ఉంటాయి. రూ. 5 వేలు పెట్టుబడి.. హైవేకు చేర్చి అక్కడి నుంచి నేరుగా విశాఖ మార్కెట్టులో అమ్ముకుంటామని రైతు నాగేశ్వరరావు చెప్పారు. అన్ని ఖర్చులు పోను రూ. 40వేలు ఆదాయాన్నిస్తుందని, నెండు నెలల పాటు శ్రమిస్తామని చెపుతున్నారు. అదనుకు నీరు పెట్టడం, కోత, రవాణా ఖర్చులు తప్ప ఎరువులు, మందులకు ఖర్చు పెట్టనని చెప్పారు.

★ బావి సమీపంలోనే ఒక ఎకరంలో బొట్టా సూర్యారావు క్యాలీఫ్లవర్ సాగు చేపట్టారు. ఖాళీగా ఉండలేక.. బావినీటి భరోసా ఉందని సాగు చేస్తున్నాను. ఖర్చులు పోను రూ. 25వేలు ఆదాయం చూస్తాను. విత్తనాలకు రూ. 400 ఖర్చు.. ఎరువులకు పెట్టుబడులు తప్పవని చెబుతున్నారు.

★ పక్క మడిలోకి వస్తే అవ్వా తాతయ్యలు అనే యువకుడి చిక్కుడు సాగు కనిపిస్తుంది. కౌలుకు తీసుకొని చిక్కుడు సాగు మొదలెట్టారు. దిగుబడి వస్తోంది. పందిరి ఏర్పాటుతో సహా ఎకరాకు రూ. 20 వేలు ఖర్చయినా.. పెట్టుబడులుపోను సాగు సానుకూలమేనని చెబుతున్నాడీయన. విత్తనం నాటినప్పటినుంచి విశాఖ మార్కెట్‌లో అమ్ముకొనే వరకూ శ్రద్ధగా ఉంటామని తెలిపారు.


క్యాలీఫ్లవర్ సాగులో రైతు సూర్యారావు


పొలం నుంచి ఆనప కాయలు విశాఖ మార్కెట్‌కు తరలిస్తున్న రైతు


ఎల్లకాలం నీరందించే బావి

రైల్వే సమాచారం



తుని పట్టణం: తుని రైల్వే స్టేషన్ మీదుగా రాకపోకలు సాగించే వివిధ రైళ్ల సమయాలు ఇలా ఉన్నాయి.

అన్నవరం నుంచి విజయవాడ వైపునకు..

రైలు నెం.	రైలు పేరు, ఎక్కడి నుంచి ఎక్కడికి	సమయం
17479	ఎక్స్‌ప్రెస్, పూరి - తిరుపతి (బుధ, ఆదివారం తప్ప)	01.32
17481	ఎక్స్‌ప్రెస్, బిలాస్‌పూర్ - తిరుపతి (బుధ, ఆదివారాలు మాత్రమే)	01:32
18645	ఈస్ట్ కోస్ట్, హౌరా - హైదరాబాద్	06:08
12805	జన్మభూమి, విశాఖపట్నం - సికింద్రాబాద్	08:00
17240	సింహాద్రి, విశాఖపట్నం - గుంటూరు	09:00
57226	ప్యాసింజర్, విశాఖపట్నం - విజయవాడ	11:49
13351	బొకారో, ధన్‌బాద్ - అలప్పుజ	11:19
12717	రత్నాచల్, విశాఖపట్నం - విజయవాడ	14:20
18463	ప్రశాంతి, భువనేశ్వర్ - బెంగళూరు	14:45
17488	తిరుమల, విశాఖపట్నం - తిరుపతి	15:49
12839	మెయిల్, హౌరా - చెన్నై సెంట్రల్	16:01
12861	లింక్, విశాఖపట్నం - హజరత్ నిజాముద్దీన్	16:53
17015	విశాఖ, భువనేశ్వర్ - సికింద్రాబాద్	18:20
12727	గోదావరి, విశాఖపట్నం - హైదరాబాద్	19:13
57256	ప్యాసింజర్, విశాఖపట్నం - కాకినాడ పోర్టు	19:22
22801	ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం - చెన్నై సెంట్రల్(శుక్రవారం మాత్రమే)	20:29
12783	ఏసీ ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం - సికింద్రాబాద్ (ఆదివారం)	20:34
67296	ప్యాసింజర్, విశాఖపట్నం - రాజమహేంద్రవరం	20:45
57230	ప్యాసింజర్, విశాఖపట్నం - మచిలీపట్నం	22:01
57272	ప్యాసింజర్, రాయగడ - విజయవాడ	23:08

అన్నవరం నుంచి విశాఖపట్నం వైపు

రైలు నెం.	రైలు పేరు, ఎక్కడి నుంచి ఎక్కడికి	సమయం
17480	ఎక్స్‌ప్రెస్, తిరుపతి - పూరి (సోమ, శుక్రవారం తప్ప)	01:39
17482	ఎక్స్‌ప్రెస్, తిరుపతి - బిలాస్‌పూర్ (సోమ, శుక్రవారం మాత్రమే)	01:39
57271	ప్యాసింజర్, విజయవాడ - రాయగడ	02:46
12728	గోదావరి, హైదరాబాద్ - విశాఖపట్నం	02:54
12784	ఏసీ ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్ - విశాఖపట్నం(ఆదివారం)	03:14
57229	ప్యాసింజర్, మచిలీపట్నం - విశాఖపట్నం	04:03
17016	విశాఖ, సికింద్రాబాద్ - భువనేశ్వర్	04:25
57255	ప్యాసింజర్, కాకినాడ - విశాఖపట్నం	05:54
17487	తిరుమల, తిరుపతి - విశాఖపట్నం	07:29
22802	ఎక్స్‌ప్రెస్, చెన్నై సెంట్రల్ - విశాఖపట్నం (ఆదివారం)	08:19
12718	రత్నాచల్, విజయవాడ - విశాఖపట్నం	09:32
12840	మెయిల్, చెన్నై సెంట్రల్ - హౌరా	10:19
18464	ప్రశాంతి, బెంగళూరు - భువనేశ్వర్	10:28
12862	లింక్, హజరత్ నిజాముద్దీన్ - విశాఖపట్నం	10:44
13352	బొకారో, అలప్పుజ - ధన్‌బాద్	11:35
67295	ప్యాసింజర్, రాజమహేంద్రవరం - విశాఖపట్నం	13:00
57225	ప్యాసింజర్, విజయవాడ- విశాఖపట్నం	14:28
17239	సింహాద్రి, గుంటూరు - విశాఖపట్నం	14:37
12806	జన్మభూమి, సికింద్రాబాద్ - విశాఖపట్నం	16:55
18646	ఈస్ట్‌కోస్ట్, హైదరాబాద్ - హౌరా	20:36

- న్యూస్‌టుడే, అన్నవరం

ఆరంభం వేడుకగా...

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే : ఆంగ్లసంవత్సరాది సందర్భంగా సోమవారం ఎక్కడికక్కడ వేడుకలు జరిగాయి. కేకులు కోసి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. సిబ్బంది తమ అధికారులను, శ్రేణులు తమ నేతలను కలిసి 'కొత్త' సందడి చేశారు. ప్రత్తిపాడు మండల పరిషత్‌లో ఎంపీపీ బత్తుల లోవకుమారి నాగార్జున ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఎంపీడీవో వెంకటాచలం, ఈవోపీఆర్డీ బాలసుబ్రహ్మణ్యం, ఏపీవో కొండలరావు, జేఈ శ్రీనివాసరావు, కార్యదర్శులు, ఉపాధి సిబ్బందితో కలిసి ఎంపీపీ కేకు కోశారు. 2018లో మండలాన్ని అన్నిరంగాల్లోనూ ముందుకు తీసుకెళ్లేందుకు సమష్టి కృషి చేయాలని కోరారు. కార్యాలయ సిబ్బంది మూర్తి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో తహసీల్దారు నాగమల్లేశ్వరరావు, పర్యవేక్షకులు వెంకటేశ్వరరావు, సిబ్బంది నూతన సంవత్సర వేడుకలు చేశారు. ఇటీవల జరిగిన రెవెన్యూ క్రీడల్లో ప్రతిభ కనబరచిన తహసీల్దారును సిబ్బంది, వీఆర్‌వోలు అభినందించారు. మండల వనరుల కేంద్రంలో ఉపాధ్యాయులు ఎంఈవో రాజబాబు వేడుకలు చేశారు.


శంఖవరంలో పర్వత పూర్ణచంద్రప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు, కార్యకర్తలు

ఉత్సాహంగా వేడుకలు

రౌతులపూడి, న్యూస్‌టుడే : రౌతులపూడి, శంఖవరం మండలాల్లో ప్రజలు సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకున్నారు. గృహాల ముందు వివిధ రంగులతో ముగ్గులు అలంకరించారు. బంధుమిత్రులకు శుభాకాంక్షలు తెలిపి సంతోషాన్ని వ్యక్తం చేశారు. కుటుంబసభ్యులు, స్నేహితులతో కలిసి నూతన సంవత్సర కేకును కోసి వేడుక జరుపుకున్నారు. శంఖవరం, రౌతులపూడి మండలాల్లో అధికారులకు సిబ్బంది పుష్పగుచ్ఛాలు, మిఠాయిలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

శంఖవరం మండలంలో : శంఖవరంలో వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త పర్వత పూర్ణచంద్రప్రసాద్ ఇంట నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గవ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. సత్కరించారు. నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో అభివృద్ధి పథంలో ఉండాలని ప్రసాద్ ఆకాంక్షించారు. తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త పర్వత రాజుబాబు, తెదేపా మండలాధ్యక్షుడు బద్ది రామారావు, ఎంపీపీ బద్దిమణి, జడ్పీటీసీ సభ్యురాలు బచ్చలగంగ, తెదేపా జిల్లా ప్రచార కార్యదర్శి పర్వత సురేష్, వెన్నా శివలకు మండలంలోని నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.


ప్రత్తిపాడు మండల పరిషత్‌లో కేకు కోస్తున్న ఎంపీపీ లోవకుమారి, ఎంపీడీవో వెంకటాచలం తదితరులు

రౌతులపూడి మండలంలో : ఎ.మల్లవరం గ్రామంలో ఎమ్మెల్సీ లక్ష్మీశివకుమారి గృహానికి వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు చేరుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్సీ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ భాస్కరబాబు, జడ్పీటీసీ సభ్యుడు సత్తిబాబు, సర్పంచి పైల సాంబశివరావు, వాసిరెడ్డి భాస్కరబాబు, వాసిరెడ్డి జమీలు, గొల్లు చినదివాణం, తెదేపా మండలాధ్యక్షుడు సతీష్‌కుమార్ గృహాల వద్ద నూతన సంవత్సరం సందర్భంగా కేకును కోసి వేడుకలు చేశారు. వీరికి పెద్దసంఖ్యలో ప్రజలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నూతనసంవత్సర వేడుకలకు దూరంగా...

అన్నవరం: నూతన సంవత్సరం సందర్భంగా దేవాలయాల్లో ఎటువంటి ఆర్భాటాలు చేయవద్దని ఆదేశాలు రావడంతో అన్నవరం దేవస్థానంలో అలంకరణలు చేయలేదు. అయితే పెద్దసంఖ్యలో భక్తులు మాత్రం సత్యదేవుని దర్శనానికి వచ్చారు. ఈవో జితేంద్ర కూడా కార్యాలయంలో అందుబాటులో లేరు. వేడుకలకు ఛైర్మన్ రోహిత్ కూడా ఆసక్తి చూపలేదు.

రాజమహేంద్రవరం గ్రామీణం

చలనచిత్రాలు **కుమారి:** ఎంసీఏ, **అనుశ్రీ సిని మాస్:** ఒక్కక్షణం, **రంభ:** 2కంట్రీస్, **ఊర్వశి:** మళ్లీరావా, **మేనక:** జుమాంజి, **స్వామి:** హలో, **అశోక:** ఎంసీఏ, **గీతాఅప్సర:** ఎంసీఏ, **శివజ్యోతి:** 2కంట్రీస్, **నాగదేవి:** జవాన్, **సూర్యాప్యాలెస్:** ఒక్కక్షణం, **సూర్యమినీ:** జుమాంజీ, **రాజా:** ఎంసీఏ, **వీఎస్‌మహల్:** ఎంసీఏ. కడియం: **విజయ:** ఒక్కక్షణం, **వెంకట సూర్య:** ఎంసీఏ, ధవళేశ్వరం: **మురళీకృష్ణ:** 2కంట్రీస్,

ఆర్టీసీ రిజర్వేషన్ వివరాలు



దానవాయిపేట: జిల్లా మీదుగా బెంగళూరు, హైదరాబాదుకు వెళ్లే బస్సుల్లో రిజర్వేషన్ చేసుకోవడానికి సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆర్టీసీ జిల్లా చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఆర్‌వీఎస్ నాగేశ్వరరావు తెలిపారు. ప్రయాణికులు ఆన్‌లైన్, అడ్వాన్స్ టికెట్ బుకింగ్, సంబంధిత రిజర్వేషన్ కౌంటర్లలో టికెట్లు తీసుకోవచ్చని సూచించారు.

రూటు	2వ తేదీ	3వ తేదీ	4వ తేదీ	5వ తేదీ
బెంగళూరు ఏసీ	62	79	72	93
హైదరాబాద్ ఏసీ	142	194	251	286
హైదరాబాద్‌నాన్‌ఏసీ	876	928	937	976

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ద్విచక్రవాహనం ఢీకొన్న ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రగాయాలపాలైన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. వీఎల్‌పురానికి చెందిన ముంగార వెంకట సిద్ధార్థ తన స్నేహితుడు ప్రశాంత్‌తో కలిసి ఆదివారం రాత్రి తిలక్‌రోడ్డులో ద్విచక్రవాహనంపై వెళుతుండగా ఎదురుగా వచ్చిన మరో వాహనం వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కిందపడ్డ వెంకట సిద్ధార్థ కన్నుపై తీవ్ర గాయమైంది. అతడిని ప్రభుత్వాసుపత్రిలో చేర్పగా చికిత్స పొందుతున్నాడు.

దాడి చేశారంటూ ఫిర్యాదు

తనపై కొందరు యువకులు దాడి చేశారంటూ ఆల్కాట్ గార్డెన్స్‌కు చెందిన కొత్త సంతోష్ 2టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆదివారం రాత్రి తాను ఆల్కాట్‌గార్డెన్స్ రైలుబజారు వద్ద ఉండగా సాయి, ప్రసాద్, నానాజీ మరికొందరు వచ్చి కర్రతో దాడిచేశారని గాయపడ్డ తాను ప్రభుత్వాసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు ఆసుపత్రి వర్గాలు తమకు సమాచారం అదించినట్లు 2వ పట్టణ పోలీసులు తెలిపారు.

-రాజమహేంద్రవరం నేరవార్తలు

సమస్యను సచిత్రంగా పంపండి

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే... మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సప్ నెంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి. నియోజకవర్గంలోని ఏ డివిజన్ వారైనా, ఏ గ్రామం వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు.

ధవళేశ్వరం: 79950 67051
బొమ్మూరు: 79950 67054

రైతుబజార్ల అభివృద్ధికి కృషి

దేవీచౌక్: రైతుబజార్ల అభివృద్ధికి మరింత కృషి చేయాలని రాజమహేంద్రవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తనకాల నాగేశ్వరరావు అధికారులకు సూచించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం రైతుబజార్ల ప్రత్యేక అధికారి బి.రామచంద్రరావు, మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎన్.ఆర్.జి.చౌదరి ఛైర్మన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

నిన్నటి రైతుబజారు ధరలు

టమాట: 09, తెల్లవంకాయలు: 20, నల్లవంకాయలు: 18, గులాబీవంకాయలు: 18, దొమ్మేరు వంకాయలు: 24, బెండకాయలు: 24, పచ్చిమిర్చి: 22, కాకరకాయలు 24, బీరకాయలు: 20, క్యాబేజి 16, క్యారెట్: 42, దొండకాయలు: 22, బంగాళాదుంపలు: 10, ఉల్లిపాయలు: 32 నుండి 36, గోరుచిక్కుళ్లు 26, చిక్కుళ్లు: 22, బీట్‌రూట్ 24 నుండి 32, అల్లం: 38.

ఇలా అయితే ఎలా ఆడేదీ?

ప్రభుత్వ బడుల్లో కొరవడిన క్రీడా వసతులు

విద్యార్థులను తరగతి గదుల్లోంచి క్రీడా మైదానాలకు తీసుకురావడం, పాఠ్యాంశాలుగా క్రీడాంశాలను అందించడం ద్వారా భవిష్యత్తు క్రీడాకారులను పాఠశాలల్లోనే తయారు చేయవచ్చని ఇటీవల రాజ్యసభ సభ్యుడు, ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు సచిన్‌తెందూల్కర్ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా మైదానాలు ఉన్నప్పటికీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవటంతో ప్రతిభ ఉన్నా, వారు రాణించలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం గ్రామీణ మండలంలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులపై 'న్యూస్‌టుడే' బృందం పరిశీలన కథనం.

–న్యూస్‌టుడే, ధవళేశ్వరం, మోరంపూడి, క్వారీసెంటర్



పాఠశాల భవనాలకు మధ్యలో ఉన్న ఆటస్థలం

కాతేరు జడ్పీ ఉన్నత పాఠశాలలో క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులు ఎంతోమంది ఉన్నారు. సరైన ఆటస్థలం లేక ఊరు బయట ఉన్న ఖాళీ స్థలాలకు తీసుకెళ్లి ఆటలాడిస్తున్నామని ప్రధానోపాధ్యాయురాలు సుజాత తెలిపారు. పాఠశాల వద్దనే ఆడిస్తే మిగతా పిల్లలకు తరగతులు జరిగే సమయం కావడంతో వాళ్లకి ఇబ్బందికరంగా మారుతుందన్నారు. కొన్ని రోజుల క్రితం వరకు పాఠశాలకు ప్రహరీ కూడా లేదని, ఇటీవలే నిర్మించారని తెలిపారు. ఆటస్థలం గురించి ఉన్నతాధికారులకి లేఖ రాశామని, వారు స్పందించాల్సి ఉందని ఆమె తెలిపారు.

కొంతమూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆట స్థలం చిన్నగా ఉంది. కబడ్డీ, వాలీబాల్ వంటి ఆటలకు సరిపోతుందని విద్యార్థులు అన్నారు. క్రికెట్, ఫుట్‌బాల్ లాంటి ఆటలు ఆడుకునేందుకు వీలుకావడం లేదని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తెలిపారు. దీనికితోడు వర్షం కురిస్తే ఆటస్థలమంతా చెరువులా మారుతుందన్నారు. మట్టి పోయించి ఎత్తు చేస్తే కొంత వరకు సమస్య తీరుతుందని ప్రధానోపాధ్యాయురాలు లలితకుమారి తెలిపారు. అధికారులు స్పందించి క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయాలన్నారు.



లోతట్టుగా ఉన్న ఆట స్థలం



జడ్పీ బాలికోన్నత పాఠశాలలో అభివృద్ధికి నోచుకుని క్రీడామైదానంలోని మరోభాగం

ధవళేశ్వరంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలోని మైదానం చిన్నపాటి వర్షం వస్తే పూర్తిగా నిండిపోయేది. తుప్పలతో ఉండేది. కలెక్టరు క్రీడా నిధుల ద్వారా ఈ పాఠశాలలోని మైదాన్ని అభివృద్ధిచేసి వివిధ క్రీడాంశాలను అందుబాటులోకి తెచ్చారు. మైదానంలో 75 శాతం అభివృద్ధి చేసి వదిలివేయటంతో మిగిలిన 25శాతం ఇంకా తుప్పలతోనే ఉంది. పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెస్తే మరింత ఉపయోగం ఉంటుందని విద్యార్థినులు అంటున్నారు. గ్రామంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి క్రీడాకారులు ఉన్నా ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్నారు. ఈ పాఠశాలలో విశాలమైన మైదానం ఉంది. పాఠశాలకు రక్షణగా ప్రహరీ లేకపోవడంతో అరటికాయల వ్యాపారం చేసే వారు తుక్కును అక్కడే వదిలివేయడంతో పరిస్థితి దారుణంగా ఉంటోంది. భారీ వాహనాలు నిలుపుదలకు (పార్కింగ్‌నకు) ఉపయోగించుకుంటున్నారు.



బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో వ్యర్థాలు



పొలాలతో కలిసిపోయి, గడ్డితో ఉన్న ఆటస్థలం

తొర్రేడులో జడ్పీ ఉన్నత పాఠశాల ఆ గ్రామానికి దూరంగా ఉండడంతో రక్షణ లేకుండా పోయింది. కొద్ది రోజుల క్రితం ఆఫీసు గది గోడను బద్దలుగొట్టి బయోమెట్రిక్ యంత్రం, ఇతర వస్తువులను చోరీ చేశారు. పాఠశాల చుట్టూ ప్రహరీ లేకపోవడంతో ఈ పరిస్థితి దాపురించింది. పాఠశాలకు తగినంత ఆటస్థలం ఉన్నా లోతట్టుగా ఉండడంతో వర్షం కురిస్తే పక్కనే ఉన్న పొలాలు, ఈ మైదానం ఒకటవుతాయని ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి తెలిపారు. తగినంత ఎత్తు వరకు మట్టి వేయడం వల్ల ఈ సమస్య నుంచి బయటపడవచ్చని ఆమె తెలిపారు. క్రీడల్లో ప్రతిభ గల విద్యార్థులు ఉన్నప్పటికీ ఆటస్థలం సరిగా లేక పోవడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. కొన్ని రోజుల క్రితం ఆట స్థలాన్ని బాగు చేయాలని విన్నవిస్తూ లేఖ రాయగా స్పందించిన అధికారులు ఉపాధిహామీ నిధులతో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ వంటి కోర్టులను చదును చేయిస్తున్నారని తెలిపారు.



చాలీచాలని పాఠశాల క్రీడా మైదానం

శాటిలైట్‌సిటీలోని జడ్పీ పాఠశాల విద్యార్థినులు 2016లో జరిగిన జోనల్ గ్రిగ్స్ పోటీల్లో జూనియర్స్ విభాగంలో ఫైనల్‌కు చేరి విజేతలుగా నిలిచారు. పాఠశాలలో తగిన ఆట స్థలం అందుబాటులో లేకపోయినా వారికి క్రీడలపై ఆసక్తితో ఉన్న వనరులను ఉపయోగించుకొని రాణిస్తున్నారు. హుకుంపేట, పిడింగొయ్యి జడ్పీ పాఠశాలల్లోనూ అదే పరిస్థితి. ఈ గ్రామాల్లో పాలకవర్గాలు లేకపోవడంతో ప్రభుత్వ అధికారులే అన్నీ చూసుకోవాల్సిన పరిస్థితి. అందువల్ల పాఠశాలల్లో క్రీడా వసతులు మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు సహకారం అందించాలని కమిషనర్ విజయ్‌రామరాజు పేర్కొన్నారు. ఏపీటీఎఫ్ ప్రతినిధులు సోమవారం కమిషనర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పయ్యశాస్త్రి, నగర కార్యదర్శి సత్యనారాయణ తదితులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విన్యాసాలు

కడియం, న్యూస్‌టుడే: మండలంలోని దామిరెడ్డిపల్లిలో సోమవారం మాదిగ మష్టీలు విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కోరుకొండ మండలం గాదరాడకు చెందిన యువకులు 80, 120, 180 కేజీల రాళ్లను పైకి విసిరి.. భుజంతో ఆపడం, కొబ్బరికాయను గాల్లో విసిరి తలతో పగులకొట్టడం, పొట్టేలును తలతో ఢీకొట్టడం, బరువులెత్తడం తదితర విన్యాసాలు అబ్బురపరచాయి. తాత ముత్తాతల నుంచి మష్టీల వృత్తినే జీవనాధారంగా కొనసాగిస్తున్నామని, ప్రస్తుతం ఈ కళకు ఆదరణ కరవైందని యువకులు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం చేయూతనిచ్చి ఆదుకోవాలని కోరారు. చింతపర్తి వెంకటేశ్వరరావు, పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

అసభ్యకరంగా ప్రవర్తించారని ఫిర్యాదు

కడియం, న్యూస్‌టుడే: మండలంలోని దామిరెడ్డిపల్లికి చెందిన చింతపర్తి వీరసుబ్రహ్మణ్యం, అతని సోదరిపై కొందరు యువకులు దాడి చేశారంటూ సోమవారం బాధితులు కడియం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ ఎం.సురేష్ కథనం మేరకు.. నూతన సంవత్సరం సందర్భంగా వీర సుబ్రహ్మణ్యం సోదరి తన ఇంటి ఆవరణంలో రంగవల్లులు వేస్తుండగా.. మద్యం తాగొచ్చిన కొందరు యువకులు ఆమెపై అసభ్యకరంగా ప్రవర్తించారు. అడ్డొచ్చిన వీర సుబ్రహ్మణ్యంపై కర్రలతో దాడిచేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

రాజమహేంద్రవరం గ్రామీణం



నల్లమందుసందులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు

వెంకన్న సన్నిధి.. భక్తజన వారధి

ఆలయాలకు పోటెత్తిన భక్తులు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలోని ఆలయాల్లో సోమవారం ఆంగ్ల నూతన సంవత్సరాది శోభ సంతరించుకుంది. స్థానిక నల్లమందు సందులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచి స్వామివారికి విశేష పూజలు జరిగాయి. పట్టువస్త్రాలు, ఆభరణాలు, విశేష పుష్పాలతో వేంకన్నను అలంకరించి సహస్ర నామార్చన చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి దర్శనార్థం బారులుదీరారు. సీతంపేట రామాలయంలో ఉదయం నుంచి భక్తుల రద్దీ కనిపించింది. గోదావరిగట్టున వెలసిన శ్రీఉమామార్కండేయస్వామి ఆలయంలో స్వామివారికి క్షీరాభిషేకం, పార్వతీ అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. దేవీచౌక్‌లోని వేంకటేశ్వర మఠంలో శ్రీవారికి విశేష అలంకరణలు చేసి పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు ఖండవిల్లి పవన్ కుమారాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి సహస్ర నామార్చనలు జరిగాయి. ఆలయాలకు విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

బొమ్మూరు: ఆంగ్ల నూతన సంవత్సరాది సందర్భంగా సోమవారం రాజమహేంద్రవరం గ్రామీణ మండలంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బొమ్మూరు, హుకుంపేట, రాజవోలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. హుకుంపేట రామకృష్ణానగర్‌లోని సాయినాథుని మందిరంలో బాబాకు పంచామృతాభిషేకం జరిగింది. మూడుగుళ్లలో వెలసిన సాయిబాబా, అమ్మవారు, వేంకటేశ్వరస్వామి మూలవర్లకు అభిషేకం, అర్చన, శాత్తుమొర నిర్వహించారు. ఈనెల 6న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనివాస వ్రతం జరగనున్నట్లు అర్చకులు తెలిపారు. ఆలయాలకు విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.



బొమ్మూరు.. వేంకటేశ్వరస్వామి మూలమూర్తికి హారతిస్తున్న అర్చకులు

నిందితులని కఠినంగా శిక్షించాలి

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం లాలాచెరువులోని ఓ ప్రార్థనా మందిరంలో జరిగిన సంఘటనను దృష్టిలో ఉంచుకుని ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి సేవలు అందిస్తున్న ఇమామ్‌లకు, నగరంలోని ప్రార్థనా మందిరాలకు తగిన రక్షణ కల్పించాలని శాంతి మానవత సమితి సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమితి అధ్యక్షుడు, బార్ కౌన్సిల్ సభ్యుడు ముప్పాళ్ల సుబ్బారావు మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో ఇటువంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. లోపాలకు తావు లేకుండా మౌజన్ హత్యకేసు విచారణ చేయాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. మృతుని కుటుంబానికి రూ.10 లక్షలు పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సమితి కార్యదర్శి అన్సర్ అహ్మద్, కన్వీనర్ ఖాదర్‌ఖాన్, ఉపాధ్యక్షుడు సి.వి.ఆర్.శర్మ, జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షుడు హిమాయత్, ఎస్.బి.చౌదరి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన

రాజమహేంద్రవరం సాంస్కృతికం: సరస్వతీఘాట్ కళావేదికపై నగరానికి చెందిన మద్దిపట్ల హరిప్రియ ఇచ్చిన కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. సరస్వతీపీఠం ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు కళాభిమానులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి సహకరించాలి

● మేయర్ రజనీశేషసాయి ● నూతన సంవత్సర వేడుకల్లో ప్రజాప్రతినిధులు

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగర అభివృద్ధి అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని మేయర్ పంతం రజనీశేషసాయి, కమిషనర్ విజయ్‌రామరాజు అన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం నగరపాలక సంస్థ అధికారులు, నగర ప్రముఖులు, వివిధ పార్టీలు, సంఘాల నాయకులు పుష్పగుచ్ఛాలందించి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ.. అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. డివిజన్లలో మౌలిక సదుపాయల కల్పనకు చొరవ చూపాలన్నారు. పారిశుద్ధ్యం మరింత మెరుగుపర్చాల్సిన ఆవశ్యకత ఉందని, అధికారులు నిబద్ధతతో సమర్థంగా విధులు నిర్వర్తించాలని కోరారు. అదనపు కమిషనర్ సత్యనారాయణరావు, ఉప కమిషనర్ ఫణిరాం, మేనేజర్ శ్రీనివాసరావు, ఆరోగ్యాధికారి మూర్తి, పట్టణ ప్రణాళిక అధికారి రాంకుమార్, ఎస్ఈ ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

✦ నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా నగరంలో ప్రజాప్రతినిధుల ఇంట సందడి వాతావరణం నెలకొంది. రాజమహేంద్రవరం గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి నివాసంలో ప్రముఖులు ఆయున్ను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ పంతం రజనీశేషసాయి, ఎమ్మెల్సీ సోమువీర్రాజు, కార్పొరేటర్లు, నగరపాలకసంస్థ అధికారులు కలిశారు. ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావును మున్సిపల్ అధికారులు, బీసీ సంఘం నాయకులు, వివిధ సంస్థల ప్రతినిధులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కడియం: రాజమహేంద్రవరం గ్రామీణ శాసనసభ్యుడు బుచ్చయ్యచౌదరిని మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు సోమవారం కలిశారు. నూతన సంవత్సరాది సందర్భంగా ఎంపీపీ మార్గాని లక్ష్మి, జడ్పీటీసీ పాలపర్తి రోజా, వైస్ ఎంపీపీ నాని, టీడీపీ నేతలు, నర్సరీ రైతులు పుష్పగుచ్ఛం, కాలానుగుణ మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బుర్రిలంకకు చెందిన నర్సరీ రైతు తడాల విష్ణు చక్రవర్తి అర్బన్ ఎస్పీ రాజకుమారికి, మండలంలోని ఉపాధ్యాయులు ఎంఈవో వి.లజపతిరాయ్‌కి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు చెప్పారు.





మేయర్, కమిషనర్‌ను పుష్పగుచ్ఛం అందజేస్తున్న నగర ప్రముఖులు



గోరంట్లకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ సోము వీర్రాజు

నేటి నుంచి 'జన్మభూమి-మాఊరు'

అర్హులకు పథకాలు అందజేయడమే లక్ష్యం

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రోజుకు 7 లేదా 8 డివిజన్లలో సభలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందుకుగాను నగరపాలకసంస్థలోని ఆయా శాఖల అధికారులను నియమించారు. బృందాలుగా ఏర్పాటు చేసి బాధ్యతలను అప్పగించారు ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. డివిజన్ల వారీగా సమస్యలను విన్నవించేందుకు వేదికగా ఆయా డివిజన్లలో సభలు నిర్వహించనున్నారు. అర్హులైన వారు రేషన్‌కార్డులు, పింఛన్లు, గృహాల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల అమలుతీరు, వాటి నిర్వహణపై సభల్లో సమీక్ష జరుగుతుంది.

1639 కొత్త కార్డుల పంపిణీ..

జన్మభూమి కార్యక్రమంలో మొత్తం 1639 కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేయనున్నారు. గత జన్మభూమి కార్యక్రమం, ఇతర సందర్భాల్లో రేషన్‌కార్డుల నిమిత్తం ఆన్‌లైన్ ద్వారా నాలుగు వేలు దరఖాస్తులు అందాయి. వాటిని పరిశీలించి అర్హులను ఎంపిక చేసినట్లు రాజమహేంద్రవరం అర్బన్ తహసీల్దార్ రాజేశ్వరరావు తెలిపారు. జన్మభూమి కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వనున్నట్లు కమిషనర్ విజయ్‌రామరాజు అన్నారు. మంగళవారం నుంచి జన్మభూమి- మా ఊరు ప్రారంభం కానున్న నేపథ్యంలో.. సభల్లో అనుసరించాల్సిన విధి విధానాలపై సోమవారం స్థానిక నగరపాలక కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సభలు సజావుగా జరిగేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. రేషన్ కార్డులు, పింఛన్లు, సొంత గృహాల కోసం వచ్చే దరఖాస్తులను క్షుణ్నంగా పరిశీలించాలన్నారు. అనంతరం జన్మభూమి షెడ్యూల్డ్ విడుదల చేశారు. ఆయా వార్డులవారీగా అధికారులు, ఇతర సిబ్బందిని నియమించారు.

షెడ్యూల్ వివరాలిలా..

తేదీ	డివిజన్లు
2న	50, 2, 3, 4, 5, 6, 7, 8
3న	9, 10, 11, 12, 13, 14, 15, 22
4న	23, 24, 25, 29, 30, 31, 32, 33
5న	34, 35, 36, 37, 38, 39, 40, 41
6న	42, 43, 44, 45, 46, 47, 48, 49
9న	1, 16, 17, 18, 19, 20
10న	21, 26, 27, 28

ఘనంగా చండీ హోమం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్థానిక టినగర్‌లోని విశ్వేశ్వరస్వామి ఆలయంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా చండీ హోమం నిర్వహించారు. పుట్రేవు సూర్యవెంకటరావు ఆధ్వర్యంలో ప్రతి నెలా పౌర్ణమి రోజున చండీ హోమం చేపట్టడం ఆనవాయితీ. బ్రహ్మశ్రీ మల్లాది కిరణ్‌కుమార్ బ్రహ్మత్వంలో జరిగిన వేడుకలో గణపతి పూజ, అమ్మవారికి కుంకుమార్చన సేవ నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: స్థానిక టినగర్‌లోని విశ్వేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి వైకాపా నేత ఆకుల వీర్రాజు, నాగమణి దంపతులు రూ.51,116 విరాళమిచ్చారు. ఈ మొత్తాన్ని సోమవారం సాయంత్రం ఆలయ కమిటీ అధ్యక్షుడు మండవిల్లి శివకు అందజేశారు. ధర్మకర్తలు రాయి అప్పన్నబాబు, అర్చకుడు వీరేశ్ తదితరులు ఉన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

రాజమహేంద్రవరం సాంస్కృతికం: ఆంగ్ల నూతన సంవత్సరాది సందర్భంగా సమాజ సేవకుడు పడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని 80 మంది యాచకులు, పేద వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు.



పట్టుతప్పితే..గోదారే!

రాజమహేంద్రవరం ఆల్కాట్‌గార్డెన్స్ సమీపంలోని గోదావరి గట్టుపై ఉన్న రహదారి కోతకు గురైంది. కేతవారివీధి, దొమ్మేటివారి వీధి సమీపంలోని రహదారి ప్రమాదకరంగా ఉంది. వాహనచోదకులు ఏమాత్రం అదుపు తప్పినా గోదావరిలోకి దూసుకెళ్లే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి గట్టును పటిష్టపరచాలని స్థానికులు కోరుతున్నారు.

-ఈనాడు, రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం నగరం

చలనచిత్రాలు **కుమారి:** ఎంసీఏ, **అనుశ్రీ సినిమాస్:** ఒక్కక్షణం, **రంభ:** 2 కంట్రీస్, **ఊర్వశి:** మళ్లీరావా, **మేనక:** జుమాంజి, **స్వామి:** హలో, **అశోక:** ఎంసీఏ, **గీతాఅప్సర:** ఎంసీఏ, **శివజ్యోతి:** 2 కంట్రీస్, **నాగదేవి:** జవాన్, **సూర్యాప్యాలెస్:** ఒక్కక్షణం, **సూర్యమినీ:** జుమాంజి, **రాజా:** ఎంసీఏ, **వీఎస్‌మహల్:** ఎంసీఏ.

నిన్నటి రైతుబజారు ధరలు

టమాట: 09, తెల్లవంకాయలు: 20, నల్లవంకాయలు: 18, గులాబీవంకాయలు: 18, దొమ్మేరు వంకాయలు: 24, బెండకాయలు: 24, పచ్చిమిర్చి: 22, కాకరకాయలు 24, బీరకాయలు: 20, క్యాబేజి 16, క్యారెట్: 42, దొండకాయలు: 22, బంగాళాదుంపలు: 10, ఉల్లిపాయలు: 32 నుండి 36, గోరుచిక్కుళ్లు 26, చిక్కుళ్లు: 22, బీట్‌రూట్ 24 నుండి 32, అల్లం: 38.



నల్లమందు సందులో వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

వెంకన్న సన్నిధి.. భక్తజన వారధి

ఆలయాలకు పోటెత్తిన భక్తులు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలోని ఆలయాల్లో సోమవారం ఆంగ్ల నూతన సంవత్సరాది శోభ సంతరించుకుంది. స్థానిక నల్లమందు సందులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచి స్వామివారికి విశేష పూజలు జరిగాయి. పట్టువస్త్రాలు, ఆభరణాలు, విశేష పుష్పాలతో వేంకన్నను అలంకరించి సహస్ర నామార్చన చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి దర్శనార్థం బారులుదీరారు. సీతంపేట రామాలయంలో ఉదయం నుంచి భక్తుల రద్దీ కనిపించింది. గోదావరిగట్టున వెలసిన శ్రీఉమామార్కండేయస్వామి ఆలయంలో స్వామివారికి క్షీరాభిషేకం, పార్వతీ అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. దేవీచౌక్‌లోని వేంకటేశ్వర మఠంలో శ్రీవారికి విశేష అలంకరణలు చేసి పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు ఖండవల్లి పవన్ కుమారాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి సహస్ర నామార్చనలు జరిగాయి. ఆలయాలకు విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

అలరించిన నృత్య ప్రదర్శన.. సరస్వతీఘాట్ కళావేదికపై నగరానికి చెందిన మద్దిపట్ల హరిప్రియ ఇచ్చిన కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. సరస్వతీపీఠం ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు కళాభిమానులు పాల్గొన్నారు.

ఆర్టీసీ రిజర్వేషన్ వివరాలు



దానవాయిపేట: జిల్లా మీదుగా బెంగళూరు, హైదరాబాదుకు వెళ్లే బస్సుల్లో రిజర్వేషన్ చేసుకోవడానికి సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆర్టీసీ జిల్లా చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఆర్‌వీఎస్ నాగేశ్వరరావు తెలిపారు. ప్రయాణికులు ఆన్‌లైన్, అడ్వాన్స్ టికెట్ బుకింగ్, సంబంధిత రిజర్వేషన్ కౌంటర్లలో టికెట్లు తీసుకోవచ్చని సూచించారు.

రూటు	02వ తేదీ	03వ తేదీ	04వ తేదీ	05వ తేదీ
బెంగళూరు ఏసీ	62	79	72	93
హైదరాబాద్ ఏసీ	142	194	251	286
హైదరాబాద్‌నాన్‌ఏసీ	876	928	937	976

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ద్విచక్రవాహనం ఢీకొన్న ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రగాయాలపాలైన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. వీఎల్‌పురానికి చెందిన ముంగార వెంకట సిద్ధార్థ తన స్నేహితుడు ప్రశాంత్‌తో కలిసి ఆదివారం రాత్రి తిలక్‌రోడ్డులో ద్విచక్రవాహనంపై వెళుతుండగా ఎదురుగా వచ్చిన మరో వాహనం వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కిందపడ్డ వెంకట సిద్ధార్థ కన్నుపై గాయమైంది. అతడిని ప్రభుత్వాసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతున్నాడు.

దాడి చేశారంటూ ఫిర్యాదు

తనపై కొందరు యువకులు దాడి చేశారంటూ ఆల్కాట్ గార్డెన్స్‌కు చెందిన కొత్త సంతోష్ 2టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆదివారం రాత్రి తాను ఆల్కాట్‌గార్డెన్స్ రైలుబజారు వద్ద ఉండగా సాయి, ప్రసాద్, నానాజీ మరికొందరు వచ్చి కర్రతో దాడిచేశారని గాయపడ్డ తాను ప్రభుత్వాసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు ఆసుపత్రి వర్గాలు తమకు సమాచారం అదించినట్లు 2వ పట్టణ పోలీసులు తెలిపారు.

-రాజమహేంద్రవరం నేరవార్తలు

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే ఆకుల ● నూతన సంవత్సర వేడుకల్లో ప్రజాప్రతినిధులు



ఎమ్మెల్సీ ఆదిరెడ్డిని కలిసిన వివిధ సంఘాల ప్రతినిధులు

ఆనంద్‌నగర్, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంచుకునేందుకు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని నగర ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ పిలుపునిచ్చారు. నూతనసంవత్సర వేడుకలను ప్రకాశంనగర్‌లోని ఆయన కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. నగరంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, సంఘాలకు చెందిన, పార్టీ నాయకులు, ఎమ్మెల్యేని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే మాతృమూర్తి చేతులమీదుగా కేకును కోయించి పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనసంవత్సర ఉత్సాహంతో కార్యకర్తలు ప్రజలతో మమేకమై పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. బాణసంచా కాల్చారు. భాజపా నాయకులు క్షత్రియ బాలసుబ్రహ్మణ్య సింగ్, అయ్యలగోపి, నాళం పద్మశ్రీ, అడ్డాల ఆదినారాయణ, కామవరపు వీర్రాజు, మదేపల్లి కళ్యాణ్, సామాజిక సేవకుడు పడాల శ్రీనివాస్, కార్పొరేటర్ మజ్జి నూకరత్నం, మజ్జి అప్పారావు తదితరులు ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపారు.

అందరూ సహకరించాలి

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగర అభివృద్ధి అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని మేయర్ పంతం రజనీశేషసాయి, కమిషనర్ విజయ్‌రామరాజు అన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం నగరపాలక సంస్థ అధికారులు, నగర ప్రముఖులు, వివిధ పార్టీలు, సంఘాల నాయకులు పుష్పగుచ్ఛాలందించి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ.. అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. డివిజన్లలో మౌలిక సదుపాయల కల్పనకు చొరవ చూపాలన్నారు. పారిశుద్ధ్యం మరింత మెరుగుపర్చాల్సిన ఆవశ్యకత ఉందని, అధికారులు నిబద్ధతతో సమర్థంగా విధులు నిర్వర్తించాలని కోరారు. అదనపు కమిషనర్ సత్యనారాయణరావు, ఉప కమిషనర్ ఫణిరాం, మేనేజర్ శ్రీనివాసరావు, ఆరోగ్యాధికారి మూర్తి, పట్టణ ప్రణాళిక అధికారి రాంకుమార్, ఎస్‌ఈ ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ఆకుల

ఇళ్ల వద్ద సందడి

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా నగరంలో ప్రజాప్రతినిధుల ఇంట సందడి వాతావరణం నెలకొంది. రాజమహేంద్రవరం గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి నివాసంలో ప్రముఖులు ఆయున్ను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ పంతం రజనీశేషసాయి, ఎమ్మెల్సీ సోమువీర్రాజు, కార్పొరేటర్లు, నగరపాలకసంస్థ అధికారులు కలిశారు. ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావును మున్సిపల్ అధికారులు, బీసీ సంఘం నాయకులు, వివిధ సంస్థల ప్రతినిధులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

రైతుబజార్ల బాగు కోసం...

దేవీచౌక్: రైతుబజార్ల అభివృద్ధికి మరింత కృషి చేయాలని రాజమహేంద్రవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తనకాల నాగేశ్వరరావు అధికారులకు సూచించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం రైతుబజార్ల ప్రత్యేక అధికారి బి.రామచంద్రరావు, మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎన్.ఆర్.జి.చౌదరి ఛైర్మన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.





మేయర్, కమిషనర్‌ను పుష్పగుచ్ఛం అందజేస్తున్న నగర ప్రముఖులు

నేటి నుంచి 'జన్మభూమి-మాఊరు'

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రోజుకు 7 లేదా 8 డివిజన్లలో సభలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందుకుగాను నగరపాలకసంస్థలోని ఆయా శాఖల అధికారులను నియమించారు. బృందాలుగా ఏర్పాటు చేసి బాధ్యతలను అప్పగించారు ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. డివిజన్ల వారీగా సమస్యలను విన్నవించేందుకు వేదికగా ఆయా డివిజన్లలో సభలు నిర్వహించనున్నారు. అర్హులైన వారు రేషన్‌కార్డులు, పింఛన్లు, గృహాల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల అమలుతీరు, వాటి నిర్వహణపై సభల్లో సమీక్ష జరుగుతుంది.

1639 కొత్త కార్డుల పంపిణీ..

జన్మభూమి కార్యక్రమంలో మొత్తం 1639 కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేయనున్నారు. గత జన్మభూమి కార్యక్రమం, ఇతర సందర్భాల్లో రేషన్‌కార్డుల నిమిత్తం ఆన్‌లైన్ ద్వారా నాలుగు వేలు దరఖాస్తులు అందాయి. వాటిని పరిశీలించి అర్హులను ఎంపిక చేసినట్లు రాజమహేంద్రవరం అర్బన్ తహసీల్దార్ రాజేశ్వరరావు తెలిపారు. జన్మభూమి కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

షెడ్యూల్డ్ వివరాలిలా..

తేదీ	డివిజన్లు
2న	50, 2, 3, 4, 5, 6, 7, 8
3న	9, 10, 11, 12, 13, 14, 15, 22
4న	23, 24, 25, 29, 30, 31, 32, 33
5న	34, 35, 36, 37, 38, 39, 40, 41
6న	42, 43, 44, 45, 46, 47, 48, 49
9న	1, 16, 17, 18, 19, 20
10న	21, 26, 27, 28

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వనున్నట్లు కమిషనర్ విజయ్‌రామరాజు అన్నారు. మంగళవారం నుంచి జన్మభూమి- మా ఊరు ప్రారంభం కానున్న నేపథ్యంలో.. సభల్లో అనుసరించాల్సిన విధి విధానాలపై సోమవారం స్థానిక నగరపాలక కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సభలు సజావుగా జరిగేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. రేషన్ కార్డులు, పింఛన్లు, సొంత గృహాల కోసం వచ్చే దరఖాస్తులను క్షుణ్నంగా పరిశీలించాలన్నారు. అనంతరం జన్మభూమి షెడ్యూల్డ్ విడుదల చేశారు. ఆయా వార్డులవారీగా అధికారులు, ఇతర సిబ్బందిని నియమించారు.



పట్టుతప్పితే..గోదారే!

రాజమహేంద్రవరం ఆల్కాట్‌గార్డెన్స్ సమీపంలోని గోదావరి గట్టుపై ఉన్న రహదారి కోతకు గురైంది. కేతవారివీధి, దొమ్మేటివారి వీధి సమీపంలోని రహదారి ప్రమాదకరంగా ఉంది. వాహనచోదకులు ఏమాత్రం అదుపు తప్పినా గోదావరిలోకి దూసుకెళ్లే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి గట్టును పటిష్టపరచాలని స్థానికులు కోరుతున్నారు.

-ఈనాడు, రాజమహేంద్రవరం

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు సహకారం అందించాలని కమిషనర్ విజయ్‌రామరాజు పేర్కొన్నారు. ఏపీటీఎఫ్ ప్రతినిధులు సోమవారం కమిషనర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పయ్యశాస్త్రి, నగర కార్యదర్శి సత్యనారాయణ తదితులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం నగరం




కందుకూరి వీరేశలింగం పురమందిరం చిత్రపటం

చరిత్రకు సాక్ష్యం.. చక్కని చిత్రం

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ భవనం మూడో అంతస్తులోని గోడలకు నగరానికి చెందిన వివిధ ఆకర్షణీయ ప్రాంతాల చిత్రపటాలను అమర్చారు. ఈ అంతస్తులోనే కమిషనర్ ఛాంబర్ ఉండడంతో ఆయన్ను కలవడానికి వచ్చిన వారు ఈ చిత్రాలను ఆసక్తిగా చూస్తున్నారు. నగరంలోని చారిత్రక ప్రాంతాలతో పాటు ఇంకా సందేశాత్మక చిత్రాలెన్నో ఇక్కడికి వచ్చినవారికి ఆకట్టుకుంటున్నాయి.

-ఈనాడు, రాజమహేంద్రవరం



పుష్కరఘాట్ చిత్రపటం

పరిశీలించాలి..పరిష్కరించాలి


క్వారీ మార్కెట్ కూడలిలో...

47వ డివిజన్ క్వారీ మార్కెట్ కూడలి వద్ద మరమ్మతు పనుల నిమిత్తం డ్రైనేజీలను తవ్వి 25 రోజులు పైనే అవుతోంది. ఇప్పటి వరకు ఇంకా పనులు ప్రారంభించ లేదు. తవ్వేసిన కాలువలపై నుంచి వెళ్లడానికి ఇబ్బందిగా ఉంది. అందులోని మురుగు వల్ల దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. అధికారులు స్పందించి పనులు త్వరితగతిన పూర్తిచేయాలి.

- పంపినవారు: శ్రీను, స్థానికుడు



శ్యామలానగర్‌లో ...



12వ డివిజన్ శ్యామలానగర్ ఎస్‌బీఐ బ్యాంకు వీధిలో వారం రోజులుగా చెత్తను శుభ్రం చేయడం లేదు. అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలి.

- పంపినవారు: ప్రసాద్, స్థానికుడు

కోటగుమ్మం వద్ద...



కోటగుమ్మం వద్దగల ఆంధ్రమిషన్స్ ఏజెన్సీ ఎదురుగా వృథా నీరు నిలిచిపోయి బురద గుంతలుగా ఏర్పడుతున్నాయి. అధికారులు ఒకసారి పరిశీలించి, ప్రతి రోజు ఈ ప్రాంతం శుభ్రం చేయించాలి.

- పంపినవారు: ఈశ్వర్, స్థానికుడు

సమాధానం: వెంటనే పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి చెత్తను శుభ్రం చేయిస్తాం. డ్రైనేజీల విషయంలోను తగు చర్యలు తీసుకుంటాం.


- డాక్టర్ ఎం.వి.ఆర్.మూర్తి, నగరపాలక సంస్థ ఎంహెచ్‌వో

సమస్యను సచిత్రంగా పంపండి

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే... మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సప్ నెంబరుకు పంపండి.అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి. నియోజకవర్గంలోని ఏ డివిజన్ వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు.

వాట్సాప్ నంబర్లు:
80086 22144
79950 67051

రెహమత్‌నగర్‌లో...



తాడితోట రెహమత్‌నగర్‌లో ఆర్‌హెచ్‌ఎన్ 8/5/2 విద్యుత్తు స్తంభానికి ఉన్న వీధి దీపం చాలా రోజులుగా వెలగడం లేదు. అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలి.

- పంపినవారు: అబ్దుల్ రసూల్, స్థానికుడు

సమాధానం: వెంటనే సిబ్బందిని పంపించి అక్కడ వీధి దీపం వెలిగేలా చూస్తాం.

- పాండురంగారావు,
నగరపాలక సంస్థ వీధి దీపాల విభాగ ఈఈ

–న్యూస్‌టుడే, దానవాయిపేట

చీరలు వితరణ

ధవళేశ్వరం(రాజమహేంద్రవరం నగరం): ధవళేశ్వరం ఎర్రకొండ ప్రాంతంలోని వృద్ధులకు రాజమహేంద్రవరం గ్రామీణ వైకాపా సమన్వయకర్త గిరజాల బాబు ఆధ్వర్యంలో సోమవారం దుప్పట్లు, చీరలు వితరణ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. డేవిడ్, సుశీల, ఒంటెద్దు కృష్ణ ఉన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్థానిక టీనగర్‌లోని విశ్వేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి వైకాపా నేత ఆకుల వీర్రాజు, నాగమణి దంపతులు రూ. 51,116 విరాళమిచ్చారు. ఈ మొత్తాన్ని సోమవారం సాయంత్రం ఆలయ కమిటీ అధ్యక్షుడు మండవిల్లి శివకు అందజేశారు. ధర్మకర్తలు రాయి అప్పన్నబాబు, అర్చకుడు వీరేశ్ తదితరులు ఉన్నారు.

'నిందితులని కఠినంగా శిక్షించాలి'

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం లాలాచెరువులోని ఓ ప్రార్థనా మందిరంలో జరిగిన సంఘటనను దృష్టిలో ఉంచుకుని ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి సేవలు అందిస్తున్న ఇమామ్‌లకు, నగరంలోని ప్రార్థనా మందిరాలకు తగిన రక్షణ కల్పించాలని శాంతి మానవత సమితి సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమితి అధ్యక్షుడు, బార్ కౌన్సిల్ సభ్యుడు ముప్పాళ్ల సుబ్బారావు మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో ఇటువంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. లోపాలకు తావు లేకుండా మౌజన్ హత్యకేసు విచారణ చేయాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. మృతుని కుటుంబానికి రూ. 10 లక్షలు పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సమితి కార్యదర్శి అన్సర్ అహ్మద్, కన్వీనర్ ఖాదర్ ఖాన్, ఉపాధ్యక్షుడు సి.వి.ఆర్.శర్మ, జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షుడు హిమాయత్, ఎస్.బి.చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపిక

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన 167 మంది విద్యార్థులు ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఆ కళాశాల డైరెక్టర్ ఎస్.పి.గంగిరెడ్డి తెలిపారు. కేరళకు చెందిన ఫ్లూయన్సీ అకాడమీ ఆఫ్ కమ్యూనికేటివ్ ఇంగ్లీష్(ఫేస్) సంస్థ సోమవారం ప్రాంగణ నియామకాలు చేపట్టినట్లు చెప్పారు. తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగాలకు అర్హత సాధించారని వివరించారు. విద్యార్థులను ప్రిన్సిపల్ కె.సి.సాగర్, ఫణికుమార్, బోధన సిబ్బంది అభినందించారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆంగ్ల నూతన సంవత్సరాది సందర్భంగా సమాజ సేవకుడు పడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని 80 మంది యాచకులు, పేద వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. కొత్త ఏడాది పురస్కరించుకొని అనాథలకు తమవంతు చేయూతనివ్వాలనే ఉద్దేశంతో దుప్పట్లు అందజేసినట్లు చెప్పారు. తాతాజీ, ఏడిద వెంకటేష్, లక్ష్మి, హర్షిత, యశోదాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చండీ హోమం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్థానిక టీనగర్‌లోని విశ్వేశ్వరస్వామి ఆలయంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా చండీ హోమం నిర్వహించారు. పుట్రేవు సూర్యవెంకటరావు ఆధ్వర్యంలో ప్రతినెలా పౌర్ణమి రోజున చండీ హోమం చేపట్టడం ఆనవాయితీ. బ్రహ్మశ్రీ మల్లాది కిరణ్‌కుమార్ బ్రహ్మత్వంలో జరిగిన వేడుకలో గణపతి పూజ, అమ్మవారికి కుంకుమార్చన సేవ నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ఖాళీగా కొత్త రైతుబజార్

ప్రారంభించి విద్యుత్తు సౌకర్యం మరిచారు

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని వై.జంక్షన్ సమీపంలో కొత్తగా నిర్మించిన రైతుబజార్‌లో విద్యుత్తు సౌకర్యం లేకపోవడంతో నెల రోజులుగా ఖాళీగా ఉంటోంది. ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆర్ట్స్ కళాశాల రైతుబజార్‌ను తరలించేందుకు వీలుగా వై.జంక్షన్ సమీపంలోని ఖాళీ స్థలంలో రూ.25 లక్షలతో నగరపాలక సంస్థ కొత్త రైతుబజార్‌ను నిర్మించింది. దీనికి విద్యుత్తు సౌకర్యం మాత్రం కల్పించలేదు. గతేడాది నవంబరు 27న ఈ రైతుబజార్‌ను ప్రారంభించినా ఆర్ట్స్ కళాశాల రైతుబజార్ తరలింపు మాత్రం సాధ్యం కాలేదు. 2003 పుష్కరాల సందర్భంగా ఆర్ట్స్ కళాశాల వద్ద రైతుబజార్‌ను ఏర్పాటు చేశారు. కంబాలచెరువు-లాలాచెరువు ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న ఈ రైతుబజార్ వద్ద వాహనాలు నిలిపేందుకు తగిన సౌకర్యం లేకపోవడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దీనివల్ల ఈ రైతుబజార్‌ను తరలించేందుకు అధికారులు ఎప్పటి నుంచో ప్రయత్నిస్తున్నారు. సమీపంలో తగిన స్థలం అందుబాటులో లేకపోవడంతో సాధ్యం కాలేదు. 2015 పుష్కరాల్లో తరలించేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. దీంతో వై.జంక్షన్ సమీపంలో ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కొత్త రైతుబజార్ నిర్మించి నవంబర్ 27న ప్రారంభించారు. దీనిలో రైతులు, డ్వాక్రా, కిరాణా, ఇతర దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా నాలుగు దుకాణాలు, 12 బ్లాకులు నిర్మించారు. ప్రారంభం రోజునే రైతుబజార్ తరలించాలని అనుకున్నా విద్యుత్తు సౌకర్యం లేకపోవడంతో ప్రయత్నాన్ని విరమించుకున్నారు. అయితే ప్రారంభించి నెలరోజులు దాటిపోయినా విద్యుత్తు సౌకర్యం మాత్రం కల్పించలేకపోయారు. దీంతో ఆర్ట్స్ కళాశాల వద్దనే రైతుబజార్ కొనసాగుతుండగా కొత్త రైతుబజార్ మాత్రం ఖాళీగా ఉంటోంది. సమీపంలో ఎల్‌టీ లైను అందుబాటులో లేకపోవడంతో జాప్యం జరుగుతోందని తెలుస్తోంది. విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు మీటర్లు, లైన్లు ఏర్పాటుకు విద్యుత్తు శాఖకు డబ్బులు చెల్లించాల్సి ఉంది. దీనికోసం ఇప్పటికే డీడీ సిద్ధం చేసినట్లు నగరపాలక సంస్థ అధికారులు తెలిపారు. విద్యుత్తు శాఖకు డీడీ అందజేసిన వెంటనే నాలుగైదు రోజుల్లో రైతుబజార్‌లో విద్యుత్తు కల్పిస్తారన్నారు. మరో వారంరోజుల్లో కొత్త రైతుబజార్‌లో కార్యకలాపాలు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు.



వై.జంక్షన్ సమీపంలో నూతనంగా నిర్మించిన రైతుబజార్



ఆర్ట్స్ కళాశాల రైతుబజార్ ముందు నిలిపిన వాహనాలు

చలనచిత్రాలు తుని: **వీర్రాజు** - 2 కంట్రీస్, **శ్రీనివాసా** - ఎంసీఏ, పాయకరావుపేట: **గౌతమ్** - 2 కంట్రీస్, **సాయిమహల్** - హలో, **సూర్యమహల్** - ఒక్క క్షణం, **ఎస్వీసీ శ్రీలక్ష్మి** - ఎంసీఏ, కాకరాపల్లి: **శ్రీలక్ష్మి** - ఎంసీఏ.

తుని

భాజపా దళిత మోర్చా సమన్వయకర్తగా శివమణి

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని లోవకొత్తూరుకు చెందిన దళిత నాయకుడు పలివెల శివమణిని భాజపా దళిత మోర్చా నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించినట్లు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చోడ్రాజు సత్యకృష్ణం రాజు తెలిపారు. సోమవారం శివమణి సమక్షంలో మర్దూర్ మోర్చా రాష్ట్ర సభ్యుడు ఉట నరసింహం, బోడపాటి ఆనంద్‌లతోపాటు లోవకొత్తూరు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు భాజపాలో చేరారు. ఆ సందర్భంగా ఆయన పార్టీ కండువాలు వేసి వారిని ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ దళిత వాడల్లో పార్టీని బలోపేతం చేసేందుకు గ్రామస్థాయిలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన భాజపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మంత్రి యనమల సోదరులను గజమాలతో సత్కరిస్తున్న పురపాలక ఛైర్మన్ తదితరులు



కేంద్ర ఉద్యానబోర్డు డైరెక్టర్ కృష్ణంరాజుకు జ్ఞాపిక అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న భాజపా నాయకులు



నూతన సంవత్సరం సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు

కొత్తకొత్తగా... 2018కి ఆహ్వానం

ప్రముఖుల ఇంట, కార్యాలయాల్లో నూతన సంవత్సర వేడుకలు

తుని, న్యూస్‌టుడే : కొత్త సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. సోమవారం 2018 నూతన సంవత్సరానికి చిన్నాపెద్దా ఉత్సాహంగా స్వాగతం పలికి మిఠాయిలు పంచి బంధుమిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ యనమల కృష్ణుడులను పురపాలక ఛైర్మన్ యినుగంటి సత్యనారాయణ, తదితరులు గజమాలతో సత్కరించారు. నియోజకవర్గంలోని అనేక ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు తదితర వార్గలవారు వచ్చి యనమల సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పోల్నాటి శేషగిరిరావు, తెదేపా జిల్లా యువత ప్రధాన కార్యదర్శి యనమల శివరామకృష్ణన్‌లను వైద్యులు, సిబ్బంది, పార్టీ నాయకులు అనేక మంది కలిశారు. నాయకులు చింతంనీడి అబ్బాయి, నడిగట్ల సూరిబాబు, కోడా వెంకటరమణ, తటవర్తిరాజా, సూరంపూడి అప్పారావు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

✦ సినిమారోడ్డులోని వైకాపా కార్యాలయం వద్ద ఎమ్మెల్యే దాడిశెట్టి రాజాను పార్టీ నాయకులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే రాజా మాట్లాడుతూ రానున్నది మంచి కాలమన్నారు. నాయకులు రేలంగి రమణగౌడ్, పోతల రమణ, మోతుకూరి వెంకటేష్, బోడపాటి శ్రీను, షేక్‌బాబ్జి, ఖ్వాజా, వంగలపూడి మహేష్ పార్టీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

✦ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ డాక్టర్ చిలుకోటి పాండురంగారావు నివాసంలో కార్యకర్తలు, నాయకులు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. షేక్ సుభానీ, గేలం శ్రీను, ఇంటి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

✦ మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్‌బాబు నివాసంలో అనేక మంది అభిమానులు ఆయనను కలిశారు. డి.వెంకటరాజు, దూలం మాణిక్యం, శ్రీనివాసరాజు, పిట్ల కంచి, గరగా సూర్యారావు, పృథ్వీరాజు తదితరులు పాల్గొన్నారు.

✦ పురపాలక సంఘ కార్యాలయంలో ఛైర్మన్ యినుగంటి సత్యనారాయణ, కమిషనర్ ఎ.వెంకట్రావులను కౌన్సిలర్లు, ఉద్యోగులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. మళ్ల గణేష్, చొప్పా సత్యనారాయణ, సిద్ధాంతపు సత్తిబాబు, జల్లు వాసు, షేక్ ఖాదర్‌వలీ, అల్లురాజు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి పాండురంగారావుకు పూలమాల వేస్తున్న కార్యకర్తలు

✦ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కలిదిండి సత్యనారాయణరాజు, సిటీ కేబుల్ ఎండీ చోడిశెట్టి త్రిమూర్తులు స్వామి, మా ఛానల్ ఎండీ వంగలపూడి సత్యనారాయణ ఇతర నాయకుల కార్యాలయాల్లోనూ సందడి నెలకొంది.

తుని గ్రామీణం: మండల పరిధిలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులను, ప్రజాప్రతినిధులను ఆయా పార్టీల కార్యకర్తలు, స్థానిక అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని వి.కొత్తూరు గ్రామంలోని తాండవ షుగర్సు ఛైర్మన్ లోవరాజుకు పరిశ్రమ కార్మికులు, ఉద్యోగులు, తెదేపా కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తేటగుంటలో కేంద్ర ఉద్యానబోర్డు డైరెక్టర్ చోడ్రాజు సత్యకృష్ణంరాజును కలిసిన నియోజకవర్గ భాజపా నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చామవరంలో లోవదేవస్థానం ఛైర్మన్ కరపా అప్పారావును లోవ ఉద్యోగులు, పాలకమండలి సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యే దాడిశెట్టి రాజాకు శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు

తుని : పట్టణంలోని భాజపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు సత్యక్రిష్ణంరాజును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు నేమని అనంత శేషగిరి, బి.రామకృష్ణంరాజు, కాశీ, ప్రగడ చక్రరావు, బాలరాజు, తాతారావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో ప్రదర్శన... పేదలకు దుప్పట్ల పంపిణీ

తొండంగి: నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. క్రైస్ట్ వర్షిప్ సెంటర్ చర్చి ఫాదర్ దివాకర్, ఫాదర్స్ హార్ట్ చర్చి ఫాదర్ పాల్‌సన్, బ్లెస్సింగ్ బాప్టిస్ట్ చర్చి పాదర్ ఆశీర్వాదం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. నూతన సంవత్సరంలో ప్రజలంతా శాంతియుతంగా ఉండాలని కోరారు. కొవ్వొత్తులతో ప్రదర్శన చేశారు. అనంతరం పేద వృద్ధులకు, మహిళలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు.

పొంచి ఉన్న ప్రమాదం

కోటనందూరు, న్యూస్‌టుడే : సుమారు సగానికిపైగా వంగి ఉన్న విద్యుత్తు స్తంభం పడిపోయేలా ఉండటంతో ప్రమాదాలు జరుగుతాయని స్థానికులు భయపడుతున్నారు. మండలంలోని కోటనందూరు నుంచి ఎల్లీపేట, కొత్తకొట్టాం, పాతకొట్టాం తదితర గ్రామాలకు విద్యుత్తు సరఫరా చేసేందుకు రహదారి చెంతన విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేశారు. హుద్‌హుద్ తుపాను సమయంలో కొన్ని స్తంభాలు వంగిపోయినప్పటికీ విద్యుత్తు అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో పడిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయి. ప్రస్తుతం పంట పొలాలు ఖాళీగా ఉండటంతో మేతకోసం పశువులు తిరుగుతున్నాయి. దాంతోపాటు ప్రజలు సైతం నిత్యం రాకపోకలు సాగిస్తుండటంతో ఆందోళన చెందుతున్నారు. క్షేత్రస్థాయిలో సమస్యను పరిశీలించి స్తంభాలను సరిచేయాలని పలువురు కోరుతున్నారు.



కోటనందూరు-ఎల్లీపేట రహదారి చెంతనున్న విద్యుత్తు స్తంభం

పల్లె వినతులు

పీఈ చిన్నాయిపాలెం : కాలువలు పూడికతో నిండి ఉన్నాయి. పంచాయతీ అధికారులు స్పందించి పూడిక తీయించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

గోపాలపట్నం : పాఠశాలకు ప్రహరీ లేక ఆకతాయిలు ఆవరణను చిందర వందర చేస్తున్నారు. విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రహరీ నిర్మాణం చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

యర్రయ్యపేట : గ్రామంలో వీధి దీపాలు లేక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే స్పందించి ఏర్పాటు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, తొండంగి

సాయినాథుడ్ని దర్శించుకున్న మంత్రి యనమల

తొండంగి, న్యూస్‌టుడే : మండలంలోని ఏవీ నగరం సాయినాథుడి ఆలయంలో నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఉదయం ప్రత్యేక పూజలు జరిగాయి. మంత్రి యనమల రామకృష్ణుడు పూజల్లో పాల్గొని సాయినాథుడ్ని దర్శించుకున్నారు. అర్చకులు స్వామివారి ప్రసాదాన్ని మంత్రికి అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. నూతన సంవత్సరం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ జరిగింది.

వీఆర్వోల సంఘం నూతన కార్యవర్గం ఎంపిక

తుని గ్రామీణం, న్యూస్‌టుడే : మండల వీఆర్వోల సంఘం నూతన కార్యవర్గం ఎంపిక సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించారు. అధ్యక్షుడుగా ఎం.సత్యనారాయణ (చామవరం), కార్యదర్శిగా, సత్యమూర్తి(తిమ్మాపురం) గౌరవ అధ్యక్షుడుగా కర్రి సత్యనారాయణను ఎంపిక చేసినట్లు మాజీ అధ్యక్షుడు నాగేశ్వరరావు తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులను తహసీల్దారు అప్పారావు అభినందించారు. విధి నిర్వహణలో లక్ష్యాలను సాధించడంతోపాటు సభ్యుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజన్న వివిధ గ్రామాలకు చెందిన వీఆర్వోలు పాల్గొన్నారు.



నూతన అధ్యక్షుడు సత్యనారాయణను అభినందిస్తున్న తహసీల్దారు అప్పారావు

సమస్యను సచిత్రంగా పంపండి

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే...
మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సప్ నెంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపేసమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి. నియోజకవర్గంలోని ఏ గ్రామం వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు.

వాట్సాప్ నంబర్లు:
80085 74231
91000 20946
80085 74209

తుని

పొగతో ఇబ్బందులు

తొండంగి, న్యూస్‌టుడే : శృంగవృక్షం ప్రధాన రహదారిలో ఉన్న పెంటకుప్పలకు తరచూ నిప్పు పెట్టడంతో రహదారంతా పొగలు కమ్మి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్తను డంపింగ్‌యార్డులకు తరలించాలని ఆదేశాలున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, దానికి తోడు ప్రతిరోజూ ఏదో సమయంలో ఆ చెత్తకుప్పలకు నిప్పు పెడుతున్నారని జనం వాపోతున్నారు. రహదారిని పొగ కమ్మేయడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక ఇబ్బందిపడుతున్నామని తెలుపుతున్నారు. ఇలా చేయడం వల్ల శ్వాసకోశ వ్యాధులొచ్చే అవకాశం ఉందని జనం ఆందోళన చెందుతున్నారు. ఇటువంటి వాటిపై అధికారులు దృష్టి సారించాలని అంతా కోరుతున్నారు.



శృంగవృక్షం రహదారి పక్కనే కాలుతున్న పెంటకుప్పలు

సభ్యత్వ ధ్రువపత్రాలు అందజేత

తుని, న్యూస్‌టుడే : బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సభ్యుల సమావేశం పట్టణంలోని ప్రశాంతి నిలయంలో సోమవారం జరిగింది. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కరెళ్ల గణపతిరావు ఆధ్వర్యంలో అనేక అంశాలపై సభ్యులు చర్చించారు. అనంతరం మంత్రి యనమల చేతులమీదుగా అనుభవజ్ఞులైన వైద్యులకు సభ్యత్వ ధ్రువపత్రాలు అందించారు. బెన్నబాబు, నాగేశ్వరరావు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జన్మభూమి-మాఊరు సభలు


కోటనందూరు, న్యూస్‌టుడే : ప్రభుత్వం నిర్వహిస్తున్న అయిదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు మంగళవారం ప్రారంభమవుతున్నాయని తహసీల్దారు వరప్రసాద్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎస్ఆర్‌పేట, భీమవరపుకోట గ్రామాల్లోనూ 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఇండుగపల్లి, బిళ్లనందూరుల్లో నిర్వహిస్తామన్నారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తకార్డులకోసం ఇప్పటివరకు 325 మంది దరఖాస్తు చేయగా, 323 మందికి జారీ అయ్యాయని తెలిపారు. కార్డులను ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు జన్మభూమి సభల్లో ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజలు తమ అర్జీలను ఈ కార్యక్రమాలకు హాజరవుతున్న అధికారులకు ఇవ్వాలన్నారు. వాటన్నింటినీ పరిష్కారం కోసం నమోదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

వేమవరంలో...

మండలంలోని వేమవరంలో మంగళవారం ఉదయం జన్మభూమి సదస్సు జరుగుతుందని ఇన్‌ఛార్జి ఎంపీడీవో భీమేశ్వర్ తెలిపారు. సదస్సుకు ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు, జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా తదితరులు హాజరవుతారన్నారు.

పట్టణంలో వార్డు సభలు

తుని: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జన్మభూమి-మాఊరు వార్డు సభలు ఈనెల 2 నుంచి 8వ తేదీ వరకూ జరుగుతాయని పురపాలక కమిషనర్ ఎ. వెంకట్రావు తెలిపారు. తొలిరోజు ఉదయం 9-11 గంటల వరకూ 1వ వార్డు డ్రైవర్స్‌కాలనీలో, 11- మధ్యాహ్నం 1గంట వరకూ కొండవారిపేట సామాజిక భవనంలో సభలు జరుగుతాయన్నారు. ప్రజలు తమ సమస్యలు, అర్జీలు వివిధ శాఖల, విభాగాల అధికారులకు అందించవచ్చునన్నారు.



వివరాలు చెబుతున్న తహసీల్దారు వరప్రసాద్

రైల్వే సమాచారం



తుని పట్టణం: తుని రైల్వే స్టేషన్ మీదుగా రాకపోకలు సాగించే వివిధ రైళ్ల సమయాలు ఇలా ఉన్నాయి.

తుని నుంచి విజయవాడ వైపునకు..

రైలు నెం.	రైలు పేరు, ఎక్కడి నుంచి ఎక్కడికి	సమయం
11020	కోణార్క్ ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ - ముంబయి	00:15
17479	ఎక్స్‌ప్రెస్, పూరి - తిరుపతి (బుధ, ఆదివారం తప్ప)	01:16
17481	ఎక్స్‌ప్రెస్, బిలాస్‌పూర్ - తిరుపతి(బుధ, ఆదివారం మాత్రమే)	01:16
18645	ఈస్ట్‌కోస్ట్, హౌరా - హైదరాబాద్	05:58
12805	జన్మభూమి, విశాఖపట్నం - సికింద్రాబాద్	07:42
17240	సింహాద్రి, విశాఖపట్నం - గుంటూరు	08:46
18503	షిర్డీ ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం - సాయినగర్ షిర్డీ(గురువారం)	10:39
57226	ప్యాసింజర్, విశాఖపట్నం - విజయవాడ	11:30
13351	బొకారో, ధన్‌బాద్ - అలప్పుజ	11:03
12717	రత్నాచల్, విశాఖపట్నం - విజయవాడ	14:06
18463	ప్రశాంతి, భువనేశ్వర్ - బెంగళూరు	14:29
17488	తిరుమల, విశాఖపట్నం - తిరుపతి	15:34
12839	మెయిల్, హౌరా - చెన్నై సెంట్రల్	15:45
12861	లింక్, విశాఖపట్నం - హజరత్ నిజాముద్దీన్	16:37
17015	విశాఖ, భువనేశ్వర్ - సికింద్రాబాద్	18:04
12727	గోదావరి, విశాఖపట్నం - హైదరాబాద్	18:59
57256	ప్యాసింజర్, విశాఖపట్నం - కాకినాడ పోర్టు	19:00
67296	ప్యాసింజర్, విశాఖపట్నం - రాజమహేంద్రవరం	20:15
12783	ఏసీ ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం - సికింద్రాబాద్(ఆదివారం)	20:19
22869	ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం - చెన్నై సెంట్రల్ (సోమవారం)	20:39
12830	ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ - చెన్నై సెంట్రల్ (గురువారం)	20:39
57230	ప్యాసింజర్, విశాఖపట్నం - మచిలీపట్నం	21:49
12739	గరీబ్‌రథ్, విశాఖపట్నం - సికింద్రాబాద్	22:01
57272	ప్యాసింజర్, రాయగడ - విజయవాడ	22:48

తుని నుంచి విశాఖపట్నం వైపు

రైలు నెం.	రైలు పేరు, ఎక్కడి నుంచి ఎక్కడికి	సమయం
17480	ఎక్స్‌ప్రెస్, తిరుపతి - పూరి (సోమ, శుక్రవారం తప్ప)	01:53
17482	ఎక్స్‌ప్రెస్, తిరుపతి - బిలాస్‌పూర్ (సోమ, శుక్రవారం మాత్రమే)	01:53
57271	ప్యాసింజర్, విజయవాడ - రాయగడ	03:03
12728	గోదావరి, హైదరాబాద్ - విశాఖపట్నం	03:09
12784	ఏసీ ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్ - విశాఖపట్నం(ఆదివారం)	03:24
57229	ప్యాసింజర్, మచిలీపట్నం - విశాఖపట్నం	04:18
17016	విశాఖ, సికింద్రాబాద్ - భువనేశ్వర్	04:40
12740	గరీబ్‌రథ్, సికింద్రాబాద్ - విశాఖపట్నం	05:27
57255	ప్యాసింజర్, కాకినాడ - విశాఖపట్నం	06:15
17487	తిరుమల, తిరుపతి - విశాఖపట్నం	07:48
22870	ఎక్స్‌ప్రెస్, చెన్నై సెంట్రల్ - విశాఖపట్నం (బుధవారం)	07:49
12829	ఎక్స్‌ప్రెస్, చెన్నై సెంట్రల్ - భువనేశ్వర్ (శనివారం)	07:48
12718	రత్నాచల్, విజయవాడ - విశాఖపట్నం	09:47
12840	మెయిల్, చెన్నై సెంట్రల్ - హౌరా	10:34
18464	ప్రశాంతి, బెంగళూరు - భువనేశ్వర్	10:47
12862	లింక్, హజరత్ నిజాముద్దీన్ - విశాఖపట్నం	10:58
13352	బొకారో, అలప్పుజ - ధన్‌బాద్	11:50
67295	ప్యాసింజర్, రాజమహేంద్రవరం - విశాఖపట్నం	13:26
17239	సింహాద్రి, గుంటూరు - విశాఖపట్నం	14:53
57225	ప్యాసింజర్, విజయవాడ - విశాఖపట్నం	14:54
12806	జన్మభూమి, సికింద్రాబాద్ - విశాఖపట్నం	17:10
11019	కోణార్క్, ముంబయి - భువనేశ్వర్	17:57
18504	షిర్డీ ఎక్స్‌ప్రెస్, సాయినగర్ షిర్డీ - విశాఖపట్నం(శనివారం)	19:14
18646	ఈస్ట్‌కోస్ట్, హైదరాబాద్ - హౌరా	20:51

- న్యూస్‌టుడే, తుని

మాధ్యమిక విద్యలో.. 'ఒత్తిడి' దూరం!

మార్కుల స్థానంలో గ్రేడు పాయింట్లు ✤ ఈ విద్యాసంవత్సరం నుంచే అమలు



తరగతి గదిలో విద్యనభ్యసిస్తున్న ఇంటర్ విద్యార్థులు

గ్రేడు పాయింట్ల వివరాలు ఇలా..

మార్కులు	గ్రేడు	పాయింట్లు
91-100	ఎ-1	10
81-90	ఎ62	9
71-80	బి-1	8
61-70	బి-2	7
51-60	సి-1	6
41-50	సి-2	5
30-40	డి-1	4
01-34	ఎఫ్	ఫెయిల్

న్యూస్‌టుడే, తొండంగి, కోటనందూరు

ఇంటర్ విద్యలో మార్కుల కారణంగా ఏర్పడుతున్న ఆందోళనలను నివారించేందుకు విద్యాశాఖ, ప్రభుత్వం గ్రేడింగ్ విధానాన్ని అమలు చేయనున్నాయి. తోటి విద్యార్థులు హేళన చేయడం వంటి ఘటనలతో కొందరు విద్యార్థుల్లో ఆందోళనకు గురై బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఇటువంటి ఘటనలను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది మొదటి సంవత్సరం నుంచి ఇంటర్‌లో గ్రేడింగ్ విధానాన్ని తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు ఇంటర్మీడియట్‌లో మార్కులను ప్రామాణికంగా తీసుకునేవారు. ఇకనుంచి ఆ విధానం ఉండదు. ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య పెరిగింది. నియోజకవర్గంలోని తొండంగి, తుని, కోటనందూరు మండలాలకు సంబంధించి ఆరు ఇంటర్ కళాశాలలు ఉండగా మొదటి సంవత్సరం విద్యార్థులు 3,600 మంది వరకు ఉన్నారు.


విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుంది



గ్రేడింగ్ విధానం వల్ల విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గుతుంది. మార్కులు తక్కువ వచ్చాయనే కారణంతో కొందరు క్షణికావేశ నిర్ణయాలు తీసుకునేవారు. అలాంటివి ఇక తగ్గుతాయి.

- రామలక్ష్మి, ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని


సీట్లు పొందేందుకు సులభతరం



ఇంటర్ పూర్తయిన తర్వాత చదివే ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఈ గ్రేడింగ్ విధానం ఉపయోగపడుతుంది. అన్నివర్గాల వారికి అవకాశాలు మెండుగా ఉంటాయి.

- వినయ్, ఇంటర్ విద్యార్థి

పక్షపాత వైఖరి కనపడదు



ఈ విధానంలో ప్రతి ఒక్కరి మార్కులు ప్రత్యక్షంగా కనపడకపోవడంతో పక్షపాత వైఖరికి తావుండదు. విద్యార్థుల మధ్య బేధాభిప్రాయాలు ఉండకుండా ఉన్నత విద్యను అభ్యసించేందుకు సహాయపడుతుంది.

- ప్రసాదు, ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థి

మంచి విధానం



మార్కుల కంటే గ్రేడింగ్ మంచి విధానం. కొన్ని సందర్భాల్లో అధ్యాపకులు చెప్పిన అంశాలు అర్థంకాక బట్టీపట్టి చదవాల్సివచ్చేది. విద్యాశాఖ గ్రేడింగ్ విధానం తీసుకురావడం వల్ల ప్రతి అంశాన్ని అర్థం చేసుకుని చదువుకునే అవకాశం ఉంటుంది.

- పుష్పలత, ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని

మంచి నిర్ణయం తీసుకున్నారు..



ఇంటర్‌లో ప్రవేశపెట్టిన గ్రేడింగ్ విధానం విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరం. ప్రస్తుత విద్యాసంవత్సరంలో మొదటి విద్యాసంవత్సరం ఫలితాలు గ్రేడింగ్ విధానంలో ద్వితీయ సంవత్సరం ఫలితాలు మార్కుల రూపంలో విడుదల చేస్తారు. వచ్చే ఏడాది గ్రేడింగ్ విధానం అందరికీ వర్తిస్తుంది.

- బి.లక్ష్మి, ఇంటర్ కళాశాల ప్రిన్సిపల్

రాకపోకల వేళ.. దారికాస్తే ఎలా..?!

వీధుల్లో గుంపులుగా కుక్కలు, పందులు

తొండంగి, న్యూస్‌టుడే : గ్రామాల్లో కుక్కలు, పందులు దడ పుట్టిస్తున్నాయి. కనిపించిన వారిపై దాడులకు దిగుతున్నాయి. కుక్కల నియంత్రణకు పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉన్నా.. పట్టించుకోకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని 19 పంచాయతీల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ప్రధానంగా తొండంగిలో సంత మార్కెట్‌లు, చేపల మార్కెట్, పెంటకుప్పలు వేసే చోట ఈ బెడద మరీ ఎక్కువగా ఉంది. మాంసం దుకాణాల వద్ద విక్రయాలు జరగడం.. వ్యర్థాలను పడేస్తుండడంతో వాటిని తినేందుకు వచ్చే కుక్కలు గుంపుగా చేరుతున్నాయి.

✦ ఇటీవల తొండంగిలో ఓ యువకుడిని కుక్క వెంటపడి మరీ గాయపర్చింది. దాంతో ఆ దారిన వెళ్లాలంటేనే జనం భయాందోళనకు గురవుతున్నారు. మురుగు నీరు ముందుకు పోయేందుకు పారుదల వ్యవస్థ సక్రమంగా లేక ఎక్కడికక్కడ నిలిచిపోయిన మురుగు, చెత్తకుప్పలను పందులు అస్తవ్యస్తం చేస్తున్నాయి. దాంతో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయి. గతేడాది నుంచి కుక్కల నియంత్రణకు అధికారులు చర్యలు చేపట్టడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ఆయా శాఖల అధికారులు దృష్టి సారించడంతోపాటు కుక్కలను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని అంతా కోరుతున్నారు.



పెంటకుప్పల వద్ద పందులు, కుక్కల సంచారం